న్యూఢిల్లీ లేఖ

డా. జయ్ దుబాషి



సమస్య కాకుండా పోయిన అవినీతి!.

నాకు తెలిసిన ఒక పత్రిక అలహాబాద్ నగరంలో ఈ మధ్య వోటర్లతో సర్వేను నిర్వహించింది అమితాబ్ బచ్చన్ లోకసభకు రాజీనామా చేసిన తర్వాత గత ఆరు నెలలుగా ఆ నగరానికి ప్రతినిధి లేకుండా పోయాడు అయినా ఉప ఎన్నిక జరిపితే తుడిచి పెట్టుకు పోతామనే భయంతో కాంగ్రెస్ అక్కడ ఎన్నికలు జరిపించడం లేదు

కనుక ఆ పత్రికే ఒక అభిప్రాయ సేకరణకు పూనుకుని, నగరంలోనూ, పొరుగు గ్రామాల లోనూ అన్నిరకాల ప్రశ్నలూ అడిగింది. జవాబులు చాలా ఆశ్చర్యకరంగా ఉన్నాయి

బోఫోర్స్ వ్యవహారంలో అమితాబ్ డబ్బు తీసుకున్నారని మీరు అనుకుంటున్నారా? లేదు, ఆయనను ఆయన స్నేహితుడు రాజీవ్‌గాంధీ మోసం చేశారు

రాజీవ్‌గాంధీ డబ్బు తీసుకున్నారా? తీసుకున్నారు

రాజీవ్‌గాంధీకి మీరు మళ్ళీ వోటు వేస్తారా? వేస్తాను

అమితాబ్ బచ్చన్ మళ్ళీ అలహాబాద్ నుంచి పోటీ చేస్తే మీరు వోటు వేస్తారా? వేస్తాను.


ఈ జవాబులు ఒక దానితో ఒకటి విభేదిస్తున్నాయని మీరు అనుకోవచ్చు. కాని అది నిజం కాదు వోటర్లు అంతకంతకు ఎక్కువగా తమ వోట్లను అభ్యర్థికి కాక అభ్యర్థి ప్రతిష్ఠకు వేస్తున్నారు. అమితాబ్ డబ్బు తీసుకుని ఉండవచ్చు, తీసుకోనక పోయి ఉండవచ్చు కానీ ఉద్రేక పరుడయిన యువకుడిగా ఆయన సాధించిన సినిమా ప్రతిష్ఠ ఇంకా తాజాగా ఉంది వోట్లు తెచ్చే ప్రతిష్ఠ అదే. రాజీవ్‌గాంధీ అవినీతి పరుడు కావచ్చు. అలహాబాద్‌లోను, ఇతర చోట్ల చాలామంది వోటర్ల అభిప్రాయం అదే అనిపిస్తున్నది. కాని నెహ్రూ వంశీకుడు అనే ప్రతిష్ఠ కూడా ఉన్నది బోఫోర్స్ తో వచ్చిన అపకీర్తి కన్నా ఈ ప్రతిష్ఠ చాలా శక్తివంతమైనది

ఈ సర్వేను, ఎప్పటికప్పుడు నాకు అందుతున్న ఇతర నివేదికలను పరిశీలించినప్పుడు, అమితాబ్ అలహాబాద్ నుంచి మళ్ళీ పోటీ చేస్తే ఆయన బ్రహ్మాండంగా గెలుపొందుతారనడంలో నాకేమీ సందేహం లేదు హైకోర్టు ఎన్ టి రామారావు పై ఈ మధ్య చేసిన వ్యాఖ్యల తర్వాత కూడా, బహుశా ఆ వ్యాఖ్యల వల్లనే కూడా ఆంధ్రప్రదేశ్‌లో ఆయన మళ్ళీ గెలువగలిగినట్టుగానే అమితాబ్ కూడా గెలుస్తారు. ఆంధ్రప్రదేశ్‌లోని వోటర్లలో మూడింట రెండు వంతుల మంది రామారావు గురించి హైకోర్టు చేసిన వ్యాఖ్యలే నిజమేనని నమ్మే అవకాశం ఉంది. ఐనా వాళ్ళు కూడా ఆయన ప్రతిష్ఠ వల్ల ఆయనకే వోట్లు వేస్తారు.

నిజానికి, కొన్ని వదంతుల్ని బట్టి చూస్తే, రాజీవ్‌గాంధీ, ఇతరులు అమితాబ్ పునరాగమనానికి, తద్వారా, కొన్నాళ్ళ తర్వాత తమ పునరాగమనానికి పునాదులు వేసుకుంటున్నారు. అలహాబాద్ నుంచి పోటీ చేయడానికి విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ఆతృత చూపక పోవడం ఈ కారణం వల్లనే కావచ్చు లేదా ఆ మాటకొస్తే, ఉత్తర ప్రదేశ్ లోని ఏ నియోజక వర్గం నుంచయినా పోటీ చేయడానికి ఆయన సిద్ధంగా లేరు. ఎందుకంటే, ప్రజలు ఆయనను చూడడానికి, ఆయనను పొగడడానికీ కూడా గుంపులుగా రావచ్చు గాని వాళ్ళు ఆయనకు వోట్లు వేయరు ఖచ్చితంగా అమితాబ్ బచ్చన్‌కు వ్యతిరేకంగా ఆయనకు వేయరు ఇద్దరూ కాంగ్రెస్ వాదులే. ఒకే రాజకీయ తాను లోని ముక్కలే కాని ఒకరేమో చొచ్చుకు పోయే ప్రతిష్ఠ ఉన్న 'హీరో'. కాగా మరొకరు నీతిమంతుడు కావచ్చు గాని మందకొడి మనిషి. రాష్ట్రానికి చెప్పుకోదగిన విజయాలేమీ సాధించని ముఖ్యమంత్రి

ఈ పేరు ప్రతిష్ఠల వ్యవహారం చాలా సంక్లిష్టమైన వ్యవహారం ఎం. జి. ఆర్.ను తీసుకోండి ఆయనకు కూడా అమితాబ్ లాగనే శక్తివంతమైన ప్రతిష్ఠ ఉండేది. దాని ఆధారంగానే ఆయన తమిళనాడును తన అరచేతిలో పెట్టుకున్నారు. ముఖ్యమంత్రిగా ఆయన ఒక పెద్ద వైఫల్యం. ఎందుకంటే ఇప్పటికి దొరుకుతున్న తాజా గణాంకాలను బట్టి చూస్తే, ఆ రాష్ట్రం అభివృద్ధి విషయంలో ఇతర రాష్ట్రాల కన్నా ఎంతో వెనుకబడి ఉన్నది.

ఎం.జి.ఆర్. పాలనా కాలంలో అది మరింత వెనుకబడింది కాని ఈ విషయాన్ని తమిళనాడు ఓటర్లు పట్టించుకోరు సరిగ్గా అలహాబాదులోని అమితాబ్ అభిమానులు ఆయనకు స్విస్ బ్యాంకులలోను, ఇతర చోట్ల ఉన్న కోట్లాది రూపాయల నిధుల్ని పట్టించుకోనట్టుగానే. నిజానికి రాజీవ్‌గాంధీ వేస్తున్న ఎత్తు కూడా ఇదేననిపిస్తున్నది. తాను మోసగాణ్ణి కానని చెపుతూనే, నిజానికి ఆయన చెపుతున్నదేమిటంటే రాజకీయ వాదులందరూ ఏదో ఒక రకమైన మోసగాళ్ళేనని. ఇతరులు బంగారం, స్థలాలు కొనుక్కుంటున్నట్టే నేను కొన్ని కోట్లు సంపాదించుకుని స్విస్ బ్యాంకుల్లో దాచుకుంటే తేడా ఏమిటి? అని ఆయన అడుగుతున్నట్టున్నారు



రంగు మార్పిడి

రంగు వేసిన
బ్యాలెట్ పెట్టిలో
రంగు మార్చిన
నాయకుని జననం
తిరోగమన పయనం
ప్రజాస్వామ్య ఖననం'


— అడిగోపుల వెంకటరత్నమ్

చివరికి ఎన్ టి రామారావు యోగి కారు ఆ మాటకు వస్తే దేవీలాల్ కూడా యోగి కారు ఈ ప్రతిపక్ష నాయకులకు వ్యతిరేకంగా నడుస్తున్న కోర్టు కేసులన్నీ రాజీవ్‌గాంధీ విమర్శకులకి ఒక విషయం చెప్పదలచుకున్నాయి అది ఏమంటే, రాజకీయవాదులందరూ అవినీతిపరులే ఎన్నికల సందర్భంలో లంచగొండితనం ప్రధాన కారణం కాజాలదని

అయితే ఇది తప్పుడు వాదన ఎందుకంటే రాజకీయ వాదులందరూ అవినీతిపరులేననే మాట నిజం కాదు జవహర్‌లాల్ నెహ్రూ అవినీతిపరుడు కాదు ఆయన మంత్రివర్గంలో ఏ ఒక్కరూ అవినీతిపరులు కారు విశ్వనాథ ప్రతాప్‌సింగ్ కూడా అనుమానించడానికి ఆస్కారం లేనివారు తన పైవాళ్ళకంటే తాను భిన్నంగా ఉండడం వల్లనే ఆయన భరించలేకపోయారు దురదృష్టవశాత్తూ, అవినీతి పెద్ద సమస్యగా ఉండే అవకాశం పోయింది ఎలాగంటే, విశ్వనాథ ప్రతాప్‌సింగ్, అంతగా పరిశుద్ధులేమీ కాని శుక్లా, అరుణ్ నెహ్రూ వంటి మనుషులతో కలిసే ఉంటున్నారు కనుక అలహాబాద్ వోటర్లను విశ్వనాథ ప్రతాప్‌సింగ్‌కు వోటు వెయ్యమని కోరినప్పుడు, అలా చెయ్యడం ద్వారా తాము అరుణ్ నెహ్రూ శుక్లా వంటి మనుషులకే వోటు వేసినట్లు అవుతుందనే ఉద్దేశ్యంతో, ఎందుకు ఆ పని చెయ్యాలని ఆలోచిస్తారు

తాను కలసి ఉంటున్న బృందం పూర్తిగా ప్రోత్సాహకరంగా లేదు గనుక విశ్వనాథ ప్రతాప్‌సింగ్ తర్వాత ఏమి చెయ్యాలనే విషయంలో గందరగోళంలో ఉన్నట్టున్నారు ఏది ఏమైనా ఆయన కాంగ్రెస్ వాదే. ఆయనతో ఉన్నవాళ్ళలో చాలా మంది కాంగ్రెస్ వాదులే. మధు దండావతే వంటి కొందరు సోషలిస్టులను మినహాయిస్తే జనతా పార్టీ మొత్తం చంద్రశేఖర్ వంటి మాజీ కాంగ్రెస్ వాదులతో ఏర్పడింది లోక్‌దళ్‌లో బహుగుణ వంటి కాంగ్రెస్ వాదులు ఉన్నారు జనమోర్చా మొత్తం కూడా మాజీ కాంగ్రెస్ వాదులతోనే తయారయింది వాళ్ళందరూ కాంగ్రెస్ వాదులయినందువల్లనే ఒకప్పుడు అధికారంలోకి వచ్చారు. విధానాల విషయానికి వస్తే వారికి, అధికారంలో ఉన్న కాంగ్రెస్ వారికీ మధ్య తేడా ఏమీ లేనప్పుడు ఎవరయినా వాళ్ళకు ఎందుకు వోట్లు వెయ్యాలి? వాళ్ళ విభేదానికి ప్రధాన అంశం రాజీవ్‌గాంధీని తమ నాయకుడిగా గుర్తించకపోవడమేనన్నట్లు కనబడుతున్నది. ఆయన అసమర్థుడు, అవినీతి పరుడు గనుక వాళ్ళు అలా అనుకోవడం న్యాయమే కాని సింగ్‌గాని, ఆయన సహచరులుగాని తోసివేయబడే వరకు ఆ రాజీవ్‌గాంధీ అసమర్థత గురించి ఏమీ మాట్లాడలేదు. కనుక సింగ్‌కు రాజీవ్‌కు మధ్య ఘర్షణ పార్టీ నాయకత్వానికి సంబంధించినది, విధానాలకు సంబంధించినది కాదు శ్రీమతి ఇందిరా గాంధీకి, సిండికేటుకు మధ్య జరిగిన ఘర్షణకు దీనికీ తేడా లేదు. ఈ అంతర్గత పోరాటంలో సింగ్ కాని, ఇరులు గాని మరెవరి వోట్లనో ఎందుకు గెల్చుకోవాలి?అవినీతి సమస్య మినహాయిస్తే పెద్ద సమస్యలేమీ లేవు ఉన్న ఒక్క సమస్యా ఇప్పుడింక సమస్య కాకుండా పోయింది.

అలహాబాదు వోటర్లు అమితాబ్‌నో, రాజీవ్‌నో ఇష్టపడవచ్చు, పడకపోవచ్చు. కాని వాళ్ళు ఖచ్చితంగా విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్‌ను ఇష్టపడరు. ఇటువంటి ప్రతిస్పందనను చూసి ఎవరూ ఆశ్చర్యపోనవసరం లేదు. ఇదంతా ఒక వినోదాత్మక సన్నివేశం. □




హా!!!

ప్రతి శ్వాసలోనూ తాజాదనం
ప్రతి శ్వాసలోనూ ఆత్మవిశ్వాసం



సిబాకా టాప్‌లోని చెదిరి వ్యాప్తిచెందే ప్రత్యేకమైన పదార్థం, నోటిలో నలుమూలలా యిట్టే వ్యాపించి దంతక్షయాన్ని కలిగించే సూక్ష్మజీవులను నిర్మూలించి నోటి నుంచి దుర్వాసన రాకుండా కాపాడుతుంది. మీ నోటిని మరింతగా శుభ్రం చేస్తూ మీ నోటి శ్వాసను పూర్తిగా తాజాగా వుంచుతుంది.

అంటే, సిబాకా టాప్‌తో ప్రతి శ్వాసలోనూ తాజాదనం. ప్రతి శ్వాసలోనూ ఆత్మవిశ్వాసం. అలా....హా....



సిబాకా టాప్
టూత్‌పేస్ట్

హిందూస్థాన్ సిబా-గాయగీ వారి నాణ్యతగల ఉత్పాదన.

RCA/CT/143/88-TL-C

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు ·

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం · 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు (1938-1972)

11.3 88; 18.3.88

శ్రీ ప్రభవ నామ సం. ఫాల్గుణ బ. అష్టమి

శ్రీ విభవ నామ సం. చైత్ర శు. పాడ్యమి

సంపుటము 80 : సంచికలు 29; 30

ముఖ్య సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

కార్యవాహక (యాక్టింగ్) సంపాదకుడు .

మతుకుమల్లి మాధవరావు

విడి ప్రతి వెల రు. 3.00

పోస్టులో 6 నెలల చందా రు. 87 10

పోస్టులో 12 నెలల చందా రు 174 20

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రము:

నటి మాధవి

(ఫొటో . జగ్‌మోహన్)

ఉత్తరాలు

సంక్రాంతి సంచిక

జయప్రద ముఖచిత్రంతో వెలువడిన అభిమాన పత్రిక ఎంతో వినూత్నంగా ఉంది. వికసించిన పూల వలె నూతన సంవత్సర, సంక్రాంతి ముగ్గుల శోభలతో మా ఇంటిల్లిపాదిని ఎంతో ఆకర్షించింది.

కొత్త సీరియల్ 'వినాయకరావు పెళ్ళి' ఎంతో బాగుంది. ముఖ్యంగా మా అభిమాన రచయిత మల్లాదిగారు వినాయకరావు పాత్ర చిత్రించిన వైనం రమ్యాతి రమ్యంగా ఉంది. ఇంత మంచి సీరియల్ అందించిన రచయితగార్కి మా హృదయపూర్వక అభినందనలు.

–పెయ్యేటి చండీప్రియ, పెయ్యేటి చాముండేశ్వరి, శ్రీకాకుళం

★ ★ ★

సంక్రాంతి ప్రత్యేక సంచిక ఆలస్యంగా వచ్చినా... సంపూర్తి ఆనందాన్ని యిచ్చింది! యీ వారం ప్రారంభమైన 'వినాయకరావు పెళ్ళి' సీరియల్ ప్రారంభంలోనే ఆకట్టుకున్నది. వినాయకరావు, రమణమూర్తిగారి మధ్య సంభాషణ చదివితే నవ్వుతో బాటు సినిమా చూస్తున్న ఫీలింగ్ కలుగుతుంది! యిది నిజంగా సూపర్‌హిట్ సీరియల్. రచయితకు నా ధన్యవాదాలు

–ఎ. సురేష్ కుమార్, హైదరాబాద్

★ ★ ★

అందాల అభినేత్రి జయప్రద ముఖచిత్రంతో వెలువడ్డ సంక్రాంతి సంచిక మళ్ళీ మా ఇంట్లో 'సంక్రాంతి తెచ్చింది. ఆంధ్రుల అహ్లాద రచయిత మల్లాది వెంకటకృష్ణమూర్తి ఉల్లాసపూరిత సీరియల్ వినాయకరావు పెళ్ళి మంగళ వాయిద్యాల మోతలా శ్రావ్యంగానూ, హడావిడిగానూ, అహ్లాదభరితంగానూ ప్రారంభమైంది మల్లాది కీర్తి కిరీటంలో ఈ సీరియల్ మరో కలికితురాయి అవుతుందనటంలో సందేహం లేదు

–పల్లవి, సుధారాణి, మార్టూరు

★ ★ ★

బ్యూటీ క్వీన్ జయప్రద ముఖచిత్రంతో అత్యంత ఆకర్షణీయంగా ఉంది. నూతన సీరియల్ 'వినాయకరావు పెళ్ళి' ని అందించిన మల్లాదిగారికి నా ధన్యవాదాలు. –మహమ్మద్‌రఫీ, కాశీబుగ్గ

★ ★ ★

నటి జయప్రద ముఖచిత్రంతో వెలువడిన 8-14 సంచిక సంక్రాంతి పత్రికలో మల్లాదిగారి వినాయకరావు పెళ్ళి ఛాలా కామెడి నవలగా వుంది ఈవారం మంజీర నాదం సీరియల్‌లో కాంతి, భట్టు చనిపోవడం, అరవింద అవిటివాడవటం చాల సస్పెన్సుగా వుంది.

–ఎల్ వి. సుబ్బయ్య, పద్మావతి, విజేత, గూడూరు

★ ★ ★

సూపర్ రైటర్ మల్లాది వెంకటకృష్ణమూర్తిగారి 'వినాయకరావు పెళ్ళి' సీరియల్ గురించి ఆంధ్ర సచిత్ర వారపత్రిక సంక్రాంతి సంచిక ఎప్పు డొస్తుందా అని ఎదురు చూసి కళ్ళు కాయలు కాచిపోయాయి ఆలశ్యంగా వచ్చిన పత్రిక కొని గబ గబ సీరియల్ పేజీలు చదివేసాను. చాల బాగుంది.

–చలపాక ప్రకాష్, విజయవాడ

★ ★ ★

మల్లాది వెంకటకృష్ణమూర్తిగారి కొత్త సీరియల్ 'వినాయకరావు పెళ్ళి' ప్రారంభంలోనే హాస్యంతో ఆకట్టుకుంది ఈ సీరియల్ ఆద్యంతమూ హాస్యంతోనే కొనసాగాలని కోరుకుంటూ రచయిత మల్లాది గారికి హాస్యాభినందనలు తెలుపుతూ..

–ఉమ్మనేని చలపతిరావు, తాడికొండ

★ ★ ★

మా అభిమాన రచయిత శ్రీ మల్లాది వెంకటకృష్ణ మూర్తిగారి 'వినాయకరావు పెళ్ళి' సీరియల్ ప్రారంభమై అహ్లాదంగా హాయిగా ఉంది. శ్రీ బాలి గారు వేసిన చిత్రాలు సీరియల్‌కే మణిహారంలా ఉన్నాయి.

–అలూరి పద్మలత, తెడ్డివారిపల్లి (చిత్తూరు)

★ ★ ★

'వినాయకరావు పెళ్ళి' రచయిత మల్లాది వెంకటకృష్ణమూర్తిగారిని ఎవర్‌గ్రీన్ రచయితగా అభినందిస్తున్నాను ఈ సీరియల్ వినాయకరావు పెళ్ళి ప్రారంభంలోనే సస్పెన్స్‌గా ఉందంటే నమ్మండి ఇంత మంచి సీరియల్‌ను ఆంధ్ర సచిత్రవార పత్రికలో వేసినందుకు అభివందనాలు

–తోటపల్లి శ్రీహరినాయుడు, నెల్లూరు

★ ★ ★

కథ అన్నది చూసిన ఓ సంఘటనకో, విన్న ఓ విషయానికో పరిమితమై పోకుండా ఆ సంఘటన, ఆ విషయం నుంచి మానవతా విలువలనే వెలికి తీసేదిగా ఉండాలన్న శ్రీమతి అవధానుల విజయ లక్ష్మిగారి మాటలు, ముత్యాల మూటలు, వక్కలంక రామారావుగారి మొదటి బహుమతి పొందిన వ్యాసం 'కొత్తని కోరే పాఠకులకు చక్కని విందు' రామారావుగారి కలం నుండి జారిన మాటలు మా హృదయాన్ని దోచాయి.

–డాక్టర్ వేసారపు మాధవయ్య, పుత్తూరు

★ ★ ★


"గడిచిన కాలంలో నడిచిన చరిత్ర" విశేషంగా ఉంది "ఈకాలం పిల్లలు" శీర్షికలో ప్రచురించిన కె నాగేశ్వరిగారి వ్యాసం ఈకాలం పిల్లల మనో భావాలకు అద్దం పట్టినట్టుగా ఉంది కొత్త సీరియల్ "వినాయకరావు పెళ్ళి" హాట్‌కేక్‌లా ఉంది.

–మంతెన విజయలక్ష్మి, విజయవాడ

ధర్మపథం

బులుసువారి ధర్మపథం టి విలోని రామాయణం వలె కడు రమ్యంగా సాగుచున్నది వారికి మా అభివందనములు.

–విశ్వేశ్వరరావు పట్నాయక్, భిలాయి □



(గత సంచిక తరువాయి)

అవతల స్విచ్‌బోర్డ్‌లో వున్న శాస్త్రి అప్పుడే వినాయకరావు పిలవగా, కేంటిన్‌కి టీ కోసం స్విచ్‌బోర్డ్‌ని ఓ మిత్రుడికి అప్పగించి వెళ్లాడు. ఆ మిత్రుడు వై. ఏ రావ్ కోసం అతని సక్షన్‌లో ఎంక్వయిరీచేస్తే అతను బయటికి వెళ్ళినట్లు తెలిసింది ఆ సంగతే శ్రుతితో చెప్పాడు.

"వీలుంటే రావుగారికి చెప్పండి నేను ఫోన్ చేసానని."

ఆదిలక్ష్మి ఫోన్ పెట్టేసి పోస్టాఫీసుకివెళ్ళి ఓ ఇన్‌లాండ్ కవర్ కొని వై. ఏ. రావ్‌కి జవాబు రాసింది.

వై. ఏ. రావ్‌గారికి, హైదరాబాద్

మీ వుత్తరం ఇందాకే అందింది. మీకు ఫోన్ చేశాను. కాని బయటి కెళ్ళారని ఆపరేటర్ చెప్పాడు. నేను ఫోన్ చేయలేదన్న నెపం ఇక నామీద వేయకండి మీరు నా పాటని ప్రతి వుత్తరంలో మరీ పొగడకండి. సిగ్గేస్తుంది. నాకన్నా బాగా పాడేవాళ్ళెంతమంది లేరు? ఎర్ర చీర కట్టుకుని పెళ్ళికి హాజరవడం నిజమే. మీరూ ఆ పెళ్లికి వచ్చారా? అరెరె! భలే మిస్ అయామే.

ఆ పెళ్ళి...."

జరిగిన కథ– 5: వినాయకరావు అభిమాన గాయని శ్రుతికి ఉత్తరాలు రాస్తుంటాడు. కూతురు ఆదిలక్ష్మి రేడియోలో పాడుతుందని తండ్రి రమణమూర్తికి తెలియదు. స్వరాజ్య లక్ష్మి పెళ్ళిలో ఆదిలక్ష్మికి వినాయకరావుకు సయోధ్య కుదురు తుంది. శ్రుతి పరిచయం కావడం కొద్దిలో తప్పి పోతుంది. ఆదిలక్ష్మి పెళ్ళి సంబంధాన్ని తప్పించు కుంటుంది. శ్రుతి, వై. ఏ. రావుతో ఫోన్లో మాట్లాడ బోతుంది.

"ఎక్స్‌క్యూజ్‌మి ఓసారి పెన్నిస్తారా?" అడిగాడో ముసలాయన ఆదిలక్ష్మిని

ఆదిలక్ష్మి రాయటం ఆపి ఆయనకి తన బాల్‌పెన్ ఇచ్చింది ఆయన దాంతో మని ఆర్డర్‌ఫారం నింపాడు తేదీ వేసి సంతకం చేయడానికి ప్రయత్నించాడు కాని రాయలేదు

"ఇంక్ అయిపోయినట్లుందండి" తిరిగి ఇచ్చేసి చెప్పాడాయన

ఆదిలక్ష్మి రాసి చూసింది - కాని రాయలేదు గట్టిగా నాలుగైదుసార్లు విదిలించి మళ్ళీ రాసింది పెళ్ళి పక్కన 'కూతురు' అని రాయగానే మళ్ళీ రాయడం ఆగిపోయింది.

విసుగ్గాఅటు, ఇటు చూసింది. పెన్ అడగడానికి పోస్టాఫీసులో ఎవరూ లేరు. ఆదిలక్ష్మి బయటకు వస్తూంటే ఆ ముసలాయన పిలిచి పెన్ ఇచ్చాడు దాన్ని కౌంటర్‌లోని వ్యక్తినించి తీసుకున్నారాయన


ఆ వుత్తరం పూర్తి చేద్దామనుకున్న ఆదిలక్ష్మికి కౌంటర్‌లోని వ్యక్తి మాటలు వినపడ్డాయి విసుగ్గా

"పెన్ లేకుండా నేను మీకు ఎం. ఓ రసీదు ఎలా ఇస్తాననుకున్నారు?

ఆదిలక్ష్మి ఇక వుత్తరం రాయకుండా కింద సంతకం చేసి గబగబ చిరునామా రాసి దాన్ని ముసలాయనకి అందించి చెప్పింది–

"థాంక్సండి"

ఆ ఇన్‌లాండ్ కవర్‌ని అతికించి పోస్ట్ డబ్బాలో పడేసి బస్‌స్టాప్ వైపు నడిచింది. ఆ ముసలాయన ఆదిలక్ష్మి దగ్గర పెన్ను తీసుకుని వుండకపోతే తను రాయాలనుకున్న వాక్యం 'ఆ పెళ్ళికూతురు ఎవరో కాదు స్వయాన నా అక్కే' అని రాసి వుండేది కాని ఇంక్ అయిపోయి ఆ అవకాశం ఆదిలక్ష్మికి రాలేదు. ఆవిధంగా పరిచయస్తులయిన ఆ ఇద్దరు ఇంకా అపరిచితులుగానే కంటిన్యూ



మీ పాపాయికి ఇవ్వండి కూరగాయలలోని మంచి పుష్టి
ముందుగానే వండిన
ఫారెక్స్®-వెజ్
6 నెలల నుంచి
క్రొత్త ఫారెక్స్-వెజ్ విటమిన్లు సమృద్ధిగా గల కాయగూరలు-క్యారట్లు, టమాటాలలోని మరియు పెసరపప్పులోని సహజమైన పోషణ గుణములతో కూడినది.
ముందుగానే వండినది, కనుక మీ పాపాయి యొక్క సున్నితమైన జీర్ణశక్తికి అనుకూలమైనది.
ఫారెక్స్-పెరుగుదల కోసం రుచికరమైన విధానం.
Nutritious
Farex-veg
WITH CEREAL, VEGETABLES, DAL AND MILK

GX/41/244 TEL

అవసాగారు.

* * * * * * * * * *

ఆరోజు వుదయం అయిదన్నరకే లేపాడు శాస్త్రి వినాయకరావుని.

"లేచి నీళ్ళు పట్టు. ఇవాళ నీ వంతు" చెప్పాడు

"ప్లీజ్‌రా. ఎల్లుండి నేను పడతాను. చలిగా వుంది. నీవు పట్టు" బ్రతిమాలాడు వినాయకరావు

"పడితే పట్టు. లేకపోతే లేదు. తర్వాత లేపలేదంటే వూరుకోను."

శాస్త్రి మళ్ళీ ముసుగుతన్ని పడుకోవడంతో వినాయకరావుకి లేవక తప్పలేదు. రెండు బక్కెట్లు, స్టీల్ బిందెతో పంపు దగ్గరికి వెళ్ళాడు. అప్పటికే అక్కడ నీళ్ళకోసం సిద్ధంగా వున్నారు చాలామంది.

అందరికన్నా ముందర బిందెలో నీళ్ళు పట్టుకుంటూ ఆదిలక్ష్మి కనిపించింది ఆమె పక్కనే నాలుగు బక్కెట్లు, రెండు గంగాళాలు వున్నాయి ఆమెదయితేకాని తమకి నీళ్ళు పట్టే అవకాశం రాదని అర్థమైకున్న మిగతావాళ్ళు క్యూలో తమ పాత్రలని ఉంచి ఎవరి పనులు వాళ్ళు చేసుకుంటున్నారు.

ఆదిలక్ష్మి బిందె నిండేదాకా ఆగి చెప్పాడు వినాయకరావు.

"ఈ రెండు బక్కెట్లలో, ఈ చిన్న బిందెలో నీళ్ళు పట్టుకుని వెళ్తానండి"

"వాటిని క్యూలో వుంచండి" చెప్పింది ఆదిలక్ష్మి.

"క్యూలో వుంచితే వీటి వంతు వచ్చేసరికి నీళ్ళు రావు"

"ఆ సంగతి మీకు తెలిస్తే ఇంత ఆలస్యంగా వచ్చారేం? ముందే రావలసింది. మా అందరిదీ అయేదాకా ఆగండి."

"అంటే స్నానం చేయకుండా ఆఫీసుకి వెళ్ళమంటారా?" అడిగాడు వినాయకరావు అసహనంగా

"నేనలా అనలేదు"

"ఆగమంటే అంతేగా మీ వుద్దేశం"

ఆదిలక్ష్మి జవాబు చెప్పలేదు.

"మాట్లాడరే. మీరు జరగండి ముందు"

"జరగను. నీళ్ళు మీ కెంత ముఖ్యమో మాకూ అంతే ముఖ్యం" అంత గట్టిగా చెప్పింది ఆదిలక్ష్మి.

"ఛీ. ఛీ. వెధవ కొంప. వెధవ పంపు. ఇంటివాళ్ళలో ఒక్కరికీ మేనర్స్ లేదు"

"మమ్మల్ని తిడతారేం?- తిట్టాలని సరదాగావుంటే నీళ్ళివ్వని ప్రభుత్వాన్ని తిట్టండి. ఓట్లేసి గెలిపించారుగా."

"నేనేం గెలిపించలేదు"

"మరి నేను గెలిపించానా? మీలాంటివాళ్ళంతా నీళ్ళ సమస్యని అర్థం చేసుకోకుండా మా లావుగా ముందుకువచ్చి రెండోసారి కూడా గెలిపించారుగా"

"నేను తెలుగుదేశం అభిమానినికాని, ఎన్టీఆర్ అభిమానినికానీ కాదు"

"అయితే క్యూలో వుంచండి మీ బక్కెట్లని, బిందెని"

"అయితే నీళ్ళు పట్టుకోనివ్వనంటారు?"

"మావి నిండితేకాని పట్టుకోనివ్వను"

పళ్ళు పటపట కొరికాడు వినాయకరావు.

"మీ కోపం వినపడిందిలెండి గాని ఇక్కడ భయపడేవాళ్ళెవ్వరూ లేరు. వెళ్ళండి" చెప్పింది ఆదిలక్ష్మి

వినాయకరావు ఒక్క వుదుటున ఆమె పట్టి పెట్టుకున్న బిందెలోని, బకెట్లలోని నీళ్ళని తన వాటిలో కుమ్మరించుకున్నాడు.

"ఏయ్. ఇదేం పని?" అరిచింది ఆదిలక్ష్మి కోపంగా.

వంగి, వినాయకరావు నాలికతో తన బిందెలోని నీళ్ళని ఎంగిలి చేసి, రెండు చేతులతో రెండు బకెట్లు తీసుకుని గదిలోకి వెళ్ళాడు.

"ఏమ్మా? ఏమిటి అరుస్తున్నావ్?" రమణమూర్తి ఇంట్లోంచి బయటకివచ్చి అడిగాడు

ఆదిలక్ష్మి జరిగింది చెప్పింది

"ముందతని బిందెలోని నీళ్ళు తీసి మన బిందెలో పొయ్యి"

"ఎంగిలిచేసి వెళ్ళాడు నాన్నగారు.

"పీడమ్మా కడుపుకాల. ఎంత అప్రాచ్యుడు మనకి దాపురించాడు"

వినాయకరావు వచ్చి బిందె నందుకుని ఆదిలక్ష్మి వంక, రమణమూర్తి వంక చూసి చెప్పాడు వెళ్ళబోతూ...

"నన్ను నీళ్ళు పట్టుకోనివ్వకపోతే ఇలా చేస్తానన్నమాట"

'యు ఆర్ ఏ రోగ్. పచ్చి దొంగవి నీవు" అరిచింది ఆదిలక్ష్మి కోపంగా.

రోగ్ అంటే దొంగనికాదు అర్థం. దొంగన్నా రోగ్ అని కాదు అర్థం"

"ఒరేయ్ ఒరేయ్. ఒరేయ్. వినాయకం ఎన్నిసార్లు చెప్పాన్రా ఇంటాయనతో పోట్లాడద్దని" బయటకి పరిగెత్తుకు వచ్చాడు శాస్త్రి

"ఇంటాయనతో కాదు. ఇవాళ వెరైటీగా ఇంటాయన కూతురుతో" చెప్పాడు వినాయకరావు.

అతన్ని లోపలకి లాక్కెళ్ళాడు శాస్త్రి

"చూసారా నాన్నగారూ ఇతగాడి ఆగడం ఎలాగయినా ఇల్లు ఖాళీ చేయించే ఏర్పాటు చేయండి. లాయర్‌గారితో మాట్లాడండి" చెప్పింది ఆదిలక్ష్మి ముక్కుపుటాలు అదురుతూంటే.

"త్వరలో వాళ్ళ ఆట కట్టిస్తాను" భుజంమీది తువ్వాలుని దులిపి మళ్ళీ భుజంమీద వేసుకుని చెప్పాడు రమణమూర్తి.

ఆదిలక్ష్మికి పెళ్ళిలో వినాయకరావుకి కాఫీ గ్లాసు అందిస్తూండగా అతని చేతివేళ్ళు తగలడం వల్ల కలిగిన ఓ రకమయిన అనుభూతి ఆ క్షణంలో ఆ కోపంలో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది

కాని వినాయకరావు విషయంలో అలా జరగలేదు. ఆదింకా అతని మనసులో తాజాగానే వుంది.

* * * * * * * * * *

ఆ రోజు గురువారం. నిజానికి వినాయకరావు పుట్టిన రోజు ఆ రోజు కాదు. కాని శృతిని ఆహ్వానించడానికి, ఆమెని చూడటానికి ఆ అబద్ధం ఆడాడు. శాస్త్రితో సంగతి చెప్పాడు లంచ్ అవర్‌లో


'అలాగా గుడ్‌లక్ మొన్న ఫోన్‌లో మిస్ అయావు. ఇవాళయినా కలు" చెప్పాడు శాస్త్రి.

'అసలు వస్తుందో, రాదో?" అనుమానం వ్యక్తం చేసాడు వినాయకరావు.

"ఇలాంటి వ్యవహారాలు అనుమానాలతో మొదలవ కూడదు." గుడ్‌లక్ చెప్పాడు. "సైకిల్ మీ దెళ్ళకు. బావుండదు.'

ఓ గంట ముందే పర్మిషన్ తీసుకుని ఇంటికి వెళ్ళి, శుభ్రంగా స్నానం చేసి ఇస్త్రీ పేంట్, షర్ట్ తొడుక్కున్నాడు. దట్టంగా పౌడర్ పూసుకుని సెంట్ రాసుకున్నాడు. మడత నలగకుండా కుర్చీలో కూర్చుని టైం అవడం కోసం వేచి వున్నాడు. బయట కుర్చీలు తీసి లేచాడు వినాయకరావు.

ఆదిలక్ష్మి కూడా తల్లితో ఫ్రెండ్ పుట్టిన రోజు పార్టీకి వెళ్ళాలని చెప్పి తయారవ సాగింది. వినాయకరావు ఇంటికి తాళం వేసి బయలు దేరాడు. మరో



అయిదు నిముషాల్లో ఆదిలక్ష్మి బిర్లా టెంపుల్‌కి వై వి రావ్‌ని చూడటానికి బయల్దేరు తుందనగా సన్నగా చినుకులు పడసాగాయి అయిదు నిమిషాల్లో వర్షం పెరిగింది.

"ఇంత వర్షంలో ఏం వెళతావ్! మానేయ్" చెప్పింది కనక మహాలక్ష్మి

"వస్తానని చెప్పానే, వెళ్ళకపోతే బావుండదు "

"వర్షం వచ్చిందంటే ఎవరూ ఏం అనుకోరు నువ్వివ్వా లనుకున్న బహుమతి రేపు ఇవ్వచ్చు "

ఆటో లో బిర్లా టెంపుల్ బస్‌స్టాప్ దాకా వెళ్ళినా, రెయిన్‌కోటు లేదు కాబట్టి తడుస్తూనే కొండెక్కాలి అనుకుని వెళ్ళడం విరమించుకుంది ఆదిలక్ష్మి

రాత్రి ఎనిమిదిన్నర దాకా బిర్లా టెంపుల్‌లో శృతి కోసం ఎదురు చూసి తడిసి ముద్దయిన వినాయకరావు ఇంటికి చేరుకున్నాడు.

"వచ్చిందా?" అడిగాడు శాస్త్రి ఆసక్తిగా.

"రాలేదు వర్షం కదా!"



వినాయకరావు పెళ్ళి

ఇంకో సంవత్సరం దాకా పుట్టిన రోజనే అబద్ధాన్ని ఆడలేవు చక్కటి అబద్ధాన్నివర్షం వృధా చేసేసింది సానుభూతిగా చెప్పాడు శాస్త్రి

* * * * * * *

మర్నాడు వుదయమే ఫస్టు బస్‌లో దిగాడు వినాయకరావు మామయ్య షణ్ముగరావు సరాసరి వినాయకరావు ఇంటికి ఆటో వేసుకుని వచ్చేసాడు తనని నిద్ర లేపిన మామయ్యని చూసి ఆశ్చర్య పోయాడు వినాయకరావు

ఏంటిలా వచ్చావ్? కోర్టులో పనుందా? అడిగాడు లేచి కూర్చుని

నీతో నే పనుండి వచ్చాను చెప్పా డాయన

నీ వయసు పదేళ్ళు తగ్గినట్టని పిస్తోంది మామయ్యా ఆయన్ని దీక్షగా చూసి చెప్పాడు వినాయకరావు

జుట్టుకి రంగేసు కుంటున్నావా అని డైరెక్ట్‌గా అడిగి చావచ్చుగా అవును వేసుకుంటున్నాను ఏం తప్పా?

తప్పుగాదు మంచి పని చేసావ్ బాత్‌రూం లోకి వెళ్ళొస్తా నుండు మామయ్య

ఆ స్టవ్ కాఫీ కలుపుకో దానికేనా?

"అవును

ఆ సీసాలో ది కాఫీ పొడేనా?

అవును

పొద్దున్నే కాఫీ లేకపోతే తల నొప్పి నేనా పని చేస్తాను నువ్వు నీ పన్లు చూసుకురా

బ్రష్ చేసుకుంటూ వినాయకరావు ఆలోచించ సాగాడు ఆయన ఎందుకు వచ్చాడో అర్థం చేసుకో గలిగాడు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోవడం ఎంత మాత్రం తనకి ఇష్టం లేదు ఈ సమస్యని సామరస్యంగా పరిష్కరించడం ఎలా?

వినాయకరావు ఆలోచిస్తో సాగాడు నా కిష్టం లేదంటే ఎందు కిష్టం లేదంటాడు పల్లెటూరి పిల్ల చదువు లేదు అంటే కాలేంకరా కన్నోంకరా అయినా చదువు కాదు ముఖ్యం గుణం అంటాడు నాకు నాగరికం ముఖ్యం అంటా డతను పట్నవాసం చేస్తుంటే అదే అలవాటవు తుంది ముసలమ్మ కయినా అంటాడు మామయ్య అప్పటికే ఆయనకి తనకి కోపం రాజుకుంటుంది నా కిష్టం లేదంటాడు ఆ సంగతి చిన్నప్పుడే చెప్పచ్చుగా అంటాడు చిన్నప్పుడు ఇలాంటివి తెలీవుగా అంటాడు తను ఇప్పుడన్నీ తెలిసేంత పెద్దవా డయ్యావురా కుర్రకుంక అంటా డాయన

టవల్‌తో మొహం తుడుచుకుంటూ వచ్చిన వినాయకరావుతో షణ్ముగరావు చెప్పసాగాడు–

సుబ్బలక్ష్మి

నేనేం కుర్రకుంకని కాదు అన్నీ తెలిసేంత పెద్దవాణ్ణయ్యాను చెప్పాడు వినాయకరావు కోపంగా

అతని కోపానికి షణ్ముగరావు శాస్త్రితో పాటు వినాయకరావు కూడా ఆశ్చర్య పోయాడు అన్నీ ముందే వూహించుకుని తను అనవసరంగా కోపం పెంచేసు కున్నానని గ్రహించి సిగ్గుపడి అడిగాడు నెమ్మదిగా–

చెప్పు మామయ్య సుబ్బలక్ష్మి ?


సుబ్బలక్ష్మి పెళ్ళి గురించి నీకు వుత్తరం రాసాను ఇంతదాకా నీనించి జవాబు రాకపోవడంతో వుత్తరాల్లో కంటే స్వయంగా మాట్లాడటం మంచిదనుకుని వచ్చాను ఇంద కాఫీ తాగు చెప్పా డాయన గ్లాసు అందించి


నీ వుత్తరం ఏదీ అందలేదు మామయ్యా అబద్ధం ఆడాడు వినాయకరావు వెంటనే

అందక పోవట మేమిట్రా? స్టాంపులు సరిగ్గా అంటించి ఎడ్రస్ కరెక్ట్‌గా రాస్తేను

అలాగా? ఎందుకని మామయ్యా అయినా అందలేదు? అమాయకంగా







అడిగాడు వినాయకరావు.

శాస్త్రి ఇట్టే కనిపెట్టాడు వినాయకరావు అబద్ధాన్ని. వెంటనే షణ్ముగరావుతో చెప్పాడు వినాయకరావుకి సపోర్టుగా.

"నాకు అదే అర్థం కాలేదండి. నాతో మొన్ననే వినాయకం అన్నాడు... స్టాంపులు సరిగ్గా అంటించి, ఎడ్రస్ కరెక్ట్‌గా రాసినా మా మామయ్య వుత్తరం ఎందుకు అందలేదో అని."

"అది అందకుండానే నీ కెలా తెలిసిందిరా నేను నీకు లెటర్ రాసిన సంగతి?" అడిగాడాయన వినాయకరావు వంక గుచ్చి గుచ్చి చూస్తూ.

అతను శాస్త్రి వంక కోపంగా చూసి చెప్పాడు.

"సుబ్బులు రాసిన వుత్తరంలో ఆ సంగతి రాసింది."

"సుబ్బులు నీకు వుత్తరం రాసిందా? ఏమని?" ఆసక్తిగా అడిగాడాయన.

"గాజులు, రిబ్బన్లు లాంటివి కొని పంపమని."

"అంతవరకే రాసిందా?"

"అవును. అంతవరకే రాసిందని చెప్పాడండి." చెప్పాడు శాస్త్రి.

"అంతవరకే రాసింది." చెప్పాడు వినాయకరావు శాస్త్రి వంక కోపంగా చూస్తూ.

"నాకు తెలీకడుగుతాను. నీ కొచ్చిన ఉత్తరా లన్నింటి గురించి ఈ అబ్బాయికి చెప్తూంటావురా?" అడిగాడు షణ్ముగరావు.

"అది మా ఇద్దరికీ అలవాటండి. నా వుత్తరాల గురించి కూడా వినాయకానికి చెప్తూంటానండి." చెప్పాడు శాస్త్రి.

"లాంఛనంగా పెళ్ళి చూపులు జరగాలని శాస్త్రం. నీవు అక్కడికి ఎప్పుడు వస్తావో చెప్తే ఏ రోజు రావాలో చెప్తాను." ఆయన తన భుజాన వేలాడే పంచాంగం తీసి చెప్పాడు.

"ఇప్పట్లో శెలవలు దొరకవు మామయ్యా" చెప్పాడు వినాయకరావు.

"ఒక్క రోజుకి శెలవ దొరకదట్రా?"

"ఉహూఁ!"

శాస్త్రి మళ్ళీ ఆ అబద్ధానికి వత్తాసు పలకడం తన బాధ్యత అనుకున్నాడు.

"ఈ మధ్య ఏకంగా చాలా మంది పోయారండి. ఎల్. ఐ. సి. వుద్యోగం కదండి. వాళ్ళందరి లెక్కలు చూసి వారసులకి డబ్బు చెల్లించాల్సి వుంది. అందుకని శెలవ ఇవ్వరు."

"సరయితే...."

ఆయన పంచాంగం తిరగేసి చెప్పాడు.

"వచ్చే శుక్రవారం సాయంత్రం ఆరుంపావుకి నీకు, సుబ్బులుకీ పెళ్ళి చూపులు. ఆ రోజు వుదయం మేం సరాసరి ముదినేపల్లి వాళ్ళింట్లో దిగుతాం. నీవు ఆ సమయానికి వాళ్ళింటికి వచ్చేయ్. మీ నాన్న, అమ్మలు కూడా శుక్రవారం వచ్చే ఏర్పాటు చేస్తాను. తాంబూలాలు పుచ్చుకుందాం. ముహూర్తం తేది కూడా ఆ రోజు ఫిక్స్ చేసుకుందాం" చెప్పాడు షణ్ముగరావు.

"నా కిప్పుడే పెళ్ళి ఇష్టం లేదు మామయ్యా" చెప్పాడు వినాయకరావు.

"ఏం?"

"డిపార్ట్‌మెంటల్ పరీక్షలు పాసవ్వాలి. పెళ్ళయితే చదువు సాగదు."

"ఊరికినే పెళ్ళి చేసుకో చాలు. మిగతావన్నీ నీ సౌకర్యం ప్రకారం చేస్తాను. నీవేం వూరికే ఇదవక" చెప్పాడు షణ్ముగరావు.

"అది కాదు మామయ్యా..."

"శుభ కార్యం గురించి మాట్లాడుతుంటే ఇక నాకు అడ్డు చెప్పక."

"అది కాదండి..." శాస్త్రి ఏదో చెప్పబోయాడు.

"నువ్వసలు మాట్లాకడ" కసిరాడు ఆయన శాస్త్రిని.

ఆయన మొదటిసారే ఆ ఇంటికి రావడం. ఆ ఇంట్లో పెళ్ళికెదిగి వున్న ఆడపిల్ల ఒకత్తె వుండటం గమనించాడు. శాస్త్రి, వినాయకరావు ఆఫీసుకి వెళ్ళేలోగా ఏ విషయం చెప్పడానికి నోరెత్తినా 'ఇంక ఆ విషయం మాట్లాడద్దన్నానా' అని వాళ్ళని నోరు విప్పనివ్వలేదు.

ఇద్దరూ బయటకి వెళ్ళాక పక్క పోర్షన్‌లోని పూజారి శతభిషాన్ని అడిగాడు షణ్ముగరావు.

"ఆ పిల్ల పేరేమిటి?"

"ఆదిలక్ష్మి"

"అలాగా. ఇంకా పెళ్ళయినట్లు లేదు?"

"లేదండి. ఈ మధ్యే అక్క పెళ్ళయింది."

"మావాడు, ఆ అమ్మాయి ఏమన్నా...? ఊరికే అడగుతున్నాను అనుకోకండి. విషయం వుండే అడుగుతున్నాను."

'వాళ్ళిద్దరికీ వుప్పు, నిప్పు, నీళ్ళ దగ్గర, కరెంట్ కోసం, రేడియో పెద్దగా పెట్టడం' దగ్గర ప్రతి రోజూ దెబ్బలాడుకుంటూనే వుంటారు. అదీగాక ఆ అమ్మాయికి సంబంధం దాదాపు సెటిల్ అయిపోయినట్లే. ఎందుకడిగారు?"

"మా అమ్మాయిని వినాయకం కివ్వాలనుకుంటున్నాను."

"ఇవ్వండి. భేషుగ్గా సుఖపడుతుంది. మీ బంధువని చెప్పడం కాదు గానీండి, ఈ కాంపౌండ్‌లో నోట్లో నాలికున్న మగాడు వినాయకం ఒక్కడే."

"వాడితో నేనిట్లా అడిగానని చెప్పకండి."

"ఎంత మాట. నేను మీ వయసువాణ్ణేనా. ఆ మాత్రం లౌక్యం నాకు లేదంటారా?"

స్నేహితులిద్దరూ ఆఫీసుకి సైకిళ్ళ మీద వెళుతూ మాట్లాడుకోసాగారు.

నాటి పెళ్ళి ముచ్చట్లు

అరిగి పోయిన రికార్డులు!

నా పెళ్ళి రోజు నేను ఆహ్వానించిన ఫ్రెండ్స్, నా రచనలు ఆదరించిన హితులు, నే వ్రాసిన నాటకాలు ప్రదర్శిస్తున్న కళాకారులు, బంధువులు చాలామంది వచ్చారు. పెళ్ళి విజయనగరంలో గల లక్ష్మీపురం గ్రామంలో జరిగింది. అది మా అత్తవారి ఊరు. విడిది మా అత్త గారింటికి ఫర్లాంగ్ దూరంలోగల ఓ




దాబా యిల్లు. ముహూర్తానికి పురోహితులు, బ్యాండ్‌మేళం వగైరాతో బాటు, మైక్, లైటింగ్, రికార్డ్సు వేసే వారు బిజీగా ఉన్నారట. పూర్వం సినిమా రికార్డులు పెనం మీది మసాలా దోసెలలా ఉండేవి. ప్రతి రికార్డ్‌కి కీ యిస్తూ, పికప్‌కి ముల్లు సెట్ చేస్తూ, ఆ రికార్డ్ ప్లేయర్‌ని నడిపించాలి. ఇక చూస్కోండి ఆ రికార్డ్సు సవ్వడి. "కోతీ బావకు పెళ్ళంట. కోవి త్తోట విడిదంట" రికార్డ్ అయిపోయింది. దాని తర్వాత పాట పచ్చగడ్డి కోసేటి పడుచు పిల్ల నీ పైట కొంగు... నీ పైట కొంగు... నీ పైటకొంగు అంటుంది. ఆ అరిగి పోయిన రికార్డు మాటకేంగానీ పెళ్ళికని నీళ్ళు మోసుకొస్తున్న స్త్రీలు పదే పదే పైట చెంగులు చూసుకొనే వారు. మా ఫ్రెండ్స్ ఒకటే నవ్వు. నేను చిన్నగా అవమానం ఫీలయి, అతని దగ్గరకు వెళ్ళి అడిగాను. "ఏవయ్యా మంచి పాటలు ఏవయినా వేయరాదూ" అని. లేకేం ఉన్నాయండీ అంటూ మరో పాట వేశాడు ఆ పాట, "జగమే మాయ. బ్రతుకే మాయ. వేదాలలో సారం. సారం.. సారం... సారం...." అంటూంది. అదీ అరిగిపోవడం విని, నాలోని సారం, సహనం నిస్సారమయ్యింది.

ఇప్పటికీ ఎవరైన పెళ్ళిళ్లయినపుడు, రికార్డ్ గోల వినబడుతుంటే జోక్ చేస్తూ మా ఆవిడతో అంటాను. మన పెళ్ళినాటి రికార్డ్సుకన్నా యివేం గొప్పవి కావని. ఆ పాత పాటలు మా శ్రీమతి దగ్గర అభినయిస్తూ పాడుతుంటే, చుట్టు ప్రక్కల వాళ్ళు యింట్లో వాళ్ళు గొల్లున నవ్వుతుంటారు.

—టి. యస్. ఆనంద్,
యలమంచిలి

దూరదృష్టి

అది 1938వ సంవత్సరం మే నెల. వధువు మా మేనమామ కుమార్తె. రంగు నలుపు. కొంటి తనము. అందుచేత ఆమెను వివాహమాడుటకు నేను అంగీకరించలేదు. మానాయన గారి బలవంతం మీద వివాహము నిచ్చయమైనది. స్నాతకము తరువాత యేదో వంకతో (కాలకృత్యములు) నేను పలాయన ప్రయత్నము చేయగా, మా మేవత్త కుమార్తె పసిగట్టి నన్ను వెంబడించి ఆ ప్రయత్నము సాగనీయ లేదు. వివాహము జరిగినది. ఇప్పుడు నాకు 67 సంవత్సరములు. ఆమెకు 60. బహు సమర్థురాలు తొమ్మిది మంది సంతానముతో సంసారము అతి సమర్థవంతముగా తీర్చిదిద్ది నాకు సంఘములో ఒక స్థానము వచ్చుటకు కారణభూతురాలైన వ్యక్తి. నా జీవన జ్యోతి. శ్రమయెరుగని కష్టజీవి. త్యాగ




వినాయకరావు పెళ్ళి

"ఇలా ఇంటి మీదకి వచ్చి పడతాడనుకోలేదురా. ఆ రుబ్బు రోలంటే నాకసహ్యం", చెప్పాడు వినాయకరావు.

"అయితే తప్పించుకో."

"నో అంటే మా చుట్టాలంతా మన కొంపలో దిగి నా చేత శెలవ పెట్టించి, నన్ను వాయించేసి నేను 'సరే' అంటే కాని వదలరు."



ఇద్దరు కాసేపు మౌనంగా వుండిపోయారు.

"ఎవరికో మనసిచ్చానని చెప్పు" సలహా ఇచ్చాడు శాస్త్రి.

"ఎవరికని అడిగితే?"

ఇద్దరూ మళ్ళీ కాసేపు మౌనంగా వుండిపోయారు.

"సువర్చలకని చెప్పు."

"మన ఆఫీసులో టైపిస్టా?"

"అవును."

"ఆ అమ్మాయికంటే సుబ్బలక్ష్మి బెటర్. నవ్వితే కాస్త బావుంటుంది".

"మరింకెవరున్నారు? ఆదిలక్ష్మి?"

"బానే వుంటుంది. కాని ఆ అమ్మాయిని అడిగితే 'నాకేం తెలీదు అలాంటిదేం లేదు' అనచ్చుగా".

"నిజమే".

మళ్ళీ కాసేపు మౌనం.

"శృతి?" అడిగాడు శాస్త్రి.

"శృతా?"

"అవును. శృతి పేరు చెప్పు. నీకెలాగూ ఆ అమ్మాయంటే ఇష్టం కదా?"

"ఇష్టమే అనుకో. ఆ అమాయి ఎవరో, ఎక్కడుంటుందో, ఎలా వుంటుందో కూడా మనకి తెలీదుగా".

"తెలుసుకో".

ఆలోచనగా చూశాడు వినాయకరావు శాస్త్రి వంక.

"అంతేనంటావా?" అడిగాడు కాసేపాగి.

ధని. మా సంతానానికి ఆరాధ్య దైవము. మా నాయనగారి దూరదృష్టి ఇప్పటికి నాకు అబ్బురమగుచుండును.

-లొల్ల సీతారామాంజనేయులు,
వరంగల్



తలచుకొంటె నవ్వు

పెళ్ళి పందిరినిండా మావారి ఫ్రెండ్స్‌తో కిటకిటలాడి పోతుంది. అంతా పట్టుబట్టి మమ్మల్ని కుర్చీల్లో కూర్చోపెట్టి వారు తెచ్చిన గిఫ్ట్స్ మావారి చేతిలో పెట్టి విప్పమన్నారు.

తప్పుతుందా! అన్నట్టు ముఖంపెట్టి విప్పటం మొదలుపెట్టారు. అందులో ఏముందో నన్నే టెన్షన్ కనురెప్ప కూడ పడనీయటంలేదు. పాపం మావారు అలసి పోతున్నారు కాని! లోపల వున్నది ఏమిటన్నది తెలియటం లేదు. విప్పిన పేపర్సు గుట్టగా తయారయింది.

విప్పరా! చిట్టితండ్రి అని ఫ్రెండ్స్ ఉత్సాహ పరుస్తున్నారు. విప్పిన తరువాత బయటపడిన వస్తువుల్ని చూసి పందిరి మార్మోగేలా నవ్వులు, తప్పట్లు. మాకు పుట్టబోయే బేబికి అడ్వాన్సుగా ఉగ్గుగిన్ని, పాలపీక. ఇప్పటికీ పెళ్ళి రోజు వచ్చిందంటే ఉగ్గుగిన్ని తీసి చూసుకుని ఆ స్మృతులు నెమరు వేసుకుంటు నవ్వుకొంటాము.

– బండి అంజలీదేవి
జయేశ్వరరావు,
కలవపాముల (కృష్ణా)

బంతులాటలో దురద గుండాకు!

మా పెళ్ళి రోజు తమాషా తలంచుకుంటే ఇంకా నవ్వు ఆగదు. 1985 మే 17 మంచి ఎండలు. ముహూర్తం మధ్యాహ్నం 2–10 నిమిషములకు. పెళ్ళి తంతు అవ్వగానే వసంతాలు ప్రారంభించారు. నేను మావాళ్ళు చెప్పిన విధముగా తనపై పూలబంతిని వేగముగా విసిరాను. తను నాపై వేగముగా వేసినది. దానితో ఆ బంతి క్రింద పడినది. మా బావ మరిది మరల ఇంకో బంతి తెచ్చి యిచ్చినాడు. దానిని పట్టుకొని బలంగా విసిరినాను. అప్పటికే దురద ప్రారంభ మయినది. అందులో దురదగుండ ఆకు వుందని తెలిసింది. ఆపైన గంట వరకు దురద బాధ తగ్గలేదు. ఇప్పటికి ఆ సంఘటన తలంచుకుంటే మాకు భలే నవ్వు వస్తుంది.

– దేవగురు గణేష్,
సామర్లకోట





అలవాట్లో పొరపాటు!

అవి మాకు క్రొత్తగా పెళ్ళయిన రోజులు. మా శ్రీవారికి టెలిఫోన్స్ శాఖలో ఉద్యోగము. ఒక రోజు ఏమైనదంటే, ఆయనగారు ఆఫీసుకు వెళ్ళడానికి సిద్ధపడుచుండగా, తన మిత్రుడు వచ్చి పిలిచారు. ఆ విషయాన్ని మా వారితో చెప్పాను. అప్పుడు వారు హడావిడిగా "వచ్చేస్తున్నాను. "లైన్" లో ఉండ"మన్నారు. ఆ మాటవిని నేను మరియు . వచ్చిన వారి స్నేహితుడు కాసేపు నివ్వెర పోయాము. మా వారు ఆ మాటను ఆఫీసులో ఎక్కువగా ఉపయోగిస్తుంటారట. వారు వివరంగా చెప్పిన తర్వాత మేము చాలా సేపు నవ్వుకున్నాము.

-చల్లపల్లి స్వర్ణముఖి,
తాడేపల్లిగూడెం

"ప్రస్తుతానికి అంతేనంటాను."

"ఒకవేళ ఆ అమ్మాయి వప్పుకోకపోతే?"

"ఆ అమ్మాయి నిన్ను చూసాక నీతో ప్రేమలో పడితే? ఆ అవకాశం కూడా వుందిగా. ఎవరికి తెలుసు దేముడు నీ చేతిలో ఏం రాసాడో. నీవు ఎవర్నో ఒకర్ని ప్రేమించా నంటేగాని మీ వాళ్ళతో గట్టిగా 'నో' అనలేవు. సుబ్బులు నచ్చలేదంటే ఆ అమ్మాయి జీవితంలో నీ మొహం చూడకపోవచ్చు. ఓ బంధువుని ఎందుకలా దూరం చేసుకోవడం?"

"ఎందుకో నువు చెప్పింది నిజమేననిపిస్తోందిరా శాస్త్రి.

"అయితే త్వరపడు. శుక్రవారం అట్టే దూరంలో లేదు" చెప్పాడు శాస్త్రి.

ఇద్దరూ ఆఫీసు చేరుకోవడంతో సైకిళ్ళని స్టాండ్‌లో వుంచి, తాళాలు వేసి, తమ తమ సెక్షన్స్‌లోకి వెళ్లారు.

"హలో! గుడ్ మార్నింగ్" సువర్చల పలకరించింది నవ్వుతూ.

"గుడ్ మార్నింగ్" విష్ చేసాడు వినా యకరా వు.

తన సీట్‌లో కూర్చున్నాక ఓ అరఠావు సైజు కాగితం తీసి రెండే రెండు వాక్యాలు రాశాడు.

హైదరాబాద్,

కుమారి శృతిగారికి,

మిమ్మల్ని అర్జెంట్‌గా కలవాలి.


ఈ ఉత్తరం అందగానే వెంటనే ఫోన్ చేయగలరా?

మీ,
వై. వి. రావ్

వై. వి. రావ్,
పోస్ట్‌బాక్స్ నెంబర్– 9909, హైదరాబాద్– 500001.

దాన్ని కవర్లో పెట్టి అతికించి చిరునామా రాసి పోస్ట్ చేసాక వినాయకరావు మనసు కొద్దిగా ప్రశాంతంగా మారింది. హాయిగా పని చేసుకో సాగాడు.

(ఇంకావుంది)



రుణం

మాడుగుల కృష్ణకుమారి

పేషంట్లతో కిటకిటలాడుతోంది బిందు నర్సింగ్‌హోమ్. ఉదయం నుంచి ఎడతెరపి లేకుండా పేషంట్లను ఓపికగా చూస్తోంది డాక్టర్ బిందుమాధవి.

పది గంటల టైములో కాస్త తీరిక దొరకటంతో రిలాక్స్ అవటంకోసం కాఫీ త్రాగుతోంది.

హడావిడిగా వచ్చిన నర్సు ఎవరో యాక్సిడెంట్ పేషంట్‌ను తెచ్చారన్న వార్త తెలిసింది.

వస్తున్నాను హడావిడిగా లేచింది డాక్టర్–

బల్లమీద అచేతనంగా పడివున్నాడు ఆ వ్యక్తి పొట్టి ఖాకీ నిక్కరు, బాగా మాసిపోయి రంగు తెలియని చేతులున్న బనియను, ఎండి శుష్కించిన బలహీనమైన శరీరం.

తలకు చుట్టుకున్న మురికి తువ్వాలు రక్తంతో తడిసి ముద్దయింది. ఆ తువ్వాలు తొలగించి గాయాన్ని క్లీన్‌చేసి రెండుచోట్ల కుట్లువేసింది.

మోచేతులకు తగిలిన గాయాలకు మందువేసి ప్లాస్టర్స్ వేసింది. చేతులు క్లీన్‌చేసుకొని టవల్‌తో చేతులు తుడుచుకుంటున్న ఆమెకు–

యాక్సిడెంటయిన వ్యక్తి పేరు రిక్షా అప్పన్నని, రెండో ట్రిప్ పిల్లల్ని కాన్వెంటుకు తీసుకు వెడుతున్న సమయంలో యాక్సిడెంట్ జరిగిందని తెల్సింది.

ఇంజక్షన్ చేసే సిరంజ్ బయటకు తీస్తున్న డాక్టరు వులిక్కిపడి ఓసారి పరీక్షగా అతనివైపు చూసింది.

పీక్కుపోయిన దవడలు, ముడతలుపడ్డ ముఖంలో ఏవో పోలికలు అస్పష్టంగా కదలాడసాగాయి.

ఆ అప్పన్నే, ఈ అపన్న కాదుకదా అనుకుంది.

మరికొంతసేపు పక్కనే నిలబడి అతడి ముఖంలోకి చూస్తుండిపోయింది.

బాధగా మూల్గుతూ అస్పష్టంగా ఏదో అంటున్నాయతని పెదవులు. పూర్తిగా అర్థం కాకపోయినా పిల్లలు, స్కూలు అన్న మాటలు మాత్రం తెల్సినాయి డాక్టరుకి.

అప్పు డామెకు ఖచ్చితంగా అన్పించింది ఆ అప్పన్నే ఈ అప్పన్నని.

అప్పన్నకి ఎప్పుడు స్పృహ వస్తుందా అన్న ఆరాటంతో పక్కనే కుర్చీ లాక్కొని కూర్చుంది.

రెండు గంటలవరకు భోజనమయినా చెయ్యకుండా ఒక రిక్షామనిషి దగ్గర కూర్చుని క్షణ క్షణానికి చూస్తున్న డాక్టరు వైఖరి అర్థంకాని నర్సు ఆయోమయంలో పడిపోయింది.

తదేకంగా అప్పన్న ముఖంలోకి చూస్తున్న బిందుమాధవి మనసు ఒక్కసారిగా వెనక్కు పరుగెత్తింది.

* * *

"బిందు త్వరగా అన్నం తిన్నమ్మా! అప్పన్న వచ్చేస్తాడు. మళ్ళా అలస్యం అవుతుంది" కూతుర్ని కేకవేసింది దుర్గ.

భోజనం పూర్తిచేసి సాక్స్ తొడుక్కుంటున్న బిందుకి అప్పన్న రిక్షా గంట వినబడనే వినబడింది.

"బిందమ్మా బేగిరావాలి" అన్నాడు అప్పన్న బెల్ మోగిస్తూ.

"వస్తున్నా నుండు అప్పన్నా" అంది చిరుకోపంగా బిందు.

"నా తల్లి బేగి రావాలి. ఇయ్యాల పరీచ్చ వుంది మర్చిపోయావా?" అన్నాడు.

బిందు స్కూల్‌బేగ్, కారియర్ తీసుకుని రిక్షాలో పెట్టి, "పద్మమ్మా నువ్వెప్పుడు ఎక్కుతావు తల్లీ నా బండి" అన్నాడు రెండేళ్ళ పద్మని ముద్దాడుతూ.

"వచ్చే ఏడు ఇది కూడా వస్తుందిలే అప్పన్నా" అంది దుర్గ నవ్వుతూ.

'అ మ్మా టాటా! పద్మా టాటా' అని తల్లికి చెల్లెలికి చెప్పి రిక్షా ఎక్కింది బిందు.

రిక్షా సందు తిరిగేవరకు చూస్తుండిపోయింది దుర్గ.

అప్పన్నంటే ఎందుకో తెలియని అభిమానం దర్గకి. మరే రిక్షా అతను పిల్లల్ని అంత నమ్మకంగా తీసుకువెళ్ళడని ఆమె నమ్మకం. సాధారణంగా మిగిలిన రిక్షావాళ్ళు స్కూల్ వదిలే సమయానికి వస్తారు. కానీ అప్పన్న నివాసం మాత్రం ఎప్పుడూ స్కూల్ దగ్గరే.

ఏ సమయంలో స్కూల్ వదిలితే ఆ టైములో పిల్లల్ని యిల్లు చేరుస్తాడు.

ఓసారి సెకండ్‌క్లాసులో వున్నప్పుడు బిందు పక్క పిల్లలతో కలసి నడిచి ఇల్లు చేరింది.

అంతే స్కూల్లో బిందు లేకపోవటంతో అప్పన్న గుండె ఆగిపోయింది. అదురుతున్న గుండెలతో ఇంటికి చేరాడు. ఇంటి దగ్గర బిందుని చూశాకగానీ అతడి మనసు శాంతించ లేదు.

"ఇంకెప్పుడూ ఇలా సేయకు తల్లీ" అని బిందుకు చెప్పి, పక్క పిల్లల్ని మందలించాడు ఎందుకు బిందుని నడిపించారని.

దుర్గ కూడా కూతుర్ని కేకలువేసింది.

ఇప్పుడు బిందు 5వ క్లాసుకి వచ్చింది.

"అప్పన్నా నీ కెవరు లేరా? అస్తమానం స్కూల్ దగ్గరే వుంటావు?" అనడిగింది అప్పన్నని.

"ఓ కొడుకున్నాడమ్మా! నా 'అడది పోయిన కాడ్నించి, అళ్ళ ముత్తవ్వదగ్గరే పెరుగుతున్నాడు" అన్నాడు నవ్వుతూ.

"అప్పన్నా రిక్షాకి చుట్టూరా ఈ తాడే యెందుకు కడతావు?" అనడిగింది పద్మ.

"మీరు చిన్న పిల్లలు కదమ్మా! పడిపోకుండా వుండాలని" అన్నాడు.

రోజూ తను ఎందరో పిల్లల్ని స్కూల్‌కు తీసుకువెడుతున్నా, ముద్దుగా బొద్దుగా వుండే బిందంటే ఎంతో ప్రాణం అప్పన్నకి.

వయసు పెరిగేకొద్ది బిందుకి కూడా అప్పన్నంటే ఏదో తెలియని అభిమానం పెరగసాగింది.

మిగతా బండ్లవాళ్ళయితే రైల్వేబ్రిడ్జ్ యివతల ఆపి పిల్లల్ని వెళ్ళమంటారు. కానీ అప్పన్న అలాకాదు. అందర్నీ చెయ్యిపట్టుకుని మరీ అవతలకు దింపుతాడు.

ఎవరికి ఏ చిన్న దెబ్బ తగిలినా, తను గిలగిలలాడిపోతాడు. ఎండయినా, వానయినా తనకి జ్వరం వచ్చినా సరె ఒక్కరోజూ కూడా సెలవుపెట్టడు. టైముకల్లా పిల్లల్ని స్కూల్‌కి చేరుస్తాడు. స్కూల్లో ఎవరు ఏది మెర్చిపోయినా జాగ్రత్తపరిచి వాళ్ళకి అందజేస్తాడు.

తా మిచ్చే డబ్బు ఎటుపోతోందో కానీ పిల్లల్ని క్షేమంగా చేరుస్తున్నాడు.

అదే కొండంత ధైర్యం దుర్గకి, భర్త నారాయణకు.

"అమ్మా! ఈ రోజు అప్పన్న ఏం చేశాడో తెల్సునా?" అంది రిక్షా దిగుతూనే బిందు ఫిర్యాదుగా.

"ఏం చేశాడమ్మా?" అంది దుర్గ.


"ఉదయం నా పుట్టిన రోజని అందరితో పాటు చాక్లెట్లు యిచ్చాను. తినొచ్చుకదా! తినకుండా ఈ పద్మ కిచ్చాడు" అంది చెల్లిలివైపు కోపంగా చూస్తూ.

"ఏం అప్పన్నా" అంది దుర్గ.

"పద్మమ్మ స్కూల్డపడి ఏడుస్తోందమ్మా! అందుకే

దాచివుంచి యిచ్చాను. ముసలాడ్ని నా కెందుకమ్మా ఈ బిళ్ళలు. ఎవరన్నా యిచ్చినా వుంచి పిల్లలకే యిస్తాను."

"అయితే అందుకు శిక్షగా అప్పన్న కీ రోజు మనింట్లో భోజనం" అంది కిలకిలా నవ్వుతూ బిందు.



"బిందు అర్ధరేసిందిగా తప్పదింక అప్పన్నా" అంది దుర్గ.

"ఏటో నమ్మా మీరు మీ అభిమానం" అన్నాడు సిగ్గుగా అప్పన్న.

★ ★ ★

ఆవేళకి వారం రోజులనుంచి ముసురుపట్టి ఒకటే వర్షంగా వుంది.

రాత్రి పదిగంటలయింది.

ఒళ్ళెరగని జ్వరంతో వున్న బిందుని చూస్తుంటే భయంగావుంది దుర్గకు. సమయాన్కి నారాయణ కూడా లేడింట్లో. కేంపుకు వెళ్ళాడు.

సాయంకాలం టెంపరేచరు చూసిన డాక్టరు పదకొండు దాటాక జ్వరం జారకపోతే మాత్రం తన క్లినిక్‌కి తీసుకురమ్మన్నాడు.

జ్వరం తగ్గే జాడ కన్పించకపోగా మరింత పెరుగుతోంది. జ్వర తీవ్రతతో ఏదేదో మాట్లాడుతోంది బిందు.

ఈదురుగాలి, వానతో బయట ప్రళయంగా వుంది.

ఈపరిస్థితిలో రాజమండ్రి స్టేషను నుంచి భారత బొమ్మ దగ్గర కంటే మాటలా?

ఒంటరిగా ఈ వానలో పిల్లలో తను....

తల్చుకుంటేనే భయంగా వుంది దుర్గకు.

కూతిరి పరిస్థితి చూస్తుంటే ఓవైపు ఆందోళనగా వుంది. గాబరాగా లేచి పక్కింటివాళ్ళ తలుపుతట్టి పరిస్థితి చెప్పింది.

"మావారు అమితమైన తల నెప్పితో పడుకున్నారు. ఎలా లేపడం? అయినా ఈ గాలి వానలో ఎలాబాబు" అని సమాధానం కోసం కూడా చూడకుండా తలుపు మూసుకుందావిడ.

నిజంగా ఏడుపే వచ్చింది దుర్గకి.

అప్పటికి నాల్గుసార్లు వచ్చివెళ్ళాడు అప్పన్న పిల్లకి ఎలా వుందని. తొమ్మిది గంటల ప్రాంతంలో ఆఖరిసారిగా వచ్చినప్పుడు తనే చేప్పింది "ఈ గాలి వానలో మళ్ళీ రాకు. బిందుకి కొత్త మాత్రలు వేశాను. జ్వరం పోతుందిలే" అని.

పాపం! అలాగే అని చెప్పి వెళ్ళాడు.

ఇప్పుడేం చేయాలి? తలుపు తీసి బయటకు చూద్దామన్నా ధైర్యం చాలటంలేదు.

క్షణక్షణానికి టెంపరేచర్ పెరిగిన గుర్తుగా కూతురి మూల్గు ఎక్కువయిపోతోంది.

ఆక్షణంలో తలుపు తట్టిన శబ్దం వినబడింది.

తన భ్రమేమో – అన్న అనుమానంతో ఆగినా మళ్ళీ శబ్దం అవటంతో తీసింది.

ఎదురుగా అప్పన్న!

వానకు తడిసి నీళ్ళోడుతున్న అప్పన్న.

ఒక్కసారిగా విషయం చెప్పి బావురుమంది దుర్గ.

"భయపడకండమ్మా ఆస్పటాలికి ఎడదాం" అన్నాడు.

"ఈ గాలి వానలో అంత దూరం" అంది అనుమానంగా.

'మరేం ఫర్వానేదు" అని బిందుని దుప్పటితో సహా ఎత్తుకున్నాడు.

అదురుతున్న గుండెలో పద్మని తీసుకుని తలుపు లాక్ చేసింది దుర్గ.

ఈదురుగాలికి రోడ్డుమీద ఒక్కపిట్టకూడా లేరు. కరెంటు ఫెయిలవడంతో రోడ్డంతా చిమ్మచీకటిగా



దానం తెచ్చిన దీనత్వం

ఇంగ్లాండ్‌లో 1567–1640 మధ్య కాలంలో సర్ విలియం అలెగ్జాండర్ ఎరల్ ఆఫ్ స్టర్లింగ్‌గా ఉండేవాడు. అప్పటి బ్రిటిష్ ప్రభువైన 1వ జేమ్స్‌కి ఈయనంటే తగని అభిమానం. ఆ అభిమానాన్ని మాటల్లో కాకుండా క్రియాపూర్వకంగా చూపించాలనుకున్నాడు. 1621 సెప్టెంబర్ 29న ఒక దాన పత్రం రాసి ఇచ్చాడు. దాని ప్రకారం నోవాస్కోషియా, మొత్తం కెనడా అలెగ్జాండర్‌కి చెందుతాయి. ఈ భాగాలు, దానికి సంబంధించిన ద్వీపాలు, అగాధాలు, నదులు, అడవులు, గనులు అన్నీ ఆయన సొంతమే. ఆ కొత్త ప్రదేశంలో నగరాలు, పట్నాలు, గ్రామాలు నిర్మించుకోవచ్చు. కోర్టులను, ఆఫీసులను ఏర్పరచుకోవచ్చు. సొంతంగా కరెన్సీని ముద్రించుకోవచ్చు. అంటే సర్వసత్తాక సార్వభౌమ్యమన్నమాట. అయితే దానం అంటే అగౌరవపరచినట్లుంటుందని దీని ధర కేవలం ఒక స్కాటిష్ పెన్నీగా నిర్ణయించి, దానిని క్రిస్టమస రోజున చెల్లించమని రాశారు. ఇలా ఇచ్చిన భూభాగం వైశాల్యం, బ్రిటన్‌కి ప్రపంచంలో ఇతర చోట్ల వున్న కాలనీల మొత్తం వైశాల్యం కంటే ఎక్కువే. జేమ్స్ ప్రభుత్వ అభిమానం అంతటితో ఆగలేదు. ప్రస్తుతం యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని ఉత్తర భాగంలోని అత్యుత్తమ ప్రదేశాలను కూడా ఆ తర్వాత ఇచ్చాడు.

అయితే "అదృష్టవంతుడ్ని చెరపలేరు–దురదృష్టవంతుడ్ని బాగు చేయలేరు." అన్న సామెత అలెగ్జాండర్ విషయంలో అక్షరాలా నిజమయింది. ఇంత ఘనంగా లభించిన భూభాగాన్ని అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో, ఆ రోజుల్లో 10 లక్షల డాలర్లని పెట్టుబడిగా పెట్టాడు. అయితే ఆ డబ్బు చాలకపోవడమే కాక చేసిన ప్రయత్నం పూర్తిగా విఫలమయింది. చివరికి పూర్తిగా దివాళా తీసి చేతిలో చిల్లి గవ్వ లేకుండా దిక్కులేని చావు చచ్చాడు అంతటి ఎరల్.

– కె. ఆర్. కె. మోహన్

వుంది.

అప్పన్న బలమంతా వుపయోగించి బండిని ముందుకు తొక్కుతున్నాడు.

ఆ గాలివానలో ఒక్కడుగు ముందుకు వెళ్ళటాన్కి గగనంగా వుందీ.

చలి శరీర్రాన్ని కొరికివేస్తోంది, కాలువల్లాటి రోడ్లమీద తను దిగి బండి నడిపిస్తూ ఎట్లాగో అస్పటలు చేర్చాడు అప్పన్న.

అంత రాత్రివేళ వచ్చిన వాళ్ళని చూసి ఆశ్చర్యపోయాడు డాక్టరు.

రెండు ఇంజక్షన్స్ యిచ్చిన డాక్టరు మరోదాని కోసం చూశాడు. లేదు.

ఫ్రిజ్‌లో చూశాడు. అక్కడా లేదు.

"అర్జంటుగా ఈ ఇంజక్షన్" అన్నాడు దుర్గకి ప్రిస్క్రిప్షన్ కాగితం ఇస్తూ డాక్టరు.

ఆ కాగితం తా నందుకుని వేగంగా వెళ్ళాడు అప్పన్న.

ఋణం

కళ్ళప్పగించి చూడటం తప్ప డబ్బివ్వాలన్న ఆలోచన కూడా రాలేదు దుర్గకి.

మరో అరగంటకల్లా చేతో ఇంజక్షన్‌తో ప్రత్యక్షమయ్యాడు.

బిందుకి ఇంజక్షన్ చేస్తూనే "ఇంత రాత్రివేళ ఎక్కడి నుంచి తెచ్చావోయ్?" అనడిగాడు డాక్టరు.

"రాజమండ్రి స్టేషనుకాడ కొట్టువాళ్ళింట్లో లేపి తెచ్చానండి. అయ్యా డాక్టరుబాబు మా బిందమ్మకి ఫర్వాలేదుగా" అన్నాడు.

ఆ సమయాన్కి తీసుకువచ్చారు కాబట్టి అంతా సవ్యంగా జరిగింది. తెల్లారి పాప నింటికి తీసుకు వెళ్ళచ్చు."

ఆ సమయంలో దుర్గకి అప్పన్న సింహాద్రి అప్పన్న లాగే కన్పించాడు.

అతడివైపు ఆప్యాయంగా చూస్తూండిపోయింది.

"ఏమవుతాడండి యితను మీకు?" అనడిగిన డాక్టరు ప్రశ్నకు సమాధానంగా....

"మా పాలిటి దేముడు" అంది దుర్గ కళ్ళు తుడుచుకుంటూ.

అర్ధంకానట్లు చూశాడు డాక్టరు.

* * *

"అప్పన్నా ఒళ్ళు తెల్సిందా? నెప్పులన్నీ బాగా తగ్గాయా?" అని ఆప్యాయంగా అడుగుతున్న డాక్టరు మాటలకు నోరు తెరుచుకుని చూశాడు అప్పన్న.

ఏం అప్పన్నా గుర్తు రాలేదా? నీ రిక్షాలో బిందు అనే అమ్మాయిని, రైల్వేకాన్వెంటుకు తీసుకు వెళ్ళేవాడివి రాజమండ్రిలో" అంది నవ్వుతూ.

ఒక్క క్షణంపాటు నీలం రంగు యూనిఫారంలో బొద్దుగా వున్న ఓ పాప రూపం కదలాడిందతని మనసులో.

ఆ స్థానంలో యవ్వనంలో వున్న అందాల అమ్మాయి.

"అమ్మా బిందూ! ఎంత పెద్దదానివయినావు తల్లీ. నాన్నగార్కి ట్రాన్స్‌ఫర్ అయి వెళ్ళిపోయారు. అప్పుడే ఆఖరుసారి చూశాను. బాగున్నావాఅమ్మా. నా బిందు తల్లి డాక్టరయ్యిందా! చెల్లాయి ఎక్కడుందమ్మా?" అన్నాడు ఆనందంతో కళ్ళు తడుపుతుంటే.

"చెల్లాయి యిక్కడే లా చదువుతోంది. అవును ఇంత ముసలితనంలో కూడా ఇంకా రిక్షా తొక్కుతున్నావా?" అంది ఆశ్చర్యంగా.

"ఏం చెయ్యనమ్మా! నా కొడుకు లారీ యాక్సిడెంట్‌లో పోయాడు. కోడల్ని. మనవల్ని పోషించాలిగా. అందుకే ఈ బండి తప్పింది కాదు."

"మళ్ళీ ఈ జలమలో నిన్ను కళ్ళచూస్తాననుకోలేదమ్మా. పెళ్ళిచేసుకున్నావా తల్లీ?" అని ఆప్యాయంగా అడుగుతుంటే సిగ్గుగా తలవూపింది బిందు అవును అన్నట్లుగా.

చూడు అప్పన్నా! రేపట్నుంచి నువ్వు బండి తొక్కటం మానెయ్యాలి తెల్సిందా?"

"మరి నా వాళ్ళమ్మా?"

"నీ కోడలేమన్నా చదువుకుందా?"

"పదో కలాసు సదివిందమ్మా."

"అయితే విను. నీ కోడలికి నా ఆస్పటల్లో నర్సు వుద్యోగం ఇస్తున్నాను. నువ్వు నా దగ్గరే వాచ్‌మన్‌గా వుండాలి. అంతేకాదు రేపట్నుంచి నీ మకాం, నా ఔట్‌హవుస్‌కు మార్చు. తెల్సిందా?" అంది చిరునవ్వుతో.

అమ్మా బిందు! ఈ ముసలాడిమీద ఎంత దయ తల్లీ నీకు! నీ ఋణం తీర్చుకోలేనమ్మా" అని చేయ్యెత్తి నమస్కరిస్తున్న అప్పన్నని వారిస్తూ....

"దీవించవలసిన చేతులు నమస్కరించకూడదు అప్పన్నా. నా చిన్ననాటి వర్షం రాత్రి నువ్వు నన్ను రక్షించకపోతే నీ ఋణం తీర్చుకునే అవకాశం నాకు దక్కేదికాదు." అని చెమర్చిన కళ్ళను కర్చీఫ్‌తో అద్దుకుంది బిందు.

ఎందుకో ఈ ప్రేమ లేఖ!

ప్రియమైన విద్య,

అబ్బ- ఈ వెన్నెల- ఎంత బాగుంది!- లోకం సగం నిద్రపోతోంది- నీవు గుర్తుకు వచ్చావు అందుకే ఈ లేఖ- నీకీ లేఖ వ్రాయాలంటే- అదోలాగుంటుంది. నీ పేరు చాలా బాగుంటుంది రెండక్షరాల పేర్లే బలే వింతగా ఉంటాయి. ఆశ- అందరికీ ఉండేదే- ప్రేమ-చాలా అరుదుగా దొరికేది- శాంతి- ఎవరికీ లేనిది- ఎప్పుడూ ఉండనిది- దేశం- ఎవరికీ పట్టనిది- విద్య- అందరూ కోరుకునేది- ఇలా రెండక్షరాల పేర్లని గురించి ఎంతైనా వ్రాయవచ్చు- నీ పేరు చెబితే ఎంతో గౌరవం- నాకు తెలిసినంత వరకు నీవెందరినో మార్చావు- నీ శక్తి చాల గొప్పది- భగవంతుడు- ఒక్కొక్కరికి ఒకో విధంగా ప్రత్యక్షమౌతాడని చెబుతారు- అది నాకు తెలియదు కాని- నీవు- నాకు ఎప్పుడూ కొత్తగానే ఉంటావు- ఎందుకని? అది స్త్రీల ప్రత్యేకత ఏమో!- నీకు గుర్తుందో లేదో- మనం బాల్య స్నేహితులం- నీవు నా ఆరాధ్య దేవతవు- అందుకే నన్ను పిచ్చివాడనుకుంటారు- అనుకోనీ! ఒకరోజు- నా జీవితంలో మరపురానిది- నేను రోడ్డు మీద- తల వంచుకొని- వెళుతున్నా- ఎక్కడ నుంచి ఊడి పడ్డావో- ఏం అలా ఉన్నావని అడిగావు- ఏం లేదన్నాను- ఏం చేస్తున్నావని అడిగావు- ఎం.ఎ. పాసయ్యాను- ఏం చేయాలో తోచటం లేదన్నాను- నీవు నవ్వావు- నీవు నవ్వింది నాకర్థం కాలేదు- ఎం.ఎ. చదివి ఏం చేయాలో తెలియకపోతే- నీ చదువు దండగ గదా! అన్నావు- అలా మాట్లాడుకుంటూ మీ ఇంటికి చేరుకున్నాం- అప్పుడూ ఇలాగే వెన్నెల- నీ మాటలు నన్ను ఎంతో మార్చాయి- నీ ఆశయాలు- ఆలోచనలు- నన్నెంతో ఉత్తేజపరిచాయి- ఆనాటి నుండి నా జీవితమే మారిపోయింది- అందుకే నీవంటే నాకంత భక్తి.


మొన్నీమధ్య సత్యం వచ్చాడు. నా గురించి నీవు దిగులు చెందుతున్నావని చెప్పాడు. డబ్బును బట్టి నాణ్యత కొలిచే మధ్య తరగతి మేధావులు ఎక్కువైన ఈ కాలంలో ఇంకా ఆశయాలతోనే జీవిస్తున్నానా లేక అందరిలాగా మారిపోయానా అని ఆందోళన చెందుతున్నావని చెప్పాడు. నీ కా భయం అక్కర్లేదు. ఇన్నేండ్లనుండి నన్ను చూస్తున్నావు. నాలో ఏమైనా మార్పు ఉన్నదా? నీ పేరు చెప్పుకొని ఎందరో ఎన్నో చేస్తున్నారు. కాని నేను అప్పుడు, ఇప్పుడు, ఎల్లప్పుడూ నీ ఆశయాల అడుగుజాడలో నే పయనిస్తానని మాట ఇస్తున్నాను. అందుకే ఇన్నేళ్ళు జీవించాను.

నాలుగు హాస్టల్సు, పెద్ద ప్రయోగశాల, గ్రంధాలయము - అనుభవం గల అధ్యాపకులతో నడుస్తున్నది రవి కళాశాల - బ్రాడీపేట - గుంటూరు. తొమ్మిది నుండి ఇంటర్ వరకు ఇంగ్లీషు, తెలుగు మీడియములలో శిక్షణ. ఎన్నో వేలమంది చేరి చూసి మెచ్చిన సంస్థ. కష్టమే ఫలిస్తుంది. సత్యమే జయిస్తుంది. ఈ సూత్రాలే మా నేత్రాలుగా విద్యా సేవ చేస్తున్న సంస్థ.

ఉంటా.

మీ,

సి. వి. యస్. ధన్



కొత్త సీరియల్ ప్రారంభం!



"కూ! కూ!" తీయగా అరుస్తోంది కోయిల. తల ఎత్తి చూసాడు సారథి.

మళ్ళీ ఆలాపించింది. పిట్ట కొంచెం కూత ఘనం అంటే ఇదే కాబోలు. అంత చిన్న ఆకారం నుండి ఎంత చక్కని రాగం వెలువడుతోంది.

వత్తుగా పెరిగిన మామిడి చెట్ల గుబురులో కూర్చుని తన పనిలో తానుంది కోయిల.

"బాబుగారూ!" పాలేరు సారథి దగ్గరగా వచ్చాడు. సారథి చూపు చెదరింది.

"మిమ్మల్ని చినబాబుగారు పిలుస్తున్నారు" కబురు అందించి తలపాగా చుట్టుకుంటూ వరిమడి వేపుగా వెళ్ళి పోయాడు అతను.

సారథికి అక్కడ నుండి కదలాలని పించలేదు. ఎంత చక్కని తోట. ఎత్తైన మామిడి చెట్లు. ఒక పక్కగా వరిమడి, మరో పక్కగా గులాబీ, కనకాంబరం తోట ఉంది. ఇంత మంచి ఆస్తికి వారసుడైన ఆనంద్ ఎంత అదృష్టవంతుడు. చల్లని సాయంకాలం ఈ మామిడి చెట్ల కింద ఆ కోయిల పాటలు వింటూంటే తనకు చక్కని భావావేశం కలుగుతోంది. తనతో కొన్ని వైట్ పేపర్స్ తెచ్చి ఉంటే చక్కని కథ ఒకటి రాయగలిగి ఉండేవాడినేమో అనిపిస్తోంది.

"ఏరా సారథీ! మళ్ళీ నీ ఊహాలోకంలోకి వెళ్ళావా?" ఆనంద్ వచ్చి కుదిపాడు.

ఉలిక్కిపడి చూసాడు సారథి.

"ఈ తోట చాలా బాగుంది ఆనంద్!" పరవశంగా అన్నాడు సారథి.

"ఏడ్చావులే, ఈ భయంకరమైన నిశ్శబ్దం నేను భరించ లేను. నీకెలా నచ్చిందో?"

అవును నిజమే. ఆనంద్ భరించలేడు. అతనికి ఎప్పుడూ సందడి కావాలి. అతని వెంట ఎప్పుడూ ఎవరో ఒకరు ఉండాలి.

"రా, రా! అక్కడ మా నాన్న మన కోసం పనసకాయ కోయిస్తున్నారు పద."

ఇద్దరూ తోటలోపలగా ఆనంద్ తండ్రి సుబ్బారావు గారి దగ్గరకు వచ్చారు.

"రండబ్బాయిలూ! తియ్యని పనస తొనలు" అంటూ పాలేరు చాకుతో



విడదీసిన పనసకాయలో నుండి ముత్యాల్లా కనిపిస్తున్న పసుపు పచ్చని తొనలు తీసి అరటి ఆకుల్లో వేసి సుబ్బారావుగారు ఆనంద్‌కు, సారధికీ అందించారు.

ఆకుపచ్చని అరిటాకులో పసుపు పచ్చని తొనలు నిగనిగలాడుతూ నోరూరిస్తున్నాయి. ఆనంద్ నాలుగు తొనలు తిని మిగిలినవి ఆకుతో సహా అక్కడ అరుగుమీద పెట్టేసాడు.

సారధి మాత్రం తన ఆకులో ఉన్న తొనలు వదలకుండా మొత్తం తిన్నాడు. ఎంతో తీపిగా, ఇంకా తినాలనిపించేట్టు ఉంది వాటి రుచి. తొనల్లో నుండి వచ్చిన పనస గింజలు అరుగుమీద పెట్టాడు.

"నాన్నా! మేం వెళ్ళేప్పుడు రెండు పనసకాయలు పట్టుకు పోతాం. సారధికి చాలా ఇష్టంలా ఉంది" ఆనంద్ సారధిని చూసి నవ్వుతూ అన్నాడు.

"అలాగేలేరా!" సుబ్బారావు గారు వాగ్దానం చేసారు.

చీకటి పడేవరకు తోటలో పచార్లు చేసి ఆనంద్ ఇంటికి వచ్చారు.

ముచ్చటైన చిన్న డాబా ఇల్లు అది. ఇంటి ఆవరణలో ఏపుగా కొబ్బరి చెట్లు పెరిగి ఉన్నాయి. ఆ చెట్ల నిండా గుత్తులుగా కొబ్బరి బోండాంలు వేలాడుతున్నాయి.

వాకిట్లో ట్యూబ్ లైట్ వెలుగుతోంది.

వీళ్ళను చూస్తూనే ఆనంద్ తల్లి రాజేశ్వరి నవ్వుతూ ఎదురు వచ్చింది. నుదుట పావలా కాసంత కుంకుమ బొట్టుతో లక్ష్మీదేవిలా ఉంది.

"పెదబాబూ! ఫలహారం తేనా?" కొడుకును అడిగింది.

ఆనంద్ అక్కడే ఉన్న మడత మంచం వాల్చుకుని పడుకున్నాడు.

"అమ్మా! నీ ఫలహారాలకు ఒక నమస్కారం! నాకేం వద్దు" ఆనంద్ వినుగ్గా,

ఇది హాసం
హాశ్రీ
సమర్పణ

అగ్ని గుండంలో మండిపోతున్న న్యాయదేవతకు అర్పిస్తున్న అక్షర నీరాజనం....

'క్యాబరే డాన్సర్'తో పరిశోధనాత్మక నవలకి శ్రీకారం చుట్టి

'అరణ్యనేత్రం'తో వెండి తెర జీవిత వాస్తవాలను విశ్లేషించి

'నక్షత్ర సమరం'తో ఫైవ్‌స్టార్ హోటల్ మేడల నీడలలో


మగ్గిపోతున్న వ్యధార్తుల జీవితాలను వెలుగులోకి తెస్తున్న

నవ యువ నవలా రచయిత
నేర పరిశోధనా శాస్త్రంపై చేస్తున్న
ప్రచండ యాగం...

చల్లా సుబ్రహ్మణ్యం
సైకో - ఎనలిటికల్ థ్రిల్లర్

"పవిత్ర పాపి"

వచ్చే వారమే ప్రారంభం!





రచయిత్రి పరిచయం

ప్రియమైన పాఠకులకు నమస్సులు

నా మొదటి నవల "వసంత గీతం" 1986లో సీరియల్‌గా ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురింపబడింది. నా తొలి నవలనే సీరియల్‌గా ఆంధ్ర సచిత్ర వార పత్రిక వేసుకోవడం నాలోని రచయిత్రికి ఉత్సాహం, ఊపిరి పోసింది. పేరు పడిన రచయిత (త్రు) లకే కాదు కొత్త వారికి కూడా ఎప్పుడు అవకాశం ఇచ్చే ఆంధ్ర సచిత్ర వారపత్రిక అంటే నాకు ఎంతో అభిమానం, గౌరవం ఉన్నాయి. ఆంధ్ర పత్రిక ప్రచురణలు అయిన సినిమా రంజనిలో "యాక్సిడెంట్", కలువ బాలలో "మనిషికో చరిత్ర" సీరియల్స్‌గా ఈ మధ్యనే వచ్చాయి. దిన పత్రికలో "నిర్దోషి" డైలీ సీరియల్‌గా గత ఏడాది ప్రచురింపబడింది. ఇవి కాక అప్పుడప్పుడుగా మొత్తం 16 కథానికలు ప్రచురింపబడ్డాయి. ఈ సీరియల్ "మరో మలుపు" కూడా మీకు నచ్చుతుందని ఆశిస్తున్నాను. నా ఊహల పందిరి అల్లుకోవటానికి నాకు అన్ని విధాలా సహకరిస్తున్న నాదైవానికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను. ఆంధ్ర పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి హృదయ పూర్వక కృతజ్ఞతలు.

ఈ "మరో మలుపు" సీరియల్ నవలలోని పాత్రలు, సంఘటనలు కేవలం కల్పితం. ఏ వ్యక్తినీ, ఏ సంస్థనూ ఉద్దేశించి రాసినది కాదు అని మనవి చేస్తున్నాను.

శుభాకాంక్షలతో

—దేవినేని ఉష

మరో మలుపు

అన్నాడు.

అన్నీ ఉన్నా తినే యోగం ఉండదు కాబోలు. ఆనంద్‌కు ఆకలి తక్కువ. తల్లి ప్రేమతో పెట్టే పలహారాలు అతనికేం రుచించవు. చేదుగా ఉండే విస్కీ కోసం అతని నాలుక అర్రులు చాస్తుంది. కొబ్బరి బోండాం నీళ్ళల్లో బీర్ కాస్త కలుపుకుని తాగితే ఆ రుచిలో అతనికి ఎంతో హాయిగా ఉంటుంది.

అయితే కొడుకు అలవాట్లు ఇప్పటి వరకు తల్లీ, తండ్రికీ తెలియవు.

"నువ్వు తినకపోతే పోయావు. ఈ బాబు అన్నా తినడా?" అంటూ ఆవిడ లోపలకు వెళ్ళి ప్లేట్ నిండా నువ్వు ఉండలు, పూతరేకులూ, కారప్పూస తీసుకు వచ్చింది.

సారథి కూడా ఆనంద్ పక్కనే కూర్చున్నాడు.

ప్రతిదీ ఆనంద్ తినకుండా తనే తినాలంటే సారథికి మొహమాటంగా ఉంది. అలా అని ప్రేమతో పెట్టే వాటిని తినకుండానూ ఉండలేడు. సారథి మధ్య తరగతి సంసారం నుండి వచ్చాడు. సిటీలో ఇరుకైన బ్రతుకులు బ్రతికే అతని తల్లీ, తండ్రి సారథికి కటువైన జీవితం అలవాటు చేసారు.

"నాకూ వద్దండీ" మొహమాటంగా తిరస్కరించాడు.

"తీసుకో బాబూ! మా వాడెప్పుడూ ఇంతే" ఆవిడ అంటూ కాఫీ తేవాలని లోపలకు వెళ్ళింది.

"ఏరా ఫూల్! నేను వద్దన్నానని నువ్వూ వద్దు అంటున్నావా? తీసుకో" ఆనంద్ లేచి కూర్చుని స్నేహితుడిని కసిరాడు.

"వద్దురా!" సారథి అన్నాడు.

"ఓ. కే. నేను తీసుకుంటాను. నువ్వు తీసుకో" అంటూ గుప్పెటితో కారప్పూస తీసుకున్నాడు. సారథికి ఇక తప్పలేదు.

ఆ రాత్రి ఆనంద్ భోజనం చేయలేదు. అందరి బలవంతం వల్ల సారథి కొద్దిగా అన్నం తిన్నాడు.

"అమ్మా! రేపు కోడిని కోయించవే" ఆనంద్ సారథి పక్కన కూర్చుని తల్లిని కోరాడు.

"కోడేం ఖర్మ! నువ్వు కడుపునిండా తినాలే కానీ మీ అమ్మ మేకనే కోయిస్తుంది" సుబ్బారావుగారు అన్నారు.

"ఏది కోసినా పేరు వాడిదీ, తిండి మీది" రాజేశ్వరమ్మ భర్తపై ఛలోక్తి విసిరింది.

"రేపు నేనసలు అన్నం తినను లేవే!" ఆయన నవ్వుకుంటూ వరండాలోకి వెళ్ళిపోయాడు.

ఆనంద్, సారథి డాబా మీదకు వచ్చారు. వెన్నెల విరగ కాస్తోంది. అప్పటికే పాలేరు డాబా మీద రెండు పరుపులతో పక్కలు వేసాడు.

చెరో పరుపు మీదా వాలి కబుర్లు చెప్పుకున్నారు. అరగంట గడిచింది.

"ఇప్పుడే వస్తాను" ఆనంద్ లేచి కిందకు వెళ్ళాడు. ఆనంద్ పది నిమిషాలకు తిరిగి వచ్చాడు.

అతని చేతిలో మెరుస్తోంది. విస్కీ బాటిల్. సారథి మొహంలో బాధ తారటలాడింది.

"ఆనంద్! కనీసం ఇక్కడైనా అది వదిలేయరా" ప్రాధేయ పడ్డాడు.

"దాన్ని నేను వదిలినా నన్ను అది వదలదురా! అబ్బ పొద్దుటి నుంచి ఇది లేకపోయేసరికి నాలుక పీక్కు పోయిందిరా!" అంటూ సీసా మూత తీసి రెండు పెగ్గులు తాగాడు ఆనంద్.

సీసాలో నుండి అతని గుండెలోకి కంఠం ద్వారా దిగుతున్న ద్రవాన్ని చూస్తూ నిస్సహాయంగా ఉండిపోయాడు సారథి. ఆనంద్‌ను ఆజ్ఞాపించేంత సాహసం అతడిలో లేదు. అంతేకాదు ఆనంద్ తన వ్యక్తిగత అలవాట్లలో ఎవ్వరికీ ఎంత మాత్రం చనువు ఇవ్వడు.

బాటిల్ సగం అయింది. దాన్ని దిండు కింద దాచాడు ఆనంద్.

"గుడ్‌నైట్!" అంటూ పరుపు మీదకు వరిగి పోయాడు.

మీగడ పెరుగులతో, పూత రేకుల తీయదనంతో పచ్చగా మెరుస్తోంది ఆనంద్ మొహం ఆ వెన్నెల కాంతిలో. కోటేరు ముక్కూ, వెడల్పైన నుదురు, నుదురు కింద ఎత్తుగా ఉన్న కళ్ళు, బలిష్టమైన ఛాతీ పొడుగాటి చేతులూ, కాళ్ళు మన్మథుడిలా ఉన్న ఆనంద్‌నే తదేకంగా చూసాడు సారథి. ఆనంద్ నుండి వస్తున్న విస్కీ వాసన మాత్రం సారథికి వెగటు అనిపిస్తోంది.

రాజకుమారుడిలాటి ఆనంద్‌కు ఈ మత్తు పానీయాల అలవాటు శాపం అనిపించింది.

సారథికి ఎంత సేపటికి నిద్ర రాలేదు. అంతటా నిశ్శబ్దం అలముకుంది. చల్లగాలికి కొబ్బరి ఆకుల సడి వినిపిస్తోంది. టైమ్ చూసాడు పన్నెండు

కావస్తోంది. అతని మనసు ఆనంద్‌తో ఏర్పడిన పరిచయపు రోజుల్లోకి వురికింది.

* * * * * *

సారథి తండ్రి గవర్నమెంట్ ఆఫీస్‌లో చిన్న గుమాస్తా. ఆయనకు లంచాలు అంటే భయం. కాకాపట్టి ప్రమోషన్స్ తెచ్చుకోవడం అసలు రాదు. దాంతో ఆయన ఉద్యోగం ఎదుగూ బొదుగూ లేకుండా ఉండిపోయింది. ఇద్దరు మగపిల్లలు, ఒక ఆడపిల్ల ఆయన సంతానం. భార్య విమల దగ్గర కూడా ఎంత మాత్రం గడుసుదనం లేదు.

ఆ వచ్చే జీతం రాళ్ళ మీదే పిల్లలను ఎలాగో పెంచి పెద్ద చేసారు. మొదటివాడు సారథి. అతను ప్రస్తుతం బి. ఎస్. సి. చేస్తున్నాడు. అమ్మాయి ప్రమీల ఇంటర్ సెకండియర్, మూడోవాడు శ్రీనివాస్ నైన్త్ చదువుతున్నారు. ఎటూ వాళ్ళు ఉండేది వైజాగ్ కాబట్టి హాస్టల్ ఖర్చులు లేకుండా కాలం నెట్టుకొస్తున్నారు. వైజాగ్ సిటీలో అన్నిటికీ కటకటగానే ఉంటుంది. సారథి తండ్రి ప్రకాశంగారు చివరికి స్వంత కొంప కూడా ఏర్పరచలేక పోయారు. ఆయన నీతి నిజాయితీలను అందరూ చేతగానితనంగా కట్టేసి ఆయన్ని కొద్దిగా హేళనగా మాట్లాడుకుంటారు.

తన రిటైర్ అయితే వచ్చే సొమ్ముతో కూతురి పెళ్ళి చేయాలని ఆయన ఆలోచన. ఈ లోగా ఇద్దరు కొడుకులకూ చదువు చెప్పిస్తే ఆ చదువే వాళ్ళకూ, తమకూ కూడు పెడుతుందని అనుకుంటుంటారు.

సారథిలో సునిశిత దృష్టి ఉంది. తండ్రి స్వభావం అతనికి తెలుసు. తండ్రి దగ్గర జీతం తప్ప పై డబ్బులు పట్టే చాకచక్యం లేదని అతను వయసు వస్తున్న కొద్దీ గ్రహించ గలుగుతున్నాడు. అతనికా గ్రహింపు వచ్చిన దగ్గర నుండి పరిస్థితులతో రాజీపడి పోసాగాడు. తల్లి ఏది పెడితే అదే తినేవాడు. ఇది కావాలి అని తండ్రిని ఏనాడూ అడిగేవాడు కాదు.

అన్నయ్యను చూసి ప్రమీల, శ్రీనివాస్ కూడా ఒబ్బిడి నేర్చుకున్నారు. ధనం ఎక్కువ ఇవ్వక పోయినా ముత్యాల్లాంటి పిల్లలను ఇచ్చినందుకు ప్రకాశం, విమలమ్మ మురిసి పోయేవారు.

ఇరుగూ, పొరుగులోనూ, బంధువర్గంలోనూ, మిత్ర కుటుంబాలలోనూ ఆ ముగ్గురు పిల్లలకూ మంచి పేరు ఏర్పడింది. ఇరుగూ, పొరుగూవారు ఎవరైనా తమ పిల్లలను కోప్పడాలంటే విమలమ్మ పిల్లలను చూసి బుద్ధి తెచ్చుకోండి అంటూ తమ పిల్లలను హెచ్చరించేవారు.


సారథి కాలేజీలో కూడా ఎంతకు అంతే అన్నట్టు ఉండేవాడు. ఒకరి విషయంలో జోక్యం చేసుకునే వాడు కాదు. అతని చెల్లెలు ప్రమీల కూడా ఆ కాలేజీలోనే చదువుతోంది. కాలేజీ అవగానే అన్నా చెల్లెలు కలసి వెళ్ళి పోయేవారు. ప్రమీల కూడా అన్నగారికి లానే మౌనంగా ఉండేది.

దాంతో కాలేజీలో వీరిద్దరికీ "మౌనగీతం" అని నిక్‌నేమ్ పెట్టారు. సారథికి అది తెలిసినా పట్టించుకోలేదు. ఆ మాట అతను కనీసం చెల్లెలికి కూడా చెప్పలేదు.

సారథి సెకండియర్ బి. ఎస్. సి. లోకి వచ్చాడు. అతని ప్రవర్తనలో మార్పులేదు. చదువులో అతనే ఫస్ట్. లెక్చరర్స్‌కి అతనంటే ఎంతో గౌరవం. పగలు కాలేజీలో గడిపినా సాయంత్రం ఇరుగూ, పొరుగూ పిల్లలను చేర్చి ట్యూషన్ చెప్పేవాడు. ప్రమీల కూడా కాసేపు అన్నగారికి సాయపడేది. ఆ ఖర్చు కాకుండా అతనికి స్కాలర్‌షిప్ వచ్చేది. దాంతో అతను డబ్బు సమస్యా లేకుండా చదవసాగాడు.

అటువంటి అతని నిర్లిప్తపు జీవితంలోకి ఆనంద్ పెనుగాలిలా దూసుకు వచ్చాడు. సారథిని చైతన్యవంతమైన జీవితంలోకి లాక్కువచ్చాడు.

ఆనంద్ చాకులాటి యువకుడు. జీవితంలో జరిగే ప్రతి సంఘటనన్ని ఒక ఆటగా భావిస్తాడు. సాహసంతో అతను ఏ పనైనా చేస్తాడు. అందులో వచ్చే కష్టనష్టాలను లెక్క చేయని స్వభావం అతనిది. టెన్త్‌క్లాస్‌కే అతనికి సిగరెట్టు,



కొద్దిగా మందు పుచ్చుకోవడం అలవాటు అయింది. అది ఇంట్లో తెలీయకుండా మాత్రమే.

ఆనంద్‌ది రాజమండ్రి దగ్గర ఒక పల్లెటూరు. ఆ వూళ్ళో అతని తండ్రి సుబ్బారావు గారికి కొంత పొలం, స్వంత డాబా ఇల్లు, కావలసినంత పలుకుబడి ఉంది. ఆయనకు ఆనంద్ మొదటి సంతానం. అతని తరువాత ఆడపిల్ల ఉంది. ఆమె పేరు జ్యోతి. ఆమెకు పెద్దగా చదువు లేదు. కారణం ఆ పల్లెటూర్లో స్కూల్ టెన్త్ వరకే ఉంది. అందులో నే జ్యోతి ఎనిమిది వరకూ చదువుకుంది.

ఆ తరువాత ఏడు ఆమె పెద్దమనిషి అయింది. దాంతో సనాతన సాంప్రదాయాలు వంట బట్టించుకున్న ఆమె తల్లి రాజేశ్వరి కూతురిని స్కూల్ మానిపించి పనీ, పాటా నేర్పసాగింది.

ఆనంద్ మగపిల్లవాడని అతన్ని మాత్రం హైస్కూల్ చదువు చివరి వరకూ చదివించారు. ఆనంద్‌కు కొన్ని దురలవాట్లు ఉన్నా చదువులో చురుకుగానే ఉంటాడు. అతడికి బద్దకం ఎక్కువ. ముందునుంచీ పాఠాలు బట్టీపట్టడం అంటే విసుగు. పరీక్షలు ఒక వారం ఉందనగా బాగా చదివేవాడు. అంతే ఫస్ట్ క్లాస్ కాకపోయినా మామూలుగా పాసయ్యేవాడు. అలా హైస్కూల్ చదువు గట్టెక్కించాడు.

టెన్త్ పాసయ్యాడు. సుబ్బారావుగారు కొడుకుని ఇక పొలం చూసుకోమన్నారు. రెండు రోజులు పొలం వెళ్ళాడు.

అందుకు ఆనంద్ ఒళ్ళు సహకరించలేదు. రెండు రోజులకే అతని ఒళ్ళు పులిసి పోయింది. "అయ్య బాబోయ్!!" అనుకున్నాడు.

ఇది లాభం లేదు. ఎలాగో తండ్రిని ఒప్పించి కాలేజీలో చేరాలనుకున్నాడు. జాలీగా లైఫ్ గడపాలి కానీ ఈ మట్టీ, బురదలో ఏముంది అనిపించింది.

వెంటనే తండ్రి దగ్గర తన ప్రపోజల్ బైట పెట్టాడు. ఆయన మొదట నిర్లక్ష్యంగా ఊరుకున్నాడు. కానీ ఆనంద్ వత్తిడి పడలేక సరేనన్నాడు. దాంతో ఆనంద్ ఎగిరి గంతేసాడు.

ఆ వూళ్ళో కాలేజీ లేదు. కాబట్టి పైవూరికి వెళ్ళాలి. పైవూరు వెళితే హాస్టల్‌లో ఉండాలి. దానికి డబ్బు ఖర్చు అవుతుంది.

ఒక్క కొడుకుని హాస్టల్‌లో పెట్టి చదివించలేక కాదు కానీ ఆనంద్‌ని చూడకుండా తల్లీ, తండ్రీ ఇద్దరూ ఉండలేరు. అది అసలు కారణం.

ఆనంద్ పట్టిన పట్టు విడువలేదు. తండ్రి ప్రమేయం లేకుండానే వైజాగ్‌లో కొన్ని కాలేజీలకు అప్లికేషన్స్ పెట్టాడు.

చివరికి ఎలాగైతేనేం ఆనంద్ తండ్రిని ఒప్పించి వైజాగ్ వచ్చి కాలేజీలో ఇంటర్‌లో జాయిన్ అయ్యాడు.

సుబ్బారావుగారు వచ్చి ఫీజులవీ కట్టి కొడుకుని హాస్టల్‌లో చేర్పించారు.

రెండు రోజులు కొడుక్కి జాగ్రత్తలు నూరిపోసాడు.

ఆనంద్ కషాయం మింగినట్టుగా ఈ చెవితో విని ఆ చెవితో వదిలేసాడు.

మూడో రోజు సుబ్బారావుగారు వెళ్ళిపోయారు.

హాస్టల్‌లో ఒక్కొక్కరే విద్యార్థులు చేరసాగారు. ఆనంద్ అందరితో దోస్తీ కలిపాడు. హుషారైన అతని స్వభావానికి అందరూ అతని శిష్యులు అయారు. ఆనంద్ తల్లి తన కోసం ఎంతో ప్రేమతో కష్టపడి చేసి ఇచ్చిన సున్నుండలు, పాలకోవాలూ, పూతరేకులూ అన్నీ అందరికీ ఫలహారం పెట్టేవాడు. దాంతో అతని స్నేహితులు ఎక్కువయారు.

ఆదివారం బైటకు వెళ్ళి అలవాట్లు కలసిన స్నేహితులతో బీరు తాగేవాడు. కరువు తీరా భయం అనేది లేకుండా సిగరెట్లు తాగేవాడు. అలాగే చదువులో కూడా శ్రద్ధగానే ఉండేవాడు.

ఆ చదువు సరిగా సాగకపోతే ఇలా ఇంటికి దూరంగా ఉండి స్వేచ్ఛా జీవితం గడపటానికి వీలు కాదని అతని భయం.

ఆనంద్ సెక్షన్‌లోనే సారథి కూడా ఉన్నాడు. ఆ ఇద్దరి అలవాట్లకు చాలా దూరం ఉంది. సారథి ఇతరులపై ఆసక్తి చూపేవాడు కాదు. దానికితోడు విచ్చలవిడిగా సంచరించే ఆనంద్ అంటే అతనికి అసలు సదభిప్రాయం లేదు.

వారిద్దరికీ స్నేహం విచిత్రంగా కలసింది.

ఆ రోజు ఆదివారం. ఆనంద్ పన్నెండు గంటలకు భోజనం చేసి బైటకు వచ్చాడు. ఆ రోజు అతనితో పార్టీ ఎంజాయ్ చేసే ఫ్రెండ్ రాలేదు. ఒకతనికి జ్వరం. మరో అతనికి తల్లికి బాగా లేదని లెటర్‌వస్తే అతను వూరు వెళ్ళాడు. దాంతో ఆనంద్ వంటరిగానే బైటకు వచ్చి బార్‌లో దూరాడు.

మొదట ఒక బాటిల్ బీరు ఆర్డర్ చేసాడు. మళ్ళీ మనసు మార్చుకున్నాడు. విస్కీ తాగితే ఎటువంటి కిక్ వస్తుందా? అని ఆలోచించాడు. విస్కీ ఇంత వరకూ తాగలేదు.

బేరర్‌ని వెనక్కి పిలిచాడు. విస్కీ సీసాకు ఆర్డర్ ఇచ్చాడు.

జేబులో డబ్బు చూసాడు. ఫరవాలేదు. సరిపడినంత ఉంది. సుబ్బారావుగారు నెల నెలా కొడుకు కోసం డబ్బు అవసరాన్ని మించి ఎక్కువగానే పంపిస్తున్నారు. పరాయి చోట కొడుకు ఇబ్బంది పడకూడదని.

ఆయన పంపే ఆ ఎక్కువ డబ్బు ఆనంద్ ఇలా సద్వినియోగం చేస్తున్నాడు.

ఒక రెండు గంటలు గడిచింది. ఆనంద్‌కి విస్కీ మత్తు తలకెక్కింది.

బిల్ చెల్లించి బైటకు వచ్చాడు. ఇలా హాస్టల్‌కు వెళితే బాగుండదని అతని మెదడు పొరల్లో ఎక్కడో అనిపించింది.

ఎలాగో అక్కడకు దగ్గరలో ఉన్న పార్కులోకి వచ్చాడు. టైమ్ మూడు గంటలు కావస్తోంది. ఎండ తీవ్రత తగ్గుముఖం పడుతోంది. పార్కులో చెట్ల కింద నీడలు విస్తరిస్తున్నాయి. మెల్లగా వెళ్ళి మట్టి చెట్టుకింద ఉన్న సిమెంట్ బెంచీ మీద కూలబడ్డాడు, అతని కనులు మత్తుగా సోలిపోతున్నాయి. బీర్‌ను మించిన మత్తు విస్కీ ఇచ్చింది. అలాగే సోలిపోయి బెంచీ మీద పడుకుని నిద్రపోయాడు.

(ఇంకా ఉంది)

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఏ. వి. ఎస్. ఆర్. హైదరాబాదు

★ మీ మీద ఇంకో కేసు వేస్తే?

● వేయండి. నిండా మునిగిన వాడికి చలేమిటి?!

★ మీరేం రాయడం లేదు. కారణం అడగొచ్చా?

● ఓపిక లేక! కొన్ని రకాలు రాయలేక!!

జె. ఎస్. పి. ఎస్. భట్టిప్రోలు

★ సెన్సారు సభ్యులకు వుండ వలసిన అర్హతలు ఏమిటి?

● సెన్సారు రూల్సు లాగే యివీ చాలా ఫ్లెక్సిబుల్. అంచేత ఇవీ అని చెప్పడానికి లేదు.

డి. ఎస్. ఎస్. తుని.

★ స్త్రీల బ్రతుకులకు స్వేచ్ఛ లేదని అంటూండగా విన్నాను. స్త్రీ స్వేచ్ఛ అంటే ఏమిటి? మీ ఉద్దేశ్యంలో స్త్రీ స్వేచ్ఛ అంటే ఏమిటి?

● తనకు నచ్చిన పనిని తన పద్ధతిలో చేయ కల్గడం కూడా స్వేచ్ఛే. సాధారణంగా స్త్రీలు- ప్రతి పనీ- ఎవరికో నచ్చేలా ఎవరో చెప్పినట్లు, చేయడమే గాని తమ కిష్టమైనట్టు చేసే అవకాశమే లేకుండా వున్న వాళ్లే. చిన్న చిన్న విషయాల దగ్గర నుంచి – జీవితంలో అతి ముఖ్యమైన వాటిలో సహితం – ఆమెకు స్వంత నిర్ణయం చేసుకునే – అవకాశం వుండదు. ఇది ఏ పురుషాధిక్య సమాజంలో నైనా వుండే సమస్యే. నేడు స్త్రీలు – చదివి ఉద్యోగం చేసి సంపాదించుకుంటూ – ఆర్థికంగా ఎవరి మీదా ఆధారపడక పోయినా కూడా- బానిస బ్రతుకులు సాగిస్తున్నారంటే – వారికి విద్య- ఉద్యోగం, ఆర్థిక ఆదాయం కూడా ధైర్యం యివ్వడం లేదని- అనుకోవాలి. స్వేచ్ఛ ఎవరో యిచ్చేది కాదు. మనకి ఉన్నదే. వాడు కోవడం అలవాటు తప్పింది. అలవాటు చేసుకోవాలి. ఎదురు దెబ్బలు తగులుతాయి. వాటిని లెక్క చేయడం మానెయ్యాలి.

కె. ఎస్. పి. మైలవరం

★ మన దేశంలో జరుగుతున్న కలుషిత రాజకీయాలు, మతం పేర కుమ్ములాటలు- ఇవన్నీ అంతరించే రోజు వస్తుందా?

● రాదు.

ఎ. ఎస్. కాశీబుగ్గ

★ ఈ దేశంలో దళితులకు స్వతంత్రం రాలేదని స్త్రీలకు స్వతంత్రం లేదని, అసలు దేశంలో స్వతంత్రం హరించుకు పోయిందని- అనేక మంది అనేక విధాల అంటూంటారు. ఇంతకీ మన స్వతంత్రం ఏమైనట్టు?

● తెల్ల వాళ్లు కూడా పట్టుకు పోయి వుంటారు.

★ ఈ రోజు స్త్రీ ఇంటా బయటా పురుషునితో సమానంగా చదువు సాముల్లో, ఉద్యోగంలో అహర్నిశలు శ్రమిస్తూ జీవన యాత్ర సాగిస్తూంది గాని సంఘంలో వనితకు గౌరవం లేదు ఎందుకని?

● ఆడదంటే వున్న లోకువ వల్లే.

రాజు. నారాయణపేట

★ శీనయ్య రామయ్యను అదేపనిగా తిట్టడం బాగుందా? కాస్త మీరయినా చెప్పండి శీనయ్యకు! ప్లీజ్ కె. రా గారూ!!

● నా కస్సలీ రాజకీయాలు – పడవు. నేనటు నెల్లూరుకూ ఇటు హైదరాబాదుకూ చెందనే.

జి. వి. ఆర్. సికింద్రాబాదు

★ గౌరవింప బడాలంటే?

● కాస్త వాగుడు తగ్గించడం ఒక పద్ధతి.

★ కన్నీటికి భాషాస్తే?

● "వయసులో దుఃఖం లేకుండా, ముదిమిని దుఃఖమే నా ఉనికికి కారణం" అంటాయి.

మధు, అంబుసోలి

★ కన్యాసుల్కం మీద ఈ వరకట్నం చాలా మంచిది కదండీ?

● ఎవరికి మంచి?

★ స్వార్థాన్ని ఎదుర్కొనే చిట్కా ఏమైనా వుందా?

● లేదు.

★ వచ్చే జన్మలో ఆడపిల్లగా పుట్టకుండా మగవాడిగా జన్మించాలంటే?

● ఎలా చెప్పడం? ఆ జన్మలో మగాడికీనాటి ఆడజన్మ గతి పడితే!

ఐ. ఎస్. జి. రామాయంపేట

★ ఎలాంటి విమర్శలకి తల వంచకుండా మా కిలాగే సమాధానాలు అందిస్తారని ఆశిస్తున్నాను.

● సంతోషం- విమర్శలు వింటాను. కాని నేను అందరినీ మెప్పించాలన్న తాపత్రయ పడను.

ఎం. వి., బళ్ళారి

★ మాటలు జారడం – తరవాత నాలిక్కరుచు కోవడం- ఆడవారి లక్షణమా?

● కాదు. పురుష లక్షణమే. పబ్లిక్‌గా మాట జారి ప్రయివేటుగా చెంపలేసు కుంటారు. అయినా- అడుగులు తడ బడినా ఫరవాలేదు- మాటలు జారకూడ దని- నా నమ్మకం.

ఎ. ఎస్. ఆర్. పలాస

★ వరకట్న విషయంలో ఆడవారికి ఆడవారే శత్రువులు. మీరేమంటారు?

● ప్రతి విపరీత బుద్ధి వెనుకా అధికారం చెలాయించే పురుష హస్తం – వుంటుందంటాను.

★ మీరు ఆస్తికులా? నాస్తికులా?

● ఆస్తిలో నాస్తికురాలిని! నాస్తికత లేని ఆస్తికురాలిని.


డి. వి. ఆర్. నిజామాబాద్

★ మీరు ఎవరి మాటా వినని మొండి అని విన్నాను- నిజమేనా?

● కొంత! అందరి మాటలూ వింటూ నా మెదడు నింపేసు కోను...... అప్పుడు అందరికీ ప్రతిధ్వని నవుతాను గాని – ధ్వనిని కాలేను కద. నా తప్పులకి ఒప్పులకీ కూడా నాదే – పూర్తి బాధ్యత.

● జీవన పోరాటం?

● ఏస్. ఓ మనిషి జీవితంలో పోరాటానికి స్వస్తి చెప్పిన నాడు..... ముసలి వాడై పోతున్నాడని అర్థం-





వేడుక

మట్టిముద్దలు పిసుకుతూ ఆ వృద్ధుడు అలా చాలాసేపటినుంచీ అక్కడకూచుని వున్నారు. ఎండ వేడెక్కుతోంది. నూతి చప్టా వెనుక, జామచెట్టుకింద కూచుని, చేతులనిండా మట్టిముద్దలతో అతను – మట్టితో ఆడుకునే అమాయకపు పసివాడిలా వున్నారు. ఏడుపదులు పైబడిన వయసులో అతను పడే అవస్థచూస్తే ఎవరికయినా ఆశ్చర్యం కలుగకమానదు.

పీక్కుపోయిన చెప్పిదవడలు, బట్టతల, సన్నగా పొడుగ్గా వున్నారాయన. జీవితంలో ఎగుడు దిగుళ్ళకీ, అనుభవాలకీ ప్రతీకల్లాగ నుదుటిమీది మడతలు. చెమట బిందువులు చుక్కచుక్కలుగా తలమీద నుంచి నుదుటిమీదకి, చెవుల ప్రక్కల నుంచి మెడమీదకీ కారుతున్నాయి. ఎండిపోయిన పెదవులకి చెమటనీరు ఉప్పగా తగుల్తోంది. మన్ను పిసుకుతూనే, బెంగబెంగగా వీధి తలుపులకేసి చెవులు రిక్కించి వున్నారతను. ఏ క్షణంలో నయినా ఎవరైనా వచ్చి తలుపులు తట్టవచ్చును. అందుకే తొందరతొందరగా తనపనిముగించాలని ఆతృత అతనిలో పెరిగిపోతోంది. అలసటవల్ల, భయంవల్ల బలహీనమయిన అతని చేతివ్రేళ్ళు సన్నగా వణుకుతున్నాయి. వ్రేళ్ళ సందుల్లో తడి మన్ను తపతపమని శబ్దం చేస్తోంది.

ఆ మట్టితో గుర్రం బొమ్మ చేయాలని అతని తాపత్రయం. శరీరంలో అణువణువులోని శక్తినీ కూడదీసుకుని, చేస్తున్న పనిమీద ఏకాగ్ర చిత్తంతో దృష్టి నిలిపివున్నారాయన.

క్రమక్రమంగా అతని మనోభావాలు ఒక రూపుదాలుస్తున్నట్టుగా – గుర్రం బొమ్మ తయారుకాసాగింది. అతని మనసు అనిర్వచనీయ మయిన ఆనందంతో నిండిపోతోంది. అది హృదయ సంబంధి.

అప్పుడతను మహాకావ్య రచన చేస్తున్న అక్షర శిల్పిలా వున్నారు. రసానందంతో అతని హృదయం భారమ్మైంది. అప్పుడే పుట్టినబిడ్డని పొత్తిళ్ళలో గుండెకి చేరువగా, సుతారంగా అదుముకుని దివ్యానుభూతితో పరవశించిపోయే కన్నతల్లిలా అతని కళ్ళు ఆర్ద్రంగా చెమ్మగిల్లాయి.

అంతలో వీధితలుపుల నెవరో దబదబ బాదసాగేరు.

తపోభంగం చెందిన మునిలా కలత చెందిన హృదయంతో లేచి నిలబడ్డారాయన.

* * *

అతని గుండె వేగంగా స్పందించింది. కోడలూ, పిల్లలూ సినిమా నుంచి అప్పుడే వచ్చేశారా! భయంతో అతనికి వొంటిమీద చెమటలు ధారాపాతంగా కారిపోతున్నాయి. ఒక్కక్షణంసేపు అతనికేం చేయాలో తోచలేదు.

తలుపులు కొడుతున్న చప్పుడు విన్పిస్తూనే వుంది.

అతను చప్పున పూర్తి రూపం సంతరించుకో బోతున్న ఆ గుర్రం బొమ్మని నూతి వెనుక చెట్ల చెంత దాచేసారు. చేతులు గబగబ చెంబుడు నీళ్ళతో కడుక్కున్నారు. ఆ తొందరలో చేతుల కంటిన మట్టి మరకలు యింకా పూర్తిగా వదలనేలేదు. మట్టి పిసుకుతున్నప్పుడు పంచెమీద మరకలయ్యాయి. ఈ అవతారంతో తననిచూస్తే కోడలు శివాలెత్తిపోతుంది. ఇష్టం అవులేకుండా నోటికొచ్చినట్టు తిడుతుంది. పిల్లలు తనవేపో జంతువుని చూసినట్టు చూస్తారు. అతనికి తనమీద తనకే అస్యహ్యంవేస్తోంది. దుఃఖం గొంతుదగ్గర గరగరలాడుతోంది.

చేతులు పంచెకి తుడుచుకుంటూ వెళ్ళి భయంభయంగా తలుపులు తీసారు

ఎదురుగా పక్కింటి కుర్రాడు. పేపరుకోసం వచ్చేడు. అతనికి గుండె భారం అంతా ఒక్కసారిగా దిగిపోయినట్లయింది బాధ నెవరో అవలీలగా చేత్తో తీసేసినట్టయింది.

ఆ అబ్బాయికి పేపరు యిచ్చి పంపేశాక, వీధితలుపులు మళ్ళావేసి పెరట్లోకి దారితీశారు. ఛట్లవాటున దాచిన బొమ్మని తీసిచూసేరు. గాభరాగా దాచడంవల్ల బొమ్మ రూపం కొద్దిగా చెడింది. దాన్ని మళ్ళీ సరిచేసి శ్రద్ధగా తుదిమెరుగులు దిద్దసాగేరు.

మరికాస్సేపటికి గుర్రం బొమ్మ తయారైంది. ఆనందంతో అతని కళ్ళు అరమోడ్పులయ్యాయి. దానివేపు తృప్తిగా చూసుకుని, ఎవరి కంటా పడనిచోట దానిని భద్రపరిచేరు. చేతులకూ, పంచెకీ అంటిన మట్టి మరకలని శుభ్రంగా కడుక్కుని తన గదిలోకి దారితీసేరు.

* * *

కుక్కి మంచం మీద నడుం వాల్చి తను తయారు చేసిన గుర్రం బొమ్మ గురించే ఆలోచిస్తూ కళ్ళు మూసుకుని పడుకున్నారతను. చింకి బొంతల మీద పరచి ఉన్న పల్చని దుప్పటి మాసిపోయి అదో రకం వెగటు వాసన వేస్తోంది. తలగడకి గలేబు లేదు. జిడ్డుతో అట్టగట్టి వుంది. కదిలినప్పుడల్లా మంచం కిర్రుమంటోంది. మంచం ప్రక్కనే విరిగి పడిపోయేలా వుండే బల్లమీద అతను వాడాల్సిన మందులున్నాయి. ఎప్పుడో పదిహేను రోజుల

క్రిందట కొడుకు కొని తెచ్చిన మందులవి. వాటిని కూడా పొదుపుగా వాడుకోవలసిందే తను–

మందులయిపోయే యన్న సంగతి కొడుక్కి గుర్తు చేయబోతే కోడలు కస్సున లేస్తుంది. "అప్పుడే అయిపోయే యీ మందులు? ఎంత డబ్బూ మందులకే చాలడంలేదు. ముసలాయన మందులకే డబ్బంతా పోస్తూ వుంటే యిక సంసారం చేసినట్టే–" అని రుస రుసలాడుతుంది.

ఆ మాటలు వింటూ వుంటే ముసిలాయనకి ప్రాణం ఆర్చుకు పోతున్నట్టవుతుంది. మరింక మందుల వూసెత్తడానికి ధైర్యం చాలదు. కోడలన్నదీ నిజమేననిపిస్తుంది. పోయే కాలమే కాని వచ్చే కాలం కాదు కదా తనకి– ఎన్ని మందులు వాడినా తన పరిస్థితి అలాగే వుంది. మరి.

తన రోగం మందుల వల్ల తగ్గేది కాదు; ఆ సంగతి తనకి తెలుసు.

ఈ ఇంట్లో తనేమీ కాదు.– తన ఉనికి అందరికీ భారమే– ఆ సంగతి తెలిసిపోవడానికి అట్టే కాలం పట్టనవసరం లేకపోయింది.

భార్య పోయేక, కొడుకు కర్మకాండ అంతా ముగిసేక ఆఖరి రోజున అడిగిన మొదటి ప్రశ్న–

"ఇక ముందు ఏం చేయదల్చుకున్నారు నాన్నా?"

చప్పుడుతో యిల్లంతా కలియదిరుగుతూ పార్వతి తిరిగింది యీ యింట్లోనే. సుదీర్ఘకాలం తనతో కష్టం సుఖం పంచుకొని తన పార్వతి తన చేతుల మీదుగా వెళ్ళిపోయిందీ కూడా యిక్కడ నుంచే.

గతం గుర్తొచ్చి అతని మనసు భారమైంది. వెచ్చటి కన్నీరు చెంపల మీదుగా దిగవారింది.

అతని ప్రమేయం లేకుండానే బాల్య స్మృతులు మళ్ళీ కళ్ళ ముందు కదలాడసాగాయి.

బాల్యం ఎంత సరదాగా గడిచిపోయింది?

. భోగిమంటకి కర్రా కంపా సంపాదించడానికి పడే పాట్లు ఎన్నో!! దసరా వేడుకల్లో బాణాలు పట్టుకుని పప్పుబెల్లాల కోసం యిల్లిల్లూ తిరుగుతూ పాడే పాటలు యిప్పటికీ తనకు గుర్తే.

ఇప్పటి పిల్లల జీవితంలో వేగం హెచ్చయింది. వీళ్ళ సరదాలే వేరు. వీళ్ళ ఆటలూ, పాటలే వేరు. పిల్లల సరదాలని కూడా ఒక్కోసారి పెద్దలే నియంత్రించాల్సి రావటం చూస్తుంటే బాధ కూడా కలుగుతూ ఉంటుంది.

తనకెప్పుడూ మనవళ్ళతోను, మనవరాలితోను తన చిన్ననాటి ముచ్చట్లు చెప్పుకోవాలని కోరిక బలంగా వుంటుంది. అప్పటి ఆటలు, తమ సరదాలు, అల్లరి పనులు, పండుగ ఆర్భాటాలు,

పంతుల జోగాళ్ళు

అని.

ఏం చేస్తాడు తను?

ఏడుపు రాలేదు. జీవం లేని నవ్వు పెదాల మీద కదలాడింది.

"మీరొక్కరూ ఈ పల్లెటూర్లో ఎందుకు నాన్నా, మా దగ్గరే ఉందురుగాని, వచ్చెయ్యండి"– అనలేకపోయేడు అలా స్వతంత్రించి అనే ధైర్యం పెళ్ళయ్యాక వాడికెప్పుడూ లేదు.

కోడలు కలగజేసుకుంటూ అంది– "ఉన్న ఫలాన యీ యిల్లూ అదీ వదిలేసి ఆయన మట్టుకేం వస్తారు? వచ్చినా, ఆయన ఉండేందుకు మన కొంపలో వేరే గది కూడా లేదాయె. అంచేత, కాస్త పెద్ద కొంప దొరికేక నింపాదిగా ఆయన రావచ్చులెండి"

ఆ క్షణాన అనిపించింది– తన కట్టె ఈ యింటి నుంచే కాటికి వెళ్ళాలి తప్ప– పుట్టి పెరిగిన గ్రామం వొదల కూడదని.

ఈ ఊరితో తనకెన్నో మధురానుభూతులు పెనవేసుని ఉన్నాయి.

ఇక్కడే పుట్టేడు ఇక్కడే పెరిగాడు. బడిపంతులుగా ఉద్యోగం చేసిందీ, రిటైరయ్యిందీ యిక్కడే. పార్వతితో పెళ్ళి ఇక్కడే జరిగింది. మట్టెల

వీటి గూర్చి ఉల్లాసంగా చెప్పాలని మనసు తొందర పెడుతూ వుంటుంది.

కాని, వాళ్ళకంత తీరికేదీ? అథవా ఉన్నప్పటికీ కోడలు సాగనివ్వదు. ఆమె దృష్టిలో తన చిన్ననాటి ముచ్చట్లు చాదస్తపు చేష్టల్లా కనిపిస్తాయి. విసుక్కుంటుంది.

"చాల్లెండి– పనిమాలి చదువులూ, చట్టబండలూ లేకుండా గాలికీ ధూళికీ తిరిగే వాళ్ళమని చెప్పుకోడానికి సిగ్గు వెయ్యడం లేదూ? వీళ్ళకి ఎంత టైమూ చదువులకే సరిపోవడంలేదు. మీ పల్లె బైతు సరదా ఏకరవు పెట్టి పిల్లల్ని చెడగొట్టకండి–"

నిజమే, ఈ పిల్లలు ఇప్పటి సమాజానికి దర్పణాలుగా పెరగడంలో తప్పులేదు. కాని తన అనుభూతులు అనుభవాలు వాళ్ళతో పంచుకోవాలన్న తపన ఎలా నేరమవుతుందో తనకర్థంకాదు.

తనతో ఎవరూ మాట్లాడరు.

వేళకి ఖాఫీ గ్లాసు మనవడు తన గదిలో బల్లమీద పెట్టి వెళ్ళిపోతాడు. మందు సీసాల మధ్య అది కూడా మందులాగే అనిపిస్తుంది తను. భోజనమూ అంతే– అందరూ తిని వెళ్ళిపోయాక ఎండిపోయిన



మెతుకులు. సయించదు. ఏదో తిన్నానని అనిపించి చెయ్యి కడుక్కోవడం–

అలాంటప్పుడు గుర్తొస్తుంది భార్య!

అలాంటప్పుడు గుర్తొస్తుంది పుట్టి పెరిగిన తన పల్లె!

అప్పుడు గుర్తొస్తుంది హరివిల్లులాంటి బాల్యం.

ఏడుపొస్తుంది. గుండె చిద్రుపలవుతుంది. మనిషి కోసం, మనసు కోసం తపించి పోతాడు తను. చప్పి దవడల మీద నుంచి కారిన కన్నీరు అట్టగట్టిన తలగడని తడిపేస్తుంది.

ఆ ఊరు వదలి రాకుండా వుండాల్సింది. కాని రాక తప్పలేదు. సంఘ భయం కొద్దీ కొడుకు తనని రప్పించక తప్పలేదు దినం గడవక తనకి రాక తప్పలేదు.

పట్నం వచ్చే ముందు సామాను సర్దుతూ వుంటే మనసంతా ఏదో చెప్పలేని వెలితో నిండిపోయింది. ప్రతి వస్తువునీ ఆప్యాయంగా తడుముతూ కన్నీరు విడిచారు. కదల్చడానికి వీల్లేని సామాను వాళ్ళకీ, వీళ్ళకీ ఇచ్చేసాడు. కొడుక్కి పనికొస్తాయనుకున్న సామాను మాత్రం సిద్ధం చేసాడు.

అప్పుడు కనిపించిందది–

మాసిపోయిన సామ్రాజ్యాలకి చిహ్నంగా శిథిలమయిన కోట గోడ నిల్చినట్టుగా–

వెలిసిపోయిన వర్షానికి గుర్తుగా కొమ్మ మీదా రెమ్మ మీదా నీటి బొట్టు నిలిచినట్టు–

చిన్నప్పటి ఆటబొమ్మ పెద్దయ్యాక దొకినట్టు–


అటక మీద నుంచి దించిన కర్రసామాన్ల మధ్య కనిపించింది.

గుడ బండి!

దాని మీద కుండీ గుర్రం.

బల్ల చెక్కకి నాలుగు వేపులా కర్ర చక్రాలు. దానిమీద తాడుతో కట్టి నిల్పెబెట్టిన గుర్రం బొమ్మ!

దాన్ని చూస్తూనే చాలాసేపు అలా



వేడుక

ఉండిపోయేడు తను.

తన రామం దానితో ఆడుకునేవాడు. తమ వేపు గ్రామ ప్రాంతాలలో ఆ పండుగ ఎంత వేడుకగా జరిగేదని! కుండీ అమావాస్య అని దాని పేరు. మహాలయ అమావాస్యనాడు జరిగేదా పండుగ పొద్దున్నే తట్టల్లో కుండీ గుర్రాల్ని పేర్చుకుని వీథి వీథీ తిరిగి అమ్మేవాళ్ళు. అణాకొకటి– కుండీ గుర్రం. పిల్లల సంబరం అంతా యింతా కాదు. కొత్త బట్టలు వేసుకుని అటకల మీద నుంచి ముందు రోజే దింపి ధూళీ అదీ దులిపి సిద్ధం చేసుకున్న గుడబళ్ళ మీద ఆ గుర్రం బొమ్మల్ని కట్టేవాళ్ళు. గుడబండి తాడు చేతబుచ్చుకుని గుడ గుడ శబ్దం చేస్తూ వీథులు చుట్టబెట్టేవాళ్ళు– రామం ఆనందానికి పట్టపగ్గాలుండేవి కాదు!

ఈ బండీ, గుర్రం బొమ్మ తీసుకుని వెళ్ళి చూపిస్తే ఎంత ముచ్చటపడిపోతాడో వీట్ని చూపించి ఆ ముచ్చట్లు చెప్తూ వుంటే రామంతో పాటు పిల్లలు కూడా ఎంత సంబర పడతారో! చిన్నప్పటి సరదాలు నెమరు వేసుకోవడంలో ఎంత తృప్తి వుంటుంది?

ఆ ఆలోచన రాగానే తను తీసికెళ్ళబోయే సామాన్లతో పాటు ఆ గుడబండినీ, గుర్రం బొమ్మనీ కూడా భద్రంగా తీసికెళ్లాలనే నిశ్చయానికొచ్చే రాయన. గుడబండే దుమ్ము పేరుకుపోయి వుంది. గుర్రం బొమ్మని ప్రేమతో తాకపోతే ఎక్కడికక్కడ ముక్కలు చెక్కలుగా విచ్చిపోయింది. చెవిలో పొడి పొడిగా చివికిపోతూ వ్రేళ్ళ సందులోంచి మన్నురాలిపోయింది. అతని మనసు విలవిలలాడి పోయింది. బాధగా నిట్టూర్చి చేతులు దులుపుకున్నారు. గుడబండిని మాత్రం సామాన్లతో పాటు సర్దేరు.

పట్నంలో కొడుకు యింట్లోకి సామాన్లు చేరవేస్తుండగానే కోడలు ఆ గుడబండిని చూసి ముఖం చిట్లించుకుంది. ఒక అసహ్యకరమయిన వస్తువును దేన్నో చూసినట్టుగా ముఖం వికారంగా మార్చుకుంది.

పిల్లలంతా దానివేపు ఆసక్తిగా చూసేరు.

రామం కూడా దాన్ని చూస్తూనే బాల్య స్మృతులు గుండె అరల్లో పొంగి కాబోలు ఉత్సాహంగా ఒక అడుగు ముందుకు వేయబోయి కోడలి ముఖం చూసి జంకి వెనకడుగు వేసాడు.

తనా బండిని చూపించి ఏదో అనబోయేలోగానే–

"ఈ చెత్తంత మోసుకు రాకపోతే అక్కడే వదిలేసి రాలేకపోయేరా? లంకంత కొంప ఎత్తి పెట్టుకొచ్చినా, ఇంట్లోకి పనికొచ్చే సామాను ఒక్కటి లేకుండా పోయింది. అంతా మన్నూ మశానం–" అంటూ గొణిగింది.

తన ఉత్సాహమంతా నీరు కారిపోయింది. గుండెనెవరో పిండేసినట్లయింది.

కోడలి ఆగ్రహానికి ఆ గుడబండి ఎప్పుడో నీళ్ళ పొయ్యి కిందకి ఇంధనంగా వెళ్ళిపోవలసిందే. కాని, తనే మమకారం చావక ఆమె కంట పడకుండా దాన్ని జాగ్రత్త చేసాడు.

ఆ తర్వాత మనవరాలు తల్లి లేని సమయం చూసి ఆ బండీ గురించి ఒకటి రెండుసార్లు ఆసక్తిగా అడిగింది.

"తాతయ్యా, అదేమిటో చెప్పవ్?" అని చెప్పలేదు తను. చెప్పాలనీ అనిపించలేదు. చెప్తే ఆ పసి మనసు ఉండబట్టలేక తల్లితో అంటుంది. కోడలు సరాంగణం ఎత్తుతుంది. పసిపిల్ల మనసు ఉగ్గబట్టలేక దానితో ఆడుకుంటానని మారాం చేస్తే తల్లి చేత దెబ్బలు తినాల్సి వస్తుందేమో కూడా. ఆ భయం చేతనే మనవరాలికి జవాబు చెప్పక

ఇటీవల బెంగుళూరులో జరిగిన "మేలు కలయిక" సాంస్కృతిక సమ్మేళనంలో ఆహ్వాన వాక్యాలు పలుకుతున్న అధ్యక్షులు శ్రీ డి. శ్రీనివాసులు.



యిన్నాళ్ళూ దాటవేసేవాడు తను. ఆ పిల్ల వదల్లేదు తనని.

రెండ్రోజుల క్రితం అనాసక్తంగా చూస్తున్న తన దృష్టిలో కేలండరు మీద పండుగల జాబితా పడింది. రెండ్రోజుల్లో వస్తోంది అమావాస్య– మహాలయ అమావాస్య! అది చూస్తూనే తనలో ఏంత శక్తి ఏదో పుంజుకుంది. ఉత్సాహంగా లేచి కూచున్నాడు. మనవరాలిని దగ్గరికి తీసుకుని గుడబండి గురించీ. కుండీ గుర్రం గురించీ, ఆ పండుగ గురించీ వివరంగా చెప్పసాగేడు.

"మా డాడీ కూడా చిన్నప్పుడు కుండీ గుర్రం లాగుతూ ఆడుకునేవారా తాతయ్యా?" అమాయకంగా ప్రశ్నించింది మనుమరాలు. అవునన్నట్టుగా తను తల వూపితే ఆ పిల్ల కళ్ళల్లో ఏంత మెరుపేదో మెరిసింది. క్షణంసేపు. ఇంతలో లోపలి నుంచి కర్కశంగా తల్లి పిలుపు వినిపించడం, ఆ పిల్ల యింటిలోకి జారుకోవడం జరిగింది.

అప్పుడు కలిగింది తనకీ ఆలోచన. రాబోయే కుండీ అమావాస్యనాటికి ఎలాగయినా కుండీగుర్రం బొమ్మ తయారు చేయాలి తను. ఎవరికీ తెలీనివ్వకుండా చెయ్యాలి గుర్రం బొమ్మని గుడబండి మీద దాన్ని కట్టి రెండు రోజుల్లో రాబోయే మహాలయ అమావాస్యనాడు దాన్ని హఠాత్తుగా అందరికీ చూపించి చకితుల్ని చేయాలి. దాన్ని చూస్తూనే పిల్లల సందడి చూడాలి తను. చిన్నప్పటి స్మృతులు మెదలి రామం ముఖంలో వెలిగే మందహాస రేఖ చడాలి తను!

అప్పుడు రామంలో –

తన అదుపాజ్ఞలో పెరిగే రామం కనిపిస్తాడు. ఆ అమాయకపు రామం కనిపిస్తాడు. అపేక్షగా, తనకి సన్నిహితంగా వుండే రామం కనిపిస్తాడు.

ఇప్పటి రామం తనకొద్దు–

తననుంచి మానసికంగా దూరంగా పారిపోయే యీ రామం తనకొద్దు–

తన ఉనికినే గుర్తించనట్టుండే ఈ రామం వద్దు–

గుడబండి త్రిప్పుతూ యిల్లంతా తిరిగే చిన్నప్పటి రామం కావాలి తనకి చిన్నప్పటి ఆ రామం మళ్ళీ దొరుకుతాడా తనకి? కనీసం ఆ రామున్ని- వాడి పిల్లల్లోనయినా చూసుకోగలుగుతాడా తను?

ముసిలాయన ఆలోచనలు అనంతంగా సాగిపోతున్నాయి. ఆ ఆలోచనలకి అడ్డు కట్ట వేస్తూ వీధి తలుపు చప్పుడయింది.

ఈసారి వచ్చింది కోడలే- సినిమా వదిలేసారు కాబోలు–

"సినిమా ఎలా ఉందమ్మా" ఆప్యాయంగానే అడిగారు.

అతనికి సమాధానం చెప్పాల్సిన అవసరమే



రాష్ట్రపతి భవన్‌లో ప్రత్యేక ప్రదర్శన ఇచ్చి రాష్ట్రపతి శ్రీ వెంకట్రామన్ మెప్పు పొందిన కుమారి రజిత గోరా.

లేనట్టుగా ఓ చూపు విసిరి చరచరా యింటిలోకి దారి తీసిందామె. పిల్లలు ఆమెను అనుసరించేరు.

అప్పుడతనికి ఎందుకో– పాతబడిపోయి, తన చేతిలో నుగ్గు నుగ్గుగా మన్ను గుండగా రాలిపోయిన కుండీ గుర్రం బొమ్మ గుర్తొచ్చింది.

* * * * *

ముసిలాయనకి నిద్ర పట్టడం లేదు. కిటికీలో నుంచి ఈదురు గాలి విసురుగా తగుల్తోంది. వర్షం ముంచుకొచ్చేలా వుంది. రాత్రి పదకొండు దాటుతోంది. లోపల గదిలో లైటు తీసేసి వుంది. అంతా నిద్రపోతున్నారు. తనకే నిద్ర పట్టడం లేదు.

మంచం క్రిందికి దిగి తొంగి చూసేరు. గుడబండి మీద మట్టితో తన స్వహస్తాలతో చేసిన గుర్రం బొమ్మ కనిపించింది.

అతని గుండెలో ఆ రోజు ఉదయం ఎదురయిన చేదు అనుభవం తుమ్మ ముల్లులా గుచ్చుకొటోంది.

ఆ వేళే– మహాలయ అమావాస్య. బండినీ, గుర్రం బొమ్మనీ, అందరికీ చూపించి ఆనందం పంచుకోవాలని ఎదురు చూసిన రోజు!!

ఉదయాన్నే కాఫీల వేళప్పుడు వంట గదిలోకి వెళ్ళారతను. ఎప్పుడు రాని వ్యక్తి, ఆ వేళప్పుడు అలా రావటంతో కొడుకూ కోడలూ అదోలా చూసేరు.

"కాఫీ యికా కాచలేదు–" పుల్ల విరిచినట్టుగా అంది కోడలు. ముసలాయన ముఖంలోకి రక్తం ఎగజిమ్మినట్టయింది.

ఉత్సాహంతో అదేమంతగా పట్టించుకోదల్చుకో లేదు.

"ఇవాళ మహాలయ అమావాస్యమ్మా– మన గ్రామంలో మీ అత్తగారుండే రోజుల్లో ఈ పండుగ ఎంత సరదాగా చేసుకొనేవాళ్ళం–"


అతని మాటలకు అడ్డొస్తూ మూతి తిప్పుతూ అంది కోడలు– "అహా! అలాగా! ఇప్పుడొచ్చే పండుగలే చెయ్యలేక నా నడుం పీక్కు పోతోంది. ఇంక మీ కాలంనాటి పాత చింతకాయ పండుగలన్నీ జరుపుకోవాలంటే నావల్ల కాదు" అంది కఠినంగా.

దెబ్బతిన్న పక్షిలా విలవిలలాడి పోయేడు తను!

"అది కాదమ్మా, పిండి వంటలూ అవీ చెయ్యమని కాదు నా ఉద్దేశం– మా రామం చిన్నప్పుడు ఈ పండుగనాడు గుడబండి వీథుల్లో త్రిప్పుతూ..." అంటూ ఏదో చెప్పబోయేడు.

లిప్తకాలం రామం కళ్ళు మెరిశాయి. భార్య కంటి ఎరుపులో ఆ మెరుపు మాసిపోయింది.


"మళ్ళీ ఆ ముదనష్టపు బండి వూసు తెచ్చారూ? దాన్నప్పుడే విరిచి పొగులు పెట్టి పొయ్యిలో పెట్టేసాను కాను, పీడా పోయేది– ఛీ– ఛీ– వెధవ లేకి ఆటలూ. పల్లెటూరు సరదాలూను– ఇంత



ఉద్ధరింపు ఎవరి కోసం?

ఈ కాలం ప్రతి ఒక్కరికి తమ పని తాను చేయడం కూడా ఇతర్లను ఉద్ధరిస్తున్నాం అనే భావనతో చేయడం అలవాటు అయింది. "అలికి అన్నం పెట్టడం ఊరిని ఉద్ధరించినట్లు" అనుకున్నాడట వెనుకటికి ఒక మగడు. ఒక్క భర్తలే కాదు. కొందరు భార్యలు కూడా అంతే. గృహిణిగా భర్తకి, పిల్లలకి శుచిగా శుభ్రంగా వండి పెట్టడం, వారి బట్టలు ఉతకడమో, లేదా ఉతికించడమో, నివసిస్తున్న ఇల్లు శుభ్రంగా అందంగా తీర్చి దిద్దుకోవడం తన కోసం తన భర్త, పిల్లల కోసం చేస్తున్నాం అనుకోకుండా అదేదో తాను వాళ్లని ఉద్ధరిస్తున్నట్లు "నేను కాబట్టి ఈ విధంగా వెట్టి చాకిరి చేస్తున్నాను, ఈ స్థానంలో వేరొకరయితే తెలిసేది మీ పాట్లు" అని మాటి మాటికి భర్తపై విసుర్లు" ఏ అమ్మ నాలాగ వండి వారుస్తోంది. ప్రొద్దునే ఒక గుండిగ దించి మూడు పూట్ల అదే తినండి" అంటున్నారు అందరి తల్లులు అని పిల్లల్ని సాధించి తాము తమ బాధ్యత నిర్వర్తిస్తున్నా మనుకోకుండా. ఏదో ఉద్ధరిస్తున్నాం అనే భావన రోజు రోజుకి పెంచేసుకుంటున్నారు. ఇక్కడ గమనించాల్సింది ఒకటుంది. వాస్తవానికి ఇంతకు ముందు కాలం కన్నా ఇప్పటి వనితలు గృహ కృత్యాల్లో ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారు. కానీ మాటల వలన అవి కొట్టుకుపోయి ఇల్లు రణగొణ ధ్వనులతో నిండి పోతోంది.

ఇక తల్లి, తండ్రులు అంతే. ముఖ్యంగా మగపిల్లల్ని కన్న తల్లితండ్రులు తమ కొడుకులకు విద్యాబుద్ధులు చెప్పించడం, వారికి జీవితంలో ఒక స్థిరత్వాన్ని కలుగజేయడం తమ బాధ్యత అనుకోకుండా అదేదో వారు కొడుకులను కోడళ్ల కోసమే కన్నట్లు మాట్లాడుతారు. "మేము కాబట్టి నానా గడ్డి కరచి పిల్లలకు చదువులు చెప్పించి, ఒక ఇంటి వాళ్లను చేసాం ఇంకొకరయితే ఏ టెంత్ క్లాసుతోనో చదువాపించి పద్దులు రాయడానికి ఏ కొట్లోనో పెట్టేవారు" అని కోడల్ని సాధిస్తారు. తమ కొడుకు ఉన్నతే తమ ఉన్నతి అని అనుకోరు.



పిల్లలు మాత్రం! మేము తక్కువ తిన్నామా! అన్నట్లు వాళ్లు వేల్పికి ఇంత తిని, చదువుకోవడం తల్లితండ్రులను ఉద్ధరిస్తున్నామనే అనుకుంటారు. "నేను కాబట్టి క్లాసు ఫస్టు వస్తున్నాను ఎదురింటి వాడ్ని చూడండి గుండు సున్నాలొస్తున్నాయి" అని ఎల్. కె. జి. చదివే వాడి మదిలో భావన.

అఖరికి పని మనుష్యులు. తాము తీసుకున్న డబ్బుకి సరిపడ పని చేస్తున్నామా! లేదా! అని ఆలోచించరు. "నేను కాబట్టి రెండు పూటలా పెందరాళే వచ్చి చేస్తున్నాను. ఆ ఎదురింట్లో చేసే మనిషిని చూడండి. ఆ అమ్మగార్ని ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీరు తాగిస్తోంది" అని మొహం మీదే అడిగేస్తారు.

మనుషుల్లో ఈ భావన పోవాలి. ఎవరైన ఏ పనైనా తన ఆనందం కోసం, భుక్తి కోసం, తన వారి అభివృద్ధి కోసం చేస్తున్నామనుకుంటె సమస్యే ఉండదు. కుటుంబంలో ప్రతి ఒక్కరు రోజు కోసారి ఆత్మవిమర్శ చేసుకొని వాళ్ల, వాళ్ల బాధ్యతల్ని నిర్వహిస్తే ఆ ఇల్లు నందనవనమే అవుతుంది. అందులోని మనుష్యులు దేవతలే అవుతారు. అంతేకానీ ఎవరికి తోచినట్లు వారు విసుర్లు విసురుతూ ఇంటిని నరక ప్రాయం చేసుకోవడం వల్ల ప్రయోజనమేమిటి? పుట్టిన ప్రతి వ్యక్తి అంతో ఇంతో వారి స్థాయికి తగ్గట్లు పని చేయక తప్పదు. ఆ చేసే పనేదో సంతోషంగా, బాధ్యతతో మనసు పెట్టి చేస్తే తమకి ఆరోగ్యం, చుట్టూ ఉన్న వారికి ఆనందం.

—ప్రమీల

వేదుక

వయసొచ్చినా, "మా కాలంనాడయితే..." అంటూ సన్నాయి నొక్కులు నొక్కడం మానరు- ఏం మనుషులో!" కోడలు దులపరిస్తూ అక్కడినించి వెళ్ళిపోయింది- ఆమె వెనకే రామం, పిల్లలూనూ-

ఉదయం సంఘటన గుర్తొచ్చి, అతని కళ్ళల్లో నీళ్లు సుడులు తిరుగుతున్నాయి. మనసు బాధగా మూలుగుతోంది. అశాంతిగా అటూ యిటూ వత్తిగిల్లేరు. కిర్రు మంచం అతన్ని ఓదార్చలేదు.

*   *   *   *   *

"డాడీ! తాతగారు కనిపించడం లేదు!"

చదువుకోడానికి తెల్లవారు ఝామున లేచిన రామం పెద్ద కొడుకు ముందు గదిలో కిర్రు మంచం ఖాళీగా వుండడం చూసి గాభరాగా తండ్రిని లేపాడు.

త్రుళ్ళిపడి లేచాడు రామం. అతని భార్య- మిగతా పిల్లలు కూడ లేచి కూర్చున్నారు.

అత తొట్రుపాటుతో ముందు గదిలోకి వెళ్లారు. మంచం ఖాళీగా వుంది. యిల్లూ, పెరడూ అంతా వెతికినా ముసిలాయన జాడ లేదు. రామంలో ఆత్రుత పెరిగిపోసాగింది. పిల్లలు ఏడుపు లంకించుకున్నారు.

"ఈయన ఏ అఘాయిత్యం తల పెట్టలేదు. కదా- వెళ్ళి వెతకండి" అంది రామం భార్య గాభరాగా.

రామం టార్చి లైటు తీసుకుని వీధిలోకి బయిలుదేరాడు. మగ పిల్లలిద్దరూ అనిని అనుసరించారు.

రాత్రంతా విడువకుండా వర్షం పడిందేమో, నేలంతా చిత్తడిగా ఉంది. రొజ్జ గాలి వొంటిని ఝుళ్మనిపిస్తోంది. చీకటి తెరలు విడివడి అప్పుడప్పుడే కొద్ది కొద్దిగా వెలుతురు వస్తోంది.

తండ్రిని వెతుకుతూ వస్తున్న రామం, ఆ వీధి మలుపు తిరుగుతూనే ఆగిపోయేడు. అక్కడ ప్రహరీ గోడనానుకుని కుప్ప కూలి పోయి వున్న ఆకారాన్ని చూచి అతనికి రక్త ప్రసరణం ఆగిపోయినట్లయింది.

టార్చి లైటు వెలుగులో తండ్రిని పోల్చుకుని అతనిలో దుఃఖం పెల్లుకు వచ్చింది. "నాన్నా!" అంటూ అరిచాడు ఆందోళనగా- పిల్లలు గొల్లుమన్నారు.

వర్షంలో, చీకట్లో తండ్రి అసలింత దూరం ఎందుకు వచ్చేరో అతని కర్థం కాలేదు. టార్చి లైటు పెద్ద కొడుకు చేతికిచ్చి నీరు ఒడుతున్న తండ్రి శరీరాన్ని రెండు చేతుల్తో, లేవనెత్తబోయాడు. చలనం లేకుండా బరువెక్కిన తండ్రి దేహం భుజం మీదికి భారంగా చేర్చి పొదివి పట్టుకున్నాడు.

తండ్రిని లేవనెత్తుతూ ఉంటే- తండ్రి కుడి చేతిలో మూసిన గుప్పెట్లో బిగించి పట్టుకున్న తాడు రామం చేతిని చుట్టుకుంది. పెను పామేదో చేతికి చుట్టుకున్నట్లుగా అదిరిపడి విదిలించబోయేడు రామం. తాడుతో పాటు లేస్తూ చప్పుడు చేసింది గుడబండి!

"నాన్నా, అటు చూడు-" పిల్లలు ఆశ్చర్యంతో అరిచేరు.

టార్చి వెలుగులో అటు వైపు ఉద్విగ్నంగా చూసేడు రామం.

యజమాని వెంట తోకాడిస్తూ విశ్వాసంగా తిరిగే కుక్క పిల్లలా ఉంది- తడిసిన గుడబండి.

దాని మీద-

రాత్రంతా ముసలాయనతో నాలుగు వీథులూ ఊరేగి, వర్షానికి తడిసి నానిపోయిన గుర్రం బొమ్మ-

ఇప్పుడది పిడికెడు మట్టి ముద్ద!



Govan/SMPM/1/88/TL



సీరియల్

ఈతరం యువతి

వడ్డమన్నాటి కుటుంబరావు

(గతసంచిక తరువాయి)

"బాబాయ్! ఆ విషయం నాకొదిలెయ్! ఒసే బుల్లి బుజ్జీ నిన్ను బుజ్జగించి నీకు నచ్చజెప్పి నిన్ను పతీ సమేతంగా ఇంటికి తీసుకెళ్ళటానికి మీ తల్లి దండ్రు లొచ్చారు వెతుక్కుంటూ తల్లడిల్లకుండా వెళ్ళు తల్లీ' అని నేను లాలిస్తాగా'

మధుసూదనంగారి కుటుంబం కళ్యాణమంటపంపైకి వెళ్ళే సమయానికి ఇంకో కారులో వచ్చి దిగారు. పెద్ద కూతురు విజయ్ అల్లుడు ఆనంద్

మీ కెలా తెలిసిందీ విషయం?" విస్తుపోతూ అడిగారు మధుసూదనంగారు.

మీ అమ్మాయి వాళ్ళమ్మగారిని చూడాలని గొడవ చేస్తుంటేను మీ ఇంటికి తీసుకొచ్చాను కారులో నుంచి దిగకుండానే నౌకర్లు అసలు విషయం చెప్పారు మా ఇద్దరికీ కాళ్ళాడలేదు అందుకని కారులో ఇటే వచ్చేశాం '

మెట్లెక్కి పైకి వస్తూ బాధగా అనుకున్నారు మధుసూదనంగారు. ఎంత గారాబుగా పెంచామో చివరికి అంతగా నట్టేట ముంచింది మృదుల కుటుంబం పరువు ప్రతిష్టల్ని. ఇలాంటి ఆడపిల్లల్ని ఏం చెయ్యాలి నిర్దాక్షిణ్యంగా మెడపట్టి గెంటి వెయ్యాలి' కానీ కడుపుతీపి ఒక పట్టాన ఒప్పుకోవటం లేదు.

'రండి బాబాయ్' అందరూ కుర్చీల్లో కూర్చోండి" అంటూ మర్యాద చేసింది నిర్మల

అంతా ఆసీనులయ్యారు.

మధుసూదనంగారు, రాఘవయ్యగారు వారి వారి కుటుంబ సభ్యులు నమస్కార ప్రతి నమస్కారాలను పూర్తి చేసుకున్నారు మీ రెందు కొచ్చారంటే మీ రెందుకొచ్చారనుకుని పరామర్శ చేసుకున్నారు

విషయం తెలుసుకున్న తరవాత అందరి ముఖాల్లోనూ విషాద చాయలు అలుముకున్నయ్ అంతలో కమల, సుశీలలు రంగ ప్రవేశం చేశారు రంగు రంగుల కప్పులు ట్రేలలో పెట్టుకొచ్చి అందరికీ కాఫీ యిచ్చారు

"మీరు ఇక్కడ అంది అనుమానంగా రుక్మిణమ్మ

జరిగిన కథ– 17: మృదులకు వచ్చిన సంబంధాలన్నీ దుష్ప్రచారం వల్ల చెడిపో తుంటాయి దుష్ప్రచారం చేస్తున్నాడనే అనుమానం మీద రవికాంత్‌ను మృదుల తండ్రి, అన్నయ్యలు కొడతారు రవికాంత్ మీద మృదులకు కూడా అనుమానం కలుగు తుంది నిర్మలకు, రవికాంత్‌కు సంబంధం ఉన్నదని మృదులకు కోపం వస్తుంది నిందలు ప్రచారం చేస్తున్న అవతారంతో నిజాలు చెప్పిస్తారు నిర్మలకు, రవికాంత్‌కు పెళ్ళి జరుగు తుందని చెప్పి మృదులను కళ్యాణ మంటపానికి రప్పిస్తారు అపార్థాలు సమసిపోయి మృదుల, రవికాంత్ పెళ్ళికి సిద్ధమవుతారు ఇరు వైపుల తల్లి దండ్రులను కూడ అబద్ధాలతో అక్కడికి రప్పిస్తారు

నిర్మల ఎక్కడుంటే మేమూ అక్కడే' అన్నారు సుశీల కమలలు

అటుగా వచ్చిన నిర్మలతో అన్నారు మధుసూదనంగారు "మే మొస్తున్నట్టు నీకు ముందే తెలుసా నిర్మలా బేబీ?

"అబ్బే! తెలియదు బాబాయ్ మీ కార్లు చూడగానే షికార్లు తిరుగుతున్న కేర్ టేకర్ రుంకాల్ టీ స్టాలు కెళ్ళి కాఫీలు చేయించి కప్పులతో ట్రేలతో సహా పంపించాడుట కమల సుశీలల దగ్గరకి. అఫ్‌కోర్స్ అప్పుగానే' అంది నిర్మల నవ్వుతూ

కాఫీ సేవనం అయిపోయింది

కప్పులు తీసుకెళ్ళిపోయారు కమలా సుశీలలు

ఆ గదుల్లో ఏదో అలికిడి అవుతున్నట్టుంది ఏమిటి నిర్మలా?" అన్నాడు సుదర్శనం

"ఎలుకలు బ్రదర్' అంది నిర్మల "దగ్గిరికి వెడితేచాలు కరిచి పారేస్తాయ్... అరిచినా వినకుంటా!"

"సరే మా అందరికీ దూరంగా... ఆ కుర్చీలో కూర్చుని ధ్యాన ముద్రలో ఉన్నట్టుగా నిద్రపోతున్నాడే ఆ టినోపాల్ వైట్ ఎవరు? అన్నాడు రాజేంద్ర అపహాస్యంగా

"ఆయనా? అమ్మనాయనో? వద్దు బ్రదర్ . వద్దు' అంది నిర్మల భయం భయంగా

"ఎందుకనమ్మా ఆయన పేరు చెపితే అంతగా చిందులేస్తున్నావ్ భయంతో ఆయన మనిషి కాదా రాక్షసుడా?" ఆసక్తిగా వెటకారంగా అడిగాడు మధుసూదనంగారు

"వద్దు బాబాయ్ వద్దు. ఆయన ప్రసక్తే తేవద్దు తీగ లాగితే డొంక అంటారు చూడు అదీ వరస ఆయనతో "

'ఆయనకు ఏమవుతాడు నిర్మలా?' అంది రుక్మిణమ్మ

"అంకుల్ అవుతారు"

"ఆయన పేరేమిటమ్మా?"

"అంకుల్ కొంకూ

కొంకూ ఏమిటు పేరు? నీల్‌కార్ ఇంకులా

"ఆయన మనిషి నీట్‌గా వైట్ డ్రస్సులో ఉన్నా . మాట వెరీ హాట్ బ్రదర్"

'డాడ్' మృదులా వాళ్ళు రావటానికి కాస్త టైం పట్టేట్టుంది గదా' ఈలో పుగా అంకుల్ కొంకూని అతని పేరు తాలూకు కథ గురించి అడుగుదామా కాస్త ఎంటర్ టెయిన్‌మెంటుగా ఉంటుంది

కాజువల్‌గా తలూపాడు మధుసూదనంగారు ఆలోచనలతో తల పగిలిపోతున్న తనను కాస్త రిలీఫ్‌గా ఉంటుంది అనుకున్నారు

'బాబాయ్' ఒక షరతు' అంది నిర్మల ముందే జాగ్రత్త పడుతూ

"ఏమిటమ్మా అది?"

"నేను రావద్దన్నా నీలెక్కేమిటని ఇక్కడికి వచ్చాడు అంకుల్ కొంకూ! ఇంకోళ్ళ జీవితాల్లో లింకులు సరిగ్గా ఉన్నాయో లేదో పరిశీలించి... పరిష్కారం చూపించటమే నా ధ్యేయం అంటూ. అంకుల్ కొంకూ జోలికి పోవద్దన్నా మీరు వింటం లేదు. మంకు పట్టు పడుతున్నారు. కనుక అంకుల్ కొంకూని మీకు పరిచయం చేసి వదిలి పెడతాను. అంతవరకే నా బాధ్యత! ఆపైన మీదే జాగ్రత్త!"

"ఓకే" అన్నారు మధుసూదనంగారు, సుదర్శనం రాజేంద్రలు.

"వద్దు లెద్దురూ! అసలే కుమిలి ఛస్తుంటే... ఈ కొంకూ తల నొప్పిచావొకటా?" అన్న రాఘవయ్య గారి మాటలు మిగిలిన వాళ్ళు ఖాతరు చెయ్యలేదు.

డయాస్ ఎక్కి గట్టిగా అంది నిర్మల "ఈ వేదిక మనది కాదు. అయినా అంకుల్ కొంకూ ఇక్కడకు రావాలని సభ్యుల కోరిక ప్లస్ వేడుక... అ...ం...కు..ల్ కొం...కూ!"

అందరి కళ్ళూ ఆయన వేపే తిరిగాయి. తెల్ల లాల్చీ.. తెల్ల పైజామా... భుజం దగ్గర నుంచి మోకాళ్ళ వరకూ వేళ్ళాడుతున్న వట్టివేళ్ళ సంచి. తెల్లటి రిమ్‌లెస్ కళ్ళజోడు. తెలుపూ నలుపూ కలగాపులగంగా ఉన్న ఒత్తుజుట్టు. నిశితంగా చూసే డేగ కళ్ళు వయస్సు నలభై అయిదూ. ఆ ప్రాంతంలో ఉండొచ్చు!

"అంకుల్ కొంకూ?" స్వీట్ వాయిస్‌తో రిపీట్ చేసింది నిర్మల.

కుర్చీలోంచి లేచి... బద్ధకంగా వళ్ళు విరుచుకుని బ్రిస్క్‌గా నడుస్తూ... వేదిక మీదకు వచ్చాడు...


"లేడీస్ అండ్ జెంటిల్‌మన్ మీట్ అంకుల్ కొంకూ!" అంటూ పరిచయం చేసింది నిర్మల.

అందరికీ రెండు చేతులు జోడించి నమస్కారం చేస్తూ అన్నాడు "లింకులు లేని జీవితం కంకులు లేని ధాన్యం లాంటిది. అంకుల్ కొంకూ గ్రీట్స్ ఎవ్వరిబడీ!"

అంతా ఆయనకేసే ఆసక్తిగా చూస్తున్నారు.

"అంకుల్ కొంకూ?"

"వాట్ నిమ్మూనీస్?"



ఈతరం యువతి

'నీకు అంకుల్ కొంకూ అన్న పేరు ఎలా వచ్చిందో... తెలుసుకోవాలనుందట.. మధుసూదనం బాబాయ్ గారికీ... వారి కుటుంబ సభ్యులకి."

"హహ్హహ్హా" అంటూ పెద్ద పెట్టున నవ్వాడు అంకుల్ కొంకూ.

ఎందుకనో అర్థం కాలేదు ప్రేక్షకులకి. వెంటనే దానికి గల లింకు ఏమిటో చెప్పాడు అంకుల్ కొంకూ. "డియర్ ఆడియన్స్... నవ్వదలుచుకుంటే పూర్తిగా మనస్ఫూర్తిగా ఇప్పుడే నవ్వండి... ఆ తరువాత నవ్వలేకపోతే అది మా తప్పుకాదు" అంటూనే వెంటనే మొదలు పెట్టేవాడు అంకుల్ కొంకూ.

"నాకు ఇండైరక్టుగా తెలిసిన వాళ్ళింట్లో ఒకమ్మాయి ఉంది. ఆ అమ్మాయికి అందం ఉంది... చదువు ఉంది. ఉద్యోగం ఉంది... లక్షలు కట్నం లక్షణంగా విసిరెయ్యగల తల్లిదండ్రులున్నారు. ఆ అమ్మాయికి పెళ్ళి చెయ్యాలని సంబంధాలు చూశారు... చూస్తున్నారు అందగాళ్ళు... గుణవంతులు.. ఉద్యోగులు.. వ్యాపారులు... ఇలా ఎన్నో మంచి సంబంధాలే వచ్చాయి. పెళ్ళి కూతురు కూడా పెళ్ళి కొడుకు లందరికీ నచ్చింది. కానీ ఆ అమ్మాయికి పెళ్ళి కాలేదు. కారణమేమిటో తెలుసా? అదలా ఉంచండి. ఇన్ని సంబంధాలు చూసినా పెళ్ళి కాకపోయే సరికి. హతాశురాలయ్యింది. ఆ అమ్మాయి రకరకాల విమర్శలు బయలుదేరాయి. ఎవరో ఆమె అసలు ఆడదే కాదనీ... అందుకని ఆమెకు ఏ సంబంధం ఎక్కిరావటం లేదని అపనింద వెయ్యటమే కాకుండా కరపత్రాలు కూడా ప్రచురించి ఆ కుటుంబం పరువు ప్రతిష్టల్ని దిగజార్చేసారు. ఇక ఆమెకి పెళ్ళయ్యే అవకాశమే కనుపించ లేదు. ఇలా ఉండగా... ఆమె మీద కరపత్రం వెయ్యటానికి ఫలాన అతను బాధ్యుడని ఫోన్‌కాల్ వచ్చింది ఇంటి యజమానికి....."

"ఆపండి" అన్న గట్టి అరుపుతో... అంకుల్ కొంకూ... లింకు తెగిపోయింది.

"ఆపండి. మీరు చెప్పేది అక్షరాలా మా మృదుల గురించీ.. మిమ్మల్ని గురించీ. దమ్ముంటే డైరక్టుగానే చెప్పండి. ఇంకొళ్ళ మీద పెట్టటం దేనికి?" ఆవేశంగా అన్నాడు రాజేంద్ర

"నీ పేరేమిటి బాబూ"

"రాజేంద్ర"

"బాబూ రాజేంద్ర! మీ ఇంటల్లిపాదికి ఉన్నంత దమ్ము నాకు లేదనుకో. అయినా చేతనయినంత వరకూ దుమ్ము దులపటానికే ప్రయత్నిస్తాను. ఇంటి యజమానిగారూ! మీ పేరు మధుసూదనంగారని గుర్తు నాకు. నా ప్రశ్నకు సూటిగా సమాధానం చెపుతారా?"

"అడగండి" మీ గొంతెక్కడో విన్నట్టుందే?"

"గొంతు సంగతి తరవాత" మీ అమ్మాయి మృదులకీ పరిస్థితి చేజేతులారా తీసుకొచ్చింది మీరు" కాదంటారా?

"వాట్ నాన్సెన్స్ యూ ఆర్ టాకింగ్" కోపంగా అన్నారు మధుసూదనంగారు.

"గుర్రానికి కళ్ళెమెయ్యండి సార్! ఒక్కసారి హిపో కసీని పక్కన బెట్టి ఆత్మ ప్రక్షాళన చేసుకోండి సార్... మీకే తెలుస్తుంది. మీ కుటుంబ సభ్యులు అందరికీ లేదా కొందరికి లేదా ఎ ఒక్కరికో నచ్చ లేదంటూ వచ్చిన ప్రతి పెళ్ళి సంబంధం రద్దు చేశారు. దివి నుంచి భువికి దివ్యమైన సంబంధం దిగి రావాలని మీ అందరి ఆశ. ఒక్కో సంబంధం... తనకి తప్పిపోతూ పెళ్ళికి దూరమయిపోతూ వయసు మీరిపోతూ ఉంటే... మీ అమ్మాయి తను అనుభవించే మూగ వేదన మీరు గమనించారా అసలు? మంచి సంబంధం తప్పి పోతున్నప్పుడు యజమానిగా మీ పవర్స్ ఉపయోగించి డిక్టేటర్లా వ్యవహరించి... ఆ సంబంధం ఎందుకు ఖాయం చెయ్యలేదు? మీ అమ్మాయి మాటకి విలువివ్వాలని... ఆమె అభిప్రాయమే ముఖ్యంగా మన్నించాలని మీకు ఎందుకు అనిపించ లేదు? ఆడపిల్ల నోరు తెరిచి నాకీ సంబంధం చెయ్యి నాన్నా అని అడగగలదా? ఇన్ని సంబంధాలు... మీ కారణంగా తప్పిపోయినప్పుడు... పిల్లకు ఆడతనం లేకపోవటం వల్లే పెళ్ళి సంబంధాలు రావటం లేదని రూమర్ మాంగర్స్ అవకాశం తీసుకోవటంలో దుష్ప్రచారాలు చెయ్యటంలో వారి తప్పేముంది? వాళ్ళకి కావలసింది మీ కుటుంబం పచ్చగా కళకళలాడకపోవటం... మీరు అశాంతితో కుమిలి పోవటం. మీలో ఏకాభిప్రాయం కుదరకపోవటం వాళ్ళకి ఛుంచి ఊపు నిచ్చింది అపనింద వెయ్యటానికి. దట్సాల్. మధుసూదనంగారూ! మిమ్మల్ని... మీ కుటుంబ సభ్యులందర్నీ నిలదీసి అడుగుతున్నాను. చెప్పండి. మృదులకు సంభంధం ఇంత వరకూ కుదరకపోవటానికి మీరే కారకులు.. మీరే? రాజేంద్ర భాషలోనే అడుగుతున్నాను. దమ్ముంటే చెప్పండి గుండె మీద చెయ్యి వేసుకుని.... మృదుల పెళ్ళి సంబంధాలు చెడగొట్టింది మా కుటుంబ సభ్యులు కాదు. ప్రతి సారీ బైట నుంచి ఎవరో అజ్ఞాత వ్యక్తి వచ్చి చెడగొట్టాడు అని చెప్పండి" అంటూ ఆగాడు అంకుల్ కొంకూ.


ఇన్నాళ్ళుగా ఇంత చిన్న విషయం తమకెవరికీ తట్టక పోవటం గురించి నిశితంగా ఆలోచించి మధుసూదనంగారితో పాటు... ఆయన కుటుంబ సభ్యులంతా దోషులుగా తలలు వంచుకున్నారు.

"థాంక్యూ ఫర్ యువర్ ఫ్రాంక్ కన్ఫెషన్... మరో పాయింటుకి వెడదాం. మీ అమ్మాయి ఆడతనం లేని మానకమ్మ అని పాంప్లెట్లు వేయించింది రవికాంత్ అని ఎవరో స్వార్థపరుడు ఫోన్ చేస్తే ముందు వెనుక లాలోచించకుండా మీరు – మీ ఇద్దరు అబ్బాయిలు వెళ్ళి... రవికాంత్‌ని మభ్యపెట్టి... మరో చోటకి తీసుకెళ్ళి చితకబాది వదిలి పెట్టారు.. అవునా?"

సిగ్గుతో తల దించుకున్నారు మధుసూదనంగారు.

వింటున్న రాఘవయ్య గారు నిర్ఘాంతపోయారు. వారి కుటుంబ సభ్యులలో హాహాకారాలు చెలరేగాయి.

"మీరా మధుసూదనంగారూ... మీ అమ్మాయి చేసిన యాక్సిడెంటు చాల లేదనా... మా అబ్బాయి మీద ఒక తప్పుడు నేరం బనాయించి... దేహశుద్ధి చేసి వదిలి పెట్టింది? చాలా సంతోషం సార్" అన్నారు ఉద్వేగం తట్టుకోలేకపోయిన



రాఘవయ్యగారు.

"రాఘవయ్యగారూ! అయిపోయిందేదో అయిపోయింది ఇది నిందారోపణలకి వేదిక కాదు. మీరు దయచేసి ఊరుకోండి" సమాధాన పరిచాడు అంకుల్ కొంకూ.

"కరపత్రంలో... నా చెల్లెలు జీవితంపై బురద పూసింది ఖచ్చితంగా రవికాంతే..." ఉద్రేకంతో ఊగిపోయాడు రాజేంద్ర.

"బాబూ! రాజేంద్ర... పెద్దబ్బాయ్ నీ పేరేమిటి సుదర్శనం కదూ... మీరిద్దరూ ఆ పాంప్లెట్లు వేసింది రవికాంతేనని నిరూపించగలరా?"

ఇద్దరూ ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు. అజ్ఞాత వ్యక్తి నుంచి వచ్చిన ఫోన్‌కాల్ తప్ప... తమ దగ్గర ఏలాంటి ఆధారమూ లేదని వాళ్ళకి తెలుసు.

అయినా బుకాయించటానికి ప్రయత్నించాడు రాజేంద్ర.

"ఏమిటి అంకుల్ కొంకూ గారూ! మీరలా దబాయిస్తే మేం కొంకర్లు తిరిగేట్టు వణికిపోతామనుకున్నారా? ఆ కరపత్రం వేయించింది. రవికాంత్ కాదని నిరూపించటానికి మీ దగ్గరేమన్నా ఆధారాలున్నయ్యా?"

ఒక నిముషం మౌనం పాటించి అతని కేసి తదేకంగా చూశాడు. అంకుల్ కొంకూ

"ఏం అంకుల్ కొంకూ గారూ! కొంకీ కర్ర ఇమ్మంటావా... కుంటూ కుంటూ నడుచుకుంటూ ఇంటికి వెళ్ళటానికి" వెటకారంగా అన్నాడు రాజేంద్ర.

అంతే! రెండు చేతులతో తప్పట్లు కొట్టాడు అంకుల్ కొంకూ... ఆ వెంటనే... నిర్మల అటు పరుగెత్తింది.

ఏం జరగబోతోందో అని ఆత్రంగా అటే చూస్తున్నారు ప్రేక్షకులు.

కళ్యాణ మంటపంలోని దక్షిణపు వేపు గది తెరుచుకుంది.

ముందుగా ఒక వ్యక్తి బయటికొచ్చాడు అతని చేతిలో త్రీ- ఇన్- ఒన్ ఉంది. అతని వెనుకగా ఒకామె వచ్చింది.

వాళ్ళిద్దరినీ వేదిక మీదకు పిలిచాడు అంకుల్ కొంకూ. కూర్చోమన్నాడు.

వేదిక మీద వేసి ఉన్న రెండు కుర్చీల పక్కన కిందగా కూర్చున్నారు వాళ్ళు. తలలు నేలలోకి దించుకున్నట్టుగా కూర్చున్నారు.

"చూడండి మధుసూదనంగారూ అండ్ ఫామిలీ మెంబర్స్!!" అన్నాడు అంకుల్ కొంకూ.

అంతా అటే చూశారు.

"వీళ్ళు.. వీళ్ళే.... మీ అమ్మాయి- ఆడదికాదు అన్న అపనిందని ప్రచారం చేసింది. కనీసం మీ పలుకుబడి ఉపయోగించి వీళ్ళనయినా పట్టుకోలేక పోయారు."

"మేము నమ్మం! ఎవరో దారిన పోయే సన్నాసుల్ని తీసుకొచ్చి.. వీళ్ళే మా మృదుల మీద నిందవేసిన వాళ్ళంటే నమ్మటానికి మేమేమన్నా పిచ్చివాళ్ళ మనుకున్నారా?" ఉద్రేకంగా అన్నాడు సుదర్శనం.

"నమ్మరు కదూ?"

"నమ్మం" రెట్టిస్తూ అన్నాడు రాజేంద్ర.

"మధుసూదనంగారూ! ఇప్పుడు మీ వంతు... మీరు నమ్మరనుకుంటాను."

"అంతే"

"రైట్" అన్నాడు అంకుల్ కొంకూ. "మీకు జగదీష్‌నారాయణ్ తెలుసా?"

"ఆయన మీకెలా తెలుసు?" ఆశ్చర్యంగా అన్నాడు.

"మధుసూదనంగారూ అడిగినదానికి సూటిగా జవాబివ్వండి మీకు ఉపయోగ ముంటుంది" అన్నాడు అంకుల్ కొంకూ.

"తెలుసు"

"ఎలా తెలుసు?"


"అతను ఆటో నగర్‌లో ... ఆటో ఎంటర్‌ప్రైజెస్ ఓనరు".

"అతనూ మీరూ ఎలా ఉంటారు?"

"బాగానే ఉంటాం"

విజ్ఞానం - వినోదం

బాబ్‌బ్రౌన్



సమస్య

అయస్కాంత సూచిక ఉత్తర దిక్కునే చూపుతుందా?

వ్యాఖ్యానం

అయస్కాంత సూచిక ఉత్తర - దక్షిణ దిశలనే చూపుతుంది. కానీ ఉత్తర - దక్షిణ అయస్కాంత సూచికలో సమీపంలో ఉండే ఇనుము, విద్యుత్ తీగల వల్ల దిశ మారవచ్చు. వాస్తవానికి అయస్కాంతేతర ఉత్తర దక్షిణ దిశ అనేది భూపరిభ్రమణ ఇరుసుపై ఆధారపడి ఉంటుంది.

ఈశాన్య ప్రాంత దేశాలలో వాస్తవ ఉత్తర దిశకు 20 డిగ్రీల పశ్చిమంగా అయస్కాంత సూచిక ఉంటుంది. కాగా వాయువ్య ప్రాంత దేశాల్లో వాస్తవ ఉత్తర దిశకు 20 డిగ్రీల తూర్పుగా ఉంటుంది.

అయితే భూ అయస్కాంత క్షేత్రానికి గల కారణం తెలియదు.

"పచ్చి అబద్ధం చెపుతున్నారు.. మీ ఇద్దరికీ బద్ధ విరోధం"

"అవును, ప్రొఫెషనల్ రైవల్రీ"

"కాదు"

"అవును"

"మళ్ళీ అబద్ధం చెపుతున్నారు. అతనొకరోజు వాళ్ళబ్బాయికి అందాల బొమ్మ అయిన మీ అమ్మాయిని చేసుకుంటానన్నాడు. ఇది జరిగి చాలా కాలమయింది. అప్పుడు మీరేమన్నారు?"

"......"

"చెప్పండి మధుసూదనంగారూ"

"......"

"సప్త వ్యసనపరుడు చింపాజీలాంటి మీ అబ్బాయికి... అపరంజి బొమ్మ అయిన మా అమ్మాయిని ఇవ్వం అన్నారు"

". . . . . ."

"ఇట్సాల్‌రైట్.. అన్ని రోజులూ నీవే కాదులే. చూద్దాం" అన్నాడు జగదీష్‌నారాయణ్. ఆ తరవాత కొన్ని రోజులకి మీరు అతనన్న మాటల గురించి మర్చిపోయారు. కానీ అతను మీరు వాళ్ళబ్బాయికి మీ అమ్మాయిని ఇవ్వననటం మరిచిపోలేదు. మిమ్మల్నవమానించాలని అవకాశం కోసం ఎదురు చూస్తూ పొంచి ఉన్నాడు. మీకు మీ కుటుంబ సభ్యులకు మృదుల పెళ్ళి సంబంధాల విషయంలో ఏకాభిప్రాయం కుదరక పోవటం.. అతనికి బాగా అనుకూలపడింది. తన ప్లాను ఫలింప జేయటానికి వీళ్ళని పావుల్గా ఎన్నుకొన్నాడు జగదీష్ నారాయణ్.

"వీళ్ళెవరు? " అనడిగారు మధుసూదనంగారు, "సంఘానికి పట్టిన చీడపురుగులాంటి వాళ్ళు"

"ఏం చేస్తుంటారు వీళ్ళు"


"వాళ్ళ నోటితోనే చెప్పిస్తాను వినండి" అన్నాడు అంకుల్ కొంకూ," ఏయ్ అవతారం?" అన్నాడు దర్పంగా.

(ఇంకా ఉంది)

వరకట్నం సమస్య పరిష్కారానికి అందరూ పూనుకోవాలి



ఈ కాలమే కాదు ఏ కాలమైనా గండంగానే వుంటున్నాయి. కేవలం డబ్బు లేని వాళ్ళ సమస్య మాత్రమే కాదు. డబ్బు వున్న వాళ్ళ సమస్య కూడా! ఆడపిల్ల పుట్టగానే తలిదండ్రులే బరువుగా భావిస్తారు. పెళ్ళి జరిగేంత వరకు తలిదండ్రులు, అన్నదమ్ములు కొంత ప్రేమాభిమానాలతో నే చూస్తారు. కానీ పెళ్ళి అయి ఆమె అత్తవారింటికి వెళ్ళిం తరువాత పుట్టింటి వారు ఆమెను పరాయి వ్యక్తిగా చూస్తారు. ఇది తలి దండ్రులకు కూడా వర్తిస్తుంది. అయ్యో మన పిల్లేగదా అని వారికి అనిపించదు. అందుచే ఆడపిల్ల అత్తవారింటిలో గల బాధల్ని



పుట్టినింటి చెప్పుకోవటానికి ఇష్టపడదు. ఎంత సేపు తలిదండ్రుల దృష్టి పున్నామనరకం తప్పిస్తాడనే వెర్రి నమ్మకంతో పుత్రుడి మీదే వుంటుంది. వాడు పున్నామ నరకం తప్పిస్తాడో లేదో మనకి తెలియదుగాని ఇక్కడ మాత్రం నరకం చూపిస్తాడు.

ఉదాహరణకి: ఒక తండ్రి వున్నాడను కోండి అతను కట్నం లేకుండా తన కుమార్తెకు వివాహం చేస్తాడు. ఆ అల్లుడు ఆదర్శవంతుడయి ఆమెను అపురూపంగా చూస్తాడు. ఆ తండ్రి శ్రీమంతుడయితే తన కొడుకులకి తన ఆస్థిలో 90% ఇవ్వటానికి సంతోషమేగాని 10% తను కన్న కూతురికి ఇవ్వటం సుతారమూ ఇష్టం వుండదు. ఈ తేడా ఎందు వల్ల. ఏం? ఆడపిల్ల మాత్రం మొగవాడిలా పుట్టలేదా? పుత్రుడే అంత అనుభవించాలా? ఆడపిల్ల ఎందులో తక్కువ. ప్రేమాబిమానాలను పంచి ఇవ్వటంలో మొగ పిల్లవాడి కన్నా ఆడపిల్లే మిన్న అని అందరూ అంగీకరిస్తారు. సరే ఇది వున్న వారి. సమస్య ఆడపిల్లకి ఆస్థిలో భాగం అని ఎన్ని చట్టాలు వచ్చినా మన వాళ్ళకి మాత్రం ఇవ్వబుద్ధి వెయ్యదు.

సరే ఇది వున్న వారి సమస్య. ఇంక లేని వారి సమస్య మరొక రకంగా వుంటుంది. ఎంత లేకపోయినా వారికీ కొడుకు మీద వున్న ఆశ కూతురి మీద వుండదు. అసలు కట్నం ఇచ్చి పెళ్ళి చెయ్యటం ఆడపిల్లని ఒదిలించుకోవటానికేగాని పిల్ల మీద అభిమానంతో కాదు అంటే అందరూ తలిదండ్రులు ఆడపిల్ల మీద అభిమానం లేని వారు అని నా ఉద్దేశ్యం కాదు. కానీ కట్నం ఇవ్వటం మాత్రం తమ బరువు దించుకోవటానికీ. అంత ఆడపిల్ల బరువు కానప్పుడు మా అమ్మాయికి కట్నం ఇవ్వం ఎంత కాలమైనా మేము భరించగలం. అలాంటి వరుడ వచ్చినపుడే పెళ్ళి చేస్తాం అని ఎందుకనరు? ఏం మొగ పిల్లవాడిని ఉద్యోగం వచ్చేదాకా పోషించటం లేదా? అంపరు తలి దండ్రులూ స్త్రీకి చదువు చెప్పించి తన కాళ్ళ మీద తను నిలబడగలిగే స్థితి కలిగించి కట్నం లేకుండానే మా అమ్మాయికి పెళ్ళి చేస్తాం అని అన్నప్పుడు "ఈకాలం పెళ్ళిళ్ళు" చాలా వరకూ ఫలిస్తాయని నా ఉద్దేశ్యం. ఈ సమస్యతో ఆడపిల్ల పాత్ర చాలా తక్కువ. ఎటు పోయి ఎటు వచ్చి మొగవాడి పాత్రే ఎక్కువ. అతను తండ్రిగానీండి, వరుడు కానీండి. ప్రతి యువకుడు నాకు కట్నం అక్కరలేదు అమ్మాయే కావాలి అని అనుకుని తన వంతు కర్తవ్యం నిర్వర్తించినపుడు ఈ సమస్య కొంత పరిష్కరించడుతుంది.

అంతే గాక ఈ పెళ్ళిళ్ళ సమస్య ప్రతి ఇంట్లోను వున్నదే అందుకని దీనిని పరిష్కారం కూడా ప్రతి ఇంట్లోంచి రావలసిందే. ఇదేదో అంతర్జాతీయ సమస్య కాదు. మనందరం కలిస్తేనే ఈకాలం పెళ్ళిళ్ళు ఇంత భారమయ్యాయి. ఈ భారాన్ని ఒలించుకోవటం మన చేతుల్లోనే వుంది. ఈ ఫీచర్‌లో 'ఇన్ని వారాలబట్టీ ఇంత మంది సోదరీమణులు వ్యాసాలు రాస్తున్నారు. వీరందరిలో అత్త లున్నారు. ఆడపడుచులున్నారు, తల్లులున్నారు, పెళ్ళి కుమార్తె లున్నారు వీరందరిదీ కూడా ఇదే సమస్య. అందుకని వాళ్ళ అభిప్రాయాలు కేవలం వ్యాసాలకే పరిమితమవ్వనీయక మనం కూడా మనకి చేతనయినంత చేద్దాం అనే తాపత్రయంతో వాళ్ళ వాళ్ళ పరిధుల్ని బట్టి ఈకాలం పెళ్ళిళ్ళు ఫలించటానికి తమ వంతు పాత్రని నిర్వర్తించాలి. అంతేగాని ఏదో వ్యాసం రాసాం, పత్రికలో పడ్డది అని సంతోషిస్తే ఈకాలం పెళ్ళిళ్ళు ఆనందదాయకం అవ్వవు. అమావాస్య చీకటిలో చిన్ని ప్రమిదలోగల దీపమైనా తన శక్తిమేరకు చీకట్లను పారద్రోలుతుంది కదా? ఇంత చిన్న దీపాన్ని నేనేం చెయ్యగలను అని అసలు వెలగటం మానేస్తుందా? అలాగే మనం కూడా మన అన్నకో, తమ్ముడికో, కొడుక్కో ఇలాంటి పెళ్ళికి ప్రోత్సహించామనుకోండి. అప్పుడు ఎంత సంతృప్తిగా వుంటుంది. ఈ వ్యాసాల లక్ష్యం అదే కదా? మీరూ ఆలోచించండి.

—కె. సుశీల, అత్తిలి □

కూపన్
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఈ కాలం పెళ్ళిళ్లు


పంపిన వారి పేరు......................................

పూర్తి చిరునామా......................................

....

....

పిన్ కోడ్:........................




సవాలుగా తీసుకొనే అభిరుచి గలవారి కోసం
PANAMA
పనామా
ఫిల్టర్ డిలైట్
చట్టబద్ధమైన హెచ్చరిక: సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం
STATUTORY WARNING: CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH

చిన్నారి బాలల దీనగాథలు

“అబ్బబ్బ ఏం విసిగిస్తున్నావురా నాయనా, ఆఫీసు నుంచి ఇప్పుడే ఇంటికొచ్చి, ఇలా విశ్రాంతిగా కాసేపు కూర్చున్నానో లేదో వెధవ ప్రశ్నలతో నా మెదడు తినేస్తున్నావు. వెళ్ళి ఓ మూల కూచుని చదువుకో”. కోపంగా తండ్రి తిట్టిన తిట్టుకి బిక్క మొహం వేసుకుని, కళ్ళ నీళ్ళ పర్యంతమవుతూ నిల్చున్నాడు ఏడేళ్ళ గోపి.


తల్లితండ్రులూ పిల్లల్ని విసుక్కోకండి

సాధారణంగా చిన్న పిల్లలు తమ చుట్టూ వున్న పరిసరాలను శ్రద్ధగా పరిశీలిస్తుంటారు. వారి చిన్న బుర్రలో ఎన్నో ప్రశ్నలు ఉదయిస్తుంటాయి. ఎన్నెన్నో సమస్యలకి సమాధానాలు తెలుసుకోవాలని ఆరాటపడతారు. తల్లిదండ్రులు వారి సమస్యలు



తెలుసుకుని వారికి సాధ్యమయినంత విపులంగా సమాధానాలు చెప్పాలి. అంతేగాని వారిని విసుక్కుని, కసురుకుని, వారిలోని “తెలుసుకోవాలన్న” ఉత్సాహాన్ని నిరుత్సాహపరిస్తే, వారు తమ సమస్యలను తమలోనే అణగద్రొక్కుకుంటారు. వారి సమస్యలు సమస్యలుగానే వుండిపోయి వారి ఆలోచనా శక్తి మందగించడానికి ఇదో కారణమవుతుంది.

పిల్లల మనసులు ఎంతో సున్నితమయినవి. వారమంతా స్కూలుకెళ్ళి చదువుకుని, ఒక్క రోజు (సెలవు రోజు) మాత్రం ఇంట్లో వుంటారు. ఆ రోజు వారికి స్వతంత్రం దినం. అటువంటప్పుడు తల్లిదండ్రులు వారిని చీటికి మాటికి చివాట్లు పెడితే వారి హృదయాలు కలత చెంది, వారు ఎంతగానో కృంగిపోతారు. ఫలితంగా వారు చదువులో



వెనకబడిపోతారు. కొంతమంది మొండి వాళ్ళుగా కూడా తయారవుతారు.

తల్లితండ్రులు తమపిల్లల పట్ల శ్రద్ధ వహించి, వారిని క్రమశిక్షణతో పెంచి, విజ్ఞానదాయకమయిన పుస్తకాలు చదివిస్తూ, వారికొచ్చే చిన్న సమస్యలకు (వారి పరిధిలో అవి పెద్దవే) సమాధానాలు వివరంగా చెబితే వారి తెలివితేటలు అభివృద్ధి చెంది, మానసికంగాను, శారీరకంగానూ ఆరోగ్యంగా ఎదిగి, అందరి మన్ననలకి పాత్రులవగలుగుతారు.

కనుక తల్లితండ్రులారా దయచేసి, పిల్లల మనస్తత్వాన్ని అర్థం చేసుకొని, అడుగడుగునా వారికి ఆదరణ ఇచ్చి, ప్రోత్సహించితే తల్లితండ్రులుగా మీ బాధ్యత నెరవేర్చినట్టే!


ప్రతాప వెంకట సుబ్బారాయుడు,
హైదరాబాద్.

* * *

నెల రోజుల క్రితమే మా ప్రక్కింటిలో క్రొత్తగా అద్దెకు చేరారు. చేరినప్పటి నుండి వింటూనే వున్నా వాళ్ళింటిలో రోజూ ఒక పిల్లవాడి ఏడుపు గొంతు. సుమారు పది సంవత్సరము లుంటాయి. ఆ యింటి ఇల్లాలు రోజూ ఆ పిల్లవాణ్ణి ఏదో ఒక సాకుతో కొట్టి తన కసి తీర్చుకుంటుందా! అని అన్పిస్తుంది చూసే వాళ్ళెవరికైనా, కాని మిగిలిన తన యిద్దరు కొడుకులను ఎంతో మురిపంగా చూచుకుంటుంది. చూసారా! తల్లి పక్షపాతం, మరి వాళ్ళు ముగ్గురు తన కడుపు చించుక పుట్టినవాళ్ళే. మరెందుకు యిలా ప్రవర్తిస్తుందో అర్థం కాలేదు. తండ్రి చూద్దామా అంటే ఉదయం వెళ్ళి సాయంత్రం వచ్చే ఒక ఉద్యోగి. మరి అతనికెలా తెలుస్తుంది యింట్లో జరిగే ఈ కథంతా. రోజూ అలా దెబ్బలుతిని ఎరుపెక్కిన కళ్ళతో, బొంగురుబోయిన గొంతుతో మా యింటి ముందుగల అరుగు మీద కూర్చుని ఏడుస్తుంటే నేను స్కూలుకెళ్తూ ఆ పిల్లవాడి దయనీయ పరిస్థితి చూసి ద్రవించి పోయేవాణ్ణి. ఒక వేళ ధైర్యం చేసి వాళ్ళింటికెళ్ళి “ఏవమ్మా! ఆ పిల్లాణ్ణి దేనికలా రోజూ రాసి రంపాన పెడ్తుంటావ్... నీ కసులు ఆ పసికందుని కొట్టడానికి చేతులెలా వస్తాయి” అని అడుగుదామా అంటే కొత్తవాళ్ళు, మనకు పరిచయంలేదు, పైగా ఎదిరించి అడిగిన తరువాత జవాబు ఏ విధంగా ఉంటుందో, “మా పిల్లవాణ్ని మేం ఏమైనా చేసుకుంటాం మీకెందుకు పోవయ్యా...” అంటే యిలా ఆలోచించి మళ్ళీ ఆ పిల్లాడి బాధను చూడలేక ఒకసారి రోజలాగే ఆ అరుగుమీద కూర్చుని ఏడుస్తున్న పిల్లాణ్ణి సమీపించి “ఏంబాబు ఎందుకిలా రోజూ ఏడుస్తుంటావ్, అసలు మీ అమ్మ నిన్నెందుకు కొడ్తుంది” అని అడిగాను. కాని చెబితే యింకా ఎలా కొడ్తుందోనని భయంతో ఎడ ఎడంగా వెళ్ళిపోతున్నాడు. ఎలాగో లాలించి, ధైర్యం చెప్పి చివరకు నా దారిలోకి తెచ్చుకుని అడిగితే “ఏమో... నాకు తెలియదు మా యిద్దరి తమ్ముళ్ళను మాత్రం పల్లెత్తు మాటందు, నన్నే యిలా...” అని ఎక్కి ఎక్కి ఏడ్వసాగాడు. నేను ఓదార్చి వాళ్ళ అమ్మ చూడకుండా మా యింటికి తీసుకెళ్ళి ఆ అబ్బాయి ఏడ్పుమాన్పించి రెండు బిస్కట్లు ఇచ్చి, అబ్బాయ్ రోజూ మా యింటికి వస్తూండు అని చెప్పి పంపాను. పాపం! తల్లి వుండి తండ్రి వుండి యిలా ఎంత మంది ఈ

పక్షపాతం కూడదు

సమాజంలో వారి ప్రేమానురాగాలకు నోచుకోలేక చిన్నప్పట్నుండే మానసికంగా నలిగిపోతున్నారు. అన్నీ వుండి అనాధులుగా బ్రతుకుతున్నారు. పెద్దవాళ్ళైన తరువాత వివాహం చేసుకుని భార్య చూపించు అనురాగానికి లోనై తల్లిదండ్రుల పట్ల విముఖత చూపుతున్నారంటే యిలాంటి విషయాలే కారణమని ఎందుకనుకో



కూడదు? కన్నతల్లి దగ్గర పొంద వలసిన లాలిత్యాన్ని పరాయి ఇళ్ళల్లో చిన్నప్పట్నుండే పొందాలన్న ఆరాటం, పెద్దయ్యాక ప్రబలి కొంచెం అభిమానించే వాళ్ళి వెదుక్కుంటారు. వీళ్ల అసహాయతను ఆధారం చేసుకుని వలలు విసుర్తుంటారు మరి కొందరు.

కాబట్టి తల్లులూ! పిల్లల్ని పక్షపాతంగా చూడకండి- వారి పసి హృదయాల్ని నొప్పించి గాయపర్చకండి- వారి భవిష్యత్తు పాడు చేయకండి- ప్లీజ్!!

కోలపల్లి, గుత్తికొండ,
నెల్లూరు

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

చిన్నారి బాలల దీన గాథలు

రచన పంపిన వారి పేరు :..............................

పూర్తి చిరునామా :..............................

....

....

పిన్‌కోడ్ :

"ప్రతి మనిషి (స్త్రీ, పురుషులు) కొంత శారీరక దారుఢ్యాన్ని కలిగి వుండాలి. ప్రమాదాయమ్యస్థితిలో విపత్కృతుల్లో తనను తాను రక్షించుకొగలగాలి. అందుకు గాను కరాటే వంటి యుద్ధకళల్లో ఏదిగా ప్రవేశం కలిగివుండటం మంచిది" అంటారు బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డాన్ శ్రీ జె. నరేంద్రబాబు.

యువతలో ఆత్మవిశ్వాసం, ఆత్మ స్థైర్యం కోసమే కాకుండా ఆత్మరక్షణలో మెళకువలతో శిక్షణ చెప్పటం కోసం 1986 జూన్‌లో తిరుపతిలో స్థాపించిన స్కూల్ "ది స్కూల్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్". తిరుపతి శ్రీ మహా ... ప్రాంగణంలో వర్షాకాలం జరుగుతున్న ఈ యుద్ధ కళాకేంద్రంలో దాదాపు వంద విద్యార్థులు శిక్షణ కొరియన్ యుద్ధకళ (మార్షల్ ఆర్ట్) అయిన "టైక్వాండో" లో శిక్షణ పొందుతున్నారు. 1984 సెప్టెంబర్ నెలలో ఢిల్లీలో జరిగిన జాతీయ బ్లాక్ బెల్ట్ పరీక్షలో అంతర్జాతీయ "ది వరల్డ్ టైక్వాండో" సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ యన్. యూంగ్‌కిమ్ ద్వారా బ్లాక్ బెల్ట్ పొందిన శ్రీ జె. నరేంద్రబాబు కొరియన్ల ఈ యుద్ధ కళలో ప్రావీణ్యం పొందిన కొద్ది మంది భారతీయుల్లో ఒకరు.

"దాదాపు రెండు వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ టైక్వాండో 'సుబ్యాక్', 'క్వొన్‌బాక్', 'టాంగ్‌సూడో' పాల్ ... వివిధ పేర్లతో పిలువబడి 1962వ సంవత్సరం "టైక్వాండో" గా రూపాంతరం చెందింది. ఈ కొరియన్ల కళ యువతనే కాదు వయస్కుల్లో పెద్దవారిని, వృద్ధులని సైతం ఆకర్షించడం విశేషము. ఎందరో పెద్ద వారు కూడ



ఫ్రాయి - టుంగిల్ ...
సుమతి ...



సైడ్ కిక్
... ప్రకాష్

నవ సమాజం కోసం...
ది స్కూల్ ఆఫ్ ...

ఈ విద్యను అభ్యసించాలని అభిలాష చూపుతున్నారని శ్రీ నరేంద్ర చెప్పారు. ఆంధ్రదేశంలో టైక్వాండో శిక్షణాలయాల్లో కెల్లా పెద్ద కేంద్రమైన ఈ సంస్థలో నాలుగు సంవత్సరాలనుండి నలభై సంవత్సరాల వయస్సు గల వారు వరకు శిక్షణ పొందుతున్నారు... వైట్ బెల్ట్ నుండి బ్లాక్ బెల్ట్ వరకు వివిధ స్థాయిల్లో వివిధ రకాల బెల్టులు నిర్ణయించబడతాయి... బ్లాక్ బెల్ట్ శిక్షణ కోసం కనీసం నాలుగు సంవత్సరాల శిక్షణ అవసరమవుతుంది... ప్రతిరోజు ప్రాతఃకాలంతో ప్రారంభమయ్యే శిక్షణలో ఎటువంటి తరతమ భేదాలు లేకుండా వివిధ స్థాయిల్లో విద్యార్థులచేత క్రమశిక్షణతో సాధన చేయించడం జరుగుతుంది. దేశ సౌభాగ్యం కోసం, సమాజ శ్రేయస్సు కోసం తమ ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా సమర్పించే గుణమున్న విద్యార్థులు దేని ప్రమాణంతో శిక్షణ

[illegible]

[illegible]



మంగళవారం కటాస్, బుధవారం సెలియర్ విద్యార్థులకు శిక్షణ, గురువారం ఆత్మరక్షణలో యువతులకు ప్రత్యేక శిక్షణ, శుక్రవారం థియరీ క్లాసులు, శనివారం సీనియర్ విద్యార్థులతో [illegible] ప్రదర్శనలో మెలకువల గురించిన శిక్షణ వుంటుంది. ప్రతి రోజు కాలేజి, కాలేజి విద్యార్థినులకు ప్రత్యేక శిక్షణ వుంటుంది.

మూర్తి జి. నరేంద్రనాథుతో [illegible]..

ప్ర: "టెక్వాండో" అంటే...?

జ: కొరియన్ భాషలో కాలి కదలికలతో ప్రత్యర్థిని దెబ్బ తీయడం, తన్నడం, గుద్దడం మొదలైన ప్రక్రియలని "టే"గాను, చేతులతో అడ్డుకొని తిరిగి ఎదుర్కొనడాన్ని "క్వాన్"గాను, ఆత్మరక్షణ కోసం నోటితో చేసే వివిధ శబ్దాలను, [illegible] "దో"గాను వ్యవహరిస్తారు.

ప్ర: మార్షల్ ఆర్ట్ అభ్యసించే వారి నుంచి ఏం ఆశిస్తారు?

జ: "కళ కేవలం కాలక్షేపం కోసం కాదని గుర్తించి పెద్ద వారికి సహాయం అందుబాటులోకి వచ్చేటట్టు చేయటంలో విద్యార్థులు, టీచర్లు అందరూ తమ వంతు కృషి చెయ్యాలన్నది నా కోరిక. సమాజ శ్రేయస్సుకి ఈ కళ తోడ్పడాలని నా అభిప్రాయం."

ప్ర: ఈ మార్షల్ ఆర్ట్స్ [illegible] ఈ కళ అభ్యసించిన వారు [illegible]




సైడ్ త్రస్టింగ్ కిక్
శ్రీ. ఉమా మహేశ్వరరావు

మన సమాజం కోసం...

మార్షల్ ఆర్ట్స్

[illegible] వివిధ స్టైల్స్ శిక్షణలో మొదటగా పంచెస్, మూవ్స్, బ్లాక్స్ నేర్పబడతాయి. తరువాత కాళ్ళకు సంబంధించిన గ్రాయిన్ కిక్, ఫ్రంట్ కిక్, రౌండ్ కిక్, సైడ్ కిక్, బాక్ కిక్, అప్పర్ రాప్స్, ఇన్నర్ రాప్స్, లీపింగ్, ఫ్రంట్ స్నాప్ కిక్స్, ఫ్లయింగ్ కిక్స్, హుక్ కిక్, జంపింగ్ ఫ్రంట్, ట్విన్ సైడ్ కిక్, ట్విన్ ఫ్రంట్ కిక్, కార్ట్ వీల్, ఫ్లయింగ్ కార్ట్ వీల్, 360 టర్నింగ్ కిక్ మొదలైన వాటిలో శిక్షణనిస్తారు. వీటితో పాటు ఆలోచనా శక్తి పెంపొందడానికి, మానసికంగా చైతన్యవంతంగా వుండడానికి వివిధ యోగాసనాలు, ప్రాణాయామాలు విధిగా సాధన చేయిస్తారు.

దక్షిణ భారతంలో అనుదినం క్రమం తప్పకుండా శిక్షణ నిచ్చే ఏకైక సంస్థగా గుర్తింపు పొందిన "తిరుపతి స్కూల్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్"లో ఆదివారం స్ట్రెచింగ్, సోమవారం [illegible] వ్యాయామాలలో,



విద్యార్థులకు శిక్షణ నిస్తున్న మాస్టర్ జె. ఎన్. బాబు

పాల్గొంటున్నారని కొంత మంది అభిప్రాయం.

జ: ముమ్మాటికీ అది అసత్యం... హింసా ప్రవృత్తి. మనిషికి పుట్టుకతో అలవడుతుంది... లేదా అతని మానసిక ప్రవృత్తిని బట్టి ఆధారపడి వుంటుంది. అంతే కాని ఏ విద్య హింస బోధించదు హింసని ప్రోత్సహించదు.

ప్ర: ఈ విద్య నేర్చుకోవడం వల్ల ఏమైనా ప్రయోజనం ఉంటుందంటారా?

జ: ఈ కళను అభ్యసించడం వల్ల విద్యార్థులలో ఓర్పు, సహనం, అలవడుతాయి. మానసికంగా ఎంతో చైతన్యవంతంగా వుంటుంది. క్రమశిక్షణతో కొంత వరకు నేర్చుకున్న ఎవరూ ఇతరులని వంచించాలనో, హింసించాలనో ప్రయత్నించరు. వీలయినంత వరకు సమాజ శ్రేయస్సుకే దోహద పడతారు. అందుకు ఉదాహరణే ఇటీవల "మా స్కూలు విద్యార్థులు ఇరవై మంది ఎవరి ప్రమేయం లేకుండా 'ప్రభుత్వ రుయా హాస్పిటల్'లో రక్తనిధికి రక్త దానం చేశారు. ఇక పోతే యువతులు ఈ విద్యని నేర్వడం వల్ల వారిలో క్రమేపి భయం తగ్గి, ఆత్మ స్థయిర్యం పెంపొందుతుంది. శారీరకంగా ఎటువంటి విషమ పరిస్థితిలోనైనా వారు ఎదుర్కొనగలిగే శక్తి సామర్థ్యాలు వారికి చెకూరుతాయి. స్వేచ్ఛా జీవితానికి, స్త్రీ స్వాతంత్ర్యానికి ఆర్థిక స్వాతంత్ర్యం స్త్రీకి ఎంత అవసరమో అంతే అవసరం శరీర దారుఢ్యం కూడా "

ప్ర: చివరగా మీ ముఖ్యాశయం ఏమిటి?

జ: ఈ దేశంలో, సమాజంలో అణువణువున వ్యాపిస్తున్న, హింసా ప్రవృత్తి, నేర ప్రవృత్తి ఈ విధమయిన మార్షల్ ఆర్ట్స్ నేర్చిన వారి వల్ల ఏ మాత్రం తగ్గినా, నిరోధించబడినా అది మా వంటి టీచర్లకి ఎంతో ఆత్మ సంతృప్తిని కలుగ జేస్తుంది ఇక మా కేంద్ర పరంగా చెప్పాలంటే ఎంతో స్ఫూర్తి వంతంగా, మరెంతో క్రమశిక్షణతో అభ్యసించడమే కాదు మా స్కూలు అభివృద్ధికి ఎన్నో విధాల దోహదపడుతున్న జె. ఉమామహేశ్వరరావు, వేణుగోపాల్, పురుషోత్తం రెడ్డి, ప్రభాకరరెడ్డి, హరి కృష్ణ, మురళి, శ్రీనివాసులు, శివప్రసాద్, మమత, శైలజ, ప్రణీత, సౌమ్య, ప్రవీణ్, రామవ్వలు శివాజీలతో జాతీయ స్థాయిలో ప్రదర్శనలు నిర్వహించాలనేది, జాతీయ స్థాయిలో మా తిరుపతి "స్కూల్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్"కి గుర్తింపు రావాలన్నది నా కోరిక.


* * *

సమ సమాజం కోసమే కాదు హింస, నేర ప్రవృత్తి, అరాచకము, అమానుషత్వం లేని నవ సమాజం ఆశించే, అభిలషించే ప్రతి ఒక్కరు "మార్షల్ ఆర్ట్స్ స్కూల్" వ్యవస్థాపకులైన శ్రీ నరేంద్రబాబు ఆశల్ని, ఆశయాల్ని మనసారా అభినందిస్తారని ఆశించవచ్చు.


—మాస్టర్ రమణ

విశాఖపట్నం కాలేజ్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ విద్యార్థినులు చేసిన కరాటే ప్రదర్శనని తిలకిస్తున్న విశాఖ జిల్లా కలెక్టర్ శ్రీ శుభేందు భట్టాచార్య, ఆయన సతీమణి. ఈ విద్యార్థినులకి ఉచిత శిక్షణ నిచ్చిన ప్రిన్సిపాల్ శ్రీ అల్లూరి సీతా రామరాజు, జిల్లా స్థాయి మహిళా మండలుల సమాఖ్య కార్య నిర్వాహక సభ్యులు కుమారి పి. జగన్మోహిని, శ్రీమతులు సూర్యకాంతమ్మ, ఎం. అన్నపూర్ణ, బి. లీలానాయుడుగార్లని కూడా చిత్రంలో చూడవచ్చు.





daCunha/NICL/93/87 TEL


వం ఉట్టిపడేలా చేసే లిరిల్ తాజాదనం.
లిరిల్
తాజాదనపు సబ్బు
వళ్లు పులకరింపజేసే నిమ్మకాయల తాజాదనంతో.
ందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి
LINTAS LR P 54 2720 TL

మొట్టమొదటి నల్లజాతి మహిళా వ్యోమగామి!

అమెరికా జాతీయ వైమానిక, అంతరిక్ష వ్యవహారాల విభాగంవారు డాక్టర్ మేజెమిసన్ అనే నల్లజాతి మహిళను వ్యోమగామిగా ఎంపిక చేసారు. టెక్సాస్ రాష్ట్రంలో హూస్టన్ నగరంలో జాన్సన్ అంతరిక్ష కేంద్రంలో ఆమెకు శిక్షణ ఇస్తున్నారు. అర్హులైన 2000 మంది అభ్యర్థుల నుంచి ఎంపిక చేసిన 15 మందిలో మేజెమిసన్ ఒకరు. కాలిఫోర్నియా రాష్ట్రంలోని లాస్ ఏంజెల్స్‌లో నివసించే ఈ 30 సంవత్సరాల



యువతి స్థానిక ఆరోగ్య సంస్థ ఒక దానిలో ఫిజిషియన్‌గా పనిచేస్తున్నారు. ఆమె స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో కెమికల్ ఇంజినీరింగ్, ఆఫ్రో అమెరికన్ అధ్యయనాలు కూడా చదివారు. న్యూయార్క్‌లోని కార్నెల్ విశ్వవిద్యాలయ వైద్య పాఠశాలలో వైద్య విద్యను అభ్యసించారు....

చప్పట్లలో ప్రపంచ రికార్డు!

చప్పట్లోయ్ తాళాలోయ్ అన్న పిల్లల పాటకు మరో రకమైన అర్థం తీసినట్టు



న్నారు మద్రాసుకు చెందిన ఎ. జయరామన్ అనే బ్యాంకు అధికారి. ఆయన చేతులకు తాళాలు పడ్డట్టుగా చప్పట్లు కొడుతూ పోయారు. గతంలో కూడా ఆయన ఇలా ఎడతెగకుండా 54 గంటల పాటు చప్పట్లు కొట్టి గిన్నెస్ బుక్‌లోకి ఎక్కారు. ఇప్పుడు తన రికార్డును తానే బద్దలు గొట్టుకుంటూ 60 గంటల పాటు చప్పట్లు కొట్టారు. ఈ ప్రదర్శనతో వసూలయిన నిధిని ఆయన మద్రాసు రోటరీ క్లబ్ వారి పోలియో నిరోధక కార్యక్రమానికి అందజేస్తున్నారు....

అందాల వేదిక మీది నుంచి క్రీడాంగణం లోకి...


అందాల రాణిగా గెలుపొందిన యువతి సౌందర్య ప్రదర్శన లోనే ఆగిపోవాలని ఏమీలేదు. ఆ విషయాన్ని చూపించ డానికే మెహర్ జెసియా క్రీడాంగణం లోకి కూడా ప్రవేశించింది. కొన్ని సంవత్సరాల క్రితం మిస్



ఇండియాగా ఎన్నికైన మెహర్ అందాల రాణిగా, సూపర్ మోడల్‌గా మాత్రమే కాక ఈత పోటీలలో, బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొంటూ తన శక్తి సామర్థ్యాల్లో వైవిధ్యాన్ని చూపుతోంది. అంతేగాక స్నూకర్ పోటీలలో కూడా ఆమె ప్రత్యర్థులను హడలెత్తిస్తోంది. "ముదితల్ నేర్వగ రాని విద్య గలదే".... అన్న కవి వాక్కుకు మరొక నిదర్శనంగా నిలుస్తోంది మెహర్....

వెండి తెర కెక్కనున్న జైల్‌సింగ్


మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్‌సింగ్ జీవితాన్ని వస్తువుగా తీసుకుని ఒక సినిమా నిర్మించనున్నారు. జైల్‌సింగ్



స్వస్థలం ఫరీద్‌కోట్‌లో, పంజాబ్ హర్యానాలలోని ఇతర ప్రాంతాల్లో, సోవియట్ యూనియన్‌లో కూడా చిత్రించబోయే ఈ చిత్రంలో ఒక వడ్రంగి కొడుకు స్వాతంత్ర్య సమర యోధుడుగా, రాజకీయవేత్తగా, చివరికి దేశ ప్రథమ పౌరుడుగా ఎలా ఎదిగాడో వివరిస్తారు. ఈ చిత్ర నిర్మాణం కూడా ప్రారంభమైందని అంటున్నారు. ఈ చిత్రంలో జ్ఞాని జైల్‌సింగ్ పాత్రను ధరిస్తున్నది జైల్‌సింగ్గే!.....

న్యాయశాఖలో సహస్ర మాసోపజీవి సహాయం!

శాసనాలను, చట్టాలను రచించడం కష్టతరమైన పని. అవి మళ్ళీ ఏ న్యాయస్థానంలోనూ ఓడిపోకుండా, వివాదాస్పదం కాకుండా, జాగ్రత్తగా స్పష్టంగా రాయవలసి ఉంటుంది. ఆ



పని అంత కష్టమైనదయినందు వల్లనే కాబోలు ప్రభుత్వం ఒక శాసన రచయిత సేవలను ఆయన రిటైరయిన 25 సంవత్సరాల తరువాత కూడా వినియోగించుకుంటున్నది. ఆయన పేరు బాలచంద్ర వినాయక్ పరాంజపే. ఆయన 1926 లో బరోడా హైకోర్టులో గుమాస్తాగా న్యాయశాఖా వృత్తి చేపట్టారు. 1940 లో ఆయన బొంబాయి విశ్వవిద్యాలయం నుంచి న్యాయ శాస్త్రంలో పట్టా పొందారు. న్యాయశాస్త్రంలో ఆయన పొందిన అనుభవాన్ని, ఆయన పరిజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆయనను అనేక శాసనాల నిర్మాణంలో నియమించింది. ఆయన పదవీ విరమణ చేయదలచుకున్నప్పటికీ ప్రభుత్వం ఆయన పదవీ విరమణ కాలాన్ని పొడిగిస్తూ 1968 వరకు ఉద్యోగంలో కొనసాగించింది. తర్వాత ఆయన గుజరాత్ పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్, గుజరాత్ వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు న్యాయ సలహాదారుగా పని చేశారు. ఇప్పుడు మళ్ళీ ప్రభుత్వం ఆయనను న్యాయశాఖలో నిలువ ఉండిపోయిన పనిని చేసేందుకు ఆహ్వానించి, జాయింట్ సెక్రెటరీ పదవిని ఇచ్చింది. □

సీరియల్

అపోహలు-అనుభవాలు

హరికిషన్

(గత సంచిక తరువాయి)

అహంకారం కాదు

మరో మూడు రోజులు. ఓ చిన్న వర్షకాల, మరో వారం రోజులు. ఓ జండా కొయ్య, రెండు రంగుల జండా, వాల్‌పోస్టర్లు, కరపత్రాలు, రెండు రంగుల జండాలో సగం నారింజ రంగు, సగం పసుపుపచ్చ రంగు, మధ్యలో మండుతున్న జ్వాల. చుట్టూ ఇద్దరు పురుషులు, ఇద్దరు స్త్రీలు. ఒక జంట ఐశ్వర్యవంతులు, ఒక జంట బీదవారు. అదొక సాంఘిక చిహ్నం.

జూలై పదిహేనో తారీఖు, బీచ్ రోడ్డులో జనసందోహం, చాలామంది యువకులు, నడివయస్కులు, స్త్రీలూ యువతులూ ఉన్నారు. అదొక కొత్త పార్టీ. ఎలక్షన్‌లలో పోటీ చెయ్యదు. పార్టీ పేరు "కలిమిలేములు" అందరూ సభ్యులుగా చేరవచ్చు. సభ్యత్వ రుసుం పావలా. ఇరవై అయిదు పైసలు మాత్రం.

ఊరేగింపు వస్తున్నది. పైన నారింజ రంగు, కింద పసుపు పచ్చరంగు బ్యానర్, మధ్యలో చిహ్నం, పార్టీ పేరు చక్కగా రాసేరు. "కలిమిలేముల పార్టీ" అట్టల మీద నినాదాలు:–

- ★ ధనవంతులు వర్ధిల్లాలి.
- ★ బీదరికం నశించాలి.
- ★ పుణ్యమా వర్ధిల్లు.
- ★ పాపమా పారిపో.
- ★ దానధర్మాలు వర్ధిల్లాలి.
- ★ సంకుచిత మనస్తత్వం నశించాలి.
- ★ రక్తంలో గ్రూపులున్నా, మనుష్యుల్లో ఉండరాదు.
- ★ ఒకే జాతి, ఒకే మతం, ఒకే మనసు, ఒకే మాట.
- ★ ఆడ, మగ, సృష్టిలో తేడా ఉన్నా, దృష్టిలో కాదు.
- ★ దురదృష్టవంతులు కారాదు.
- ★ ఆస్తిలో భాగం అబ్బాయిదే కాదు. అమ్మాయిది కూడా.
- ★ మానభంగం జరిగితే ఆ కామాంధుడికి మరణశిక్షే న్యాయం.

ఊరేగింపు ముందు నడుస్తున్నాడు. జగదీష్, పక్కన నడుస్తున్నది మరో యువతి. దాదాపుగా పదివేల మంది వెనక ఉన్నారు. ఆ వెనక పోలీస్ వ్యాన్, ఆ వెనక కారులో సత్యభామ.

సాయంత్రం ఐదున్నరయింది. అధ్యక్ష స్థానంలో ఆ యువతి. ఉపన్యసిస్తున్నాడు జగదీష్. అతని నుదుట సిందూరం బొట్టు. చేతిలో ఒక చిన్న పుస్తకం. ఆ పుస్తకంలో సిద్ధాంతాలు రాసి ఉన్నయ్యి. ప్రేక్షకులు వింటున్నారు. ఆత్రంగా చూస్తున్నారు.

> జరిగిన కథ– 8: జగదీష్ పెళ్ళి చేయాలని జగదాంబ తొందర పడుతుంది. జగదీష్ ఫీజులు సత్యభామ కడుతుంది. జగదాంబకు దూరపు బంధువు అయిన హరిబాబు శ్రీవిద్యను పెళ్ళి చేసుకుంటా నంటాడు. తర్వాత ఆయన నిజ స్వరూపం తెలిసి పోతుంది. ఉద్యోగం రాని నిరాశతో పార్టీ పెడదామను కుంటాడు జగదీష్. సావిత్రి చేస్తానన్న సహాయాన్ని నిరాకరిస్తాడు. సత్యభామ తండ్రిని సర్టిఫికెట్లు తాకట్టు పెట్టుకొని డబ్బు ఇమ్మని అడుగుతాడు.

"ఈ దేశ జనాభాలో దాదాపు సగం మంది ఉన్న సోదరీమణులకు స్వాగతం. ప్రతి ఉద్యమానికి స్ఫూర్తినిచ్చే యువకులకు వందనాలు. ఈ కలిమి లేముల పార్టీ నా స్వంతం కాదు, మన అందరిది. అందరూ సభ్యులుగా చేరవచ్చు. ఇందులో రాజకీయాలకు తావులేదు. పాలిటిక్స్ గాని, పాలిట్రిక్స్ గాని లేవు. ఎన్నికల్లో పోటీ చెయ్యవలసిన అవసరం, ఆర్భాటం అక్కర్లేదు.

ముఖ్యమైన సూత్రాలు:–

ఉన్నవాడు దానధర్మాలు చెయ్యక పోవటం సామాజిక అన్యాయం, నేరం అనను. పాపం. పాపం అంటే? మనస్సు చేయించే కర్మ. లేనివాడు ఆక్రోశాన్ని పెంచుకోవటం కూడా పాపమే. అన్యాయంగా ఆర్జించటం ఎంత అన్యాయమో, అన్యాయంగా ఆశించడం కూడా అన్యాయమే. ఎందరో మహానుభావులు, ఎందరని మాట్లాడుతారు? నిరుద్యోగ, వరకట్న సమస్యలు తీరుస్తాం. బీదరికాన్ని నిర్మూలిస్తాం అని. అవన్నీ ఓటు కోసం చెప్పే నీటి కబుర్లు. మాకు బ్యాలెట్ పత్రాలు అక్కర్లేదు. మనస్సు బ్యాలెట్ బాక్స్. మనస్సులో ఉన్న ఆలోచన బ్యాలెట్ కాగితం. విచక్షణా జ్ఞానం ఎంచుకోవలసిన ఎన్నిక గుర్తు. అహంకార మమకారాల మీద, ఈర్ష్యాద్వేషాల మీద ఓటు ముద్ర వెయ్యకూడదు. అది మనిషి జీవితం మీద దెబ్బ తీస్తుంది. ఈ రోజుల్లో ఏది కావాలన్నా కావాల్సింది డబ్బు. కరెన్సీ. ఆ డబ్బు ఎట్లా వస్తుంది?? ఎంత వరకూ సంపాదించాలి? సంపాదన అవసరం. అమిత సంపాదన అత్యాశను పెంచి అమిత అన్యాయాన్ని చేయిస్తుంది. ఫలితం అందరికీ తెలుసు. ధనలక్ష్మి కొందర్నే వరిస్తుంది. బీదరికమూ అంతే. వాడికి అంతస్థులున్న భవనం, వీడికి పూరి పాక, ఎందుకు ఎట్లా వస్తున్నయ్యి?

పావర్టీ ఎందుకు వస్తుంది, ఎందులో నుంచీ పుడుతుంది? పవర్‌లో నుంచీ పావర్టీ పుడుతుంది. అంటే బీదరికం అజ్ఞానం, అధికారంలో నుంచీ పుడుతుంది. తండ్రి రిక్షా, కొడుకు రిక్షా, అల్లుడు రిక్షా, అంతకన్నా పైకి రారు. రాకూడదు. వాళ్ళంతా నిరక్షరాస్యులు. ఆశ ఉన్నవారు, బతకడానికి డబ్బు కావాలి. ఎట్లా వస్తుంది, పుటక బీదరికంలో, పెరిగింది బీదరికంలో అన్నప్రాశన అయింది సత్తు బొచ్చెలో. గంజి నీళ్ళతో. మట్టి నేలలో పట్టె నేల మీద, కామోద్రేకాన్ని తీర్చుకుంటే, ఆ భార్యకు కడుపొచ్చి ప్రసవిస్తే, ఆ పుట్టింది భావిభారత రిక్షా కార్మికుడే గాని, తెలివితేటలతో డబ్బు సంపాదించగల ప్రయోజకుడు కాదు, ఎందుకని? మనిషికి కావలసింది ముందు మేథస్సు, వాతావరణం, ఆ తరువాత డబ్బు.

వంద రూపాయల కాగితం ఎవరి చేతుల్లో ఉన్నా దాని విలువ ఒక్కటే. కాని స్టేటస్ మారుతుంది. బీదవాడి వంద రూపాయలూ ఆకలిని తీరిస్తే, గొప్పవాడి వంద రూపాయలూ లగ్జరీని కొనిస్తుంది. ఎందువల్ల? మనిషి బుద్ధి. రూపాంతరం చెందినప్పుడు అదృష్టం అంటారు. ఈ మధ్యలో ప్రవేశించేది సమతాభావం. కాని అదృష్టం అనే ఆల్సేషియన్ డాగ్ ఆ సమతా భావాన్ని పట్టుకుని చీరేస్తుంది. భావానికి మంచితనం ఉన్నది కాని ధైర్యం లేదు. అటువంటి సమతా భావాన్ని చేరదీసి పెంచి పోషించేది మా "కలిమిలేముల పార్టీ"

వరకట్నాన్ని గురించి వందల మంది వేలసార్లు మాట్లాడారు. ఎన్నో నవలలూ, సినిమాలూ, నాటకాలూ, పార్లమెంట్‌లో ప్రస్తావన, ఏమైనా

తగ్గినయ్యా, లేదు. ఇంకా పెరిగినయ్యి. ఎందుకని? పెద్ద వాళ్ళ మనస్సు మారదు. వరుని మనస్సూ అంతే యువశక్తి కొలత, విలువ కట్నాల రూపంలోనే ఉంటున్నది. కారణం ఆడపిల్లది పన్‌వే ట్రాఫిక్ లాంటి మనస్తత్వం. ఆడపిల్ల తనకు పదహారో ఏడు వచ్చేసరికి తల్లితండ్రుల్ని అడగాల్సిన ప్రశ్న ఒక్కటే. ఉన్న ఆస్తిలో నా వాటా ఎంత? లక్ష ఆస్తి, ఇద్దరు కొడుకులూ, ఇద్దరు కూతుళ్ళూ అయినప్పుడు నలుగురికీ ఆస్తిలో సమాన హక్కులు కలిగించాలి. అప్పుడే వరకట్న సమస్య తీరుతుంది. కొన్నాళ్ళకయినా పరిష్కారం కలుగుతుంది. మా "కలిమిలేముల పార్టీ" ఆడపిల్లలకు ఆస్తి వాటా హక్కును కలిగిస్తుంది. ఎట్లా? మీరే చూస్తారు.

మానభంగ నేరాలు, ఇదీ ఒక సామాజిక జాడ్యం. రుగ్మత. దీనికి పరిష్కారం కోర్టు తీర్పు. శిక్ష, కోర్టులో అడ్డదిడ్డ ప్రశ్నలూ కాదు. సుబ్బారావు, సుబ్బాయమ్మను మానభంగం చెయ్యటానికి పూనుకున్నాడు. ఎంత గింజుకున్నా ఆ పరిస్థితిలో ఆ మానభంగం జరగక తప్పదని ఆ పిల్లకు తెల్సినప్పుడు, భయపడి, ఖంగారుపడి, గుండె చెదిరి, మనస్సు చెదిరి అచేతనంగా అతనికి అర్పితం అయ్యే బదులు, మానం పోవటం ఎట్లాగూ తప్పనప్పుడు, లొంగిపోయినట్లు నటించి, అదును చూచి కాలితో ఆ స్థానం మీద ఒక్క తన్ను తన్నడమో చేస్తే, ఆ సన్యాసి హతోస్మి అనక తప్పదు. కాని ఇది మొరటు శిక్ష పద్ధతీ అయినా, ధైర్యం తెచ్చుకొని నలుగురు చేస్తే ఫలితం వుంటుందనే మా నమ్మకం. ఉత్తరోత్రా జరిగే పరిస్థితిని బట్టి ఆ అభాగ్యురాలికి మా పార్టీ న్యాయం చేస్తుంది. సహాయం చేస్తుంది; అండగా నిలబడుతుంది.

నిరుద్యోగ సమస్య. ఇది మా పార్టీ తీర్చి అందరికీ ఉద్యోగాలు ఇప్పించలేదు. కాని తనకు అన్యాయం జరిగిందని ఏ వ్యక్తి అయినా చెపితే పూర్వాపరాలు విచారించి మా పార్టీ అతనికి న్యాయం చెయ్యటానికి శ్రద్ధవహిస్తుంది.

స్థూలంగా మా పార్టీ, ధ్యేయం ఇది. ఇంత వరకూ మేం సహాయం చెయ్యగలిగితే మాకు స్థిమితం, స్థిరత్వం ఏర్పడుతుందనే మా నమ్మకం. సాంఘిక స్వప్రయోజనాలు చేకూరిస్తే వ్యక్తిగత సమస్యలు అవే తీరుతయ్యి.

అందరూ మా పార్టీలో చేరాలని కోరుతున్నాను. అర్థిస్తున్నాను, ఆశిస్తున్నాను. నన్ను ఆశీర్వదించమని కోరుకొంటున్నాను. వేడుకుంటున్నాను" అని ముకుళిత హస్తాలతో అందరికీ నమస్కరించాడు జగదీష్. జనం చప్పట్లు కొట్టారు. ఎవరికి తోచినట్లు వాళ్ళు మాట్లాడుకుంటూ వెళ్ళిపోయారు.

ఆ యువతీ, జగదీష్, మరి కొంతమందీ పార్టీ కార్యాలయానికి వచ్చేశారు. అమ్మాయి పేరు శార్వాణి. బి. ఏ. పాసయింది. వయస్సు ఇరవై మూడేళ్ళు.

ఆ పర్ణశాలలో కుర్చీలు లేవు. నాపరాయి పరిచారు. పైన చాప లు వేశారు



ఆ పైన జంఖానాలు. అందరూ అక్కడే కూర్చుంటారు. రాసుకొనేందుకు రెండు చిన్న ఏటవాలుగా ఉన్న డస్కు పెట్టెలు. ఆ పక్కనే ఒక మడత మంచం. రెండు దుప్పట్లు, దిళ్ళు. జగదీష్ అక్కడే పడుకుంటాడు. మిగిలిన వాళ్ళు నేలమీద జంఖానాలూ, చాపలూ వేసుకొని పడుకుంటారు.

మీటింగ్ అయ్యాక కార్యకర్తలు కూడా మర్నాడు వస్తామని చెప్పి వెళ్ళిపోయారు, కూర్చున్నది శార్వాణి.

"అన్నయ్యా, స్థూలంగా నీ సిద్ధాంతాలు బాగున్నా, రాజకీయ వాసన లేకున్నా, నువ్వు ఆశించినట్లు ఈ సంఘాన్ని మరమ్మత్తు చెయ్యగలననే ఆశ నీకున్నదా" అన్నది శార్వాణి.

"తప్పకుండా సాధించగలననే నమ్మకం నాకున్నది. అపనమ్మకంగా ఎవరూ ఏ పనీ చెయ్యటానికి సాహసించరు. కాని కొందరు రాజకీయవేత్తలు, తమకు డిపాజిట్ కూడా రాకపోయినా, ఎన్నికల్లో పోటీ చేస్తారు. రాదని వాళ్ళకు తెలుసు. అది రాజకీయం. పార్టీ అటువంటి వాసన వేసేది కాదు" ఎంతో విశ్వాసంతో అన్నాడు జగదీష్.

"నెలకు పదివేల రూపాయలు ఆర్జించే అధిక ధన సంపన్నుడయినా, రోడ్డు మీద రూపాయి కనపడితే వదలి పెట్టడు. తీసి జేబులో వేసుకొంటాడు. పసిపిల్లకు పాలిస్తూ రవిక పైకి తీసుకున్న భిక్షకురాలి గుండెల్లో సెక్స్‌ను చూసే మనస్తత్వంగల మన సమాజంలోని మగధీరుల్లో నువ్వు ఆశించిన మార్పు రావడం చాలా కష్టం బ్రదర్". అన్నది శార్వాణి. సూటిగా ఆలోచిస్తూ శార్వాణి వైపు చూసేడు.

"ఇంతటి పిరికి మందు పోసే నువ్వు మా పార్టీలో చేరి ఇంత అధైర్యంగా మాట్లాడుతున్నావంటే ఆ వాయిస్ నీది కాదు సిస్టర్, డబ్బింగ్, ప్లేబాక్".

తల వంచుకున్నది. ఆ కళ్ళలో అనంతకోటి అనుభూతుల అనుభవాల తాలూకు కన్నీళ్ళు.


"సిస్టర్, మా పార్టీలో చేరిన ప్రప్రథమ మహిళా సభ్యురాలివి. నా మీద నమ్మకం లేకుండా నువ్వు చేరావని నేను అనుకోను. ఈ వాయిస్ నీది కాదు, సత్యభామ గొంతు" అన్నాడు.

కారు వస్తున్న చప్పుడు. అటు చూసేరు. కారు ఆగింది. సత్యభామ. ఇద్దరూ లేచి వెళ్ళి నమస్కరించి తీసుకువచ్చారు. చుట్టూ చూసి తనూ కూర్చున్నది.


"అధ్యక్షులవారికి శుభాభివందనాలు. మీ స్పీచ్ విన్నాను. నాకూ చాలా అనుమానాలు ఉన్నయ్యి. అయినప్పటికీ ఒక ధ్యేయం కోసం పాటుబడ్డే మీకు నా సానుభూతి ఎప్పుడూ ఉంటుంది. ఒక్క మాట".

ఏమిటన్నట్లుగా చూసేడు.

"ఎదటివారి కన్నీళ్ళు తుడవటానికి కాస్త సానుభూతి, కొంచెం మాటకారితనం, కొద్దిపాటి మనస్సును ఆకట్టుకునే మనస్తత్వం చాలు. కాని కన్నతల్లి, తోడబుట్టిన చెల్లెలు కన్నీళ్ళు తుడవటానికి, మాటలూ, సానుభూతీ కాదు కావల్సింది బాధ్యతగల చర్య, ఆర్థిక సహాయం. ఆ ఇద్దర్నీ పోషించగల



రచయిత జవాబులు



ప్రఖ్యాత రచయిత శ్రీ హరికిషన్ తమ సీరియల్ నవల "ఆడపిల్లలు – అనుభవాలు"పై పాఠకుల ప్రశ్నలకి సమాధానాలు యిస్తారు. ఈ అవకాశాన్ని వినియోగించుకో దలచినవారు తమ ప్రశ్నలని "రచయిత జవాబులు" శీర్షిక పేర సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ– 520003 అనే చిరునామాకి పంపవచ్చును. వాటిలో రచయిత ఎంపిక చేసిన ప్రశ్నలని, వాటికి ఆయన యిచ్చే సమాధానాలని వారం వారం ఈ సీరియల్ పేజీలలో ప్రచురిస్తాము. ప్రతివారం రచయిత ఉత్తమంగా ఎంపిక చేసిన ప్రశ్నని పంపిన వారికి ఆయన రాసిన నవలలలో ఒక దానిని బహుమతిగా అంద జేయటం జరుగుతుంది. పాఠకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆశిస్తున్నాము.

–సం.

స్థోమత నాకూ ఉన్నది. కాని కన్నతల్లి విషయంలో, పెళ్ళి చెయ్యవలసిన చెల్లెలి విషయంలో మిమ్మల్ని చవటనీ, బాధ్యతారహితుడినీ, అప్రయోజకుడినీ చెయ్యటం నాకు ఇష్టంలేదు. ముందు వారి విషయం చూడండి. నేను చేసే సహాయం మీ పార్టీకిగాని, మీ తల్లికి కాదు, చెల్లెలికి కాదు'' స్పష్టంగానే అన్నది సత్యభామ.

''నా బాధ్యత నాకు తెలుసు. తగిన ఏర్పాట్లు చేసి చూపిస్తాను'' అన్నాడు జగదీష్.

సత్యభామ వెళుతూ శర్వాణి వైపు చూసింది. ఆ చూపులో అనంతకోటి భావాలు, శతకోటి సూచనలు.

''మీ వాళ్ళని కూడా ఇక్కడికే పిలిపించి అందరూ ఒక చోటనే ఉంటే బావుంటుందేమో'' అన్నది శర్వాణి.

''వాళ్ళు రారు. ఇంగువ కట్టిన గుడ్డ, మా అమ్మకు ఆత్మాభిమానం ఎక్కువ. బాధ్యత నాది కాబట్టి నచ్చ చెప్పటానికి ప్రయత్నిస్తాను. వాళ్ళని చూసి కూడా పదిహేను రోజులయింది''.

ఆ రాత్రే ఇంటికి వెళ్ళాడు. తల్లీ, చెల్లెలూ భోజనం చేస్తున్నారు. కొడుకును చూడగానే ఆవిడ మనస్సు ద్రవించింది. బాధతో కుమిలిపోయింది. గుమ్మం దగ్గర నిల్చున్నాడు.

''నీ ప్రతాపం వింటున్నాను. భోజనం చేశావా'' అన్నదావిడ.

''చేశాను''.

''పగలు లెక్చర్లూ, రాత్రిళ్ళు దొంగతనమూటగా, అదేనా నీ సంపాదన'' మజ్జిగ పోసుకోకుండానే చెయ్యి కడుక్కున్నదావిడ.

''ఎవరు చెప్పారు''.

''నువ్వు డబ్బిచ్చి పంపిన బంటు, నువ్వు పంపిన రెండొందలూ ఆ కవర్లోనే ఉన్నయ్యి. నా కోసం, నా బిడ్డ కోసం నువ్వు కష్టపడి దొంగతనాలు చెయ్యక్కర్లేదు. మా బ్రతుకు మేం బ్రతగ్గలం, ఇంకెప్పుడూ నాకు డబ్బు పంపించకు''. కోపంతో అని, అలమారులో ఉన్న ఆ కవరు తీసి అతని ముందు పడేసి తల బాదుకుని ఏడుస్తూ గోడ వారన కూర్చున్నదావిడ. జగదీష్ ఆశ్చర్యపోయాడు.

''శ్రీవిద్యా, నేను ఏం చెప్పినా మీరు నమ్మే పరిస్థితిలో లేరు. ఆ డబ్బు నేను పంపనేలేదు. ఎవరు పంపారో కూడా తెలీదు. సరే, మీ ఇష్టం, నేను దొంగతనం చెయ్యటం లేదు అని తెలుసుకోటానికయినా మీరు నా దగ్గర ఉండటం అవసరం: ఈ ఇల్లు కాళీ చేసి నా పర్ణశాలలో నే మీరూ ఉండొచ్చు, ఎల్లుండి వస్తాను''.

అతని కళ్ళు చమర్చాయి, ఆ డబ్బు ఎవరు పంపేరు?

'అన్నయ్యా, నీ ప్రవర్తనతో మా పరిస్థితి మేమే ఆలోచించుకొని ఒక నిర్ణయానికి వచ్చాం. లాయర్ ముకుందరావు గారింట్లో అమ్మ వంటకు కుదిరింది. ఆయన కూతురు విమల కూడా నా సెక్షనే. వాళ్ళ పెరట్లో ఒక స్టోర్ రూం కాళీ చేయించి మాకు ఇస్తున్నారు. రేపు సాయంత్రం ఆ ఇంట్లోకి వెళతాం.

శతకోటి దరిద్రులకి అనంతకోటి ఉపాయాలు. మేం చేస్తున్నది పరువు తక్కువ పనికాదు. నువ్వు చేస్తున్న పరువు తక్కువ చర్యలకి అమ్మ బాధపడుతున్నది. ఇక నీ ఇష్టం'' అన్నది శ్రీవిద్య.

కళ్ళు తుడ్చుకొని కవరు తీసుకోకుండానే వెళ్ళిపోయాడు జగదీష్–

* * * * *

సిటీబస్ దిగాడు జగదీష్, కార్లో వెడుతున్నాడు అభిలాష్. ఏభై గజాలు వెళ్ళాక కారుని రివర్స్ చేసి దగ్గరకు వచ్చి ఆపాడు అభిలాష్.

''సంఘాన్ని మరమ్మత్తు చేస్తానని ఓ పార్టీ పెట్టావుట. నేనో కేసు చూపిస్తాను వాళ్ళ ప్రాబ్లమ్ సాల్వ్ చెయ్యి''. వెటకారంగా అన్నాడు.

''ప్రాబ్లమ్ ఎవరిది. అడ్రస్ ఇవ్వు'' ఆత్మ విశ్వాసంతో అన్నాడు జగదీష్.

''సావిత్రి...'' అని కారు స్టార్ట్ చేసి చెయ్యి ఊపుతూ వెళ్ళిపోయాడు.

సావిత్రికి ఏమైంది? ఆఫీసు అక్కడికి అరకిలో మీటర్ దూరం, అంత రాత్రిపూట ఆఫీసులో ఎందుకు ఉంటుంది. తన పిచ్చి ఆలోచనకు తనను తానే నిందించుకున్నాడు. మరో బస్సు వచ్చింది. ఆ బస్‌లో అక్కడ దిగి వాళ్ళింటికి వెళ్ళాడు.

సావిత్రి ఆ పాకలో వరండాలో నులకమంచం మీద పడుకుని ఉన్నది. సుస్తీగా ఉన్నదేమో అనుకున్నాడు. పిలిచాడు. లేచి కూర్చున్నది. చూశాడు, ముఖంలో ఆందోళన.

''కూర్చోండి'' విరిగిన కుర్చీలో కూర్చున్నాడు.


''సుస్తీనా– జ్వరమా''.

తల్లి ఈ మాటలు విని వచ్చింది.

''బాబుగారూ, మీరా, వొచ్చారా, సాయిత్రి మనసు సచ్చుపెన్సు; దాని మాట పరమ రహస్యెం, కడుపులో అగ్గిపరవతం. అది బద్దలవదు. ఇది సెప్పదు. ఆ కూపీ ఏదో నువ్వే తియ్యాల'' ఈ మాట అని వెళ్ళిపోయింది.


''నా మనస్సు మీకు తెలుసని నేనను. ఆ అగ్నిపర్వతం ఏమిటో ఇబ్బంది

గడుసులోకం —బాబు



ధనపథం

ఉచితమైన వ్యయం



ధనం విషయమై మూడు పద్ధతులు కానవస్తున్నవి. అవి (1) ఇతరులకు దానం చెయ్యడం. (2) తాను అనుభవించడం. (3) నాశం కావడం. ఇతరులకు దానం చెయ్యక, తా ననుభవించక కూడబెట్టిన ధనం దొరలపాలో, దొంగలపాలో అవుతుంది. అంటే నశిస్తుంది. కనబడకుండా పోతుందన్నమాట!

సుఖాలను అనుభవించడానికి ధనం అవసరం. దానివల్ల సాధింపరానిదంటూ లేదు. "నహి తద్ విద్యతే లోకే యదర్థేనన సిద్ధ్యతి" అని నీతివేత్తలు ఎన్నడో వక్కాణించారు. ఉదార హృదయం కలవారు దానానికి కొంత ధనం ప్రత్యేకిస్తారు. అందులో చాలా మొత్తాన్ని నిధులక్రింద ఏర్పాటు చేసి, వాటివల్ల వచ్చే వడ్డీని ఉత్తమ కార్యాలకు శాశ్వతంగా ఉపయోగించే ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేస్తారు. ఇలాంటి నిధులవల్ల హీన స్థితిలో ఉన్న ప్రజలకు ఎంతో మేలు కలిగి, తర తరాలుగా అలా ఏర్పాటు చేసేవారి కీర్తి విస్తరిల్లుతూ ఉన్నది.

ప్రభుత్వం ప్రజల చేతుల్లోకాక ప్రభువుల చేతిలోనే ఉండిన పూర్వ కాలంలో వారు తమ విహారం కోసం వివిధ స్థలాల్లో లక్షలు, కోట్లు ధనం వ్యయం చేసి విలాస భవనాలను నిర్మించుకునే వారు. దానినిబట్టే "రాజుల సొమ్ము రాళ్ల పాలు" అనే నానుడి ఏర్పడింది. ప్రజా క్షేమంకంటె తమ వినోదమే వారికి ప్రధానంగా తోచేది. "ఇలా ఎందుకు వృధాగా వ్యయం చేస్తున్నారు?" అని ఎవ్వరు అడగగలరు? అడిగితే బ్రతకగలరా?

ఈకాలంలో కూడా శ్రీమంతులు పెట్టుబడులు పెట్టి వ్యాపార సంస్థలను నెలకొల్పి ఎక్కువ ధనాన్ని సంపాదించడం, సామాన్యులు ఆకాశాన్ని అంటుతూ ఉన్న ధరలతో వస్తువులను కొనలేక నానా అవస్థలూ పడడం చూస్తూనే ఉన్నాము. శ్రీమంతులైన ఉదార హృదయులున్నూ లేకపోలేదు. కాని వారి సంఖ్య మిక్కిలి స్వల్పం.

వివాహాది శుభ కార్యాలలో నలుగురి మెప్పుకోసం, భోజనప్రియులకోసం ఎంతో ఆర్భాటంగా విందు భోజనాలు ఏర్పాటు చెయ్యడం ఈకాలంలో పరిపాటి అయింది. తిన్నంత తిని, పారవేయగలంత పారవేసేవారు ఉన్నారు. ఆ వ్యయం తగ్గించి, ఆ సొమ్ముతో బీదలకు అన్నదానం చేస్తే వాళ్లెంతో సంతోషిస్తారు. పుణ్యమూ, పురుషార్థమూ ఉంటుంది. డబ్బు ఉన్నందుకు ఖర్చు చేయవలసినదే! కాని, చేసే వ్యయం అనవసరమైనది కాకుండా సముచితమైనదిగా ఉండాలి.

— బులుసు వేంకటరమణయ్య

లేకపోతే నేనే పేలుస్తాను. ప్లీజ్ సే ఫ్రాంక్‌లీ" చెయ్యి పుచ్చుకోబోయి వెనక్కి తీసుకున్నాడు. ఆ వేదనాభావంతో చూస్తూ నీరసంగా చిరునవ్వుతో చూసింది.

"చూడండి. ఆడపిల్ల చెయ్యి పుచ్చుకున్నంత మాత్రం చేత అదొక కమిటెడ్ ఎఫైర్ కాదు. భయపడకండి" అన్నది.

"చెప్పండి. మీ మనస్సులో ఉన్న ఆరాటం తాలూకు బాధ చెప్పండి. నా సహాయం, మా పార్టీ సహాయం ఎప్పుడూ ఉంటుంది" ఈసారి చెయ్యి పుచ్చుకున్నాడు.

"మీ పార్టీ ధ్యేయం నేనూ విన్నాను. వ్యక్తిగా మీ యందు నాకు నమ్మకం, గౌరవం ఉన్నది. ఆడపిల్ల మనస్సు సమస్యల తోరణం. ఎక్కడ తెగినా తోరణం జారిపోతుంది" అన్నది తన రెండో చెయ్యి అతని చెయ్యిపైన వేసి. అంటే అతని చెయ్యి సావిత్రి రెండు అరచేతుల మధ్యా వున్నది.

"మీ సమస్య" మళ్ళీ ప్రశ్నించాడు.

"విడవమంటే ప్రొప్రయిటరుకు కోపం, చూడవద్దంటే మేనేజరుకు కోపం".

"మీ మీద, అదే, ఐ మీన్, మీ శీలాన్ని దోచుకోవాలనుకుంటున్నారా".

"చాలా కొద్దిమందిలో అసహజమయిన కోరిక, వాళ్ళని మీరు ఏం చెయ్యలేరు".

"దవడలు వాయిస్తాను రాస్కెల్స్" కోపంతో అన్నాడు.

"ఇంత రాత్రివేళ, ఐ మీన్ పది గంటలప్పుడు, నా మీద సానుభూతి చూపించి, వకాల్తా పుచ్చుకుంటాననటంలో అంతర్యం. హీరోయిజమూ మనిద్దరికీ లేని సంబంధాన్ని ఉన్నట్లుగా వాళ్ళు ప్రచారం చేస్తే'

క్షణం ఆలోచించాడు. సావిత్రి అన్నది–

"చూడండి. అన్యాయాన్ని ఎదుర్కొని న్యాయాన్ని ప్రతిష్ఠించి ఈ ఇంట్లో ఆనందజ్యోతిని వెలిగించటానికి ఇది సినిమాకాదు సరే నా దారి నేను చూసుకుంటాను. అవసరం అయితే ఆత్మహత్యకూ జీవితం కోడ్‌లో ఒక పేరా ఉన్నది. కాని వయసొచ్చిన, టీనేజ్ దాటిన, ఇరవై ఒక్క ఏళ్ళున్న ఆడపిల్ల మెళ్ళో మంగళసూత్రం ఉంటే ఎంత బావుంటుంది" తల వంచుకుని చెయ్యి తీసివేసి, వచ్చే వెక్కుని వెనక్కు నెట్టి మానసిక వేదనని ఆపటానికి ప్రయత్నించినా, ఆ కన్నీటి బొట్లు రాలక తప్పనేలేదు.

'పెళ్ళి కాలేదని మీరు బాధపడుతున్నారా"

"లేదు. ఒక క్లిష్ట పరిస్థితి ఎదురైనప్పుడు, మనలో మనం తర్కించుకొని ఒక నిర్ణయానికి వస్తాం. ఈ తర్కం మనస్సులోని మెదడు భాగాన్ని తినేస్తుంది గాని ఒక నిర్ణయానికి రానివ్వదు. ప్రస్తుతం మీ పరిస్థితీ అట్లాగే ఉన్నది. వెళ్ళిరండి" అన్నది.

అప్రతిభుడై వెళ్ళిపోయాడు జగదీష్–

(ఇంకా ఉంది)



ఈకాలం పిల్లలు....

కె.నాగేశ్వరి

పదిహేడేళ్ళ ప్రాయంలో మగపిల్లలు మహా దూకుడుగా వుంటారు వారికి గొప్పవాళ్ళు అవ్వాలి అన్నదే గమ్యంగా వుంటుంది ఇటీవల అన్నిటికంటె డబ్బు ప్రాధాన్యత పెరిగింది. అందుకే వారికి డబ్బును విసనకర్రలా చేతిలో పెట్టుకుని ఒక్కొనోటు తీసి ఖర్చు చెయాలనుంటుంది మన దేశంలో మధ్యతరగతి వారికే డబ్బు సమస్యలూ, లంపటాలూ ఎక్కువ తూచితూచి పిల్లల కివ్వడానికి ఎన్నిపాట్లు పడతారో పరమాత్మ కెరుక అందు కే ఏవో జాగ్రత్తలు డబ్బిచ్చినప్పుడల్లా పిల్లలకు చెబుతుంటారు వీరికి వినడానికి విసుగని ఆలోచించే స్థితిలో, వర్తమాన సమాజంలో, తల్లి తండ్రులులేరు పెరిగే బడ్జెటు, ధరలు, బంధువులు, బాధ్యతలూ యివన్నీ వారిని క్రుంగదీస్తుంటే వారేం చేస్తారు పిల్లలనైనా ఒక అంతస్తుకు చేర్చాలనే తాపత్రయంతో ఒకటికి పదిసార్లు చెబుతారు

ఈ పిల్లలు నిర్లక్ష్యపువారైతే సరేలే అన్నట్లు తలెగరేసి వెళతారు ఇంకొందరు బాగా చదివేద్దాం అందరికంటె ఫస్టొచ్చేద్దాం మెరిట్‌మీద అన్ని సంపాదించేసి పుష్కలంగా డబ్బు సంపాదించేద్దాం అని వేడిలో అనుకుని పుస్తకం తీస్తారు అయితే ఒకటికి పదిసార్లు బట్టీపట్టటం, పేపర్లు అవుటుచేసుకోటం మొదలైన మార్గాలు ప్రస్తుత విద్యావిధానానికి సోపానాలుగా అమరివున్నాయి చదువుయొక్క సారాంశం అక్కర్లేదు

డిగ్రీ కాగితం పట్టుకుని కట్నాలు తీసుకుందాం లేదా సెల్ఫ్ ఎంప్లాయిమెంటులో లోను తీద్దాం అని కలలు గంటూంటారు కళ్ళముందు కనకవర్షం [illegible] కనిపిస్తుంది మగపిల్లాడుగా పుట్టటం కొంతా కనకాలను గుప్పెట్లో పెట్టుకోడానికి అనే అహం మాయలా మనసు చుట్టూ పేరుకుపోతుంది

నీతి నిజాయితీలు, ఆశలూ, ఆశయాలూ ఆవిరిలా కరిగిపోతున్నాయి. ఇంక వీరి పెద్దల ఆలోచనలు యింకెలా గిరికీలు కొడుతున్నాయో చూడాలి

అబ్బాయిని యింటరు ఫస్టియర్ నుండే ఎంట్రన్సుకు తయారుచెయాలి దేశంలోని అతిపెద్ద కట్టడాలు కట్టే ఇంజనీరుగానో, డాక్టరుగానో వూహించుకుంటూంటారు ఇటీవల బ్యాంకు పరీక్షలు రాయడం, పోలీసు అధికారులుగా వెళ్ళడం


దూకుడుతత్వం మంచిదా?

మొదలైనవి కూడా ఈ కోవలో చేర్చబడ్డాయి ఇవన్నీ కేవలం కష్టంతోపాటు రకంకాల అమ్యామ్యాలు కూడా చేర్చితేకాని రావని ఆవయసు పిల్లలకు తెలియదు ఇటీవల ఒకమ్మాయి, యింకో కులస్థులలాగ తమ తల్లితండ్రులు లక్ష డొనేషను కట్టి మెడిసన్‌లో చేర్పించలేదని నిరాశపడి ఆత్మహత్య చేసుకుంది. ఆ మరణం చూసి తండ్రి గుండెపగిలి తనువు చాలించాడు ఆడపిల్ల కనుక నిస్సహాయంగా ఆత్మహత్యకు గురయింది. మగపిల్లాడయితే ఏం చేస్తాడు తమ కుటుంబ పరిస్థితుల మీద రోత పెంచుకుంటాడు. కొంచెం పక్కదారిపట్టి తమకోసం డబ్బు సంపాదించని తండ్రినీ తల్లినీ నిందిస్తాడు.

సరే! ఎలాగో ఆ తతంగం అవుతుంది. ఎలాగో నూటికో కోటికో వస్తాయిగానీ యిలాంటివారికి సీట్లురావు. సాధారణంగా డిగ్రీలో చేరతారు. మొదటిసంవత్సరంలోనే వీరినీ, వీరి నిరుత్సాహాన్నీ, ఆవేశాన్నీ ఓ దారిలో పెట్టాలి. ఎంట్రన్సుకు, ప్రయివేట్లకు, ఫీజులకి కష్టాలుపడి డబ్బు పెట్టాం – ప్రయోజనం లేకపోయిందని పెద్దవారూ నిరుత్సాహపడకూడదు. ఈ విషయంలో పూర్వపు పెద్ద కుటుంబాలవారేం చేసేవారో ఒక్కసారి ఆలోచించాలి. పెద్దకొడుకు చక్కని అలవాట్లు, నడవడి, బాధ్యతను అలవర్చుకోడం తప్పనిసరి అయేది. మిగతావారు కొంచెం చిలిపిగా, దూకుడుగావున్నా పక్కదారులు తొక్కడానికి కొంచెం వెనకాడేవారు. పిల్లలతో పదేపదే డిగ్రీ ఎందుకూ పనికిరాదు అనే ఆలోచనను నిప్పుని రగిలించినట్లు రగిలించకూడదు విద్యనేర్చుకొనేదెందుకో, పిల్లలకు ఎందుకు నేర్పిస్తున్నామో ముందు పెద్దలే ఆలోచించాలి.

చిన్నప్పుడు వీధిలో పడిగెంతుతుంటే అరిచీ తిట్టీ చదివించుతాం. ఇంక కాలేజీకి వచ్చాన్నే మనకెందుకు అని వదిలేయకూడదు. అలాగని అన్నిటికీ పెద్దలపైనే ఆధారపడేట్లూ వుంచకూడదు. ముందు భవిష్యత్తుకు కష్టమే పునాది అని తెలిసేట్లు చేయాలి. అది వయసు వచ్చాక కొడ్తే తిడ్తే రాదు. వారి హావభావాలను, నడవడినీ కనిపెట్టాలి. కనిపెట్టడానికి ముందు పెద్దవారికే పిల్లలగురించి ఆలోచించే తీరిక, ఓపిక ఎలాగైనా చేసుకోవాలి. తల్లిగాని, తండ్రిగాని ఎవరూ శ్రద్ధతీసుకున్నా తప్పులేదు. వారి మార్కులు ఎంత సంతృప్తికరంగా వున్నాయో, సరదాలు కూడా అదే శాతంలో వుండాలి. సినిమాలూ, పత్రికలూ చెడగొడుతున్నాయనుకుంటే ఏం చెయ్యలేం. అది కుటుంబంలో అందరి అభిరుచినిబట్టి పిల్లలకు అలవాటవుతుంది. పెద్దవారు బూతు పత్రికలూ, అశ్లీల చిత్రాలూ చూసి పిల్లల ముందే చర్చించుకుంటే పిల్లలను వేరే తప్పుపట్టడం అవివేకం. ముందుగా ఆ వయసులో తండ్రిని, తల్లి బాధ్యతలేనివాడని, పిల్లల ఎదుట నిందించకూడదు. తండ్రి కడా తల్లి మాటకు విలువ యివ్వకుండా నేతిలో ఈగను విదిలించిపారేసినట్లు పారేయకూడదు.

మమకారం, విలువ తెలియచేయటం అతి ముఖ్యం అది లోపించింది కనకే ఈ రోజు కొంచెం జ్ఞానమున్న ప్రతీ పిల్లలూ డబ్బు సంపాదిస్తేనే విలువ యిస్తారని అపోహపెంచుకున్నారు. మధ్యతరగతివారికి ఖరీదైన జీవితం, అలవాట్లు కోరికలు హానికరమనే నిజం చెప్పడం కష్టమైనా చెప్పితీరాలి. మగపిల్లలని పెంచడం ఎందుకు వారే పెరుగుతారు. వారెలా తిరిగినా చెల్లుతుందని విర్రవీగే మగపిల్లల తల్లులే ఈనాడు సంఘంలో ఎన్నో దురాచారాలను ప్రోత్సహిస్తున్నారు. జాతికి ఉపయోగపడని పిల్లలని పెంచడం ఎంతవరకు మంచిదో ప్రతీ తల్లీ తండ్రీ ఆలోచించడం మంచిదికద! □



ప్రేమకాటు

కుమారి కె. కుమారి

"గురూ! బ్యూటీఫుల్"

"మార్వెలస్"

రాజశేఖర్ అతని స్నేహితుల చూపులు అటువైపు తిరిగాయి. వాళ్ళు నిలబడింది ఒక చెట్టుకింద. ఆచెట్టు విశ్వ విద్యాలయ ప్రాంగణంలోనిది. ఆ చెట్టుతో పాటు చాల చెట్లు, రకరకాల పూల మొక్కలు ఆ ప్రాంగణంలో వున్నాయి. అదొక తపోవనంలావుంది. కొమ్మ కొమ్మను, రెమ్మ రెమ్మను తాకి శృతిలా శబ్దం చేస్తోంది, తూర్పు దిశనుంచి వస్తున్న సముద్రపు గాలి. ఆ శృతికి గొంతు కలిపినట్లు చెట్లపై పక్షులు కిలకిలా రావం చేస్తూ ఎగురుతున్నాయి. ఆ విశ్వ విద్యాలయ ప్రాంగణంలో ఎన్నో ఏండ్లుగా మనుషుల్ని చదువుతున్న వృక్షాలు జ్ఞానాన్ని పొందిన మేధావుల్లా గంభీరంగా తలలూపుతూ, భక్తితో విశ్వ విద్యాలయంపై పువ్వులు రాలుస్తున్నాయి. ఇది చూసిన గడ్డిపరకలు రెపరెప లాడుతున్నాయి. సీతాకోక చిలుకలు తమకంటే అందంగా రంగురంగుల దుస్తుల్లో వున్న అమ్మాయిల చుట్టూ తెగ తిరుగుతున్నాయి.

వీళ్ళ చూపు దూరం నుంచి వస్తున్న అమ్మాయిల మీద పడింది. ఆ అమ్మాయిలూ వీళ్ళను చూశారు. అంత వరకు తుళ్ళుతూ, తూలుతూ సంతోషంగా మాట్లాడు కుంటూ వచ్చిన అమ్మాయిల ముఖాల్లో ఆనందం తుడిచేసినట్లయింది. అది చూసి అల్లరి మూకకు ఉత్సాహం ఇనుమడించింది.

రాజశేఖర్ అతని స్నేహితులు అంటే ఆ కాలేజీలో అందరికీ భయమే. ముఖ్యంగా ఆడపిల్లల కయితే మరీను రాజశేఖర్ తల్లిదండ్రులకు ఒకడే కొడుకు. ఎన్నో లక్షల ఆస్తికి వారసుడు. కాలేజీలో స్నేహితులకై డబ్బును చిల్లపెంకుల్లా ఖర్చుపెట్టగల సామర్థ్యం గలవాడు. అందుకే ఆ కళాశాలలో అతను "కా" అంటే "కా", "కీ" అంటే "కీ" అని పాడే అందగాళ్ళ బృందం ఎక్కువే.

"ఉస్‌స్‌స్" అని మరో అబ్బాయి ఏరోప్లేన్ దిగిన చప్పుడు చేశాడు.

బిక్కముఖాలు వేసుకొని బెదిరిన లేడి పిల్లల్లా నడుస్తున్న అమ్మాయిల అడుగులు తడబడు తున్నాయి అరికాళ్ళల్లో, చేతుల్లో చెమట పడుతోంది. తల వంచుకొని గబగబ నడుస్తున్నారు. చీర కుచ్చిళ్ళు కాళ్ళకు అడ్డుపడి. దివ్య కింద పడబోయింది, యింతలో నిలదొక్కుకుంది.

"ఒరేయ్! ప్లేన్ ఏరోడ్రమ్‌లో దిగుతోంది చూశావా" అన్నాడు ఒకడు.

"లేదురా"!

"ఛీ నువ్వు గుడ్డి వాడివిరా నీకా అదృష్టం లేదు".

అప్పుడు చూసుకుంది దివ్య, తన మెడలోని ఏరోప్లేన్ డాలర్ పైట మడతల్లోకి వెళ్ళిపోయి వుండటం.

అబ్బాయిల గుంపు గొల్లున నవ్వారు.

దివ్య కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. కోపంగా మెడలోని డాలర్ తీసి నేలమీద కొట్టింది.

నొక్కుల నొక్కుల జుట్టు, ఎరుపెక్కిన సొగదేలిన కళ్ళు, బుగ్గల్లోని ఎరుపంతా కళ్ళల్లో తేలిందేమో అన్నట్లు వింత అందాన్నియిస్తుంటే, రాజశేఖర్‌కు ఆమెను ఏడిపించాలని పించింది.

"ఏయ్! నీపేరేమిటి" అడిగాడు.

"ఫైనల్ యియర్ స్టూడెంట్స్ అనేగా మీకీ గర్వం. మీకు భయపడి చెప్పాల్సిన అవసరం నాకు లేదు". అంది ధీమాగా ఆమె.

"చెప్పక పోతే నువ్విక్కడ నుంచి వెళ్ళలేవు" అన్నాడు అతను.

ఆమె స్నేహితులు –"ఎందుకొచ్చిన గొడవ చెప్పేయవే" అన్నారు భయంగా.

ఇక తప్పదన్నట్లు –"దివ్య" నిర్లక్ష్యంగా అంది దివ్య.

"ఇంటిపేరు లేదా?" అన్నాడు ఒకడు.

"టీ" అంది ఆమె.

"ఓ మీయింటి పేరు 'టీ'లు, 'కాఫీ'లు అన్నమాట" రెట్టించాడు అతను.

"కాదు. తోటకూర" అంది వ్యంగంగా.

"ఏ తోటకు రమ్మంటావ్?" వెంటనే అడిగాడు అతను.

మళ్ళీ అందరూ నవ్వారు.

రాజశేఖర్ వైపు విసురుగా ఒక చూపు విసిరి. కసిరినట్లుగా అబ్బాయిల్లవైపు ఒకచూపు చూసి తన స్నేహితులతో కలిసి వెళ్ళిపోయింది క్లాస్‌లోకి దివ్య.

"నిలువవే వాలు కనుల దాన, వయ్యారి హంస నడకదాన" అని రాజశేఖర్, అల్లరిమూక పాడటం వెనక నుంచి వినిపిస్తూనే వుంది.

దివ్య క్లాసులో కూర్చుందన్న మాటేగాని మనసంతా అవమానంతో ఉడికి పోతోంది. దివ్య ఆ ఏడు కాలేజీలో కొత్తగా చేరింది. కాలేజీలో చేరిన మొదటి రోజు నుంచి వాళ్ళు యిలాగే అల్లరి చేస్తున్నారు. దివ్య ఆలోచనలు పసిగట్టిన శిల్ప "వాళ్ళ గురించి ఆలోచించటం వేస్ట్, మరచిపో పాఠం విను" అంది చెయ్యి నొక్కుతూ.

దివ్య మధ్య తరగతి కుటుంబానికి చెందిన పిల్ల. ఆత్మాభిమానం ఎక్కువే. తనని చదివించు కొనే స్థితిలో తల్లిదండ్రులు లేరు. ఇరవై నాలుగు గంటలు పెళ్ళి చేసి పంపించేయాలి అన్న ఆలోచనలతో వున్న తల్లిదండ్రుల్ని ఎంతో బతిమ లాడి కళాశాలలో చేరింది. ఈ గొడవలు యిలా పెంచుకుంటూ పోతే, తల్లిదండ్రులకు తెలిసిందంటే అసలు కాలేజికి పంపించరు. శిల్ప చెప్పినట్లు ఈ విషయం మరచి పోవడమే మంచిది, అని మనసును కుదుట పరచుకుంది ఆమె.

* * * * *

కళాశాలలో అరకు పిక్‌నిక్ ప్రోగ్రామ్ వేశారు. విద్యార్థులు యిష్టమైన వాళ్ళు రావచ్చుని అన్ని క్లాసులకు సర్క్యులర్ పంపించారు. ఆ కోతిమూక ఎలాగు వస్తారు. మళ్ళీ గొడవ వస్తుంది. ఎందుకు లేని పోని బెడదవెళ్ళక పోవడమే మంచిది అని, దివ్య నిర్ణయించుకుంది. కానీ స్నేహితులు బలవంతం చేయడంతో వెళ్ళక తప్పలేదు.

ఆమె అనుకున్న ప్రకారమే రాజశేఖర్, అతని స్నేహితుల అల్లరి బస్సులోనే ప్రారంభమయ్యింది.

రాజశేఖర్ ఒక అట్టపెట్టె తీసుకు వచ్చి డ్రైవర్ సీట్ పక్కన నిలబడ్డాడు.

అందరూ అతనివైపే ఆత్రుతగా చూస్తున్నారు.

"మైడియర్ ఫ్రెండ్స్ ఈ అట్టపెట్టెలో అరవై చీటీలు వున్నాయి. ప్రతి ఒక్కరు ఒక్కొక్క చీటి తీసుకోవాలి. చీటిలో ఎవరికి ఏది రాసి వుంటే దాని ప్రకారం చేయాలి" అని అనౌన్స్ చేశాడు అతడు.

బస్సులో ఒకటే అరుపులు, నవ్వులు, కేకలు, రణగొణధ్వనులు బస్సు వేగాన్ని పెంచాయి.

ప్రతి ఒక్కరూ గుండెలు అరచేతిలో పెట్టుకొని అట్టపెట్టెలోంచి చీటి తీసుకుంటున్నారు. దివ్య వంతు వచ్చింది. రాజశేఖర్ మొఖం వైపు చూడకుండా నిర్లక్ష్యంగా అట్టపెట్టెలోంచి చీటి తీసుకోవాలనుకుంది. కానీ తలఎత్తి అతని ముఖం వైపు చూడక తప్పలేదు. రాజశేఖర్ తనముందు అట్టపెట్టె పట్టుకుని "తీసుకో" అన్నట్లు చూస్తున్నాడు. చిన్నికళ్ళే అయినా ఎంతకాంతి ఆకళ్ళల్లో? పెదాలపై చిరునవ్వు కళ్ళ కాంతితో దోబూచు లాడుతోంది. ఒత్తయిన తలకట్టు. గరుకు తేలని చెంపలు. అందమైన తెల్లటి ముఖంలో ముక్కును ముందుకు వెళ్ళనీకుండా ఆపినట్లు పెన్సిల్‌తో చిన్నగీత గీసినట్లు వుండే

నల్లటి మీసం. ఎత్తైన విగ్రహం. అన్నిలక్షణాలు బాగున్నాయి. ఒక్క టి లక్షణం తప్ప -- అని మనసులో అనుకుంటూ అట్టపెట్టిలోంచి చీటీ తీసుకుంది. .

అతను యింకొక సీట్ వైపు కదిలాడు.

దివ్య ఆ చీటీ విప్పి చూసింది. అంతే' ఆమె గుండె ఆగిపోయింది. వెంటనే చీటిని గుప్పెట్లో దాచేసింది.

అందరికీ చీటీలు పంచిన తర్వాత రాజశేఖర్ మళ్ళీ డ్రైవర్ సీట్ దగ్గరికి వచ్చి నిలబడి "ముందుగా మొదటి సీట్ నుంచి మొదలు పెడదాం" అన్నాడు.

బస్సులో కేకలు, అరుపులు ఎక్కువయ్యాయి.

మొదటి సీట్లో కూర్చున్న అబ్బాయి లేచి- తన చేతిలో చీటీని విప్పి చూపిస్తూ, "తల్లి పాలు- కలిగే లాభాలు" అని చదివి- "నాకు తెలియదు.... నాకు తెలియదు' ... అని ఏడుపు స్వరంలో అరవ సాగాడు.

బస్సులో అందరూ "చెప్పాల్సిందే! చెప్పాల్సిందే",. అని గట్టిగా అరిచారు.

తప్పదన్నట్టు- "తల్లిపాలు వలన బిడ్డకు పోషకాహారం లభిస్తుంది. బిడ్డ ఆరోగ్యంగా వుంటుంది. తల్లి పాల వలన.... తల్లి పాలవలన....' అని బిక్క చచ్చిన మొహంతో నానుస్తున్నాడు.

ఇంతలో ఒకడు "తల్లి పాలు వెచ్చ పెట్ట నక్కర లేదు" అన్నాడు.

"చక్కర కోసం రేషన్ షాప్‌ల చుట్టూ తిరగ నక్కర లేదు."

"ఫీడింగ్ బాటల్ కొసం వెతుక్కో నవసరం లేదు."

"పాల కోసం పాలబూత్‌ల చుట్టూ ఉదయం, సాయంత్రం పడిగాపులు కాయనక్కర లేదు".

"ఎప్పుడు కావాలంటే అప్పుడు దొరుకు తుంది."

'అన్నిటి కంటే అతి ముఖ్యమైన లాభం ఒకటి వుంది" అన్నాడు యింకొకడు.


అందరూ "ఏమిటబ్బా" అని ఆలోచనలతో బుర్ర గోక్కుంటున్నారు.

"పిల్లి తాగేస్తుందని భయం లేదు" అన్నాడు గట్టిగా ఒకతుంటరి.



ఆటలు – అద్భుతాలు

రాకెట్ కారు



రాకెట్– శక్తితో నడిచే పందెపు కారును 1928 లో బెర్లిన్‌లోని అవస్ ట్రాక్ పైన ఫ్రిట్జ్ వాన్ ఒపెల్ నడిపారు. అది ఎనిమిది సెకన్లలో నే గంటకు 0 కి.మీ. వేగం నుంచి 100 కి.మీ. వేగానికి చేరగలిగింది.

DIST. BY ASIA FEATURES

అందరూ పగలబడి నవ్వు తున్నారు.

దివ్యకు మాత్రం నవ్వు రావడం లేదు. సీట్లో బిగుసుకు పోయి కూర్చుంది. చేతిలో చేయి నలుగుతోంది. ఒక్కొక్కరు తమ చీటీ ప్రకారం చెప్పడం, చేయడం చేస్తున్నారు. దివ్యకు గుండె దడగా వుంది. పక్కనే వున్న శిల్పకు తన చీటీ విప్పి చూపించింది.

అందులో

"ఐ లవ్‌యూ అని ఏ అబ్బాయి దగ్గరైనా అందరూ వినేట్టు చెప్పాలి" అని రాసివున్న దివ్య చీటీని శిల్ప చదివింది.

"బాబోయ్" అని గుండెల మీద చేయి వేసుకుంది శిల్ప.

"ఏమే ఎలాగే" దీనంగా అడిగింది దివ్య.

"నువ్వేం భయపడ వద్దు. రాజశేఖర్ దగ్గరికి వెళ్ళి ఈ చీటీలో వున్న మాట అనెయ్. అతనంటే అందరికీ గౌరవం. భయం. తర్వాత ఎవ్వరూ నిన్ను ఏడిపించరు."

"ఛీ... ఛీ... ఆ వానరుడి దగ్గరనా" నేను అనను.

"లేకపోతే యింకెవరి దగ్గర ఆ మాట అన్నా నిన్ను అందరూ ఏడిపిస్తారు" అంది శిల్ప.

దివ్య ఆలో చనలో పడింది. శిల్ప చెప్పింది నిజమే అనిపించింది. ఇంతలో దివ్య వంతు వచ్చింది. కాళ్ళు చేతులు వణుకుతున్నాయి. శిల్ప ధైర్యంగా వెళ్ళమని సైగ చేసింది. మెల్లగా లేచింది. రాజశేఖర్ దగ్గరకు వెళ్ళింది. అతను "దివ్యకు చీటీ ఏం వచ్చిందో," అని ఆలో చిస్తూ ఆమె వైపే చూస్తున్నాడు.

గుండె గొంతులోకి వచ్చేస్తుందేమో అన్నంత వేగంగా గుండె కొట్టుకుంటోంది. అతని వైపు చూడకుండా "ఐ లవ్ యూ" అని గట్టిగా అనేసి ఒక క్షణంలో వచ్చి తన సీట్లో కూలబడింది ఆమె.

ఆ మాట విన్న వెంటనే రాజశేఖర్ ఊపిరి పీల్చడం కూడా మరచిపోయి స్థాణువులా నిలబడిపోయాడు.

ఎలా చెప్పిందో ఆమెకు తెలియడం లేదు. ఒళ్ళంతా చెమటతో తడిసి అదురుతోంది.

ప్రేమకాటు

అతడి గుండె తడబడుతూ అదురుతోంది.

"దివ్య అన్న మాట నిజమేగా... దివ్య... నన్ను ప్రేమిస్తోందా?" అదేదో తెలియని అనుభూతి అతన్ని ముంచెత్తుతూంటే, నిశ్శబ్దంగా వెళ్ళి తన సీట్లో కూర్చున్నాడు. దివ్య అన్న మాట పదే పదే తలచుకొనేకొద్దీ అతనికి కరెంట్ మనసులో పాకుతున్నట్లుంది.

బస్సు అరకు చేరింది.

విద్యార్థులందరు అక్కడ చూడాల్సిన స్థలాలంతా తిరిగారు. కానీ రాజశేఖర్ గది ఒదిలిపెట్టి ఎక్కడికీ కదలలేదు. రాజశేఖర్ యిలా కామ్‌గా అయిపోవడం అల్లరి మూకకు నచ్చలేదు.

తిరుగు ప్రయాణంలో కూడా రాజశేఖర్ ఎవరితోనూ మాట్లాడలేదు.

ఇది గమనించిన శిల్ప- "దివ్యా! గురుడు అలా అయిపోయాడేంటి నువ్వు అన్న మాటతో," అని బస్సులో మెల్లగా అడిగింది.


"డబ్బున్న వాళ్ళు ఎలా అయినా నటించగలరు బాబూ! మనల్ని ఏడిపించటానికి ఏం ఎత్తు వేస్తున్నాడో, అతని ప్రసక్తి మనకొద్దు" అంది దివ్య.


* * *

"ఒరేయ్! దివ్యను నేను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నానురా... ఆమెను పెళ్ళి చేసుకోవాలి. తనేనా జీవిత భాగస్వామిని... తనే నా సర్వస్వం... తనే నా జీవితం..." ఒక్కొక్క మాట రాజశేఖర్ గుండెల్లోంచి వస్తున్నాయి.

"సరేరా బాబూ! పరీక్షలు అయిపోయిన వెంటనే అమ్మా నాన్నతో ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకుంటానని చెబుతానన్నావు. తర్వాత ఏమో! రిజల్ట్సు వచ్చాక చెబుతానన్నావు రిజల్ట్ వచ్చింది, ఫస్ట్ క్లాసులో పాస్ అయ్యావు. ఇప్పుడు మీ నాన్న నిన్ను మీ కంపెనీకి మేనేజింగ్ డైరెక్టర్ కూడా చేశారు. ఇంకా ఎప్పుడు చెబుతావురా మీ పేరెన్ట్స్‌కి." అన్నాడు మధు.

"... దివ్య ఏ రోజైతే నిన్ను ప్రేమిస్తున్నాను అందో ఆ రోజే మానసికంగా మా యిద్దరికి పెళ్ళి అయిపోయిందిరా. నా మాట మమ్మీ, డాడీ ఎప్పుడూ కాదనరు. నా ఆశయం ఒకటే నా భర్త ఫలానా అని దివ్య గర్వంగా చెప్పుకునే స్థాయికి నేను ఎదగాలనుకున్నాను ఎదిగాను. ఈ రోజు కోసమే ఎదురు చూశానురా"





"అయితే అబ్బాయిగారు పూర్తిగా కాంతా విధేయులన్నమాట".

"వున్న మాటే."

ఇద్దరూ నవ్వుకున్నారు.

ఇంతలో సినిమా మొదలయింది.

ఇద్దరూ సినిమా చూడటంలో మునిగిపోయారు. కాసేపటికి తమ ముందు సీట్లో ఎవరో ఒక యువక జంట వచ్చి కూర్చున్నారు.

"శేఖర్! ఇప్పుడు మనం రెండు సినిమాలు చూస్తాంరా!ఒకటి ఫ్రీషో అనుకో" అన్నాడు మధు.

"ఒరేయ్! ఊరుకోరా! కాలేజీవదిలేసినా నువ్వు యింకా ఈ బుద్ధులు వదల్లేదురా" అన్నాడు శేఖర్.

"సరేలేరా బాబూ! నన్ను ఎవరైనా అందమైన అమ్మాయి ఐ లవ్ యూ అంటే, నేను నీలా సిన్సియర్‌గా మంచి బాలుడు అయిపోనూ" నవ్వుతూ అన్నాడు మధు.

ఇద్దరూ నవ్వుకున్నారు.

ఇంతలో ఇంటర్‌వెల్ అయింది.

ముంధుసీట్లోకూర్చున్న జంటలోని అతను లేచి వెళ్ళబోతూ వెను దిరిగి చూశాడు. వెంటనే "హల్లో సార్" అన్నాడు రాజశేఖర్‌కి చేయి అందిస్తూ- "హల్లో రమేష్" అంటూ రాజశేఖర్ అతనికి చేయి అందించి "ఒరేయ్ మధూ! రమేష్‌గారని మా ఆఫీస్‌లో ఇంజనీరింగ్ సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నారు," అని మధుకు పరిచయం చేశాడు. ప్రతి నమస్కారం చేశాడు రమేష్.

"రమేష్‌గారు! మీరు ఈ రోజు నుంచి ఆఫీసుకు శెలవు పెట్టినట్లు వున్నారు" అడిగాడు రాజశేఖర్.

"అవును సార్! రేపు ఉదయం నేను, మా మిసెస్ ఊటీ వెళుతున్నాం... ఓ సారీ!" అని దివ్య వైపు చూసి "నా మిసెస్ పేరు దివ్య", దివ్యను రాజశేఖర్‌కు పరిచయం చేశాడు రమేష్.

దివ్య "నమస్తే" అని తల ఎత్తి చూసి ఆశ్చర్యపోయింది.

రాజశేఖర్‌కు చూస్తున్నది కలో, నిజమో అర్థం కాలేదు. దివ్య మెడలోని మంగళ సూత్రం నిజమనే చాటుతోంది. యాంత్రికంగా "నమస్తే," అన్నాడు అతని గుండెల్లో అగ్ని పర్వతాలు బ్రద్దలవు-తున్నాయి.

"ఏవండీ! రాజశేఖర్‌గారు- నాతో పాటే కాలేజీలో చదివారు. కాకపోతే ఆయన ఫైనల్, నేను ప్రీవియస్, భర్తతో అని "బావున్నారా శేఖర్‌గారూ! పరీక్ష శెలవుల్లోనే నాకు పెళ్ళి చేశారు మా వాళ్ళు. తను ఫైనల్ చదవమంటున్నారు కాని నాకే ఇంట్రస్ట్ లేదు..." దివ్య చెబుతూ పోతోంది.

రాజశేఖర్ గుండెలో సూదులు దిగినట్లయ్యింది. గంజిలో పడ్డ ఈగలా అతని మనసు కొట్టు మిట్టాడుతోంది. ఎవరో తన హృదయాన్ని నిలువునా కోస్తున్నట్లు ఇది అని చెప్పలేని బాధ దివ్య చెబుతున్నది ఏమీ తనకు వినిపించడం లేదు. కళ్ళ ముందు చీకటి కమ్మినట్లయ్యింది. తూలి ముందుకు పడబోయినా నిలదొక్కుకున్నాడు.

"ఏమయ్యిందండీ" అని ఆదుర్దాగా అడిగారు రమేష్, దివ్య.

"అబ్బే ఏం లేదు. కాస్త తల నొప్పిగా వుంది అంతే! మధు వెళ్ళిపోదాం. వస్తానండి సార్," అని సమాధానం కోసం ఎదురు చూడకుండా వడి వడిగా థియేటర్ బయట వున్న కారులో వచ్చి కూర్చున్నాడు. మధు కారు డ్రైవ్ చేస్తున్నాడు.

రాజశేఖర్ కళ్ళల్లో నీటి పొర తేలింది.

"శేఖర్! దివ్యను నువ్వెంతగా ప్రేమించావో నాకు తెలుసు. అయినా తప్పదు. ఆమెను మరిచిపోరా! దివ్య వేరొకరి భార్య! నువ్వు "ఊ" అంటే దివ్యకంటే అందగత్తెలు క్యూలో నిలబడతారు, ఆలోచించు. నీ భవిష్యత్తును పాడు చేసుకోకు, ప్లీస్..." ఓదార్పుగా భుజం తడుతూ అన్నాడు మధు.

"భవిష్యత్తు! హు... ఇంకెక్కడ భవిష్యత్తురా? దివ్య లేకుండా నాకు భవిష్యత్తు లేదు... జీవితం లేదు..." అని తనలో తాను ఏదో గొణుక్కుంటూనే వున్నాడు శేఖర్. "నేను ఇది సహించలేకుండా వున్నానురా- దివ్యను వేరొకరి భార్యగా చూడలేను," ఈర్ష్య నిండిన స్వరంతో మళ్ళీ అన్నాడు శేఖర్.

"ఒరేయ్! నిజమైన ప్రేమ స్వార్థాన్ని కోరుకోదురా"

"చెప్పడానికి ఏదైనా బాగుంటుందిరా. తనదాకా వస్తే కాని ఆ బాధ అర్థం కాదు".

"ఇక ఆమెను మరచిపోయి వేరే పెళ్ళి చేసుకో హాయిగా. దివ్య హాయిగా కాపురం చేసుకొంటోంది. ఆమె ఎక్కడ వున్నా సంతోషంగా వుండాలని కోరుకోరా. అదే నీ ప్రేమకు అర్థం. అనవసరమైన ఆలోచనలతో నీ మనసు పాడు చేసుకోకు."

రాజశేఖర్ ఇంటి దగ్గర ఆగింది కారు.

"నీకు చెప్పే అంతటి వాడిని కాదు ఆలోచించు" శేఖర్ కారు దిగుతూంటే మళ్ళీ ఒకసారి ధైర్యం చెప్పాడు మధు.

రాజశేఖర్ మధు వంక నిస్తేజంగా చూసి వెళ్ళిపోయాడు.

*　　*　　*

రాజశేఖర్ నిలుచున్న చోట నిలుచోలేక,



న్యాయపీఠం



బి.బి.రావు. ఎమ్.ఏ.ఎల్ఎల్.బి.

స్కూటర్పై ఇద్దరుకంటే ఎక్కువ మంది వెళ్తే అరెస్టు చెయ్యరాదు

బరోడా నగరంలోని పోలీసులు ఇద్దరుకంటె ఎక్కువ మంది మోటారు సైకిలు లేదా స్కూటర్ల మీద వెళ్తుతూ వుంటే అరెస్టు చేస్తున్నారని అలా చెయ్యకుండా ఆదేశాలు జారీ చెయ్యాలని ప్రభుదాస్ హైకోర్టులో రిట్ పిటీషన్ పెట్టుకున్నాడు. స్కూటర్ మీద ప్రయాణం చేస్తున్న వారిని అందరిని పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తీసుకొని వెళ్లి భారత శిక్షాస్మృతిలోని 279 సెక్షను క్రింద నేరం చేసినట్లు కంప్లయింట్ రాసి బెయిలు మీద విడిచి పెడుతున్నారని ఈ విధమైన అరెస్టులు జరుగకుండా నిరోధించాలని పిటిషన్‌లో హైకోర్టుకు విన్నవించుకున్నాడు. పోలీసువారు ద్విచక్ర వాహనంపై ఇద్దరు కూర్చోడానికి డిజైను చేశారని వాదించారు. 279 సెక్షను ప్రకారం రోడ్డు యొక్క కండిషన్, ట్రాఫిక్‌ను బట్టి, వాహనాన్ని నడిపే విధానం బట్టి నేరము ఆధారపడి వుంటుందని కూడా వాదించారు. 279 సెక్షను క్రింద నేరం చేసిన వారికి బెయిలు ఇవ్వవచ్చును. అయినప్పటికి ఇది కాగ్నిజబుల్ నేరం గనుక నేరం చేసిన వారిని పోలీసు కానిస్టేబుల్ అరెస్టు చేసి సబ్ ఇన్‌స్పెక్టర్ ముందు హాజరు పర్చాలి. కంప్లయింట్ రాసిన తర్వాత పోలీస్ ఆఫీసర్ జామీను మీద విడిచి పెడతారు, అని హైకోర్టులో పోలీసువారు వాదించారు. (కాగ్నిజబుల్ నేరం అంటే వారెంటు లేకుండా పోలీసువారు ఈ సెక్షన్ క్రింద అరెస్టు చెయ్యవచ్చును) హైకోర్టు వారు తమ తీర్పులో సెక్షను 279లో దుడుకుగాను, నిర్లక్ష్యంగాను వాహనం నడిపినందుకు మనిషి ప్రాణానికి ముప్పు కలిగించు విధంగా లేదా గాయం కలిగించునట్లు వాహనం నడిపినట్లయితే ఈ సెక్షను వర్తిస్తుంది అని పేర్కొన్నారు. మొట్ట మొదట వాహనం నడిపే వ్యక్తి మాత్రం నేరం చేసినట్లు అవుతుంది కాని వెనుక కూర్చునే వ్యక్తి కాని వ్యక్తులుగాని కారు. అంతే కాకుండా అలా నడిపిన వ్యక్తి దుడుకుగాను, నిర్లక్ష్యంగా వాహనం నడిపి ఈ సెక్షను క్రింద నేరం చెయ్యాలి. అందుచేత మోటారు సైకిలు లేదా స్కూటరు మీద ఇద్దరుకన్నా ఎక్కువమంది ప్రయాణం చేసినప్పుడు భారత శిక్షాస్మృతిలోని 279 సెక్షను క్రింద నేరం చేసినట్లు పోలీసులు అరెస్టు చయ్యడం అన్యాయమని గుజరాత్ హైకోర్టు డివిజన్ బెంచివారు 1984లో తీర్పు చెప్పారు. అయితే డ్రైవర్ నేరం చేసినట్లు పరిగణించాలి గాని వెనుక కూర్చున్న పిల్లియన్ రైడర్ కాదని కూడా తీర్పు చెప్పారు. ఈ విధంగా ఇద్దరుకంటె ఎక్కువమంది ప్రయాణం చేసినప్పుడు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 42 సెక్షన్ ప్రకారం వారి పేర్లు, చిరునామా అడిగి తెలుసుకోవచ్చును అని తీర్పు చెప్పారు. □

ప్రేమకాటు

కూర్చున్న చోట కూర్చోలేక, పిచ్చిగా తన గదిలో రాత్రి అంతా కలయ తిరుగుతున్నాడు. కళ్ళు రెండు కోపంతో చింత నిప్పుల్లా వున్నాయి. జుట్టు పీక్కున్నాడు. తలను గోడకేసి కొట్టుకున్నాడు. గట్టిగా ఉగ్గబెట్టి ఏడవాలనిపిస్తోంది అతనికి. తన మీద తనకే అసహ్యం వేస్తోంది. కళ్ళలోని ఎర్ర జీరలు పాముల్లా మెదడులోకి పాకుతున్నాయి. అతని ఆలోచనలు విషం కక్కుతున్నాయి.

"రమేష్ భార్యగా దివ్యను ఊహలో కూడా తలచుకోలేను. దివ్య నాది. నా సొంతం. కానీ ఆ రోగ్ దివ్యను పెళ్ళి చేసుకున్నాడు. పెద్ద వాళ్ళు బలవంతం మీదనే దివ్య ఈ పెళ్ళి చేసుకొని వుంటుంది. దివ్యకు నేనంటే యిష్టమే!

లేకపోతే ఆ రోజు అందరి ముందు 'నిన్ను ప్రేమిస్తున్నాను" అని నాతోనే ఎందుకు చెబుతుంది. నేనే వెధవని ఆమె మనసు విప్పి చెప్పిన తర్వాత యింత ఆలస్యం చేశాను. ఇన్ని రోజులు దివ్యను నా గుండెల్లో దేవతగా ఆరాధించాను. ఆమె ఆలోచనలతోనే జీవించాను. ఇప్పుడు... దివ్య లేకుండా నేను బతకలేను. ఏమైనా సరే దివ్య నాకు కావాలి. దానికి నేను ఏం చేయటానికైనా సిద్ధమే. ఇందుకు దేవుడు నాకు ఏ శిక్ష విధించినా భరిస్తాను. దివ్య నాతోడు కావాలి. దివ్యా! నీకోసమే సాహసానికి పూనుకుంటున్నాను. అది నిన్ను బాధ పెట్టచ్చు. నన్ను క్షమించు. నువ్వు నాదానివి కావాలి. అప్పుడే నాగుండెకు మనశ్శాంతి. ఇక దివ్య నాదే... దివ్య నాదే..." అని ఆలోచిస్తూ దృఢమైన నిర్ణయానికి వచ్చిన రాజశేఖర్ ముఖంలో కఠినంగా క్రూరత్వం చోటు చేసుకుంది.

"రమేష్! రేపే కదా నా దివ్యతో నువ్వు ఊటీ వెళ్ళేది..." అని విషపు నవ్వుతో కసిగా అనుకున్నాడు.

*   *   *

"సార్! పని అయిపోయింది" అన్నాడు వచ్చిన వ్యక్తి.

ఆ వ్యక్తి కోసమే ఎదురు చూస్తున్న రాజశేఖర్ "ఊటీ నుంచి ఎప్పుడొచ్చావ్?" ఆత్రుతగా అడిగాడు.

"యిప్పుడే వచ్చాను సార్. మీరు చెప్పిన పని నిన్న సాయంత్రం పూర్తి చేశాను."

"వెరీ గుడ్" అని ఆనందంగా వెంటనే బ్రీఫ్‌కేస్ తీసుకొచ్చి ఆ వ్యక్తికి యిచ్చాడు రాజశేఖర్.

బ్రీఫ్‌కేస్ తెరచి అందులోని నోట్ల కట్టలు చూశాడు ఆ వ్యక్తి. సంతోషంగా తల పంకించి వెళ్ళిపోతున్న అతను, ఏదో గుర్తుకు వచ్చినట్లు వాకిట్లో ఆగిపోయాడు. మళ్ళీ రాజశేఖర్ వైపు చూసి- "సార్! ఒక చిన్న పొరపాటు జరిగిపోయింది. మీరు చెప్పినట్లుగా రమేష్‌ని అనుసరించాను. హోటల్లో వాళ్ళు దిగిన గదికి పక్కనే గది తీసుకున్నాను. సమయం కోసం పొంచి వున్నాను. నిన్న సాయంత్రం అతని భార్య స్నానం చేయడం కోసం బాత్‌రూమ్‌కు వెళ్ళింది. వాళ్ళ మాటలు విన్న నేను అదే అదనుగా, ఆమె వచ్చేలోపు పని పూర్తి చేయాలని వాళ్ళ గదిలోకి వెళ్లాను. బయట బాగా చలిగా వుండటం వలన జన సమ్మర్ధం లేదు. అతను పడమటి దిశలో సూర్యుడు అస్తమయాన్ని చూస్తూ అద్దాల కిటికీ పక్కన నిలబడి వున్నాడు. రెప్పపాటులో అతని ముందు వెళ్ళి నోరు మూసి, కత్తితో ఒక పోటు పొడిచాను. అదే సమయములో బాత్ రూమ్ నుంచి వెలుపలికి వచ్చిన అతని భార్య ఇది చూసి కెవ్వున అరిచింది. నా ఆచూకీ ఎవరికైనా తెలిసిపోతుందేమో అనే భయంతో అదే కత్తితో ఆమెను చంపేశాను," అని తన పని అయిపోయినట్లు వెళ్ళిపోయాడు ఆ వ్యక్తి.

ఆ మాట వినగానే రాజశేఖర్ పక్కనే వున్న సోఫాలో కుప్ప కూలిపోయాడు. □

హృదయం

సుందరమైన ఈ ప్రకృతిలో
అపురూపమైన అందాలు కోకొల్లలు
కళ్ళ కెమేరాతో ఫోటో లెన్నో తీసా!
'గుండె ఆల్బమ్‌లో పదిలంగా దాచేసా!

—దాసరి విజయ

షేర్ మార్కెట్లలో పెట్టుబడులు...



బ్లాక్ మండేకు గల సాంకేతిక కారణాలని, ప్రాముఖ్యాన్ని వివరిస్తున్న రామ్‌జీ.


మొదటి రోజు పతనం 508.32 పాయింట్స్ పడిపోయింది. అంటే అంత క్రితం రోజు వున్న 2246.74 డౌజోన్స్ నుంచి 1738.42కు పడిపోయింది అన్న మాట. ఒక్కసారిగా ఇన్ని పాయింట్స్ పడిపోతే (ఇన్వెస్టర్ల మనః స్థితి ఎలాగుంటుందో వూహించండి. ఈ విధంగా పడిపోవటం, 1929లో సంభవించిన గ్రేట్ క్రాష్‌కన్నా ఎక్కువ వుంది చరిత్రలో ఒక రికార్డ్‌ను సృష్టించింది. అందుకనే దీనిని బ్లాక్ మండేగా ప్రపంచ ప్రజలు వర్ణించారు. 1929లో సంభవించిన పతనం కూడా అక్టోబర్‌లోనే జరగటం ఒక విశేషం.

మరి అమెరికన్ స్టాక్ ఎక్స్‌ఛేంజ్‌లో కల్గిన ఈ పరిణామాలు, ప్రపంచంలో వున్న ఇతర స్టాక్ ఎక్స్‌ఛేంజ్‌ల మీద ఎట్టి ప్రభావం చూపాయి? అని స్టూడెంట్స్‌కి ఇచ్చే ప్రశ్నా పత్రంలోని ప్రశ్నలాగా మా రంగనాథరావు మాష్టారు ప్రశ్నించారు. "అయ్యా మాష్టారూ ఆ పాయింట్‌లోకి వస్తున్నా. కంగారు పడకండి అంటూ "అమెరికన్‌లు చీదటం మొదలు పెట్టేసరికి మిగతా ప్రపంచానికి జలుబు పట్టుకుంటుంది" అనే నానుడి వుంది. దానిని నిరూపించటానికా అన్నట్టు.

అదే రోజున లండన్, ఫ్రాంక్‌ఫర్ట్, సిడ్నీ, వెల్లింగ్‌టన్‌లలో కూడా సెల్లింగ్ వేవ్ మొదలు అయింది.

ఈ పతనాన్ని రెండు రోజులు గమనించిన తర్వాత టోక్యో, హాంగ్‌కాంగ్, సింగపూర్‌లలో వున్న స్టాక్ మార్కెట్‌లు కూడా కూలిపోవటం ప్రారంభించాయి.

టోక్యో: బ్లాక్ మండేని గమనించిన 2 వేల మంది బ్రోకర్స్, క్రొత్తగా నిర్మించిన 'కబూటో చో' స్టాక్ ఎక్స్‌ఛేంజ్ బిల్డింగ్‌లో అత్యంత ఉద్వేగంతో వున్నారు. ఏ క్షణాన ఏం జరుగుతుందో అని ప్రతి వారి నర నరాలలో ఉత్కంఠ కల్గి వున్నారు. ఉదయం 9గం.లకు అదురుతున్న గుండెలతో ఆక్షన్ ప్రారంభించారు. సెల్లింగ్ ఆర్డర్స్ కుప్పలు కుప్పలుగా వచ్చి పడుతున్నాయి. ఈ స్టాక్ ఎక్స్‌ఛేంజ్‌లో నమోదు చేయబడిన, జపాన్ యొక్క 250 ముఖ్య పారిశ్రామిక సంస్థలు తమ యొక్క క్రితం రోజు రేటు కన్నా 14.9% కోల్పోయాయి. ఈ పతనం 1953 సంభవించిన పతనానికన్నా 4.9% అధికం. అక్టోబర్ 21, 22 లలో కొద్దిగా రికవరీ వచ్చినప్పటికీ 23వ తేదీన 1203.23 పాయింట్స్ పడిపోయి ఇన్వెస్టర్స్ యొక్క నమ్మకాన్ని దిగ్భ్రమ చెందించింది. ఇటువంటి పతనాలను చూసి జపాన్‌లో నిప్పన్ టెలిగ్రాఫ్స్ అండ్ టెలిఫోన్స్ అనే సంస్థ 3వ తడవ జారీ చేయబోతున్న షేర్లను మొదట రూపొందించిన దానికన్నా చాలా తక్కువ స్థాయిలో విడుదల చేయాలని నిర్ణయించుకున్నది. దీన్ని బట్టి మార్కెట్ పరిస్థితి ఏ విధంగా వుందో




డౌజోన్స్ ఇండెక్స్ నెలవారీగ్రాఫ్

మనం వూహించుకోవచ్చు.

లండన్: బ్లాక్ మండేని గమనించిన లండన్ షేర్ బ్రోకర్ ఈ విధంగా వ్యాఖ్యానించాడు "ప్రపంచానికి తుది ఘడియలు దగ్గర పడ్డాయి" 19వ తేదీన అమెరికన్ స్టాక్ ఎక్స్‌ఛేంజ్‌లలో ధరలు పడిపోటం మూలంగా చాలా మంది అమెరికన్‌లు లండన్‌లో వారికున్న షేర్లు అమ్ముకొనే వీలుండటం మూలంగా ఒక్కసారిగా 20వ తేదీన అమ్మకం కెరటం వూహించని విధంగా రావటం మూలంగా, మధ్యాహ్నానికల్లా 304 పాయింట్స్ పడిపోయి అందరినీ ఆశ్చర్యచకితులను గావించింది. ఈ పతనాన్ని చూసి ఏమనాలో తెలియక, ఒక ప్రసిద్ధిగాంచిన పోర్టు ఫోలియో మేనేజర్ ఈ విధంగా వాఖ్యానించాడు. "ఒక సూట్‌కేసుని తిరగవేసి తెరిస్తే, అందులో వస్తువులన్నీ ఒక్కసారి బయటికి చిమ్మినట్టుగా ఉన్నది అది" అన్నాడాయన.

ఈ పతనం ఎంతటి తీవ్ర ప్రభావం చూపింది అంటే బ్రిటిష్ పెట్రోలియం కంపెనీ యొక్క షేర్సును 7.9 బిలియన్ పౌండ్స్‌వి ప్రజలకు పబ్లిక్ ఇస్యూ ద్వారా అక్టోబర్ 18న 345 పౌండ్స్ ధర వున్నవి కేవలం 330 పౌండ్స్‌కి ఇవ్వటానికి సిద్ధపడితే, దానిలో చాలా భాగం సబ్‌స్క్రయిబ్ కాకపోవటం మూలంగా, ఈ కంపెనీకి 60 శాతం అండర్ రైటింగ్ (అండర్ రైటింగ్ అంటే ఒక కంపెనీ యొక్క వాటాలను కొంత మేరకు సబ్‌స్క్రయిబ్ చేయించటానికి కొన్ని సంస్థలు హామీ ఇచ్చి, కొంత శాతం కమీషన్ పొందుతాయి. ఒక వేళ, ఆ మేరకు సబ్‌స్క్రయిబ్ కాకపోతే వారు ఆ షేర్లను తమ స్వంతానికి తీసుకొనే వూచీతో) చేసినటువంటి ఎన్. ఎం. రోత్స్ ఛైల్డ్ మరియు మిగతా 40%ని



షేర్ మార్కెట్

అండర్ రైటింగ్ చేసిన ప్రపంచంలోని మిగతా సంస్థలు, సబ్‌స్క్రయిబ్ కానటువంటి భాగాన్ని వారు తమ సొంత డబ్బుతో భర్తీ చేయవలసి వచ్చింది

ఈ విధంగా ప్రపంచం నలు మూలలా జరిగింది ఈ విధంగా ఛైన్ రియాక్షన్ కల్గి వుండటానికి గల కారణం ఏమిటంటే ఈ దేశాలలో ఒక కంపెనీ యొక్క వాటాలను, ఇతర దేశాల వారు కూడా అమ్మటానికి, కొనటానికి ఆంక్షలు లేకపోవటమే

ఈ పతన ప్రభావం మన స్టాక్ మార్కెట్‌ల మీద లేకపోటానికి కారణం శ్రీ గోయెంకా పుణ్యమా అని 1986 నుంచి మన మార్కెట్స్ పతనం కావటం, రెండు మన ప్రదాని యొక్క ముందు చూపే ఏమిటంటే, ఇతర దేశాలలో మాదిరిగా మన దేశంలోని కంపెనీ యొక్క వాటాలను ఎవ్వరైనా సరే అమ్ముటకు, కొనటానికి అవకాశం ఇవ్వవలసిందిగా ఎన్ని ఒత్తిడులు వచ్చినప్పటికి వాటిని త్రోసిపుచ్చిన మన ప్రధాని నిజంగా అభినందనీయులు

ఒక్కసారి మనం ఈ పతనాన్ని సాంకేతికంగా చూస్తే హెడ్ అండ్ షోల్డర్ (తల-భుజం) సిద్ధాంతం ప్రకారం ఎడమ భుజం యొక్క ఉన్నత స్థాయిని కుడి భుజంలో కనుక సరి చూసుకోకపోతే అది అమ్మకం సిగ్నల్ కదా ఈ పై చార్ట్‌లో గమనించండి 'ఎ' ని 'బి' అధిగమించింది కాని 'బి' ని 'సి' అధిగమించలేకపోయింది కాబట్టి ఇది సెల్ (అమ్మకం) సిగ్నల్ అన్న మాట చార్ట్‌లను ఆధారంగా తీసుకొనే సరికి అక్టోబర్ 2న సెల్ సిగ్నల్ ఇచ్చింది ఆ పై చార్ట్ సాంకేతిక విశ్లేషణకు చాలా బలం చేకూర్చటమే కాక క్రొత్తగా ప్రవేశించే వారికి కూడా చాలా మంచి అవగాహన చేకూర్చుతుంది

నా పరిశీలన ప్రకారం రాబోయే 3-9 మాసాలలో ఎప్పుడైనా సరే డౌ జోన్స్‌ల ఇండెక్స్ సుమారు 1008 పాయింట్స్‌కు పడిపోయి మరల రెండు మూడు రోజులలో సుమారు 1263 డి జె పాయింట్స్‌కు చేరి అక్కడ నుంచి చాలా నెమ్మదిగా రాబోయే రెండు, మూడు సం లలో ఇందకు దిగటానికి అవకాశం వుంది

దీన్ని లాజికల్‌గా చెప్పవలసి వస్తే ప్రతి రంగానికి 4 దశలు వుంటాయి 1 బూమ్, 2 రిసెషన్, 3 స్లంప్, 4 రికవరీ మొదటి దశ బూమ్ (ఉచ్ఛ దశ) 1983- 1987 వరకు అయిపోయింది కాబట్టి ఇప్పుడు రెండవ దశ ఐన తిరోగమన దశలో వుంది ఇది ఇంకా పూర్తి కాలేదు దీని తరువాత దశ స్లంప్ (ఒక్కసారిగా పడిపోవటం) ఇంకా రెండు, మూడు సం లలో •చేరుతుంది ఆ తరువాత పరిస్థితులనుబట్టి రికవరీ (తిరిగి పుంజుకోవటం) మొదలు అయినాక, ఆ తరువాత స్థితి మరల ఉచ్ఛ దశ ప్రారంభమవుతుంది ఇదంతా తిరిగి రంగుల రాట్నమే చాలా మంది ప్రవాస భారతీయుల వద్దనుంచి నాకు చాలా వుత్తరాలు వస్తున్నాయి ఈ విషమ పరిస్థితులలో మా ఇన్‌వెస్ట్‌మెంట్స్ (పెట్టుబడులు) వుంచితే బాగుంటుంది? బంగారం ధర ఇంకా పెరుగుతుందా? డాలర్ విలువ ఇంకా పడిపోతుందా? అని అనేక ప్రశ్నలు



కురిపిస్తున్నారు వారం వారం ఉపయోగపడే విధంగా పత్రికా ముఖంగా సమాధానం వచ్చే వారం అంద చేస్తాను అందరికీ వ్యక్తిగతంగా జవాబులు ఇవ్వటానికి కొంత జాప్యం జరుగుతుంది నా ఈ జాప్యాన్ని సహృదయంతో సహించవలసిందిగా ప్రార్థిస్తున్నాను నా ఈ చిన్న ప్రయత్నం ఇంత గొప్ప ఆదరణకి నోచుకోవటం నా అదృష్టంగా భావిస్తున్నాను ఇంక శెలవా □



"అజాత శత్రువు"లో రాధ



"విక్రమార్క భేతాళకథ"లో దీపిక

ఆబాలగోపాలాన్ని ఆకర్షించే "విక్రమార్క భేతాళ కథ" అతి త్వరలో విడుదల

"మంత్ర తంత్ర మాయాజాలంతో భట్టి విక్రమార్క భేతాళ కథలు ఎంతగా అలరింప జేసాయో చదివిన వారికి, సీరియల్‌గా దూరదర్శన్‌లో చూసిన వారికీ తెలుసు. 'విక్రమ్ భేతాళ్' అనే హిందీ చిత్రం ఉత్తరాదిలో దిగ్విజయంగా ప్రదర్శింపబడింది. దీని తెలుగు పరివర్తనమే ఎం. డి. ఆర్ట్స్ వారి పై చిత్రం. ఇందులో కూడా పలువురు టి. వి. కళాకారులు పాల్గొనడం మరో విశేషం," అన్నారు ఎం. రాఘవయ్య. ఈయన లోగడ 'యవ్వనలీలలు' చిత్రాన్ని అందించారు. ఇప్పుడు అందించే చిత్రంలో టి. వి. 'రామాయణ్'లో సీతగా నటించే దీపిక నాయిక. శ్రీరాముడుగా నటించే అరుణ్ గోయెల్ భేతాళుడు. సతీష్‌షా విక్రమార్కుడు. మన్‌మోహన్‌దేశాయ్, అమృతాసింగ్ వంటి ఇతర కళాకారులు కూడా ఉన్నారు. భూసారపు సంభాషణలు. రాజశ్రీ గీతాలు, రవికిరణ్ సంగీతంతో శాంతిలాల్ సోని దర్శకుడు.

నర్రా, ప్రదీప్ శక్తి, పొట్టి ప్రసాద్, చిట్టిబాబు, గరగ, ఎస్. ఆర్. రాజు, వెంకట్రావు, సాగర్, ఎం. బి. కోటేశ్వరరావు, నల్లూరి వెంకటేశ్వర్లు, తూముగుంట ప్రసాద్, ఒక ప్రత్యేక పాత్రలో శరత్‌బాబు నటిస్తున్నారు. ఎం. వి. ఎస్. హరనాథరావు మాటలు రాశారు. గుండవరపు సుబ్బారావు, అదృష్టదీపక్, నాజర్, దేవవ్రత్ గీతాలకు కృష్ణ-చక్ర బాణీలు కూర్చారు. ఆర్. రామారావు ఛాయ, సోమనాథ్ శిల్పం, సాంబశివరావు సాహసాలు, శివసుబ్రహ్మణ్యం- ఎస్. ఆర్. రాజు, నృత్యాలు, బి. కోటేశ్వరరావు - సి. హెచ్. కోటేశ్వరరావు ప్రొడక్షన్, యోగి సంయుక్త దర్శకత్వం, కూనంశెట్టి వెంకటేశ్వరరావు సహకార దర్శకత్వం, గౌతంరాజు కూర్పు నిర్వహిస్తున్నారు.

"సగటు మనిషి"

"ఎం. వి. ఎస్. హరనాథరావు రాసిన 'నాలుగు వారాల మనిషి' ఆధారం. నేటి సమాజంలో సగటు మనిషి బ్రతుకు భారంపై వ్యంగ్య ధోరణితో సాగుతూ, పరిష్కార మార్గాన్ని చూపే చిత్రం," అన్నారు ముత్యాల సుబ్బయ్య. ఈయన దర్శకత్వంలో కే. శే. టి. కృష్ణ మెమోరియల్ పిక్చర్స్ పతాకంలో ఫిబ్రవరి 2 నుంచి ఒంగోలు ప్రాంతంలో ఒకే షెడ్యూల్లో మార్చి 5 కు పూర్తయ్యే పై చిత్రంలో చంద్రమోహన్, జీవిత, కల్పన, నిర్మల, లక్ష్మీప్రియ, మమత, కె. వి. లక్ష్మి, జయశీల, వేలు, రాళ్ళపల్లి, చలపతిరావు.

సినిమా విశేషాలు

జి.వి.జి.

ప్రభాకరరెడ్డి దర్శకత్వంలో కృష్ణంరాజు నటించే "ప్రచండ భారతం"

"తనకు వ్యక్తిగతంగా జరిగిన కొన్ని సంఘటనల వల్ల సమాజం మీద ఆగ్రహం చెందిన పాత్రలో కృష్ణంరాజు అద్వితీయంగా నటిస్తున్నారు. జనవరి 21 నుంచి ఫిబ్రవరి 5 వరకు తొలి షెడ్యూల్ జరిగింది. మలి షెడ్యూల్ మార్చి 11 నుంచి ఏప్రిల్ 5 వరకు," అన్నారు డాక్టర్ ఎం. ప్రభాకరరెడ్డి. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో టి. ఎం. అబ్బాస్ నిర్మిస్తున్న శ్రీ భాను ఫిలిమ్స్ వారి పై చిత్రంలో కృష్ణంరాజు, గౌతమి, సత్యనారాయణ, గుమ్మడి, ప్రభాకరరెడ్డి, కోట శ్రీనివాసరావు, సారథి వగైరా నటవర్గం. కృష్ణేశ్వరరావు సంభాషణలు రాశారు. జాలాది, గోపి, వంగపండు ప్రసాదరావు గీతాలను సత్యం స్వరపరిచారు. సత్తిబాబు ఛాయ. పుల్లారావు సంయుక్త దర్శకత్వం, శ్రీనివాసరావు సహకార దర్శకత్వం, విజయబాబు కూర్పు నిర్వహిస్తున్నారు.



టీ. వీ. లో హాస్యరస ప్రధానమైన కొత్త సీరియల్

"సీతారాముల సినిమాగోల"

శ్రీ స్నిగ్ధ మూవీస్ వారు నిర్మించిన హాస్యరస ప్రధానమైన టెలివిజన్ సీరియల్ "సీతారాముల సినిమా గోల"ను హైదరాబాదు దూరదర్శన్ కేంద్రం వారు 1988 మార్చి 18 నుంచి ప్రసారం చేస్తారు.

ఒక కంపెనీలో అసిస్టెంట్ మేనేజర్‌గా పని చేస్తున్న రాము పెళ్ళి చేసుకుని భార్య సీతను పట్నం తీసుకువస్తాడు. సీతకు సినిమాలంటే తగని మోజు. సీత సినిమా చూపించమని భర్తను కోరుతుంది. 13 భాగాలుగా సాగే ఈ సీరియల్‌లో ప్రతిసారీ రాము, సీత సినిమాకు వెళ్ళాలని చేసిన ప్రయత్నం ఎట్లా విఫలమయిందో హాస్యం మేళవించి చిత్రించారు.

రాము పాత్రను నరేష్, సీత పాత్రను సాగరిక పోషించే ఈ చిత్రంలో రావికొండలరావు, రాళ్ళపల్లి, పొట్టి ప్రసాద్, కె. కె. శర్మ, శ్యాంబాబు, డా. రాధాకృష్ణ, రాంబాబు, శ్రీనివాసరావు, రాధాకృష్ణన్, కృష్ణవేణి నటిస్తున్నారు. భరత్‌కుమార్ సంభాషణలకు, ఎ. ఎ. రాజ్ సంగీతాన్ని సమకూర్చారు.

గంధంనేని రమేష్‌చంద్ర ప్రసాద్ ప్రొడక్షన్ కంట్రోలర్‌గా ఉండే ఈ సీరియల్‌ను చెల్లా శ్రీధర్‌రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ సీరియల్‌ను డయనోరా టెలివిజన్‌లు తయారు చేసే డైనావిజన్ లిమిటెడ్, అలంకరణ ఉపకరణాలు తయారు చేసే పాండ్స్ (ఇండియా) లిమిటెడ్ సంయుక్తంగా సమర్పిస్తున్నారు.

స్నేహప్రియ ఆర్ట్స్ వారి 'డిస్కో రాధిక' సినిమా పాటల ఆడియో క్యాసెట్‌ని ఆవిష్కరిస్తున్న శ్రీమతి కలైచెల్వి కరుణానిధి, సంగీత దర్శకుడు జి. ఆనంద్, పాటల రచయిత శివగణేశ్‌బాబు, గాయని జి. రాధిక, గీత్‌మాల అధినేత పి. వి. చలమారావు గార్లని చిత్రంలో చూడవచ్చు.



పి. ఎల్. నారాయణ దర్శకత్వంలో "ముగ్గురు బాబాయిలు"

"ఏప్రిల్‌లో షూటింగ్ మొదలెడుతున్నాం. ముగ్గురు బాబాయిలుగా రాళ్ళపల్లి, వేలు, నేను నటిస్తాం. వినోదాత్మక చిత్రమని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు." అన్నారు పి. ఎల్. నారాయణ. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో చంద్రా సూర్యనారాయణ నిర్మించే శ్రీ దుర్గా ఫిలిమ్ క్రియేషన్స్ వారి పై చిత్రంలో హరిప్రసాద్, జీవా, ఏలేశ్వరం రంగా, వరలక్ష్మి, నిర్మల, లక్ష్మీప్రియ, డాన్స్ మాస్టర్ రాజాతో పాటు సూరిబాబు అనే నటుడు ఒక ముఖ్య పాత్రను నిర్వహిస్తారు.

బిజీ విలన్ చలసాని

"శైలుపక్షి" చిత్రంతో పరిచయం గావింపబడిన చలసాని కృష్ణారావు స్వంతంగా ఒక విశిష్టమైన



నేనేనే బాబూ! ఆలస్యం అవుతుందని వేషం మీదే ఇంటికొచ్చేశాను!

బాణీని ఏర్పరచుకున్నందు వల్ల అచిరకాలంలోనే బిజీ నటుడవగలిగారు. అటు చిత్ర పరిశ్రమలోనూ, ఇటు ప్రేక్షక లోకంలోనూ బహుముఖ ప్రశంసలందుకుంటూన్న ఈ స్ఫురద్రూపి "ఆణిముత్యం, దొరగారింట్లో దొంగోడు, అత్త మెచ్చిన అల్లుడు, సోగ్గాడి కాపురం, ప్రచండ భారతం, మా తెలుగు తల్లి" వగైరా చిత్రాలలో నటిస్తున్నారు. త్వరలో శశిభూషణ్, వడ్డే రమేష్‌గారి చిత్రాలలో నటించబోతున్నారు. ఆంగిక వాచకాభినయాల్లో ప్రత్యేకత చూపగలరు గనుకే ఏ చిత్రంలోనైనా విలక్షణమైన విలన్ పాత్ర ఉంటే, దానికి చలసాని కృష్ణారావునే ఎంపిక చేస్తున్నారనడంలో అతిశయోక్తి ఏమీ లేదు

బైద్యనాథ్ ....

ఇద్దరికీ ఆరోగ్యము మరియు పెరుగుదల కొరకై

జీవితమంతా

మీరు భాగస్వాములు కనుక

మీరు శ్రద్ధవహిస్తారు కనుక

మీరు ఒకరికి మరియొకరు
ఆనందముగా ఉండుటకు
శ్రద్ధ తీసుకుంటారు.



మీకు శక్తిని, బలమును కలుగచేసి
రోజు రోజుకు సంవత్సరముల తరబడి
విటా-ఎక్స్ మిమ్ములను కాపాడును.

స్త్రీ పురుషులకు బలవర్ధకమైన ఔషధము.

బైద్యనాథ్ విటా-ఎక్స్

మొటిమలా?

మొటిమలు, మచ్చలు, ఉడుకు పొక్కులు మరియు
చర్మరోగములకు ఆదర్శమైన నివారిణి
మంచి రక్తశుద్ధికరము, చర్మమును పరిశుద్ధముగా
ఉంచును,



బైద్యనాథ్ సురక్తాస్ట్రాంగ్

రక్తమును శుద్ధి చేయును. చర్మమును నిర్మలముగా ఉంచును.




మామూలు పండ్లపొడేకాదు ఔషధముకూడా దంతక్షయము మరియు చిగుళ్ళ
వ్యాధులకు అత్యవసరమైన నివారిణి ఆరోగ్యకరమైన దంతములు బలమైన
చిగుళ్ళు ఆరోగ్యముగా చింతలు లేకుండా ఉంచును.

బైద్యనాథ్ ఎర్ర పండ్లపొడి మాత్రమే ఈ పనిచేయును

బైద్యనాథ్ ఆయుర్వేద పండ్లపొడి

83P 97T



సినిమా


"బజారు రౌడీ" మార్చిలో

"50 ఆటో రిక్షాలు, 3 జీప్‌లు, 2 అంబులెన్స్ వాన్‌లు, 1 ఫైర్ ఇంజన్, 100 రిక్షాలు, 800 మందికి పైగా జూనియర్ ఆర్టిస్టులతో పతాక సన్నివేశాలను మద్రాసులో ఫిబ్రవరి 2 నుంచి 7 వరకు ఎంతో థ్రిల్లింగ్‌గా పిక్చరైజ్ చేశారు. ఆ తర్వాత ఫిబ్రవరి 16 నుంచి ఊటీలో పాటలను రమేష్, నదియాలపై చిత్రీకరించాం మార్చి విడుదల," అన్నారు పద్మావతి ఫిలిమ్స్ అధినేత యు. సూర్యనారాయణబాబు. ఈయన కృష్ణ సమర్పణలో, ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో నిర్మించే పై చిత్రంలో ఆలిండియా కృష్ణ ఫాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మహేష్ ఓ విచిత్రమైన పాత్రను పోషించాడు సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, కోట శ్రీనివాసరావు, శుభలేఖ సుధాకర్, అల్లు రామలింగయ్య, గోపి, వై. విజయ, నిర్మల తతిమా నటవర్గం. సత్యమూర్తి కథ, మాటలు రాశారు. వేటూరి గీతాలను రాజ్‌కోటి స్వరపరిచారు ఎన్. సుధాకరరెడ్డి ఛాయ, బి. చలం శిల్పం, రాధారెడ్డి సంయుక్త దర్శకత్వం, మధు సహకార దర్శకత్వం, పూర్ణబాబు నిర్వహణ, జ్యోతి ప్రసాద్ ప్రొడక్షన్, తార నృత్యాలు, విజయన్ సాహసాలు, డి. వెంకటరత్నం కూర్పు నిర్వహిస్తున్నారు

బాలకృష్ణ "భారతంలో బాలచంద్రుడు"

అన్నదమ్ముల అనుబంధం చిత్రం తర్వాత బాలకృష్ణ, నేను కలిసి నటిస్తున్న చిత్రమిది. చట్టానికి కొన్ని పరిధులుండి పోవడంతో, కొందరు దోషులు తప్పించుకుని, దర్జాగా తిరుగగల్గుతున్నారు. ఇలాంటి వారి ఆటలు కట్టించే బాధ్యత యువతరం మీద ఉంది బాలకృష్ణ ది డైనమిక్ కేరెక్టర్. అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్ రూపాలలో దుష్టులను అంతమొందించే పాత్ర. రెండవ షెడ్యూల్ ఫిబ్రవరి 1 నుంచి 11 వరకు ముదుమలై అడవుల్లో జరిగింది. ఎమ్మిగనూరు బాలకృష్ణ అభిమాన సంఘం వారు సూచించిన 'భారతంలో బాలచంద్రుడు' టైటిల్ ఈ చిత్రానికి కరెక్ట్‌గా సరిపోతుంది," అన్నారు మురళీమోహన్. ఈయన సిన్సియర్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తూ, సమర్పించే జయభేరీ ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి పై చిత్రంలో జయసుధ, భానుప్రియ, రావుగోపాలరావు, గిరిబాబు, రంగనాథ్, సురేష్ ఒబ్రాయ్ ప్రభృత నటవర్గం గణేశ్‌పాత్రో సంభాషణలు, వేటూరి గీతాలు, చక్రవర్తి సంగీతం, కె ఎస్ హరి ఛాయ, రామచంద్రసింగ్ శిల్పం, తార నృత్యాలు, సాహుల్ సాహసాలు, కె. అమరేశ్వరరావు సంయుక్త దర్శకత్వం, తాతా సురేష్ కూర్పుతో కోడి రామకృష్ణ స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే [illegible] కిశోర్ నిర్మాత. □

నిత్య నూతన సీరియల్



కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ వేయిపడగలు

(గత సంచిక తరువాయి)

వేంకట రత్నము శెలవు తీసికొని పోయెను. అతనికి పిల్లలు కలుగుటయు, పోవుటయుగా ఉన్నది. అంత వఱకు ముగ్గురాడపిల్లలు, ఇద్దఱు మగ పిల్లలు పుట్టి పోయిరి అతని భార్య వేప చెట్టుకు ప్రదక్షిణములు చేసెను. ప్రతి దినము అంజనేయ స్వామికి కొబ్బరి కాయ కొట్టును. సోదెలడిగినారు. ఒకప్పుడు దయ్యము, ఒకప్పుడు దేవర, మ్రొక్కరాని దేవతలకెల్ల మ్రొక్కిరి. రామేశ్వరము పోయి వచ్చిరి. కలిగిన సంతు నిలుచుటలేదు ఒక వృద్ధ బ్రాహ్మణుని జోస్యమడుగగా నాయన "నీకు కొన్ని గ్రహములు చాల"వని చెప్పి తద్గ్రహశాంతులు చేయించి, "భూత తృప్తి జరుగవలెనని చెప్పెను. అది ఎట్లని వేంకటరత్నమడుగగా "సప్తాహము జరిపినచో భూత తృప్తి జరుగు ననెను. "కోమటులకు పెండ్లివేళ వితరణ" మన్నట్లు, అక్కఱ వచ్చినా వైశ్యులు వ్యయము చేసినట్లు మఱొకరు చేయరు. తండ్రి నిలువచేసి ఉంచిన లక్షలు, తాను పొగాకు వర్తకము మీద సంపాదించిన లక్షలు ఇంటిలో మూలుగుచున్నవి. తాను చనిపోయిన తరువాత తినునట్టి దిక్కు కన్పించలేదు. భార్యయు తనని ప్రోత్సహించెను. అతడు విరివిమీద సప్తాహము సాగించెను. కూచిపూడివారు వచ్చిరి పగటి వేషాలవారు వచ్చిరి. భజన మేళములు వచ్చెను. హరికథకులు వచ్చిరి. పట్టణమంతయు కలకలలాడిపోయెను. ఏడు దినములు వచ్చినవారికెల్ల లేదనకుండ సంతర్పణ చేయబడును భోజనములకు బ్రాహ్మణులకు వేఱు, వైశ్యులకు వేఱు, తదితరులకు వేఱు ప్రదేశము లేర్పాటు చేయబడెను. గుండిగలుడుకుచున్నవి. గంగాళములు కాగుచున్నవి. వండినవి వండగా, వార్చినవి వార్చగా, చాపలమీదికి తోడినవి తోడగా, కూరలు, పప్పులు, పులుసన్నములు వంట పందిరి యంతయు కలకలలాడిపోయెను. పందిళ్ళలో భజనలు చేయుచుండిరి. పల్నాటినుండియు, ఒంగోలు నుండియు భజన మేళములు వచ్చెను. ఒంగోలునుండి వచ్చిన వారి మేళము బహు పురాతనమైనది. రెండు మూడు వందల యేండ్ల నుండి తెలుగు దేశమున వారి కీర్తి నాల్గు దిక్కుల వ్యాపించెను. వారు రామాయణమంతయు భజన కీర్తనలుగా వ్రాసిరి భజన సంస్థలు నశించక ముందు దేశమున వాని కధ్యాత్మ రామాయణమున కున్నంత గౌరవముండెడిది. ఇప్పుడా వంశము వారందఱును చెదరిపోయిరి. వారి కీర్తనలును విస్మరింపబడినవి. 'చాప చెడినను చదరంత కాదా' అన్నట్లు వారి వంశములో ఇంకను భజన ఖత్తు తెలిసినవారు పుట్టుచునేయుండిరి. వారి రామాయణ కీర్తనలు భావాభిరామములై ధారా శుద్ధి కలిగి గొప్ప భాషా పాటవమును ప్రకటించును. ఒకనాటి మధ్యాహ్నము వారు కీర్తనలు పాడి భజన చేయుచుండిరి ఒక పాతిక యేండ్ల తద్వంశీకుడు తరంగములు పాడుచు నృత్యములు చేయుచు వారి రామాయణములోని ఒక కీర్తన నందుకొని భజన మొదలు పెట్టెను. హనుమంతుడు మండోదరిని చూచి సీతాదేవి అనుకొని ఆ రామచంద్ర ప్రభువు భార్యయే యైనచో ఇట్లు సాలంకారయై యేల యుండునని శంకించుకొని "నక్తంచరాధి నాథురాణిగాని యామె పెణరాజీవాక్షి కాదురా" అను కీర్తన పాడజొచ్చెను వారు నియోగులు. తెలుగు భాష ననాదినుండి పోషించినవారు. ఆంధ్ర సారస్వత మనేక ముఖముల వారి ప్రతిభా శక్తులచే విరాజిల్లినది. ఆ కీర్తనలోని లయచేత పందిరి కదలాడిపోయెను. హరప్పనాయడు సప్తాహ మారంభించినది మొదలు పందిరిలోనే ఉండును దేవదాసి సర్వ కాలముల యందును దేవాలయమునందే కాపురము చేయుచుండెను. ఆమెకు తాను నేర్చిన నృత్యమీవచ్చిన విద్యా తరంగములయందే మూలకు వచ్చుననిపించును. ఒకరికన్న నొకరు విద్యాధికులు. వెల్లటూరినుండి అంజనేయులు గారు వచ్చిరి. ఆయన బాల గోపాల తరంగమును మొదలు పెట్టెను. పందిరి అంతయు శబ్దముచేత చిగిర్చినట్లయ్యెను.

(మోహన రాగము - అటతాళము)

"బాల గోపాల! మా ముద్దర!
కృష్ణ! పరమ కళ్యాణగుణాకర!
నీరదనీల కళేబర! కృష్ణ నిరుపమ
కౌస్తుభకంధర."-

తరంగము భోజనములైన తరువాత రాత్రి పదునొకండు గంటలకు మొదలు పెట్టిరి, తెల్లవారెను. సూర్యోదయమగుచుండెను తరంగము కాలేదు. మద్దెలవానికి చేయి ఆడుటలేదు. వాయులీనము జత కూర్చు నతనికి చేయి పడిపోయి నాల్గు గంటలయినది. వెనుక నొకసారి త్యాగరాజ మహోత్సవ సందర్భమున బందరులో శ్రీహరి నాగభూషణముగారి యింట అంజనేయులుగారు గోపాలకృష్ణ తరంగములను పాడెను నాగభూషణముగారే ఫిడేలు వాయించిరి. చివరకు నాగభూషణముగారనిరి "ఆయన యీ విద్యలో బ్రహ్మవేత్త. ఎప్పు డే త్రోవ త్రొక్కునో తెలియదు. సర్వథా విషమగతి తోడనే ప్రారంభించును. విషమ గతులే పోవును ఎచట నే మలుపు తిరుగునో తెలియదు" గొప్ప గొప్ప మార్దంగికులు తత్కాలక్షేపమునకు వచ్చి లయ పోకడలు తెలుసుకొనిపోవుచుందురు. సూర్యోదయమైనది.

"అన్నమయాదిషు పంచసు త్వామంతర
మానంద విగ్రహం
ఉన్న తఫల మామనంతి తే జగదుదయ
లయాదిషు లక్షితం

జరిగిన కధ : 44 రంగారావుగారు దొర సానిశ్ విహాహం చేసుకుంటారు. గవర్నరుగారు సుబ్బన్నపేటలో పురపాలక సంఘ భవనాన్ని ప్రారంభిస్తాడు. దేవదాసి గిరిక ప్రతిరోజూ ఆలయానికి పోయి స్వామిని సేవిస్తూ ఉంటుంది. కిరీటికి శశిరేఖకు వివాహం జరుగుతుంది దొంగనోట్ల కేసులో చలపతికి, రామేశ్వరానికి జైలుశిక్ష పడుతుంది. ధర్మా రావుకు కొడుకు పుడతాడు. మద్యపాన నిషేధం గురించి రాఘవరావు ప్రచారం చేస్తూ ఉంటాడు. హరప్పనాయడు తాను చేయవలసిన పనులను గురించి చింతిస్తు ఉంటాడు. మంగమ్మ రామేశ్వరము ఆస్తి నంతటినీ చేజిక్కించుకుంటుంది. సుబ్బన్నపేట వచ్చిన రాధాపతి ధర్మారావుకు మిత్రు డవుతాడు. ధర్మారావుకు నారాయణరావు ఉత్తరమువలన రాజాగారి కళాశాలలో ఉద్యోగము రాదు. గణాచారిని చూచి చంద్రారెడ్డి భయపడతాడు

తద్భిత్వమేవాసి తద్భిత్వమేవాసి తత్సర్వమేతత్త్వమేవాసినూనం"

అంతవఱక్షు వచ్చెను. దీపములు తెల్లతెలబోయెను. కన్నులు జ్యోతులవలె పెట్టుకొని చూచుచున్నది ముష్వరే శ్రీ వేణుగోపాలస్వామివారును గిరికయు, హరప్పయు.

ఆనాడు మధ్యాహ్నము రాతిరి నిద్రలేకపోవుటచేత ఎఱుపెక్కిన కనులతో ధర్మారావు వీథివెంట బోవుచుండగా చంద్రారెడ్డి కనిపించెను.

ధర్మారావు : రాతిరి మీరు వచ్చితిరా?



రెడ్డి : రాలేదండి! చాలా బాగుగానున్నదట!

ధర్మా : ఏమి బాగండి! ఆయన నృసింహోపాసకుడట. అంత బక్కపలుచని మనిషి. ఆ యొడలిలో అంత యోపిక యిచ్చుట నున్నదో? ఉపాసనాబలము కానిచో రాతిరి పడ్డ శ్రమకు వారము రోజులు ప్రక్కవేయవలయును. మీరు నిర్బంధ ప్రాథమిక విద్యా విధానము. నములులో పెట్టుదురటగదా!

రెడ్డి : అవునండి! ఎల్లుండియో, ఎప్పుడో సమావేశము జరుగును.

ధర్మా : వీరిని నెలకింతయని యిచ్చి ఈ గ్రామములో నుంచుడు.

రెడ్డి : ప్రాథమిక విద్యకు దీనికి నేమి సంబంధము?

ధర్మా : విద్య యనగా నేమని? అక్షరములు నేర్పుటయు, వంకర దస్తూరి వ్రాయించుటయునా? ప్రతివారికిని సంగీత జ్ఞానము, లయజ్ఞానము కూడ సునిశితమైయుండుట, విద్యా విధానములో ప్రధానమైన విషయము. పూర్వము మన దేశములో ఇట్టి భజనలు, వీథి నాటకములు మొదలైనవి విరివిగా నుండుటచేత అవి యన్నియు సర్వ జనులకును యథేచ్ఛముగా చూచుటకు వీలగుచుండుటచేత అందరకును సంగీత జ్ఞానము, లయజ్ఞానము, సహజముగా కలిగెడివి. ఇప్పటి నాటకములలో శ్రుతి ఉండదు; లయ ఉండదు. అన్నియు తప్పుడు శ్రుతులు, పెడతాళములు. హృదయము భావౌన్నత్యము చేత బిగుయుట కలుగదు. అటు కల్గుగవలయుననినచో మఱల నీ సంస్థల వద్దకే పోవలయును. మన పూర్వులు చదువనగా హృదయ పరిపాకము కలిగించునది చదువనుకొనిరిగాని, చదువుట, వ్రాయుట చదువనుకోలేదు. పూర్వము విద్యయే ఉన్నది. లేనిదిప్పుడు; విద్య మోక్షపర్యవసాయిని-


ఇంతలో ఎవరో పురపాలక సంఘ సభ్యులు రాగా చంద్రారెడ్డి వెడలిపోయెను. ఆ సాయంకాలమున అప్పనభొట్ల పేరిశాస్త్రిగారి పురాణ కాలక్షేపము జరిగెను. ధర్మారావుపోయి కాలేజీ విద్యార్థులందఱిని రమ్మని అహ్వానించెను. ఆ మహా పండితులు గోపికా గీతలు, పురాణము చెప్పుచుండిరి. ఏమి పురాణము! గోపికా గీతలలో ఉపనిషదర్థములన్నియు ఇమిడియున్నవి. తదర్థ పరిపోషణ కొరకు శాస్త్రులవారు పూర్వమీమాంస యుత్తర మీమాంసల యొద్దనుండి త్రవ్వుకొని వచ్చుచుండిరి. వైదిక సరస్వతి దివ్య తేజో విరాజమానమై ఆయన ముఖ మండలమున విరాజిల్లుచుండెను. వచ్చిన కాలేజి విద్యార్థులు "ఇది ఒక చాదస్తపు గోల!" అని వారి దారిని వారు నిష్క్రమించిరి. మఱునాడు

"పురంజనోపాఖ్యానము" పురాణము చెప్పిరి. ఏమి వాఙ్మధురిమ! ఎంత విచిత్రమైన వ్యాఖ్యాన వైఖరి! అద్వైతమంతయు ఆయన త్రవ్విపోసినట్లుండెను. ఉపనిషత్తులు, పురాణములు, వేదాంగములు, వీనియందు గల నిగూఢార్థములన్నియు గుంభించి అనువదించుచుండెను ధర్మారావనుకొనెను. 'ఇంత గొప్ప సంస్థ ఎందుకు కాకుండ చెడిపోయినది. పురాణము కథా కల్పవల్లి. బాలుర కెన్ని గ్రంథములు చెప్పిన పురాణ కథ లన్నియు వారికి తెలియును? తెలిసినను ఇంత హృదయంగమముగా ఎట్లు తెలియగలవు? నేత్రేంద్రియము ద్వారా కన్న శ్రవణేంద్రియము ద్వారా విద్య చప్పున మనస్సునకు పట్టును. త్వగ్జిహ్వానేత్రఘ్రాణేంద్రియముల కున్నంత భౌమమైన స్థితి శ్రవణేంద్రియమునకు లేదు శ్రవణేంద్రియము దివ్య భౌమ మార్గములకు మధ్య భాగమున నున్నది. అందుకనియే పూర్వ విద్య లన్నియు తదింద్రియముల ద్వారా బోధింపబడినవి; వేదము శ్రుతియైనది. పురాణములు వినినప్పుడు పురాణములు చెప్పువారి శక్తి కొలది వట్టి కథలుగా గాక మనస్సున జరుగుచున్నవిగా భాసించుచున్నవి. లోకజ్ఞుడైన పౌరాణికుడు పురాణము చెప్పువేళ ఏభావ మెట్లు ప్రకటించవలయునో అట్లు ప్రకటించును. అదియు ఒక నాట్య విశేషము. అపరిపక్వ మనోభావులకు, శ్రోతలకు తచ్ఛ్రవణమువలన, తద్దర్శనము వలన దత్తద్భావములందలి యథార్థ స్వరూపము గోచరించును. ఇది విద్య నేర్చుకొనుటకు సరియైన మార్గము. ఆ విద్యకు సార్వజనీనత్వము కలదు. ఒకసారి ఒక మహా పౌరాణికుడు హరప్పనాయని యొద్దకు వచ్చెనట! అనేకులైన పండితులు వచ్చిరి. ఒకరు భాష్యాంత వైయాకరణులు; ఒకరు పాఠాంత తార్కికులు. ఒకరు పూర్వమీమాంసకులు - ఇట్లుండిరి. "అయ్యా మీరే శాస్త్రమందు పండితు"లని ఆ బ్రాహ్మణు నడుగగా ఆయన "నేను పౌరాణికుడ"నని చెప్పెనట. అందఱును విహసించిరి. ఆయన "నవ్విన గాదు. పురాణము వినవలయు" ననెనట! "సరే" అని నాయడు కొలువు చేసెను. భారతము పురాణము చెప్పుట. ప్రారంభించక ముందు "కత్తులన్నియు తీసి ఒక గదిలో ఉంచి తాళము వేసి, తాళపుచెవి నాకీయు" డనెను. అది యేమనగా "నా పురాణము వినవలసినచో అట్లే చేయవలయు"ననెను. ప్రతి విషయమును తేలికగా "పిచ్చిముండాకొడుకులే" అని నిరాకరించు నేటి వారివలెగాక, విషయ పరిజ్ఞానమునందు శ్రద్ధాళువైన నాయడు సర్వాయుధముల నొకచోట నుంచి తాళపు చెవి ఆయనకిచ్చి పురాణము చెప్పుమని ఆజ్ఞ యిచ్చెను. ఆయన మొదలిడి కొంతదూరము పోవునప్పటికి కురు పాండవుల పరస్పర . ద్వేషాగ్ని సభ్యులలో అంటుకొని, శ్రోతలు రెండు పక్షములుగా చీలి, ప్రతివారును కత్తుల కొసము, కటారుల కొసము వెదకిరట. తాళపుచెవి బ్రాహ్మణునివద్ద నుండుటచేత సరిపోయినది. పౌరాణికులంత గొప్పవారు. చక్కగా హృదయ భావములకు వదును తెచ్చుటకు గాక వానిని అడవిగా వర్ధిల్లజేయుటకు సానుకూలపడుచున్న విద్యా పద్ధతి వినష్టమైనది. పో! దానివెంట నా దేశమును వినష్టమైనది పో;

దేవదాసి కనులలో వత్తులు వేసికొని తరంగములు విన్నది. పురాణములు విన్నది. దివారాత్రము లట్లే కూర్చుండి ఉండెను. రత్నగిరి భోజనమునకు రమ్మనెను. ఆమె కొడలు తెలియదు. ఆలయములోని నైవేద్య మిడిన చక్రపొంగలులు, దధ్యోదనములు, నారికేళ ఫలశకలములు తినును. భోజనముల వేళపోయి ఆలయములో కూర్చుండును. భోజనములైన వెంటనే మఱల కాలక్షేపముల వద్దకు వచ్చును. అరుంధతీ రథంతరులు దివారాత్రములు దేవదాసితోనే గడుపుచుండిరి. రెన్నాళ్ళయిన తరువాత వారే వంట పందిరిలో నుండి పదార్థము తెచ్చి ప్రతి పూటయు దేవదాసికి పెట్టుచుండిరి. హరప్పనాయనికి భోజనము సప్తాహములో నుండియే వెళ్ళుచుండెను. ఆయన యీ యేడు దినములు సప్తాహ భోజనముగాని చేయనన్నారట. ఆయన యిచ్చటనే ప్రాత మనిసి; వంద యేండ్ల క్రిందటివాడు.

ఒకనాటి రాత్రి యక్షగానము జరిగెను. ఏ ఊరో తెలియదు. ఒక జంగమాయన వచ్చి త్రిపురాసుర సంహారము యక్షగానము చేసెను. ఆయన తలమీద గుండ్రని పాగ, పాగచుట్టు, నక్కి మడతలు, ఆపాద లంతము జీరాడు పెద్ద యంగి. యంగి చివర కుచ్చెలలు, దట్టమై అతడు నృత్యము చేసి గిరగిర తిరుగుచున్నప్పుడు గుడారమువలె నగుచుండి యొక విచిత్ర శోభ తెచ్చుచుండెను. నడుమునందొక వస్త్రము బిగించుటచేత నా గుడారము ఏటవాలుగా అగుచుండెను. పైకొక ఉత్తరీయము. కాళ్ళకు గజ్జెలు. కుడి భుజముమీద తంబూరా. వ్రేలితో తంత్రుల మీటును. కుడిచేతి బొటనవ్రేలికున్న కంచు గిలకలు మ్రోగించును. అది ఒక విద్య. భావానుగుణమైన రాగము తదనుగుణమైన లయము. భావము వెంట కీర్తన ఫణితి మారును. రగడలు, కందార్థములు చమత్కారముగానుండెను. శివుడు విజృంభించి బాణ ప్రయోగోప సంహారములు చేయుచున్నప్పు డసురులు వేలకు వేలుగా మడియుచున్నప్పుడు కీర్తనతో కలసి తాళము కిణకిణలాడినది. తద్ధ్వని నుండి "శత్రు! సంహారము జరుగుచున్నదో" అన్న భావ ముప్పతిల్లినది. పూర్వము మహా సంపన్నులై విద్యా వ్యాపకులైన యీ పురుషులందఱును నేడు దరిద్రులై తిండికి లేక అల్లాడుచుండిరి. ధర్మారావు కొకటు తోచినది. వీధి నాటకములు చూచినను, భజనలు. తరంగములును యక్షగానములు చూచినవారు పాడు రాగములు ప్రత్యేకముగా భావము నిమిడించుకొన్న ఒక వయ్యారమైన ధ్వని విశేషములుగా గనబడెను. నేడు దేశములో మోహన, కళ్యాణి, శహన మొదలైన రాగములు పాడుచున్నారు. రాగము లవియే, కాని ఛాయలును బాణియు భిన్నముగా ఉన్నవి. ఈ క్రొత్త బాణి మధురమని తెచ్చిరి. క్రొత్త బాణి మధురమగునో కాదో తెలియదు గాని ప్రాత బాణి యందలి భావ విస్పష్టత పోయినది. నేటి కందఱును పూర్వపు బాణి ననుసరించి పాడినచో "జగటకాంభోజి" అని వీధి నాటకము వంపిణి అని ఆక్షేపించుచున్నారు.

గ్రుడ్డి ఎద్దు చేనిలో పడినట్లుగా నున్న యీ నూత్న పద్ధతి సర్వ విద్యలయందు వేరుపురుగువలె తోచినది. జీవితము శిల్పము వంటిది. ప్రయోజన



రహితముగా. ఏదియు ఉండదు శిల్పమున కొక దుర్వ్యాఖ్యానము బయలు దేరినది - శిల్పము కొఱకే శిల్పమని, మతములలో నాస్తిక మత మొటువంటిదో శిల్ప సిద్ధాంతములలో ఈ సిద్ధాంత మట్టిది. ఈ జగ తిట్లే ఉన్నది. ఇది యిట్లుండుటయే పరమార్థమని. అందుచే సంగీతము వినునపుడు "నాకు మధురముగా ఉన్నది. కావున నేను వినుచుంటి"ననుట అవ్యక్తపు మాట సూక్ష్మముగా చూచినచో దానియందతడొక భావమును నిరూపించుచున్నాడు. సంగీతము, శిల్పము, కవిత్వము, వీనియందు భావ ముట్టిపడవలయును. అదియే రసమునకు హేతువు మొదట భావమనగా ఏమియో తెలియవలయునుగదా!

సప్తాహ మేడు దినములు పూర్తి అయ్యెను. పేట ప్రజలందఱు ఆ ఏడు దినములు అచ్చటనే భోజనములు చేసిరి. గ్రామములోని వృద్ధులకు పూర్వపు "రామదండు" రోజులు జ్ఞాపకము వచ్చినవి ఒకనాడు ధర్మారావు ఇంటికి కబీరు వచ్చెను. ధర్మారావునకు ముప్పదియేండ్లు దాటినవి కబీరు తన యింటికి వచ్చుట అతడెఱుగడు. కబీరు మునుపటివలె లేడు. అతడు కొంచెము వృద్ధుడయ్యెను. వేషమాధునికమయ్యెను మనసులో మాత్రము ప్రాత కబీరే దేవదాసె ఆలయములో నృత్యము చేయుచున్నప్పుడు శ్రుతిపోయుటకు వచ్చిన కబీరు పురపాలక సంఘ సభ్యు డేమిటి? ధర్మారావు కబీరునుచూచి రమ్మని లోనికి దీసికొనిపోయి కూర్చుండబెట్టెను. 'ఏమి పనిమీద వచ్చితి"వని అడిగెను.

కబీరు : బాబూ! నిర్బంధ ప్రాథమికవిద్యయట రేపు సంఘ సమావేశము జరుగును దాని స్వరూపము నాకు కొంచెము చెప్పవలయును నేను రేపు మాట్లాడవలసివచ్చునేమో! అందుకని వచ్చితిని

ధర్మారావు నవ్వి "సరే, ఏమి చెప్పమందు!" వనెను

కబీరు : ఈ విద్య మన కవసరమా? కూడికలు, తీసివేతలు; చదువుటయు, వ్రాయుటయు అందఱకు వచ్చినందువలన ప్రయోజనమేమి?

ధర్మా వ్రాయుట వచ్చినచో డబ్బుప్పు తెచ్చుకొని నోట్లుమీద దస్కతు చేయవచ్చును. చదువుట వచ్చినచో రైలు సేటషనువద్ద మాస్టరు టిక్కెట్టు మనమడిగిన ఊరికిచ్చునో, యింకొక ఊరికిచ్చెనో తెలియవచ్చును. కబీరు నవ్వెను

ధర్మా : ఈ విద్యా విధానమువలన లాభమనునది మనకులేదు. దేశములో వృత్తులు చెడిపోయినవి. కనుక ఈ విద్యలవలననేమో సంపాదించవచ్చునని లోకమున కాశ కలుగవచ్చును. వృత్తి విద్యలో చదువుకొనకుండగనే సంప్రదాయమువలన ప్రతి వాడును మన యింటిలోననే నేర్చుకొనును. పది పదునారేండ్ర వయస్సు వచ్చువరకు కులవిద్యయం దారితేరును. కుల విద్యయే కూడు పెట్టును ఇప్పుడు కుల విద్యలు చెడిపోయి. సంపాదించుటకు జదువుకొనవలసి వచ్చుచున్నది ఈ చదువు పూర్తియైన తరువాత అప్పుడు నేర్చుకొనవలయును వృత్తి విద్య. అందఱును చదువుకొనుట అందరును చదువుమీదనే సంపాదించుట - ఇది అసంభవము అంతఱు నుద్యోగస్థులే కావలయును, మొదట కులములయందు ద్వేషము పుట్టించుకొని. కుల వృత్తులు మానివేయుటవలన ఈ సంకటము ప్రాప్తించినది. సర్వ జనులు ఒక్కటియే. కుల వృత్తి వదులుకొనుట ఎందులకు? మన దేశమున కృషికుడు, విద్యరానివాడు అమెరికాపోయి వ్యవసాయ వృత్తి చదివి వచ్చినవాడు విద్య వచ్చినవాడు ఇంటిలోనున్న వైద్యము కొడుకు నేర్చుకొని. భిన్న వస్తువుల గుణములు, నాడీ పరీక్ష మొదలైనవి బహుశ్రుతమై సహజముగా వైద్యుడైనవాడు విద్యరానివాడు. నాలుగేండ్లు చెన్న నగరములో నుండి డాక్టరు పరీక్ష చదివినవాడు విద్య వచ్చినవాడు. ఈ రీతిగా విద్య వచ్చుటకు రాకపోవుటకు హద్దు గీయబడిన దెచ్చటనో తెలియుటలేదు. ఆ గీత ఇంగ్లీషు చదువుమీదనేమో అన్నట్లున్నది

కబీరు : అసలు విద్యయనగా ఏమియో చెప్పుడు

ధర్మా విద్య ప్రధానముగా రెండు విధములు. ఒకటి 'వృత్తి విద్య. రెండవది జ్ఞానము కొరకు చదువు విద్య. ఇవి రెండును కలుపరాదు. ఇప్పటి పాఠశాలలో నున్న దోషము వానిని రెంటిని కలుపుటయే. వృత్తి విద్య జీవనాధారమైనది. జ్ఞానము కొరకైన విద్య మానిసి హృదయమునకు సంస్కారము తెచ్చుట కేర్పడినది ఇంక నిర్బంధ ప్రాథమిక విద్య వలన సంస్కారము కలిగించవలయునే గాని, వృత్తి కలిగించవలయునని లేదు అది కలిగించు సంస్కారమెంత యని చూతము వ్రాయుట, చదువుట సంస్కారమే కాదు. అక్షర మాత్రజ్ఞానకు తనంతట దాచదివి సర్వవిషయములనుఱు తెలుసుకొనుట అసంభవము. ఈ చదువు ఐహికమునకు గాదు, ఆముష్మికమునకు గాదు. వీధి భాగవతములు, తోలు బొమ్మలు, హరికథలు, యక్షగానములు, జంగము కథలు – ఒకటియేమిటి, సర్వమును విద్యా బోధ కొరకే ఏర్పడినవి. దేశమునకు విద్యా బోధ యీ భాగవతాదు లాదు వారికి వృత్తి విద్య సంఘమును రెండు భాగములుగా చేసి, ఒక భాగమింకొక భాగమునకు బోధకము, బోధకమైన భాగమునది వృత్తి. ఇంత విచిత్రమైన సంఘ సృష్టి ఎక్కడ ఉండును? వాని నెచ్చటివచ్చట మూలచ్ఛేదము చేసి యిప్పుడు నిర్బంధ విద్య అనిన నేమి లాభము?

కబీరు : అసలు విద్య స్వరూపము చెప్పుమనిన చెప్పితిరికాదు. అసలు విద్య ఎట్లుండవలయును. విద్యకు పరమ ప్రయోజనమేది? అది కావలయును.

ధర్మా : విద్యకు పరమ ప్రయోజనమైనది


పొడుగు పెరగటానికి చిట్కా!

పొట్టిగా నుండు వారు పొడుగ్గా పెరగాలంటే గొర్రె నెయ్యిని సేవించాలి అని తెలిపారు ఆయుర్వేదాచార్యులు. శ్రీ భావమిశ్రాచార్యులు తన భావ ప్రకాశమనే వైద్య గ్రంథంలో. ఈ విషయాన్ని భావమిశ్రాచార్యులొక్కరే పేర్కొని యుండడం విశేషం.

భావ ప్రకాశంలో ఇలా చెప్పబడింది –

పాకే లఘ్వావికం సర్పిః
సర్వరోగ వినాశనం!
"వృద్ధిం కరోతి చాస్థ్నాం"వా
అశ్మరీ శర్కరా పహమ్ !!

అంటే – గొర్రె నెయ్యి తేలికగా జీర్ణమౌతుంది, అన్నిరోగాలనూ పోగొడుతుంది. ఎముకలకు వృద్ధిని కలిగిస్తుంది. మూత్ర సంచిలో ఏర్పడు రాయి, ఇసక వీనిని పోగొడుతుంది.



గొర్రె నెయ్యిని ఉదయం సాయంత్రం రెండు పూటలా 2–4 గ్రా వరకూ లోనికి సేవించవచ్చును. అదే విధంగా నెయ్యిని తల తప్ప శరీరానికి గూడా పట్టించుకుని తేలికగా మసాజ్ చేసుకోవచ్చును. ఒక అరగంట లేక గంట పిదప అలవాటైన నీళ్ళతో స్నానం చేయవచ్చును

ఆయుర్వేద శిరోమణి రాజరాజేశ్వరశర్మ

విస్పష్టమై స్వచ్ఛమైన భావోదయము గలుగ చేయుటే. చదువునకు ప్రధానమైనది స్వచ్ఛమైన భావము నెరుగుట. అట్టి భావము ఇంద్రియముల యొక్క చక్కని శిక్ష చేత గాని యుత్పన్నము కాదు. ఇది సంస్కారము పొందుటకు చెప్పబడుచున్న విద్య గాన శ్రవణనేత్రేంద్రియముల ద్వారా మనస్సును పరిపక్వదశకు తెచ్చుటయే దీని విషయము. ఇంద్రియములసునిశితమైన జ్ఞానము ప్రథీమమున ఏర్పడవలయును. ఎట్టి చదువు చెప్పిన అట్టిభావమునకు సన్నిహిత వృత్తి కలుగునో అట్టిచదువు చెప్పుట యింద్రియములకు నన్నచో భావాను గుణమైన సంగీతము, భావాభిరామమైన కవిత్వము నేర్పవలయును. లేదా తెలిసికొనవలయును. వీధి నాటకములు మొదలైన సంస్థ లీ రీతిగా జనులకు విద్యలు చెప్పెను. వారి హృదయములు సంస్కరించెను. పుస్తకములకు, నోటు బుక్కులకు ధనము వ్యయము లేకుండ తేలికగా సంస్కారము కల్పించవచ్చును గదా!దమ్మిడి ఖర్చు లేకుండ నాటకములు చూడవచ్చును, సినిమాలుచూడవచ్చును. ఇప్పుడు ప్రతిదానికి డబ్బు ఖర్చేగదా! అక్షర జ్ఞానముకన్న ఇట్టి చదువు ముఖ్యమైనది. నిర్బంధ విధానమని అక్షరములునేర్పుట కన్న ప్రస్తుతమున్న అధోగతి నాటకములు, దౌర్భాగ్యపు సినిమాలు మానివేసి వాని స్థానమున అర్థవంతములైన నాటకములు, సినిమాలను చూపించమనుము, సామాన్య జనులహృదయములు పరిపాకమునకు వచ్చును. నీవు నిర్బంధ విధాన మని చదువు చెప్పినచో చదువు చెప్పుచుంటినని నీ "మెహమాను"నకు, వాచకములు వ్రాయించిన పుస్తక ప్రకటనకర్త బాగుపడుటకుగాక దీని వలన ఇంకొక లాభమేమి యును లేదు. మీ సమావేశమెప్పుడు?

కబీరు : రేపు.

ధర్మా : నీకు శ్రమ ఎందులకు ఇదియొక ప్రవాహముగా పోవుచున్నది. దీని నెవరు నడ్డుకొనలేరు.

కబీరు : అట్లే కనబడుచున్నది. నేడు నేను వీరిని మరల పూర్వపు వృత్తులన్నియు నిలువంబెట్టుడనగా పెట్టుదురా? అది వీరికి సాధ్యమగునా?

ధర్మా : ఒక మహాప్రచండవాయువు వీచుచుండగా ఒరిగి పోవుచున్న వృక్షమును నిందించి యేమి లాభము?

ఒకనాడు సప్తాహము దగ్గరకు రాధావతియు, మంగమ్మయు వచ్చిరి. దూరము నుండి ధర్మారావు వారిని చూచెను. వారి వెంట ఇద్దరు పురుషులు నూతనులుండిరి ఒకడు కొంచెము స్త్రీ వలె నటించెను. రంగావధాని వాడో రెండవవాడో ధర్మారావునకు తెలియలేదు. అప్పుడు వారిని పలుకరించుట అతని కిష్టము లేక ఊరకుండెను. ధర్మారావు కబీరుతో మాటాడిన మరునాడు రాధావతి కనిపించి "మా యింటికి బోదము వత్తురా?" అనెను. ధర్మారావు రాధావతి వెంట పోయెను. ఇంటికి చేరినంతనే రాధావతి "చెంగల్రావు కాళ్ళు కడుగుకొనుటకు కొంచెము నీరు తెచ్చిపెట్టుము" అనెను. అతడు నీరు తెచ్చి క్రొత్త మగవానిని చూచి సిగ్గుపడి పైనున్న ఉత్తరీయము పయ్యెదవలె సర్దుకొని నీరు వాకిట్లో నుంచి గబగబలోనికి పోయెను రాధావతి ధర్మారావుతో "ఇతడు కొంచెము తృతీయా ప్రకృతిలెండి" అనెను. ధర్మారావు "తృతీయా ప్రకృతి వలె లేడే, ద్వితీయా ప్రకృతి వలెనే ఉన్నాడు" అనెను. ఇర్వురును లోనికి పోయి కూర్చుండిరి. చెంగల్రావు తలుపు చాటు నుండి తొంగి తొంగి చూచుచుండెను.

రాధా : ఏమండోయి! మీ మీద కన్ను వేసినాడు.

ధర్మా : నా మీద ఒక్క కన్నే.

రాధా : అనగా తక్కినవన్నియు నా మీద వేసినాడనియా?

ధర్మా : ఇతనిదేయూరు?

రాధా : అతనినే అడుగుడు. "ఏమోయి ఇట్లు రా? నీ కథయంతయు వీరితో చెప్పుము. రావేమి? వీనికి చెడ్డ సిగ్గండి. కాని మీ వంటి పెద్దమనుష్యుల వద్ద లేదు. రావోయి చెంగల్వా! వీరెవరనుకొన్నావు? ఈ ఊరికి క్రొత్తగా డిప్యూటీ కలెక్టరుగా వచ్చిరి. నెలకు పాతిక రూపాయలిచ్చి వంటకు పెట్టుకొందురు.

చెంగల్రావు : "నేను మంగమ్మగారిని వదలి పెట్టి రానుగదండి" అని నాటకములోని నీచ స్త్రీ పాత్ర వలె మొగము పది వంకరలు త్రిప్పుకొనెను. బలవంతము మీద వచ్చి, పయ్యెద సర్దుకొని, కట్టుకొన్న పంచ సీలకుండల వరకును ముసుగు వేసికొని ముసిముసి నవ్వులు నవ్వుచు తన కథ చెప్పనారంభించెను. "మాది, అసలండి, గుంటూరు దగ్గర కొర్నిపాడు. మాకు పది యెకరములు మాగాని ఉన్నది. అది మా నాయన పాడు చేసినాడు"

రాధా : అబద్ధములు చెప్పకు. ఆ మాగాని మీద పది పుట్లు ఇతనికిప్పుడును వచ్చుచునే ఉండెను. వట్టి దౌర్భాగ్యుడు. అబద్ధములు చెప్పుటకు నిధి.

చెంగల్రావు : నాకు పది యెకరముల ఆస్తి ఉన్నచో మీరు చెప్పుతో కొట్టుడు, పడెదను. నా పాలమేమైన మీరు తీసుకొందురా? నేనబద్ధ మేల చెప్పవలయును. తరువాతనండీ, మా నాయనగారు చనిపోయిరి.

రాధా : ఓరి నీ దుంపతెగ! ఆయన నిక్షేపమువలె బ్రతికి ఉన్నాడు. వీనికిదొక రోగమండి. తండ్రి చనిపోయినాడని చెప్పి, రేపు మాసికమని, ఎల్లుండి తద్దినమని రైళ్ళలో బిచ్చమడుగును.

చెంగ : మా నాయన చనిపోలేదండి? మా ఊరు రండీ! నేను ఋజువిప్పింతును. వీరి పేరేమిటండి?

రాధా : ధర్మారావుగారు.

చెంగల్రావు సిగ్గుపడి మరల నాలుగు మెడలు త్రిప్పి కన్ను లాడించి "ధర్మారావు బావగారూ!" అని పిలిచి మరల సిగ్గుపడెను, రాధావతి "సిగ్గెందుకులే, అందరును బావలైనప్పుడు!" అనెను.

చెంగ : నేను తిండి లేక మా ఊరు వదలి వచ్చి రైళ్ళలో నడుగుకొనుచుండగా వీరు – రాధావతి బావగారు, పెద్దబావగారు, చూచి నన్ను బెజవాడలోని వారి అనాధశరణాలయమునకు తీసికొనిపోయిరి. అక్కడకు నా వంటి అనాధ యింకొకతె వచ్చినది.

రాధా : ఛీ, గాడిద : నోరు మూయుము.

ఇటీవల లయన్ లేడీస్ క్లబ్ ఆఫ్ విజయవాడ మెట్రో వారు ఉచిత నేత్ర చికిత్సా శిబిరం నిర్వహించిన సందర్భంగా రోగులకు క్లబ్ అధ్యక్షురాలు అయిన లేడీ జి. మాలతీ కిషోర్ కళ్ళజోళ్ళు పంచిపెడుతున్న దృశ్యం.



చెంగ : ఏమండీ! మంగమ్మ అనాథ కాదూ? అవిడకు మగడు లేదు కదా?

ధర్మా : కొంచెమితనికి తలకాయ ఉన్నట్లున్నది.

రాధా : అది ఉండవలసిన చోటలేదు. మెడ మీదనుండవలసినది, కబంధునివలె పొట్టలో నున్నది.

చెంగ : బావగారూ? మీరేమియు అనుకొనకుడు పెద్దబావగారు నాతో వరుసలాడును లెండి.

ధర్మా : ఇంతేనా? ఇంకేమైన కథ ఉన్నదా?

చెంగ : ఏమున్నదండి? మంగమ్మప్పను చూచినప్పటి నుండియు నా కామె మీద చెప్పవద్దూ, ప్రేమ కలిగినది.

రాధా : ఆవిడ మీద ప్రేమ యేమిటోయి?

చెంగ . ప్రేమ అనగా మీరనుకొనునటువంటిది కాదు. అమెకు తల దువ్వవలెనని, జడ వేయవలెనని, ఆవిడ తిన్న విస్తరి తీయవలెనని.

రాధా . ఇది గొప్పరకపు ప్రేమయే. ప్రేమ యిట్లుండునని ఎవ్వరును వ్రాయలేదు.

ధర్మా : ఇది ఒక ప్రేమతత్త్వము. ఇతనికి కొంద రనుయాయులు దొరికిరేని యిదియు ఒక మార్గమే అగును. అప్పుడు దానిని "చెంగల్రావు స్కూలు" అందురు.

ఇతని ప్రేమతత్వము గ్రంథ రూపమున వ్రాసినచో నితని అనుయాయులు పరదేశము లందు పుట్టుదురేమో!

రాధా . ఇతని కింకను ప్రజ్ఞలున్నవండి. గాడిదవలె కూయును. కుక్కవలె మొరుగును, అన్ని జంతువుల ధ్వనులును చేయును. మేమొకనాడు నెల్లూరు పురాంత భూమికి పోయి యిచట రాత్రి ప్రొద్దుపోవు వరకు కూర్చుంటిమి అప్పు డితడు నక్కవలె కూసెను. వెంటనే మా చుట్టుపట్ల పదిపదుకొండు నక్కలు కూసి మా చుట్టును మూగినవి. వాడు హడలిపోయి మమ్ము కౌగిలించుకొన నారంభించెను. మేము చుట్టును మూగిన నక్కలతో ఎట్లు పోరాడగలము? అవి మేము గద్దించిన పోలేదు. అదృష్టము కొలది చేతిలో విద్యుద్దీపమున్నది. దానిని చూపించు వరకవి పారిపోయినవి, వీనితో వచ్చినందులకు తగిన పరాభవమైనదిరా అని అప్పటి నుండి యితనిని షికారు తీసికొనిపోము ఏదీ, చెంగల్రావు ఒక కూత కూయుము

ధర్మా : ఇప్పుడెందుకులెండి? రాత్రికి కూయించుకో వచ్చును. ఇతని కేమైన జీత మిత్తురా?

చెంగ నాకు జీతమక్కరలేదండి! మా బావగారుండిన అంతియే చాలు. తిండి వారితో కలసి తించును గుడ్డ కేమి మంగమ్మప్ప చీరలు కట్టుకొందును, లేదా బావగారి యుత్తరీయములు పైట వేసికొందును.

రాధా : నా బట్టలు మాత్రము ముట్టుకొనకు, మంగప్ప చీరలు నీ ఇష్టము వచ్చినట్లు వాడుకొందువు గాని – ఇంతలో మంగమ్మ వారున్న చోటుకి వచ్చి తానొక కుర్చీలో కూర్చుండెను.

రాధా : వీరు ధర్మారావుగారని యీ ఊరే వీరిది

మంగ : నేను కొద్దిగా చూచినట్లు ఉన్నది.

ధర్మారావునకు ప్రాణములో చాల కష్టమయ్యెను "స్వామీ! వచ్చి వచ్చి యిచటికి వచ్చితి నే"మని మనసులో చాల బాధపడి, నేడు రెండును సుదర్శనములైనవి, ఒకటి తృతీయా ప్రకృతీ, రెండు రాక్షస ప్రకృతి ధర్మారావేదో పని ఉన్నదని చెప్పి లేచెను రాధావతి "యింత హఠాత్తుగా లేచితిరే"మనెను. ధర్మారావు "పని ఉన్నది మరల వచ్చెదను లెండి" అని అదేపోక పోయెను దారి వెంట గ్రామమంతయు చాల మారిపోయినది లోకమే మారిపోయినది, స్వేచ్ఛావృత్తి ఎక్కువైనది. తినుటకు తిండి ఉండినచో న్యాయస్థానమునకు లాగబడరానియే దోషము చేసినను దోషము కాదు, సంఘబహిష్కృతి లేదు. ఎవరి ఊహవారిది, సంఘమునకు వ్యతిరేకమని చేయ నూననవసరము లేదు వీరేదో మత స్థాపకుల వలె నున్నారు" అనుకొనుచు పోయెను. ఇంటికి పోయినంతనే అరుంధతి చావడిలో కూర్చుండి రాటము త్రిప్పుచుండెను.

ధర్మా ఇన్నాళ్ళ నుండి తీయుచుంటివి, ఒక చీరకైనను తీసికొన్నావా?

అరుం : మీకు ధోవతియు, ఉత్తరీయము వచ్చును. మీరు కూడ దీసినచో బాగుగా ఉండును అత్తయ్యకు బట్టలు లేవు మీకు గ్రామ సంచారము తోడనే సరిపోవునాయెను.

ధర్మా · మా నాయనగారి నాయనమ్మ పూర్వము దారము తీసెడిదట! గాంధిగారి పుణ్యమా అని మరల నీవు బయలుదేరితివి ఆమె పేరు అరుంధతియేనట! మే మెప్పుడును వ్యవహారములు చేసినవారమే కాని, రాటములు వడికిన వారము కాదు.

అరుం : నేడు చేసిన వ్యవహారమేమిటి?

ధర్మా : ఏమిటి ఎంత వ్యవహారము చేసినానని! ఇదివరకిద్దరు స్త్రీలు వదలిన పురుషునకును, ఇద్దరు పురుషులను వదలిన స్త్రీకిని సంబంధము కుదిర్చి వచ్చినాను, రాధావతి అని ఒక ఎఱ్ఱని బుట్టజుట్టాయన • మన యింటికి వచ్చెనే! ఆయనయు మంగమ్మయు ఇప్పుడు కలసి సంసారము చేయుచున్నారు.

అరుం ఆయన యేమో పెద్ద చదువుకొన్నవా డని చెప్పితిరే!

ధర్మా : చదువుకొన్నవాడన్న మాటకు చదివి యందు గల ధర్మము లాచరించుచున్న వాడని పూర్వమున్న అర్థము ఇప్పటి అర్థమునకు, దానికిని సంబంధము లేదు, ఒక బి ఎ. పరీక్ష యిచ్చి, తెలుగులలో – మరిదేనిలో నైనను సంగతి తెలిసినవాడని అర్థము. అతడు నీతిమంతుడని కాని, ధర్మశాస్త్రవేత్త అని కాని అర్థమిప్పుడు లేదు.

అరుం : దయ చేసి ఆ మహాపురుషుని మన యింటి కింకరానీయవలదు.


ధర్మా : ఒకవేళ వత్తుననునేమో!

అరుం వచ్చినచో వీథి అరుగు మీద కూర్చుండబెట్టి మాటాడి పంపించుడు. దేవతలున్న యింటి లోనికి పిశాచములను దీసికొనిరాకుడు

ధర్మా – ఎవరా దేవతలు : నీవా?

అరుం · నేనని చెప్పలేదు సుబ్రమ్మణ్యేశ్వర స్వామియైన నున్నాడా? ఆ రెండు శిరసుల నాగును మీరు మరచి పోదురేమో?మరచియే పోదురు. అటువంటి స్థలమునకు పోయినచో మరచిపోక ఏమగును? – ధర్మారావు మరల మాటాడలేదు.

(ఇంకా ఉంది)



వారఫలం

25–3–1988 శుక్రవారం మొదలు 31–3–1988 గురువారం వరకు

★ **మేషం:** ఉద్యోగ వృత్తులందు మీకు అనుకూలం. వృత్తి యందు మీ ప్రతిభ రాణింప నున్నది. అభిమానించే వారున్నారు. కీర్తి ప్రతిష్ఠ లున్నాయి. సాంఘికంగా గౌరవ మున్నది. పత్రికా ప్రశంసలకు ఆస్కార మున్నది. స్త్రీలకు: శుభ కార్యాచరణం, రావలసిన పైకం అందటం గ్రహించండి.

★ **వృషభం:** సుఖశాంతు లున్నాయి. ఆదాయ మందు మార్పులు చెప్పదగిన అంశాలు, గ్రహించాలి. ప్రజారంగాన మీకు ప్రసిద్ధి ఏర్పడుతుంది. విద్యారంగాన ప్రసిద్ధి ఏర్పడు తుంది ఇది ఉత్సాహజనక మైన వారం స్త్రీలకు: మీకు ఉద్యోగ్యంలో మార్పు రావచ్చు, ఇదే సమయం గ్రహించండి.

★ **మిధునం:** స్థితి గతులందు మార్పు చేకూరుట నిశ్చయం, వృత్తి యందు వికాసం చేకూరుట నిశ్చయం. గురు గ్రహానుకూలత నిశ్చయం. అభివృద్ధి కార్యక్రమమందు దిగుట నిశ్చయం, గమనించండి. స్త్రీలకు: విఖ్యాత పురుషులతో సమాగం.

★ **కర్కాటకం:** వారం రోజులు అనుకూలమే. విజయోత్సాహానికి ఆస్కారం. ఇంట, శుభ ప్రస్తావన లుంటాయి. బంధు సమాగమ మున్నది. రాజకీయాలందు మేలున్నది. వృత్తి యందు పెంపు, సభా మర్యాద, సాంఘికంగా అనుకూలం. స్త్రీలకు: ఎంతో కాలంగా జరుగవలసిన పనులు ఈ వారం సానుకూలం, గ్రహించండి.

★ **సింహం:** అనుకూల వార్తా శ్రవణ మున్నది. మీరు చేసే ఉద్యోగ మందు మార్పు రావచ్చు. అది మీకు అనుకూల దాయకమైన మార్పు కావచ్చు. వృత్తి యందు వికాస ముంటుంది. సభా మర్యాదకు సమయం, పత్రికా గౌరవానికి ఆస్కారం. స్త్రీలకు: ఉద్యోగ మందు అనుకూలత, అంతో యింతో చేతికి అందటం జరుగుతుంది, గ్రహించండి.

★ **కన్య:** మీకు రాజకీయాలు పెద్దగా అనుకూలం గ్గావు. వృధా ప్రయాస. వృత్తి సుకరంగా కొనసాగు తుందని నిశ్చయం లేదు. రాజకీయ వాదులకు సమయం అనుకూలంగా లేదు. విధిగా జరుగుతుందను కొన్ని వ్యవహారాలు సాగిరావు, గ్రహించండి. స్త్రీలకు: శాంతంగా మెలగటం ఈ వారం ముఖ్యావసరం. కానివర్గమున్నది, గమనించాలి.

★ **తుల:** ఇటీవల జరిగిన రాజకీయ పరిణామం, మీకు అనుకూలం. ఆ విషయం మీరే గ్రహించి ఉంటారు. శుభ కార్యాచరణమునకు మేలైన సమయం. చలన చిత్ర రంగాన కూడ మేలు జరుగ నున్నది, గ్రహించాలి. స్త్రీలకు: మిత్ర బాంధవ సమాగమం, ధనలబ్ధి.

★ **వృశ్చికం:** ఏదో చదువుతున్నాం. ఇదేంలే, అనుకోవద్దు శని భగవానుని అనుగ్రహం యింకా అందలేదు. రాజకీయాలందు యింకా అనుకూలత ఏర్పడ లేదు. ఎంత జాగ్రత్తగా ఉంటే అంత మేలేని గ్రహించాలి. స్త్రీలకు: నూతనోద్యోగానికి శ్రమించ దలిస్తే వారాంతాన ప్రారంభించండి. 31 తా. బహు విజయవంతం మీకు.


★ **ధనుస్సు:** పోటీలందు నెగ్గి ఉంటే యిది శుభ సమయమని గ్రహింప వచ్చుగా! విజయోత్సాహ జనక మైన వారమని గ్రహించాలి. అపూర్వ వస్తు సేకరణకు ఆస్కార మున్న వారం, గ్రహించండి. స్త్రీలకు: వ్యాపారం చేస్తారా? అనుకూలం. ఉద్యోగరీత్యా ప్రసిద్ధి ఏర్పడాలా? మేలైన వారమే.

★ **మకరం:** రాజకీయ వాదులతో పరిచయంగాని, రాజకీయా లందు దిగుట గాని నిశ్చయంగా ఆచరింప తగిన సమయం. విజ్ఞాన శాస్త్ర పరిజ్ఞానం గల వారికి, రాజకీయాలందు శ్రమించు వారికి అనుకూలం. పత్రికారంగాన కృషి చేయువారికి, అధినేతలకు అనుకూలం. స్త్రీలకు: సభా గౌరవం, వృత్తి యందు గౌరవం చేకూరుట నిశ్చయం, గ్రహించాలి.

★ **కుంభం:** దూర ప్రాంతాలకు వ్యాపార సంబంధంగా ప్రయాణింప నున్నారా? సాగించండి. మేలే. చలన చిత్ర రంగ ప్రసిద్ధులతో మేలు పొంద దలచు కొన్నారా? అనుకూలమే. సజ్జన మైత్రి, ధనాఢ్యుల ఆశ్రయానికి ఆస్కారం. స్త్రీలకు. అభిమానం, ప్రజాదరణ వృత్తి యందు వికాసం, కొందరకు వాహన సిద్ధి.

★ **మీనం:** ఇది ఉత్సాహజనక మైన వారం. రాజకీయంగా మేలు చేకూరుట గమనింపదగిన సమయం. గ్రహించండి. వృత్తి యందు అనుకూలత గల వారం. గ్రహించి, శ్రద్ధాసక్తులతో మెలగిన మేలున్నది. సభా మర్యాద యున్నది. పత్రికారంగాన ప్రసిద్ధి ఏర్పడు తుంది. స్త్రీలకు: సంతానం కొరకు వారి బాగోగుల. కొరకు చేసే యత్నాలు ఫలిస్తాయి.

- విద్వాన్ కోట సత్య రంగయ్య శాస్త్రి



అంతర్మథనం

రవీంద్ర

అది శోభనం గది. గది అంతా సెంటు వాసనతో ఘుమఘుమ లాడుతోంది. పట్టి మంచాన్ని సన్నజాజులతోను, మల్లెపూలతోను అందంగా అలంకరించారు. ఆ పూల గుబాళింపుతో సుభాష్ మనసు ఏదో లోకంలో విహరిస్తోంది "ఎంత సేపటికీ సునీత రాదేం.." అనుకుంటూ టైమ్ చూసుకుంటున్నాడు నిముషానికోసారి – ముస్తాబు చేస్తున్నారేమో! కొత్త పెళ్ళి కూతుర్ని. . అయినా ఎంత సేపు?! అనుకుంటూ గదిలో పచార్లు చెయ్యటం మొదలు పెట్టాడు కొత్త పెళ్ళి కొడుకు సుభాష్

మనస్సులో ఏదో మూల నుండి ఓ బాధ తొలుస్తోంది తనని–

తను నిజంగా సుజాతకి అన్యాయం చేశాడా??

ఇ'వేమన' పద్యాలు



వెలది సొంపు జూచి విఱ్ఱవీగుట లేల
కలికి గుణము గాదె కారణంబు
చలన చిత్త వృత్తి జారిణికే మబ్బు
విశ్వదాభి రామ వినురవేమ

ప్రియురాలు

ఆ(!! అన్యాయం ఏవుంది? తనకి నచ్చలేదు– కాదన్నాడు... అది తప్పా?–

తప్పా– తప్పున్నరా!! ఆమెకేం తక్కువ?? పచ్చని పసిమి ఛాయ– ఎప్పుడూ చిరునవ్వు చిందించే ముఖం... చలాకీగా వుంటుంది సుజాత– అందంతో పాటు చదువు గూడా వుంది. అంతకంటే ఏం కావాలి? – పైపెచ్చు వాళ్ళ నాన్నగారు తన నాన్నగారు చిన్ననాటి ప్రాణ స్నేహితులు.... తన చిన్నప్పుడే సంబంధం కలుపుకోవాలనే నిశ్చయించుకున్నారు కూడ–

అంతా బానే వుంది– కాని సుజాత చాల పొట్టి అందుకే తను వద్దన్నాడు–

పొట్టి అయితే ఏమిటట?

ఏవిఁటేవిఁటి? తనకి పుట్టే పిల్లలు గూడ పొట్టి వాళ్ళవుతారేమో.... అదీ భయం... అందుకే తన కిష్టం లేదని చెప్పాడు....

మరీ సునీత నచ్చిందా??

నచ్చింది..., పచ్చని ... . తనకి తగ్గ ఎత్తు...

అంతర్మథనం

ఆ ఎత్తుకు తగ్గ పర్సనాలిటీ.... కాకపోతే ఫేస్ చాల సీరియస్‌గా వుంటుంది.., పెళ్ళయిం తర్వాత తను వేసే జోక్స్‌కి ఆ సీరియస్‌నెస్ పోయి చక్కగా నవ్వుతూ వుంటుంది.... ఆ నమ్మకం తనకుంది–

వాళ్ళ నాన్న ఇచ్చే లక్ష రూపాయల ఆస్తికి ఆశ పడి ఈ పెళ్ళికి ఒప్పుకొన్నాడంటే... తను కాదన గలడా?... లేదు. లేదు.. డబ్బు మీద తనకు వ్యామోహం లేదు– తను ఇంజనీర్... తన సంపాదన తనకి చాలు– హాయిగా బతగ్గలడు తను. తను గానీ, తన వాళ్ళు గానీ అడగలేదు... ఆయనే యిస్తొన్నాడు.... వాళ్ళమ్మాయి పేరనే ఫిక్సిడ్ డిపాజిట్ చెయ్యమన్నాడు– తను.

ఇంతలో ఘల్లుమని కాళ్ళ గజ్జల చప్పుడు సుభాష్ చెవిన పడటంతో మనసులో జరుగుతున్న అంతర్మథనం సద్దుమణిగింది–

తలుపు గడియ పెట్టి చేతిలో పాల గ్లాసుతో అడుగులో అడుగేసుకుంటూ నెమ్మదిగా, వయ్యారంగా, హంసలా నడచి వస్తున్న సునీతను చూసి ముగ్ధుడయ్యాడు సుభాష్–

పాల గ్లాసు అందుకొని ప్రక్కనున్న టీపాయ్ మీద పెట్టి, నెమ్మదిగా సునీతని మంచం మీద కూర్చోబెట్టాడు–

"భార్యాభర్తల కాపురం ఆనందమయం కావాలంటే ఇరువురి మధ్య ఏ దాపరికాలుండ రాదు" అంటూ .. తన గురించి చెప్పవలసింది, చెప్పతగిందంతా దాచుకోకుండా చెప్పేశాడు సుభాష్–

సునీత కళ్ళ వెంబడి నీళ్ళు వస్తున్నాయి–

ఏమిటి? ఏం జరిగింది?! అడిగాడు సుభాష్ గాబరాగా–

చీర కొంగుతో కళ్ళు తుడుచుకుంటూ చెప్పింది సునీత–

"నన్ను క్షమించండి. మా వాళ్ళు మీకు అన్యాయం చేశారు" అంది గద్గద స్వరంతో –

"నువ్వేం చెబుతున్నావో నా కర్థం కావట్లా" అన్నాడు సుభాష్–

రెండేళ్ళ క్రితం కారు యాక్సిడెంట్‌లో నా కుడి కాలు పోయింది... యిది జైపూర్ పాదం–

ఈ విషయం మా వాళ్ళు మీకు చెప్పకుండా దాచారు అంటూ చెప్పింది దీనంగా మొహం పెట్టి....

సుభాష్‌కి ఊబిలో కూరుకుపోతున్నట్లనిపిస్తోంది– ◘

ఇటీవల ఢిల్లీలో జరిగిన ఢిల్లీ తెలుగు సంఘం "వార్షికోత్సవ సభలో జ్యోతి వెలిగిస్తున్న ప్రముఖ నర్తకి యామిని కృష్ణమూర్తి, ప్రక్కన సంఘం అధ్యక్షులు శ్రీ డి. కృష్ణారావు



దూరదర్శనం

లత



అలిగిన వేళ

నాటిక రచన– ఆదివిష్ణు. ఫరవాలేదు. పిల్లల విషయంలో భార్యాభర్తలు కాస్త అలగటం మళ్ళీ కలుసుకోవటం సబ్జెక్టు– డైలాగులు బాగానే ఉన్నాయి. ఆదివిష్ణు బాగానే నటించాడు.

జిందగీ

రచన అమృతా ప్రీతమ్. భోపాల్ ఢిల్లీ వచ్చింది. అనే శీర్షికన జర్నలిస్ట్ కమల్ ఒక ఫ్యాక్టరీ లీకేజి మీద న్యూస్ ఇస్తుంది. పత్రికాధిపతి సోదరుడిదే ఈ ఫ్యాక్టరీ. అందుకని ఆ న్యూస్‌ని తొక్కేస్తారు. జర్నలిస్టు సూరజ్ పనిచేసే పత్రికలో ఆ న్యూస్ ఇస్తుంది. ఆ పత్రిక అది ప్రకటించటం చూసి కమల్ ఉద్యోగం తీసేస్తారు.

ఈ యాంత్రిక చెత్త కాలంలో– పత్రికలు పెట్టుబడిదారీ సమాజానికి సేవ చేస్తున్నాయని రచయిత్రి చెప్పింది. కాని ఇది ఒక గ్రూప్ పత్రికలకే వర్తిస్తుంది. అన్ని పత్రికలకూ కాదు. అమృతాజీకి పత్రికల గ్రూప్‌కీ పడదు. ఒక రచయిత్రిగా ఆమె విమర్శ వ్యక్తిగతమైందో? సామాజిక బాధ్యతో?? మేధావులు నిర్ణయించాలి.

ధనుర్దాసు

రచన– గౌతమ్ క్రిష్ణశాస్త్రిగారు గతంలో రచించిన రచనలాగా ఉంది. సంగీతం అప్పట్లో రజనీగారిది అని జ్ఞాపకం– ఈ రచయిత గౌతమ్ ఎవరు??... తెలియదు.

శ్రీ రామానుజల చరిత్రలో ఇది చక్కని కథ. ఒక పాతికేళ్ళ కిందట– పిలకా గణపతి శాస్త్రులుగారు 'విశాల నేత్రాలు' అనే నవలగా రచించి ఆంధ్ర సచిత్ర వారపత్రికలో సీరియల్‌గా ప్రచురించారు. ఆ రోజుల్లో కీర్తిశేషులూ శాస్త్రిగారూ శంభుప్రసాద్‌గారూ. ఈ నవలని గురించి చర్చిస్తుంటే నాకూ పాల్గొనే అవకాశం, అదృష్టం కలిగింది. చరిత్ర అయినా వాక్య నిర్మాణం శాస్త్రిదయింది.

రామాయణం

రావణుడు పక్షి రూపంలో దూతని పంపుతాడు. సుగ్రీవుడు ఆ దూతని– దూత కనక చంపడు.

అనంతరం– సముద్ర తీరంలో సముద్రుని ప్రార్థన చేస్తాడు– అంత వరకూ ఈ వారం చూపించాడు– నాలుగు రోజుల్నించీ మనల్ని కాల్చుకు తిన్న టి. ఏ. వారు ఇవాళ కరుణించారు– రామాయణం హాయిగానే ఉంది గాని– కొంచెం సాగదీస్తున్నట్టు ఉంది. అయినా సరే రామ. అన్నా రామా అన్నా హాయిగానే ఉంటుంది.


ప్రేమ్‌చంద్ కథల్లో– కఫన్ అనే కథ ప్రపంచ ప్రసిద్ధి పొందింది. మనిషిలో సోమరితనం ఒకటేకాదు– అడుగు వర్గాల్లో ఆడదాని అర్థంతరపు బ్రతుకు ఇందులో కథా వస్తువు– ప్రేమచంద్ కథల్లో గొప్పది.

ఘీసూ, మాధూ తండ్రీ కొడుకులు. బుధియా మాధూ భార్య– సోమరిపోతులయిన తండ్రీ కొడుకుల్ని పోషిస్తూ ఉంటుంది. గర్భవతి అయి నొప్పులు పడుతూ ఉంటే వీళ్ళిద్దరూ బంగాళ దుంపలు కాల్చుకుతింటూ గతంలో ఘీసూగాడు తిన్న భోజనం గురించి మాట్లాడుకుంటారు. బుధియా చనిపోతుంది. ఇద్దరూ శోకాలెట్టి కఫన్‌కి చందాలు వసూలు చేస్తారు అంతమటుకే చూపించారు. కాని అసలు కథలో ఆ కఫిన్ చందాడబ్బులు కూడా తాగి తినేస్తారు. ఇది గొప్ప కథానికల్లో ఒకటి.

స్త్రీ

ఈ నిజ జీవిత కథలో ఇది చివరది– విజయామెహతా నటీ డైరెక్టరు– మృణాల్‌గోరే– సమాజ సేవకురాలు దుర్గాబాయి ఖోటే– కోడలు ఈమె దుర్గాఖోటే గొప్పనటిగా చెప్పుకుంటారు. ఆవిడనీ చూపించారు. శ్రీ రామ్‌లాగూ– ఆమెతో నటించారుట. ఆయన మెచ్చుకున్నారు– ఆవిడ కొడుకులు ఇద్దరూ బాగున్నారు. అనుపమఖేర్– ఫరూక్‌మెహతా– సుహాస్‌జోషీ లాటివారు ఆమెను అభిమానించారుట.

బాగుంది– ఇది చివరి భాగం– దక్షిణ భారతదేశంలో ఒక వెల్దరుని చూపించారు. గాని– భానుమతి విజయనిర్మలలాటి వారి గురించి చెప్పలేదు. పోనీ రచయిత్రుల గురించి అసలు ఎత్తలేదు. ఈ స్త్రీ అందువల్ల ఫెయిలయింది. □






జో ఫిలిప్స్ – జిమ్మి జార్జ్‌ల స్మృతి

ఇటీవల మనదేశం ఇద్దరు అగ్రశ్రేణి క్రీడాకారులను కోల్పోయినది. జోఫిలిప్స్ 1936 బెర్లిన్ ఒలింపిక్స్‌లో విజయం పొందిన మన హాకీ జట్టు సభ్యుడు. రెండవ అతను వాలీబాల్ మేటి ఆటగాడు జిమ్మి జార్జ్.

ఒలింపియన్ జో ఫిలిప్స్

అంతర్జాతీయ క్రీడారంగములో మన దేశానికి ఖ్యాతి నార్జించిన ఘనత ఒలింపిక్ క్రీడలలో హాకీ విజయాలు. 1936 బెర్లిన్ ఒలింపిక్స్‌లో విజయం పొందిన మన హాకీ జట్టు ఆటగాళ్ళలో ఒకరైన జో ఫిలిప్స్ 71వ ఏట అతి పేదరికముతో పూనాలో

1936 బెర్లిన్ ఒలింపిక్స్ హాకీ బంగారు పతక విజేతలైన మన జట్టు. నిలబడిన వారిలో కుడి వైపు నుంచి మొదటివారు జో ఫిలిప్స్



ఖడ్కీ బజార్‌లో చిన్న డబ్బా రేకులతో కట్టిన యింటిలో మరణించారు. జో ఫిలిప్స్ 1916 మార్చి 24న పూనాలో గల పాత ఖడ్కీ బజార్‌లో జన్మించారు. ఆర్థిక పరిస్థితులు బాగా లేక కుటుంబ పోషణ బాధ్యత వలన చదువు అభ్యసించలేదు. సోదరుడు జాన్ హాకీ రంగమున ప్రవేశపెట్టాడు. ఏడుగురు సోదరులలో జో ఫిలిప్స్ మూడవవాడు. 14వ ఏటనే 1930లో ఖడ్కీ యునైటెడ్ క్లబ్‌లో ఆడాడు. 1936లో నేషనల్ ప్రావిన్షియల్ ఛాంపియన్‌షిప్‌లో బొంబాయి జట్టులో ఆడాడు. జో ఫిలిప్స్ ప్రతిభ గుర్తించబడి బెర్లిన్ ఒలింపిక్స్‌కు ఎంపిక అయాడు అప్పుడు జో ఫిలిప్స్ ఖడ్కీలోని మందుగుండు తయారీ ఫ్యాక్టరీలో రోజుకు తొమ్మిది 'అణాల' కూలిగా పని చేస్తున్నాడు. బెర్లిన్ వెళ్ళుటకు డబ్బు సమకూర్చుకోవలసి వచ్చినది. అప్పుడు ఖడ్కీ యునైటెడ్ క్లబ్ కెప్టెన్ క్రిస్ థిలర్ ఆంగ్ల అధికారుల నుండి చందాలు వసూలు చేసి సహాయపడ్డారు. బెర్లిన్‌లో జూలై 17 నుండి సెప్టెంబర్ 16 వరకు 28 పోటీలలో మన జట్టు పాల్గొన్నది. ఒలింపిక్స్ ఫైనల్స్‌లో మన జట్టు జర్మనీని 8–1 స్కోరుతో ఓడించినది. జో ఫిలిప్స్‌ను జర్మనీ పత్రికలు 'ది గ్రేట్ ఇండియన్ వాల్'గా ప్రశంసించాయి. స్వదేశము తిరిగి వచ్చిన జో తిరిగి ఇదివరకటి ఉద్యోగంలో చేరాడు. జీవితంలో మార్పులేదు.

బొంబాయి అగాఖాన్ పోటీలలో పాల్గొని మెప్పు పొందాడు. 1956లో ఆట నుండి విరమించుకొని, వాడియా కాలేజీ, ఫెర్గూసన్ కాలేజీ, నేషనల్ మెడికల్ స్కూలు జట్లకు శిక్షణ ఇచ్చాడు. 1941లో వివాహమయ్యింది. భార్య ఆయాగా పనిచేసి కుటుంబమునకు సహాయపడేది. సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫైటింగ్ డిపోలో కొంత కాలం పని చేశాడు. మహారాష్ట్ర హాకీ ముఖ్య సెలెక్షన్ కమిటీ సభ్యునిగా కొంత కాలము వ్యవహరించాడు. 1985లో 'శివఛత్రపతి' బిరుదు లభించినది.

బెర్లిన్ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతక విజేత 71వ ఏట తన పాత ఇంటి పేదరికంతో సరి అయిన ఆహారం లేక మరణించాడు. పత్రికలు, ప్రజలు హాకీ అధినేతలు అతను బ్రతికియున్నప్పుడు పలకరించనివారు, మరణవార్త వినగానే సంతాప సందేశాలు యిచ్చి తమ బాధ్యత తీరిందని అనుకున్నారు.

జిమ్మి జార్జ్

వాలీబాల్ మేటి ఆటగాడు జిమ్మి జార్జ్ 33వ ఏట ఇటలీలో 1987 డిసెంబర్ 1న కారు ప్రమాదంలో మరణించారు. మిలాన్‌లో గల అగ్రగామి వాలీబాల్ క్లబ్ "యూరో స్పోర్ట్ క్లబ్' సభ్యునిగా 1982 నుండి అనేక యిరోపా పోటీలలో జార్జ్ పాల్గొన్నాడు. కేరళ రాష్ట్ర పోలీసు శాఖలో డి. ఎస్. పి. గా పని చేస్తూ సెలవుపై ఇటలీ వెళ్ళారు.

కేరళలో గల కన్ననూర్ జిల్లా పరవూర్‌లో జన్మించారు. ఎనిమిది మంది సోదరులు, ఒక సోదరి ఉన్నారు. వృద్ధ తల్లితండ్రులు స్వగ్రామంలో ఉన్నారు. మనదేశ అగ్రగామి ఆటగాళ్ళ పుట్టినిల్లు అయిన కేరళలో జన్మించిన జార్జ్ చిన్న నాటి నుండి వాలీబాల్ అంటే ఆసక్తి చూపేవాడు. 16వ ఏటనే రాష్ట్ర ఉత్తమ వాలీబాల్ ఆటగానిగా గుర్తింపు పొందాడు. 1974లో టెహరాన్ ఆసియా క్రీడోత్సవాలలో మనదేశం తరఫున మొదటిసారిగా తన 20వ ఏట ఆడాడు. 1978 బాంగ్‌కాక్, 1986 సియోల్ ఆసియా క్రీడోత్సవాలలో, ఆసియా వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్నాడు. 1982 ఆసియా క్రీడలలో ఆడుటకు ఇటలీ సంస్థ అనుమతించక పోవటం వల్ల జిమ్మి ఆడలేదు. ఆసియా క్రీడలలో 1986లో కాంస్య పతకాన్ని మన జట్టు గెలుచుకోవటం జిమ్మి కృషి ఫలితము. ఈ విషయం జాతీయ కోచ్ అచ్యుతన్‌కెరూప్ ధృవపరిచారు.

ఇటలీ వెళ్ళటానికి ముందు బెంగుళూరు యన్. ఐ. ఎస్. దక్షిణ విభాగములో కొంత కాలము శిక్షణ పొందారు. జిమ్మి కేరళ వాసుల అభిమాన ఆటగాళ్ళలో ఒకరు. వారి కుటుంబ సభ్యులు అందరూ వాలీబాల్ ఆటగాళ్ళే. సోదరులు ఆటగాళ్ళు. తండ్రి 'కోచ్'. తల్లి 'మేనేజర్'గా కేరళ రాష్ట్ర జట్టుపై ప్రదర్శన పోటీలో గెల్చారు. కేరళలో నేటి ఆయన స్వగ్రామంలో ప్రతి అంగడిలో, టీ షాపులో జిమ్మి ఫోటో కనిపిస్తుంది. అర్జున అవార్డు గ్రహీత.

జిమ్మి భార్య లక్ష్మి గర్భవతిగా యుండి అతని మరణమునకు కొద్ది రోజుల ముందు స్వదేశానికి వచ్చినది. డిసెంబర్ 5న స్వదేశము జిమ్మి రావలసి యుండగా అతని మృతదేహము వచ్చినది. రాజ లాంఛనాలతో అంతిమ యాత్ర నిర్వహించబడినది.

–ముకరమ్


ప్రేమ్
మీకోసమే
NEW
PREM
ఇప్పుడు అనువైన ఆకారంలో క్రొత్త పరిమళంతో వస్తోంది.

అభ్యుదయానంతర కవిత్వ ధోరణులు– ఆవిష్కరణ:–

ఆధునిక తెలుగు సాహిత్యంలో అభ్యుదయ కవితా ఘట్టం తర్వాత అంత బలమైన కవితా ధోరణి ఆవిర్భావం పొందలేదు. భావ కవితా యుగానంతరం చెప్పుకోదగిన కవితా సంచలనాత్మక ఘట్టం అభ్యుదయ కవిత్వమే. రెండు ప్రపంచయుద్ధాల మధ్య కాలంలో మానవ సమాజంలో చెలరేగిన సంఘర్షణను, దైన్యాన్ని, ఆక్రోశాన్ని ప్రతిస్పందించడమే అభ్యుదయ కవిత ధ్యేయం. సమ సమాజసామ్యవాద సిద్ధాంత వాహికంగా అభ్యుదయ కవిత్వోద్యమం రూపుదిద్దుకుంది. 1935 నుంచి 1955 వరకు రెండు దశాబ్దాలు తెలుగు సాహిత్యంపై, ముఖ్యంగా కవితా రీతులపై ఈ దృక్పథం తన ప్రభావం ప్రసరింప జేసింది. అభ్యుదయ కవితా ప్రాచుర్యం తర్వాత వివిధ గవేషణలు, రీతులు, ధోరణులు తెలుగు కవిత్వంలో బయలుదేరాయి. ముఖ్యంగా దిగంబర కవిత్వం (శ్వేతాంబర కవిత్వం పూర్వం వుండేది. కాని, అది తిరిగిరాలేదు. శ్వేతాంబరులు, దిగంబరులు జైనులలో తెగలు. ఈ దిగంబరులు ఆ దిగంబర జైనులు కారు). విప్లవ కవిత్వం, అనుభూతి వాద కవిత్వం పేరుతో అవి వ్యవహృతమయినాయి. అంతస్సారాన్నిబట్టి ఈ విధంగా వ్యవహారం పొందినా, ఛందో విన్యాసాన్ని బట్టి ఇవన్నీ వచన కవితగా, గేయ కవితగా, జానపదానుకరణగా రూపొందాయి. ఆధునిక సాహిత్యంలో అభ్యుదయ కవిత్వ దశ కొసకు చేరుకొన్న తరువాత తెలుగు కవితా రంగంలో వచ్చిన పరిణామాలను దృష్టిలో పెట్టుకుని పండిత విమర్శకులు ఆలోచనాపరులు వ్రాసిన 18 వ్యాసాలను అభ్యుదయానంతర కవిత్వ ధోరణులు అనే పేర కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖాధ్యక్షులు ఆచార్య డాక్టర్ పేర్వారం జగన్నాథం సంపాదకులుగా పుస్తక రూపంగా వెలయించారు. ఈ పుస్తకం ఫిబ్రవరి 8వ తేదీన ఆంధ్ర సారస్వత పరిషత్తు సభా మందిరంలో ఆవిష్కృతమయింది. ఈ వ్యాసాలన్నీ సమీక్షాత్మక, విశ్లేషణాత్మక, సమన్వయాత్మక విమర్శగా ఉన్నాయి. భావకవిత, అభ్యుదయ కవితల యుగం తర్వాత తెలుగు కవితా జగత్తులో మౌలికమైన కవితా ప్రతిభను భాసింపజేసిన ఆయా కవులను గురించి, వారి కాలాలను గురించి డాక్టర్ పేర్వారం జగన్నాథం పరిశీలనాత్మకమైన ఉపోద్ఘాతం రచించారు. ఆధునిక భారత సర్వతోముఖ వికాసానికి, సాంస్కృతిక సాహిత్య సామాజిక పునరుజ్జీవనానికి ప్రబోధాత్మక నిర్మాణ కార్యక్రమం చేపట్టిన స్వామి వివేకానందకు ఈ గ్రంథం అంకితం చేయబడింది. రామకృష్ణ మిషన్ హైదరాబాద్ శాఖ అధినేత స్వామి శ్రీ రంగనాథానంద స్వామి వివేకానంద ప్రతినిధిగా అంకితం స్వీకరిస్తూ ఉత్తేజకరమైన ప్రసంగం చేసి సభా నిర్వాహకులను ఆశీర్వదించారు. సాహిత్యం మానవ సమాజాన్ని ఉన్నత పథాల వైపు నడిపేదిగా వుండాలని, సత్యశివ సుందరాలు పరమ గమ్యాలుగా అది సాగాలని స్వామి రంగనాథానంద ఉద్బోధించారు. సభకు అధ్యక్షత వహించిన శ్రీ దేవులపల్లి రామానుజరావు తమ ప్రసంగంలో వరంగల్లులోని సాహితీ బంధు బృందం ఆయా సాహితీ ప్రక్రియలను గురించి అధికారికమైన అధ్యయన గోష్ఠులు జరిపి గ్రంథ ప్రచురణలు, సంప్రదింపు రచనలు వెలువరించడం మెచ్చుకోదగిన విషయమన్నారు. సాహితీబంధు బృందం ఇదివరలో తెలుగు నవలపై చక్కని గ్రంథం ప్రచురించారని ఆయన ప్రశంసించారు. సభను ప్రారంభించిన సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ సి. నారాయణరెడ్డి తమ ప్రసంగంలో ఈ విశ్లేషణ గ్రంథం ఒక మంచి ప్రయత్నమని, సమగ్రం కాకపోయినా పథ ప్రదర్శకమని, ఆధునిక సాహిత్యం గురించిన మదింపు గ్రంథాలు ఎన్నో రావాలని అన్నారు. ప్రముఖ కవి శ్రీ కాళోజీనారాయణరావు ప్రసంగిస్తూ, కవిత్వం సమాజంలో ఒక వైపు మంచిని పెంచుతూ చెడును తుంచివేసే బాధ్యతను స్వీకరించాలన్నారు.

అభ్యుదయానంతర కవితా ధోరణులు గ్రంథావిష్కరణ సభలో జ్యోతిని వెలిగిస్తున్న స్వామి శ్రీ రంగనాథానందజీ



కవిత మానవుడ్ని సకల బంధాల నుంచి విముక్తుణ్ణి చేయాలని కవితాదర్శం మానవుడేనని అన్నారు. సాహిత్యంలో వచ్చిన ప్రతి మార్పూ, రూపంలో వచ్చిన ప్రతి నేర్పూ ఉద్యమం కాదని, కవితోద్యమాలు నిజంగా ఆ పేరుతో వ్యవహరించడానికి తగినవి చాలా తక్కువగానే వస్తాయని, ఆ అవగాహనతో విశ్లేషణాత్మకమయిన గ్రంథం వెలువడడం బాగుందని ఆంధ్రప్రభ సంపాదకులు శ్రీ పొత్తూరి వేంకటేశ్వరరావు అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖాధ్యక్షులు శ్రీ ఎం. శివరామకృష్ణ ప్రసంగిస్తూ, భారతీయ సాహిత్య చింతనం, అధ్యయనం, అనువర్తనం ప్రాంతీయ భాషా సాహిత్య విమర్శ రీతులలో తగిన ప్రాధాన్యం వహించకపోవడం దోషమే కాని, గుణం కాదన్నారు. ఎంత సేపటికీ పాశ్చాత్యరీతులను దృష్టిలో పెట్టుకొని విమర్శ ప్రమాణాలు ఏర్పరచుకోవడం సరికాదని ఆయన అన్నారు. ఆచార్య జి. వి. సుబ్రహ్మణ్యం గ్రంథస్థ విషయాన్ని సమీక్షించారు. సభా ప్రారంభంలో డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు సభలో పాల్గొననున్నవారిని పరిచయం చేశారు. సభానంతరం కుమారి పేర్వారం విద్యావతి భరతనాట్యం అందరినీ అలరించింది. —

మహాకవి పుట్టపర్తికి భీల్వాడా అవార్డు :–

మహాకవి సరస్వతీపుత్రాద్యనేక బిరుదాంచితులు పద్మశ్రీ డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులను కలకత్తాలోని భారతీయ భాషా పరిషత్తు భీల్వాడా పురస్కారంతో సన్మానించింది. ఈ పురస్కారం డాక్టర్ పుట్టపర్తి రచించిన శ్రీనివాస ప్రబంధం అనే మహా కావ్యానికి ఇవ్వబడింది. ఈ పురస్కార ప్రదానోత్సవం కలకత్తాలో జనవరి నెలలో సంక్రాంతికి ముందు రోజు జరిగింది. పదకొండు వేల రూపాయల నగదు, శాలువ, సన్మాన పత్రం ఈ పురస్కారం కింద ఇచ్చారు. శ్రోతల కోరికపై డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులు తాము రచించిన శివతాండవం కావ్యం గానం చేసి, అందరినీ ఆనందపరచారు. భీల్వాడా అవార్డు ఈ మారు ఒక పంజాబీ రచయితకు, ఒరియా రచయితకు లభించింది. లోగడ ఈ పురస్కారం డాక్టర్ సి. నారాయణరెడ్డి విశ్వంబర కావ్యానికి లభించింది. ఈ సారి డాక్టర్ పుట్టపర్తికి లభించడం తెలుగు వారికి గర్వకారణం.

తాళ్ళపాకలో వేటూరి ప్రభాకరశాస్త్రి సంస్మరణ :–

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి, శతజయంత్యుత్సవం

సందర్భంగా అన్నమాచార్య జన్మస్థలమైన తాళ్ళపాక గ్రామంలో అన్నమాచార్య కళా కేంద్రం ఆధ్వర్యాన ఫిబ్రవరి 16 వ తేదీ సాయంకాలం వేటూరి ప్రభాకరశాస్త్రి సంస్మరణ సభ జరిగింది. స్థానిక ప్రముఖులు శ్రీరంగరాజు అధ్యక్షత వహించారు. అన్నమాచార్య కళా కేంద్రం నిర్వహిస్తున్న కార్యక్రమాలను శ్రీరంగరాజు వివరిస్తూ తిరువయ్యారులో త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు జరిగేట్లుగా తాళ్ళపాకలోను ఉత్సవాలు ఏటా జరపదలచామని దానికి సంగీత సాహిత్యాభిమానులు తోడ్పడాలని కోరారు. ప్రారంభంలో ప్రముఖ ప్రజా సేవకులు డాక్టర్ బి. కృష్ణంరాజు స్వాగతం చెబుతూ, అన్నమాచార్యుల పేరుతో పెక్కు సంస్థలు ప్రయోజనాలు పొందుతున్నాయని, తాళ్ళపాక వాస్తవ్యులు వాటిని అరికట్టాలని, అన్నమాచార్యుల పేర ఏమి జరిగినా తాళ్ళపాక నుండే జరుగాలని, తాళ్ళపాకను మహా సంకీర్తన క్షేత్రంగా వెలయించాలని సూచించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ ప్రజా నాయకులు, తెలుగుదేశం ఎం. ఎల్. ఎ. శ్రీ రత్నసభాపతి ప్రసంగిస్తూ అన్నమాచార్య కళా కేంద్రాన్ని అభివృద్ధి పరచడానికి ప్రత్యేక సంఘం ఏర్పడాలన్నారు. శ్రీ తిరుమల రామచంద్ర అన్నమాచార్య సాహిత్యాన్ని శ్రీ సాధు సుబ్రహ్మణ్యం



కీ. శే. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు

పంతులు, శ్రీమానవల్లి రామకృష్ణకవి ఉద్ధరించడానికి ప్రయత్నించారని, శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి 1940 నుంచి 50 వరకు తిరుపతిలో ప్రాచ్య పరిశోధన సంస్థలో రీడరుగా వుండి తాళ్ళపాక వారి పదాల రాగి రేకులను ఆపో బలం నుంచి శ్రీరంగం నుంచి తెప్పించి, తిరుమల మీది సంకీర్తన భాండాగారం నుంచి వెలికి తీసి పరిష్కరించి ప్రచురించారని, అన్నమాచార్య చరిత్రను విపుల పీఠికతో ప్రచురించారని, అన్నమాచార్యోత్సవాలు దేశమంతటా జరిగే ఏర్పాట్లు చేశారని, ఆయన చూపిన మార్గంలో తాళ్ళపాక వాస్తవ్యులు ముందుకు పోవాలని అన్నారు. రాజంపేట ప్రముఖ న్యాయవాది శ్రీవంగీపురం లక్ష్మణాచార్యులు వందన సమర్పణ చేస్తూ అన్నమాచార్య కళా కేంద్రం అభివృద్ధి పథకం సూచించారు. శ్రీరంగరాజు అధ్యక్షుడుగా, శ్రీ రత్నసభాపతి ఛైర్మన్‌గా, డాక్టర్ బి. కృష్ణంరాజు నిర్వాహకాధ్యక్షుడుగా, శ్రీ వి. లక్ష్మణాచార్యులు కార్యదర్శిగా అన్నమాచార్య ఉత్సవ సంఘం ఎన్నుకోబడింది.

ఉపశ్రుతి :-

ఈయన ఖాకీ బట్టలలో వున్నా కవి హృదయం కలవారు – అని పోలీసు ఆఫీసరు శ్రీ చంద్రశేఖరరావును పరిచయం చేశారు మిత్రులు డాక్టర్ ఇరివెంటి కృష్ణమూర్తి. అదేమిటి? ఖాకీ బట్టలు క్రమ శిక్షణాదుల చిహ్నం. ఖద్దరు బట్టల్లో ఉన్న కవి హృదయం కలవారు అని అనవలసిన కాలం వచ్చింది – అన్నారు పక్కన వున్న వారొకరు.

—తిరుమల రామచంద్ర

అవీ- ఇవీ- అన్నీ

"రసమయి" ఫిలిం అవార్డులు

తెనాలి లోని ప్రముఖ సాహితీ సాంస్కృతిక సంస్థ "రసమయి" 1987వ సంవత్సరానికి ఇచ్చే సినిమా అవార్డులను ప్రకటించింది.

ఉత్తమ చిత్ర నిర్మాతగా శ్రీ వల్లభనేని లక్ష్మీదాస్‌కు చక్రపాణి స్మారక అవార్డు, ఉత్తమ దర్శకునిగా శ్రీ సంగీతం శ్రీనివాస రావుకు డా. గరికపాటి రాజారావు అవార్డు, ఉత్తమ నటుడుగా డా. రాజశేఖర్‌కు డా. గోవింద రాజుల సుబ్బారావు స్మారక అవార్డు, ఉత్తమ నటిగా ఊర్వశి శారదకు శ్రీమతి కాంచన మాల స్మారక అవార్డు, ఉత్తమ హాస్య నటుడుగా శ్రీ బ్రహ్మానందంకు కస్తూరి శివరావు స్మారక అవార్డు, ఉత్తమ సంభాషణా రచయితలుగా శ్రీయుతులు పరుచూరి బ్రదర్స్‌కు పింగళి నాగేంద్రరావు స్మారక అవార్డు, ఉత్తమ గేయ రచయితగా శ్రీ జాలాదికి కొసరాజు స్మారక అవార్డు ఇవ్వడానికి అవార్డుల కమిటీ ఎంపిక చేసింది.

బేబీ సుజితకు జ్యూరీ ప్రత్యేక అవార్డు సిఫారుసు చేసింది.

ఈ సంవత్సరం కొత్తగా జాతీయ స్థాయిలో తెలుగు సాంస్కృతిక రంగాలలో విశేష సేవ చేస్తున్న ఒక సాంస్కృతిక సంస్థకు ఏటా ఒక అవార్డును ఇచ్చేందుకు రసమయి కార్యవర్గం నిర్ణయించింది. ప్రథమంగా ఈ అవార్డును మద్రాసులోని 'కళాసాగర్'కు ఇచ్చేందుకు సంస్థ నిర్ణయించింది.

1987వ సంవత్సరానికి గాను "రసమయి" డా. అక్కినేని నాగేశ్వరరావును విశిష్ట వ్యక్తిగా ఎన్నుకున్నది.

ఇండోర్ ఆంధ్రుల సంక్రాంతి వేడుకలు

ఇండోర్‌లోని ఆంధ్రు లందరూ తెలుగు విజ్ఞాన సమితి ఆధ్వర్యాన– సంక్రాంతి వేడుకలు ఆనందోత్సాహాలతో జరుపు కొన్నారు. ఈ సందర్భంగా ఒక సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించ బడింది. ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండోర్ జిల్లా ఎడిషనల్ కలెక్టర్ శ్రీ కె. సురేష్‌గారు విచ్చేసారు. సమితి అధ్యక్షులు శ్రీ భుజంగదేవ్ స్వాగత వచనాలు పలికారు. శ్రీమతి భానుమతి గారి దర్శకత్వంలో చిరంజీవులు ఎ. అరుణ, టి. అరుణ, మంజు "తులసి తీర్థం" నాటిక ప్రదర్శించి ప్రేక్షకులను ఆనందింప చేసారు. కుమారి రాధిక, కుమారి శీలిమల నృత్య విన్యాసం; శ్రీమతి విజయలక్ష్మి, శ్రీమతి భానుమతి గార్ల గాత్ర సంగీతం ఆ నాటి ఇతర ముఖ్యాంశాలు. సమితి ఉపాధ్యక్షులు శ్రీ రామయ్య గారి వందన సమర్పణతో ఆ నాటి కార్యక్రమాలు విజయవంతంగా ముగిసాయి. –(జ. వి.)

"ఈ బెన్ సింగర్స్" కేసెట్లు

సంగీత ప్రియులైన క్రిస్టియన్ల మనసులు దోచుకున్న "ఈ బెన్ సింగర్స్" అయిదు కేసెట్లకి తోడు మరి రెండు కేసెట్లు ఈ క్రిస్మమస్ సందర్భంగా విడుదల చేసారు. ఇవి క్రీమ్ ఆఫ్ కెరోల్స్ (మ్యూజికేట్ టి. హెచ్ 7) "క్రిస్మమస్ మెడ్లే" (మ్యూజికేట్ టి. హెచ్. 6) లలో "ఈ బెన్ సింగర్స్" వారు విడుదల చేసారు. ఈ కేసెట్లు భారత దేశ మంతటా లభిస్తాయి. మొదటి కేసెట్‌లో "హార్క్, ది హెరాల్డ్, ఏంజిల్స్ సింగ్," "గుడ్ కింగ్ వెన్‌సెస్ లాస్", "మెర్రి క్రిస్మమస్", వగైరా పాటలు, రెండవ కేసెట్‌లో "ఓ కమ్ ఆల్ ఎ ఫెయిత్ ఫుల్", "జాయ్ టు ది వరల్డ్" వగైరా పాటలు ఉన్నాయి.

వివరాలకు మ్యూజికేట్, 75, ఎయిత్ స్ట్రీట్, సెక్రటరియేట్ కాలనీ, కిల్‌పాక్, మద్రాసు– 600010 అనే చిరునామాకి రాయ వచ్చు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada - 520 003. Acting Editor : M. Madhava Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 61247, 61248, 75569 Editorial : 75667





DELUXE KUMKUM
EYETEX
SHAKE WELL
EYETEX